తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com | WWW.VAARTHA.COM | హైదరాబాద్ సిటీ | fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-2-2018 శుక్రవారం సంపుటి : 24 సంచిక : 23 పేజీలు :16 వెల : 5.00



'రైతు సమన్వయ సమితి' పేరిట
కొత్త కార్పోరేషన్

లాభాపేక్ష లేని సంస్థగా ఏర్పాటు, దీని ద్వారానే నిధుల వినియోగం

రాష్ట్ర వ్యాప్తంగా 2630 రైతు వేదికలు

సమన్వయ సమితుల్లో కనీసం 51 శాతం బలహీనవర్గాలు, మహిళలు

25, 26 తేదీల్లో నిర్వహించే ప్రాంతీయ సదస్సులపై సిఎం కెసిఆర్ సమీక్ష



గురువారం ప్రగతిభవన్‌లో రైతు సమన్వయ సమితులపై సమీక్ష నిర్వహించిన సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22: తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ సమితి పేరిట రాష్ట్రంలో కొత్త కార్పోరేషన్ ప్రారంభించాలని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. వ్యవసాయాభివృద్ధి రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయికి తీసుకుపోవడంలో ఈ కార్పొరేషన్ కృషి చేస్తుందని ప్రకటించారు. లాభాపేక్షలేని సంస్థ (నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్) లాగా ఈ కార్పొరేషన్ పనిచేస్తుందని, ఈ సంస్థకు సమకూరిన నిధులను ఈ సంస్థ ఏర్పాటు చేసిన లక్ష్యాల సాధన కోసమే వినియోగిస్తారని స్పష్టం చేశారు. గ్రామ, మండల రైతు సమన్వయ సమితుల మాదిరిగానే త్వరలోనే జిల్లా, రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితులు ఏర్పాటవుతాయని వెల్లడించారు. రైతు సమన్వయ సమితుల నిర్మాణం, విధులు, బాధ్య తలను నిర్ణయించడంతో పాటు, ఈ నెల 25,26 తేదీల్లో నిర్వహించే ప్రాంతీయ సదస్సులపై గురువారం ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ సమీక్ష నిర్వహించారు. విత్తనం వేసిన దగ్గర నుంచి పంటకు మద్దతు ధరవచ్చే వరకు ప్రతీ దశలోనూ రైతు సమన్వయ సమితులు చురుకైన పాత్ర పోషించేలా వారికి విధులు, బాధ్యతలుంటాయని సిఎం స్పష్టం చేశారు. రైతు సమన్వయ సమితుల్లో కనీసం 51శాతం మంది బలహీ నవర్గాలు, మహిళలు ఉండేలా నిర్మాణం జరుగుతుందని ≫2

రైతు సమితి కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపి గుత్తా? 2లో



'రోటోమాక్' పెన్నుల

కొఠారీ అరెస్టు

బ్యాంకులకు ఎగవేత కేసులో అతడి కుమారుడు కూడా అరెస్టు

దర్యాప్తునకు సహకరించడంలేదు: సిబిఐ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: బ్యాంకురుణాలను ఉద్దేశ్యపూర్వకంగా ఎగవేస్తున్నారన్నఅభియోగాలపై సిబిఐ దర్యాప్తుచేస్తున్న రొటొమాక్ పెన్నులకంపెనీ అదినేత కేసులో సిబిఐ తాజాగా కంపెనీప్రమోటర్ విక్రమ్‌కొఠారి, ఆయన కుమారుడురాహుల్ కొఠారిని గురువారం అరెస్టుచేసింది. రూ.3695 కోట్ల రుణాలను బకాయిపడిన నేరంపై సిబిఐ వీరిరువురిని అరెస్టుచేసింది. ఈ ఇద్దరు నిందితులు దర్యాప్తు సంస్థలఅధికారులకు సహకరించడంలేదని, వారి సమాధానాలు కూడా ఎగవేత ≫2

అవినీతిలో మన ర్యాంకు **81**

ఆసియాన్‌పసిఫిక్ దేశాల్లో భారత్‌లోనే అవినీతి ఎక్కువ!



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ఆసియా పసిఫిక్‌ప్రాంతంలోని దేశాలన్నింటిలోకెల్లా భారత్‌లో అవినీతి ఎక్కువ చోటుచేసుకుంటున్నది. ప్రపంచ వ్యాప్తంగాచూస్తే అవినీతిలో భారత్ 81వ ర్యాంకులో ఉంది. అంతేకాకుండా మీడియా పాత్రికేయులు, కార్యకర్తలు, ప్రతిపక్ష నేతలు, చట్టం అమలుచేసే సిబ్బంది, వాచ్‌డాగ్ నరిఘా సంస్థలు సైతం బెదిరింపులకు గురవుతున్నాయని, కొన్ని అధ్వాన్న కేసుల్లో హత్యలు కూడా చేస్తున్నట్లు ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. మొత్తం 180 దేశాల్లో చూస్తే ప్రభుత్వరంగంలో అవినీతిపరంగా భారత్ 81వ స్థానంలో ఉంది.2016లో భారత్ 79వ ర్యాంకులోఉన్నట్లు అంచనా. జీరో ర్యాంకు ఇచ్చిందంటే ఎక్కువ అవినీతి అత్యంత ఎక్కువస్థాయిలో ఉన్నట్లు అంచనా. 100 శాతం ర్యాంకు ఉందంటే అవినీతి రహిత దేశంగా పేర్కొన్నట్లు ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది.ప్రభుత్వరంగ అవినీతి పరంగాచూస్తే 176 దేశాల్లో భారత్‌కు 79వ ర్యాంకు ఉంది. తాజా ర్యాంకింగ్‌లో భారత్ వాటా స్థిరంగానే ఉంది. కొన్ని దేశాల్లో అంటే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో జర్నలిస్టులు, కార్యకర్తలు, ప్రతిపక్ష నాయకులు చట్టం అమలుచేసే సిబ్బంది, నిఘా సంస్థల కార్యకర్తలను సైతం హెచ్చరిస్తున్నారని, వారిలో కొందరిని హతమారుస్తున్నారని వాచ్‌డాగ్ వెల్లడించింది. ఫిలిఫ్పైన్స్, భారత్, మాల్దీవులు వంటి దేశాలుఈ విభాగంలో అధ్వాన్నంగా ≫2

19 వేల ఎకరాల్లో 'ఫార్మా'

ఐటి, లైఫ్‌సైన్సెస్‌లో రాష్ట్రాన్ని లీడర్‌గా మారుస్తాం

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణ నం.1

బయో ఆసియా సదస్సును ప్రారంభించిన కెటిఆర్

50కి పైగా దేశాల నుంచి 1200 మంది ప్రతినిధులు రాక



గురువారం హైదరాబాద్‌లోని హెచ్ఐసిసిలో జరిగిన బయో ఆసియా-18 సదస్సులో ప్రతినిధులకు జ్ఞాపికను అందజేస్తున్న ఐటి మంత్రి కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22: హైదరాబాద్‌లోని హెచ్ఐసిసిలో బయో ఆషియా-2018 సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈనెల 24 వరకు జరిగే ఈ సదస్సును రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారు. 50కి పైగా దేశాల నుంచి 1500 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. 100 మంది ప్రతినిధులు వివిధ అంశాలపై ప్రసంగించనున్నారు.రాష్ట్ర ప్రభుత్వం, ఏషియన్ బయోటెక్ అసోసియేషన్ల సమాఖ్య సంయుక్తంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, బయోటెక్ రంగాల్లోని వివిధ అంశాలపై 3 రోజుల పాటు చర్చలు జరుగనున్నాయి. సదస్సును ప్రారంభించిన సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని జినోమ్ వ్యాలీలో 19వేల ఎకరాలలో ఫార్మా కంపెనీని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కెటిఆర్ ప్రకటించారు. దీంతో ప్రపంచంలోనే తెలంగాణలో ఏర్పడే ఫార్మాసిటీ అతి పెద్దది కానున్నదని వ్యాఖ్యానించారు. దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైజెస్ పార్క్ కూడా హైదరాబాద్‌లోనే ఉందన్నారు. మెడికల్ డివైజెస్ తయారీ రంగానికి తెలంగాణలో ఎన్నో అవకాశాలున్నాయని తెలిపారు. మెడికల్ డివైజెస్ తయారీ కాదు ఎగుమతికి కూడా తెలంగాణను కేరాఫ్‌గా చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ మేరకు ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్‌లు కలిసి పనిచేయడానికి టాస్క్ కృషి చేస్తోందని చెప్పారు. లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ సరైన ప్రాంతమన్నారు. బయోసైన్స్‌లో విస్తృత అవకాశాలు ఉన్నాయని, లైఫ్‌సైన్స్‌లో పరిశోదనలు జరుగుతున్నాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. 10వేలకు పైగా కంపెనీలు బయోసైన్స్ రంగంలో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని జీనోమ్ వ్యాలీ క్లస్టర్ ఆసియాలోనే అతి పెద్దదని చెప్పారు. జీనోమ్ వ్యాలీ విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో వందకు పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఉన్నాయన్నారు. మన రాష్ట్రం అతి తక్కువ ధరకే వ్యాక్సిన్లను అందజేస్తుందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఐటీ,లైఫ్ సైన్సెస్ రంగాల్లో తెలంగాణకు అగ్ర పథంలో నిలుపుతామని మంత్రి హామీ ఇచ్చారు. ఐటీ,లైఫ్ సెన్సెస్ రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచానికి లీడర్‌గా మారుస్తామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో మొండి వ్యాధులకు అతి తక్కువ ఖర్చుతో వ్యాక్సిన్లు అందించిన ఘనత తెలంగాణలోని ఫార్మా దిగ్గజాలదేనని ప్రశంసించారు. ఇంకా ఎన్నో ప్రపంచ దిగ్గజ ఫార్మా కంపెనీలు తెలంగాణకు రాబోతున్నాయని వెల్లడించారు. హైదరాబాద్ వాతావరణం, సిఎం కెసిఆర్ సర్కార్ అందిస్తున్న ప్రోత్సాహమే ఇందుకు కారణమన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని వివరించారు.

ఇన్నోవేషన్ ఎక్స్‌పొనెన్షియల్ మెడిసిన్,బయో మార్కర్స్, క్యాన్సర్ డయోగ్నోస్టిక్స్,డిజిటల్ హెల్త్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంశాలపై ప్రధానంగా ఈ సదస్సులో ప్రసంగించనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నోవార్టిస్ ఫార్మా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీరామ్ అర్డే,స్విట్జర్లాండ్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ మిచెల్ ఎన్ హాల్ కీలకోపన్యాసం చేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు సీఈవో కాంక్లేవ్‌లో భాగంగా జరిగే చర్చలో డాక్టర్ రెడ్డీస్ ≫2



గురువారం కోఠి ఉమన్స్ కాలేజిని పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి

మహిళా వర్సిటీగా కోఠి మహిళా కళాశాల

సిఎం కెసిఆర్ ఆమోదంతో వచ్చే విద్యాసంవత్సరం నుంచే ప్రారంభం: డిప్యూటీ సిఎం కడియం

హైదరాబాద్ (గోషామహాల్),ఫిబ్రవరి 22ప్రభాతవార్త: ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆకస్మికంగా కోఠిలోని ఉమెన్స్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.గురువారం నేరుగా ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయానికి ≫2



పిఎన్‌బి కేసులో గీతాంజలి

డైమండ్‌పార్క్ ఐటి జప్తు

నీరవ్ విలాసవంతమైన కార్లు స్వాధీనం

ఫండ్స్, పెట్టుబడులపై కూడా ఇడి నజర్

వేచిచూస్తామంటున్న విదేశాంగశాఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: పంజాబ్‌నేషనల్ బ్యాంకును రూ,11,400 కోట్లకు మోసం చేసిన కేసులో ఆదాయపు పన్నుశాఖ తనదర్యాప్తును ముమ్మరంచేసింది. ఈకేసులో నీరవ్‌మోడీ, ఆయన మేనమామ మెహుల్ చోక్సీల ఆస్తులపై దర్యాప్తు వేగవంతం చేసింది. తాజాగా గురువారం గీతాంజలి గ్రూప్‌కు చెందిన హైదరాబాద్ సెజ్‌లోని గీతాంజలి ఆస్తులను అటాచ్‌మెంట్‌చేసింది. రూ.1200 కోట్ల విలువైన ఆస్తిగా అధికారులు మదింపుచేసారు. ఆదాయపు పన్నుచట్టాలప్రకారం ఈ ఆస్తులను అటాచ్‌మెంట్ చేశామని, అలాగే పన్నుబకాయిని రికవరీచేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సెజ్‌లో ఉన్న గీతాంజలి ప్రాపర్టీ విలువ రూ.1200కోట్లుగా ఉంటుందని, ఐటిశాఖ దీనిపై ఒకనోటీస్‌కూడా జారీచేసిందని వెల్లడించింది. గడచిన కొన్ని రోజులుగా ఇదేవిధంగా తొమ్మిది బ్యాంకు ఖాతాలు, మెహుల్‌చోక్సీకి చెదిన ఏడు స్థిరాస్తులను అటాచ్‌మెంట్ చేసింది. బిలియనీర్ వజ్రాభరణాల వ్యాపారి ≫2

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా రజత్ కుమార్

-ఉత్తర్వులు జారీ 2లో



కోదండరాం కొత్త పార్టీ పేరు

తెలంగాణ జన సమితి?

తెలంగాణ స్వరాజ్ పార్టీకీ కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం

ఎన్నికల గుర్తుగా బాణం

మార్చి 10న బహిరంగ సభలో ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: టీ జేఏసీ చైర్మన్ కోదండరాం కొత్తపార్టీ పేరు తెలంగాణ జన సమితిగా ఖరారైనట్లు ≫2

సిఎస్‌ల భేటీ వాయిదా ఆంతర్యం?

తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం మరింత జటిలం

తెలంగాణ సిఎస్ లేఖతోనే కీలక భేటీ వాయిదా అంటున్న ఎపి

హస్తిన మీటింగ్ వాయిదాపై గుర్రుగా ఉన్న ఆంధ్ర

ఎపి వాదనలే అసమంజసం అంటున్న తెలంగాణ

ఎక్కడి ఆస్తులు అక్కడే సిద్ధాంతానికి ఎపి తిలోదకాలిస్తున్నదంటున్న టిఎస్

హైదరాబాద్‌లో ఇద్దరు సిఎస్‌ల సమావేశం ఈ నెల 27న?

కోనేటి రంగయ్య / హైదరాబాద్

హస్తినలో జరగాల్సిన రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వప్రధాన కార్యదర్శుల సమావేశం వాయిదాపడటం పట్ల ఇరు రాష్ట్ర అధికారుల్లో ప్రత్యేకచర్చ జరుగుతున్నది. తెలంగాణ నూతన బడ్జెట్ 2018-19 ఆర్థిక సంవత్సరానికి రూపొందించడంలో తీరిక లేకుండా ఉన్నందున ఈ హస్తిన మీటింగ్‌కు తాను హాజరు కాలేకపోతున్నాని తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషి కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు లేక రాయడాన్ని ఎపి ఉన్నతాధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు. విభజన చట్టంలోని అంశాలకుతోడు ఈ విషయంలో ఎపికి సంబంధించిన ఇతర సమస్యలను కూడా చర్చిస్తామని హోం మంత్రిత్వ శాఖ వెల్లడించిన విషయం తెలిసిందే. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న వివాదాల పరిష్కారం కోసమే ఈ మీటింగ్ ప్రతిపాదించలేదని, విభజన చట్టంలోని షెడ్యూల్ 13 లోని అంశాల్లో అత్యధిక విషయాలు ఎపికి సంబంధించినవే ఉన్నందున వాటిపై చర్చ జరిగి ఉంటే ఆంధ్రప్రదేశ్‌కు కొంత ప్రయోజనకరంగా ఉండేదని ఎపి అధికారులు భావిస్తున్నారు. షెడ్యూల్ 9,10 విషయంలో ఇప్పటికే షీలా బిడే కమిటీ కొన్ని సంస్థలకు సంబంధించిన వివాదాలపై సిఫారసులు చేయడంతో ఇతర అంశాలపై కూడా చర్చలు జరగాల్సి ఉంది. ఈ మొత్తం వ్యవహారంలో తమ రాష్ట్రానికి ఉన్న తొందర తెలంగాణకు లేదని అందుకే కావాలని తెలంగాణ వాయిదాలకు మొగ్గు చూపుతున్నదనే ఆరోపణలు ఎపి చేస్తున్నది. పబ్లిక్ రంగ సంస్థల ఆస్తుల పంపకం విషయంలో ఎవరి వాదన వారికి ఉంది. స్థానికంగా ఉన్న సంస్థల ఆస్తిపాస్తులను ఎలా రెండు రాష్ట్రాల మధ్య పంపకం జరగాలనే విషయంపై విభజన చట్టంలో ఉన్న స్పష్టతపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడం వల్ల ఈ సమస్య ఏర్పడుతున్నది. ఈ విషయాల్లోనే తెలుగురాష్ట్రాల మధ్య వివాదం మరింత జఠిలం అయ్యే అవకాశాలున్నాయని, హస్తిన సమావేశం వాయిదాకు ఇదే కారణమనే విశ్లేషణలు వస్తున్నాయి. ఈ సమస్య కొనసాగుతుండగా మరోసారి ఇద్దరు ప్రధాన కార్యదర్శులు ఈ నెల 27న హైదరాబాద్‌లో సమావేశం కావాలనే ప్రతిపాదన కూడా ఎంతవరకు సాధ్యమవుతుందనే చర్చ జరుగుతున్నది. తెలంగాణ సిఎస్ ఎస్కే జోషితో సమావేశం కావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ వస్తున్నారనే సమాచారం ఇప్పటికే తెలంగాణకు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి ఎస్కే జోషి నుంచి సమాధానం వెళ్లాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాలు రెండూ సమన్వయంతో సమస్యల పరిష్కారానికి పరస్పర సహకారం ≫2

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా రజత్‌కుమార్

ఉత్తర్వులు జారీ చేసిన సిఎస్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22: రాష్ట్ర తొలి ఎన్నికల ప్రధాన అధికారిగా 1991 బ్యాచ్ ఐఎఎస్ అధికారి రజత్‌కుమార్ (ప్రస్తుత అటవీశాఖ ముఖ్యకార్యదర్శి) నియామకం ఖరారైంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి శైలేంద్రకుమార్ జోషి గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఉమ్మడి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా ఉన్న భన్వర్‌లాల్ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో రజత్ కుమార్‌ను నియమించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఎంపిక చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5న రజత్‌కుమార్‌తో పాటు నవీన్ మిట్టల్, శశాంక్ గోయల్ పేర్లను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపగా, అక్కడ ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ రజత్‌కుమార్ పేరును ఎంపిక చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా పూర్తి స్థాయి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా నియామకం చేసినట్లయింది.

కొత్త కార్పొరేషన్

>> చెప్పారు. ఈనెల 25,26 తేదీల్లో సదస్సులో మండల రైతు సమన్వయ సమితి సభ్యులతో పాటు ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్‌లు హాజరు కావాలని సిఎం చెప్పారు. రైతులు పరస్పరం తమ అభిప్రాయాలు పంచుకోవడం కోసం, నిరంతర అవగాహన సదస్సుల నిర్వహించడం కోసం ప్రతి ఐదువేల ఎకరాలకు ఒకటి చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 2,630 రైతు వేదికలు నిర్మించనున్నట్లు సిఎం తెలిపారు. ఈ రైతు వేదికలను వీలైనంత త్వరగా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. రైతు వేదికల నిర్వహణ బాధ్యతలను మండల రైతు సమన్వయ సమితులకు అప్పగించాలని కోరారు. రైతు వేదికల నిర్మాణం కోసం అవసరమైన స్థలాలను ఎంపిక చేయాలని కలెక్టర్లను సిఎం ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఉంటే సరి, లేనిచో దాతల నుంచిగానీ, కొనుగోలు ద్వారా గానీ రైతు వేదికల కోసం స్థలం సేకరించాలని చెప్పారు. సిఎం వద్ద జరిగిన సమీక్షలో డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి, మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఈటెల రాజేందర్, ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్‌శర్మ, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీలు బి.వినోద్‌కుమార్, గుత్తా సుఖేందర్‌రెడ్డి, బాల్క సుమన్, అడ్వకేట్ జనరల్ ప్రకాశ్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శులు ఎస్. నర్సింగ్‌రావు, వ్యవసాయ శాఖ కమిషనర్ జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీగా కోఠి మహిళా కళాశాల

>> వెళ్లారు. అక్కడినుంచి ప్రిన్సిపల్, అధ్యాపకులతో కలిసి కళాశాల ప్రాంగణాన్ని తిరిగి పరిశీలించారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి అనువైన స్థలమున్నారు. ఈవిషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఆమోద ముద్ర వేయించనున్నట్లు చెప్పారు. కళాశాలలో ఉన్న వసతులను కూడా పరిశీలించారు. బోధనా తీరుపై, విద్యావిధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరం నడిబొడ్డున ఉన్న కోఠి ఉమెన్స్ కళాశాల సుమారుగా 40 ఎకరాల్లో విస్తరించి ఉందన్నారు. కళాశాలలో వసతులు కూడా పర్యావేక్షించారు. ఈకళాశాలలో 31 జిల్లాల విద్యార్థినులున్నారన్నారు. వీరితోపాటు విదేశాలకు చెందిన చాలామంది విద్యార్థినులు కూడా చదువుతున్నట్లు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేకించి మహిళా విశ్వవిద్యాలయం ఉండేదన్నారు. రాష్ట్రం వేరైన తరువాత తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఉండాలనేది ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కాలేజీకి 37కోట్ల రూపాయలను మంజూరు చేయడంతో కళాశాలలో వివిధ అభివృద్ది పనులు జరుగుతున్నట్లు చెప్పారు. అధికారులు నివేదిక ఇచ్చిన తరువాత కావాల్సిన వసతులను కల్పిస్తామన్నారు. ఇదే విషయాన్ని కేంద్రమానవ వనరులఅభివృద్ధిశాఖ మంత్రి ప్రకాష్‌జవదేకర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ప్రస్తుతం కోఠి ఉమెన్స్ కళాశాలలో 42 యు.జి కోర్సులు, పిజికోర్సులు నడుస్తున్నాయన్నారు. ఉపముఖ్యమంత్రి కడియంశ్రీహరి వెంట ఉన్నతవిద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వి.సి.రామచంద్రం, రిజిస్ట్రార్ గోపాల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతఆత్మ, కళాశాల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జన సమితి?

>> సమాచారం. భవిష్యత్తులో ఎక్కడా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయంగా తెలంగాణ ప్రజా పార్టీ పేరును కూడా కోదండరాం సూచించారు. ఈ రెండు పేర్లకూ కేంద్ర ఎన్నికల సంఘం వద్ద రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ రెండు పేర్లకూ కేంద్ర ఎన్నికల సంఘం ఆమోద ముద్ర వేయడంతో ఇక ఈ రెండింటిలో ఏదో ఒక దానిని ప్రకటించేందుకు ఆయన రంగం సిద్ధం చేస్తున్నారు. జేఏసీ ముఖ్య నేతలతో మరోమారు చర్చించి మార్చి 10న నిర్వహించనున్న సభలో ఈ రెండింటిలో ఏదో ఒక పేరును లాంఛనంగా ప్రకటిస్తారని జేఏసీ నేతలు చెబుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక మైలురాయిగా భావించే మిలియన్ మార్చ్ సైతం అదే రోజు జరగడం గమనార్హం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బలిదానాలు చేసిన అమర వీరులకు గుర్తింపు రావాలంటే కొత్త పార్టీ ఏర్పాటు అవసరమన్న లక్ష్యంతో కొత్త పార్టీ ఏర్పాటుకు నడుం బిగించిన కోదండరాం ప్రభుత్వంపై ఇదే నినాదంతో పోరాటం సాగించనున్నారు. మరోవైపు, కోదండరాం తమ పార్టీ ఎన్నికల గుర్తుగా బాణాలు కేటాయించాలని ఎన్నికల సంఘాన్ని కోరినట్లు సమాచారం. దీనిపై ఎన్నికల సంఘం ఇంకా నిర్ణయం వెలువరించాల్సి ఉంది. పార్టీ పేరు, నినాదాలు, విధి విధానాలు, గుర్తు తదితర వివరాలను మార్చి 10న నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రకటించడానికి కోదండరాం సిద్ధమవుతున్నారు.

డైమండ్‌పార్క్ ఐటి జప్తు

>> నీరవ్‌మోడీపై గత ఏడాది జనవరిలో దాడులుచేసింది. పన్నుల ఎగవేత అభియోగాలపై తనిఖీలునిర్వహిం చింది. అలాగే గీతాంజలి జెమ్స్ ప్రమోటర్ చోక్సీ వ్యాపారాలపై కూడా తనిఖీలు చేసింది. మోడీ చోక్సీ మరికొందరిని బహుళ దర్యాప్తు సంస్థలు విచారిస్తున్నాయి. పంజాబ్‌నేషనల్ బ్యాంకును రూ.11,400కోట్లకు మోసంచేసారన్న అభియోగాలు వీరిపై నమోదయిన సంగతి తెలిసిందే. ఇదిలాఉండగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జారీచేసినసమన్లుకు అనుగుణంగా మోడీ స్పందించనందున మరోసారి విచారణాధికారులు సమన్లు జారీచేస్తున్నారు. నీరవ్‌మోడీతోపాటు ఆయన మేనమామ మెహుల్‌చోక్సీ పై కూడా ఇడి అధికారులు సమన్లుజారీచేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా మోడీ, చోక్సీల పాస్‌పోర్టులను తాత్కాలికంగా రద్దు చేసారు. మనీలాండరింగ్‌నిరోధక చట్టంపరిధిలో మోడీని ఇడి అధికారులువిచారించదలిచారు. ముంబైలోని కేంద్రకార్యాలయానికి ఈనెల 26వ తేదీలోపు హాజరుకావాలని సమన్లు జారీచేసారు. ఇడిఅధికారులు గడచిన 15వ తేదీనుంచి వీరిపై తనిఖీలు, దాడులు జరుపుతూనే ఉన్నారు.

రైతు సమితి కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపి గుత్తా!

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి22: రాష్ట్ర రైతు సమన్వయ సమితి పేరిట రాష్ట్రంలో ఏర్పడిన కొత్త కార్పోరేషన్‌కు చైర్మన్‌గా ఎంపీగుత్తా సుఖేందర్‌రెడ్డి నియామకం అయినట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు ఆయన నియామానికి సంబంధించిన ఫైలుపై సంతకం చేశారని చెబుతున్నారు. ఈ మేరకు జీఓ వెలువడే అవకాశం ఉంది. రాష్ట్ర స్థాయి కార్పోరేషన్‌లో మొత్తం 42 మంది సభ్యులు ఉంటారు. అందులో 30 మంది జిల్లా సమితుల నుంచి ప్రతినిధులు ఉంటారు. మిగిలిన 12 మంది నేతలు, నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలను సిఎం నామినేట్ చేయనున్నారు. కాగా, గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు, ఆయన నల్లగొండ లోక్‌సభ నియోజక వర్గం నుంచి గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారు. తర్వాత ఆయన అధికార టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మొదట్లో ఆయన జనతా పార్టీనుంచి రాజకీయ జీవితం ప్రారంభించారు. తర్వాత టిడిపిలో చేరారు. కొంతకాలంరంగారెడ్డి-నల్లగొండ పాలడయిరీ చైర్మన్‌గా కొనసాగారు.



దంత సంరక్షణకు.. రెడ్‌వైన్?

వైన్‌లో పోలోఫినోల్స్‌వల్ల బాక్టీరియా పరార్!

అయితే నేచురల్ వైన్‌తోనే ఇది సాధ్యం!

వార్త, సైన్స్‌డెస్క్: మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని అందరికీ తెలుసు. అయితే ఇప్పుడు స్పైన్స్ శాస్త్రవేత్తలు కొత్త ఆరోగ్య సూత్రాన్ని కనిపెట్టారు. కొంత వింత గొలిపేలా ఉన్నా.. సహజవనరులతో సంప్రదాయ పద్ధతులలో తయారుచేసే వైన్, బీరు లాంటివి కిక్కు ఇవ్వటంతో బాటు.. నోటిలో చిగుళ్లకు, పళ్ళకు మేలు చేస్తుందట. ఈ విషయంలో చాలా లోతైన పరిశోధనలే చేసారు శాస్త్రవేత్తలు. వైన్‌లో పోలోఫినోల్స్ అనే రసాయన పదార్థం సహజంగా ఏర్పడి.. అది నోటిలోకి బ్యాక్టీరియాలు చేరకుండా క్రిమి సంహారిగా (ఏంటీఆక్సైడ్‌గా) పనిచేస్తుందట. ద్రాక్షపళ్లను ఉపయోగించి చేసే రెడ్‌వైన్‌లో పోలోఫినోల్స్ ఎక్కువ మోతాదులో ఏర్పడి అది ఏంటీ బ్యాక్టీరియాగా.. ఏంటీ వైరస్‌గా పనిచేస్తుందని తేలింది. నోటి వ్యాధులతో బాధపడే కొంతమందిచేత శరీరం తట్టుకోగలిగే రీతిలో రెడ్‌వైన్‌ను ఉపయోగించేలా చేసి...చిగుళ్లు,దంతాల కణాలను సేకరించి మైక్రో విశ్లేషణ చేస్తే.. రెడ్‌వైన్ పెర్ఫామెన్స్ బయట పడింది. అయితే సం ప్రదాయ పద్ధతులలో సహజ సిద్ధమైన ప్రకృతి వనరుల తోనే ఆ రెడ్‌వైన్ తయారయి ఉండాల్సిందే. కెమికల్స్ వాడి, సింథటిక్ పోలోఫినోల్స్‌ను వాడిన రెడ్‌వైన్స్ వల్ల అంతా రివర్సు అవుతుందని సూచిస్తున్నారు. అయినా మందును మందుగా వాడే బదులు అసలు నోటి శుభ్రత పాటిస్తే రోగాలనుండి రాయల్‌గా బయటపడవచ్చు అని డాక్టర్లు సూచిస్తున్నారు.

సిఎస్‌ల భేటీ వాయిదా ఆంతర్యం?

>> ఇచ్చిపుచ్చుకోవడానికి ఎందుకు ఇబ్బందులు ఏర్పడటానికి ప్రత్యేక కారణాలున్నాయి. ఉన్నత విద్యకు సంబంధించిన ఆస్తుల పంపకం విషయంలో కోర్టును ఎపి ప్రభుత్వం ఆశ్రయించడంతో తర్వాతి తీర్పు పరిణామాలు సమస్యను జఠిలం చేస్తున్నాయి. ఇదిలా ఉండగా నిర్దిష్ట నిష్పత్తిలో ఆస్తిపాస్తులు పంపిణీ జరగాలనే ఎపి వాదనను తెలంగాణకు మింగుడుపడటం లేదు. కేవలం ఉన్నత విద్యా శాఖతోపాటు ఏ సంస్థ ఆస్తిపాస్తులైనా చరాస్తుల వరకు పంపిణీకి మాత్రం తెలంగాణ ముందుకు వస్తున్నట్లు చెబుతున్నారు. ఈ మేరకు నగదు నిల్వలుంటే పంపిణీ చేసుకోవచ్చని తెలంగాణ వాదిస్తున్నది. లేదూ స్థలాలను పంచుకోవాలనే విధంగా ఎపి డిమాండ్ చేస్తున్నందున పీటముడు పడుతున్నది. దీనికితోడు ఎపి అధికారులు ఆయా పబ్లిక్ రంగ సంస్థలకు సంబంధించిన ఆస్తులను తమ నిష్పత్తి ప్రకారం పంపిణీ చేస్తే అవసరమైతే తాము వాటిని విక్రయించుకుంటామనేవిధంగా ఎపి వాదిస్తున్నదని, ఇది విభజన చట్ట స్ఫూర్తికి విరుద్ధమని తెలంగాణ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో ప్రభుత్వ భూములను ఎపి సర్కార్ పంపిణీ ద్వారా పొంది విక్రయిస్తే అసలు కొనేదెవరని ఒక అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎపి ఈ వైఖరి వల్లనే పరస్పర అవిశ్వాసం ఏర్పడుతున్నది తెలంగాణ అధికారులు అంటున్నారు. అయితే తెలంగాణలోనే అత్యధిక సంస్థలున్నాయని, వాటిని పంపిణీ చేయడానికి తెలంగాణ ఆసక్తి చూపకపోవడం వల్లనే హస్తిన మీటింగ్‌కు సిఎస్ ఎస్కే జోషి రాలేదనే అనుమానాన్ని ఎపి వ్యక్తం చేయడం గమనార్హం. పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుగా తెలంగాణకు సకాలంలో షెడ్యూల్ 9,10సంస్థల పంపిణీ చర్చల పట్ల వాయిదాల పర్వాన్ని కొనసాగించే కార్యాచరణతో ఉన్నట్లుగా ఎపి అనుమానిస్తున్నది. బడ్జెట్ రూపకల్పనలో తీరిక లేకుండా ఉన్నట్లుగా జోషి రాతపూర్వకంగా కేంద్రానికి ఇచ్చిన సమాధానం పట్ల ఎపి తీవ్ర అసంతృప్తితో ఉంది. ఆస్తి, అప్పులు పంపిణీకి సంబంధించి విభజన చట్టంలో ఉన్న విధి,విధానాలు ఎలా ఉన్నా, తిరిగి కోర్టులను ఆశ్రయిస్తు సమస్యను క్లిష్టతరం చేస్తున్నారు. తెలంగాణలోని అనేక పబ్లిక్ రంగ సంస్థలు చివరికి మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ ఆస్తిపాస్తులు ప్రధానంగా అన్ని సంస్థలకు చెందిన స్థలాలు అత్యంత విలువతో కూడినవే. హైదరాబాద్ నగరంలోనూ శివారుల్లోనూ ఉన్న ఈ సంస్థల స్తలాలకు అధిక రేటు లభిస్తుంది. వాటన్నింటిని రెండు రాష్ట్రాలు పంచుకోవాల్సిందేనని ఎపి పట్టుబడితే ఈ సమస్య పరిష్కారానికి అత్యధిక సమయమే పడుతుందని భావిస్తున్నారు. ఎపి వాదనపై తెలంగాణ కూడా కోర్టులను ఆశ్రయిుందని దీంతో వాటి పరిష్కారానికి ఏళ్లు పడుతుందని అంటున్నారు. కేవలం నగదు పంపిణీకి తమకు అభ్యంతరం లేదని తెలంగాణ అధికారులుచెబుతున్నారు. కానీ స్థలాల విలువ అత్యధికంగా ఉన్నందున దీన్ని ఆదాయ వనరుగా ఎపి భావిస్తున్నది. అయితే ఎపిలో ఉన్న పబ్లిక్ రంగ సంస్థల ఆస్తిపాస్తులను తాము అడగమని, అదే విధంగా తెలంగాణలోని సంస్థల విషయంలోనూ ఎపి అదే దారిలో పయనించాలని తెలంగాణ అధికారుల అభిప్రాయంగా ఉంది.

సిఎస్‌ల మీటింగ్ వాయిదా నష్టమన్న ఎపి

ఆంధ్రప్రదేశ్‌తో పోల్చుకుంటే తెలంగాణకు పెద్దగా సమస్యలు అంత పెద్దవి కావని, కడుపులో చల్ల కదలకుండా తెలంగాణ ఉందని ఎపి అధికారుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అత్యంత కీలకంగా భావించినందునే పలు ముఖ్య శాఖల అధికారులను కూడా ఈ మీటింగ్‌కు ఆహ్వానించిందని ఎపి ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. రైల్వే బోర్డు చైర్మన్‌తోపాటు పలు ప్రభుత్వ శాఖల కార్యదర్శులకు ఆహ్వానాలు పంపారు. కేంద్ర ఉన్నత విద్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి, జలవనరుల శాఖ కార్యదర్శి, పారిశ్రామిక విధానం, ప్రమోషన్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి, కేంద్ర ఎక్స్‌పెండీచర్(ప్రభుత్వ వ్యయం) శాఖ కార్యదర్శి, షిప్పింగ్ ట్రాన్స్‌పోర్టు శాఖ కార్యదర్శి, పెట్రోలియం, సహజవాయువు శాఖ కార్యదర్శి, స్టీల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి, రోడ్డు-ట్రాన్స్‌పోర్టు శాఖ కార్యదర్శిలను కూడా హోం మంత్రిత్వ శాఖ ఈ సమావేశానికి ఆహ్వానించింది. వీరితోపాటు న్యూఢిల్లీలోని ఎపిభవన్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్లను కూడా ఈ మీటింగ్ పిలిచారు. అయితే మీటింగ్ వాయిదా పడిన విషయాన్ని కూడా తిరిగి వీరందరికీ పంపిన లేఖలో తెలిపారు. హస్తినలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి డిస్ప్యూట్ రిసల్యూషన్ కమిటీ(వివాదాల తీర్మాన కమిటీ) అనే పేరుపెట్టారు. కేంద్ర హోం శాఖ కార్యదర్శి అధ్యక్షతన ఈ సమావేశాన్ని ప్రతిపాదించామని, అయితే దీనిని వాయిదా వేయడంతోపాటు తర్వాతి మీటింగ్ తేదీ, సమయాన్ని తర్వాత వివరిస్తామని అండర్ సెక్రటరీ ఎకె మనిష్ వారికి లేఖ రాశారు.

ఈ మేరకు కీలకమైన కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమావేశం జరిగి ఉంటే తెలంగాణ, ఎపి రాష్ట్రాల మధ్య ఉన్న వివాదలతోపాటు ఎపికి సంబంధించిన పలు సమస్యలు కూడా చర్చకు వచ్చి వాటి పరిష్కారానికి దోహదపడి ఉండేవని ఎపి అధికారులు భావిస్తున్నారు. ఎపికి ప్రత్యేక హోదా కావాలని, లేదా ప్యాకేజీ ప్రకటించినప్పటికీ నిధులు రాలేదని ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పెద్దయెత్తున ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో ఈ మీటింగ్ ఢిల్లీలో జరిగి ఉంటే ఎపి అవసరాలపై కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత స్పష్టత వచ్చేదని ఎపి ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు. అందుకే ఎపికి ఉన్నంత తొందర తెలంగాణలేదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన జరిగిన సమయాల్లో ఇతర ప్రాంతాల్లోనే రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఇదే విధంగా కొనసాగాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో పదేళ్ల కాలం గడిచినా ఇంకా పలు ఇబ్బందులు ఆ రెండు రాష్ట్రాల మధ్య ఇప్పటికీ చొనసాగుతున్నాయని ఎపి, తెలంగాణ విషయంలోనూ ఇదే విధంగా తీవ్ర జాప్యం జరగక తప్పదని ఆయన ప్రస్తావించారు.



సిఎం కెసిఆర్‌ను పరామర్శించడానికి గురువారం ప్రగతిభవన్‌కు వచ్చిన గవర్నర్ నరసింహన్ దంపతులు

SINGAM KUIL VIOLET THURSDAY Draw No:141 DrawDate on:22/02/18	
SINGAM SERIES	KUIL SERIES
1st Prize Rs.50,000/- 866183	1st Prize Rs.50,000/- 119845
2nd Prize Rs.7,000/- 77874	2nd Prize Rs.7,000/- 35844
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
06132 07915 08674 11362 36863	04418 19362 27726 40880 49350
42515 49742 66322 69012 82945	65021 70112 76324 77030 88806
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0485 1859 2275 2591 3473 3726 4137	0801 3143 4152 4252 4924 5175 6172
8379 8715 8964	6503 8671 9138
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0049 0126 1149 2302 4913 5102 5733	0181 2758 2957 4656 5103 5110 6938
6849 7444 9614	7256 7531 9862
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0037 1523 2913 4734 6058 7079 8952	0294 1995 3155 4598 6308 7950 8945
0086 1530 3461 4836 6077 7144 9155	0411 2093 3231 4748 6414 7972 9039
0229 1593 3528 4944 6094 7225 9346	0412 2154 3359 4997 6434 8078 9204
0239 1606 3693 4945 6215 7515 9537	0506 2210 3408 5262 6461 8158 9410
0281 1829 3858 5051 6219 7565 9584	0764 2234 3431 5268 6598 8159 9424
0313 2163 3868 5055 6229 7638 9716	1080 2315 3544 5396 6601 8186 9490
0386 2392 3963 5075 6374 7900 9796	1208 2413 3572 5434 6674 8332 9572
0454 2566 4203 5094 6392 7905 9823	1426 2457 3736 5507 6708 8335 9651
0934 2579 4230 5154 6532 7932 9856	1599 2505 3996 5596 6935 8462 9740
0970 2612 4283 5234 6602 8026 9997	1742 2659 4067 5639 6972 8596 9788
1200 2624 4295 5584 6621 8097	1826 2800 4227 5646 7332 8660
1244 2632 4315 5780 6748 8302	1827 2879 4359 5821 7398 8684
1252 2860 4365 5825 6766 8735	1841 2961 4401 6005 7514 8832
1273 2861 4509 5838 6844 8880	1904 3095 4549 6066 7741 8833
1432 2890 4513 5919 6862 8928	1916 3124 4571 6248 7867 8888

ROSA DEER PLATINUM THURSDAY Draw No:141 DrawDate on:22/02/18	
ROSA SERIES	DEER SERIES
1st Prize Rs.50,000/- 647666	1st Prize Rs.50,000/- 963984
2nd Prize Rs.7,000/- 25362	2nd Prize Rs.7,000/- 75716
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
04232 16512 19944 20477 31893	04322 10809 18004 21639 23133
37880 59631 63254 73720 79672	33068 40837 86000 90231 90639
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0392 3076 3437 3703 4384 4708 5132	0470 1034 1965 2959 3699 3759 4902
7338 9191 9840	6916 7494 8414
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
2369 2972 3438 3475 3493 4081 4155	0492 1211 2516 2706 2728 4895 7072
4614 6075 8144	7239 9587 9619
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0020 0997 2344 4058 5413 7424 8737	0152 1942 3347 4819 6280 7290 8778
0041 1078 2469 4064 5536 7669 8899	0165 1951 3442 4831 6471 7417 9017
0115 1117 2493 4138 5693 7731 9333	0193 1989 3650 4929 6475 7490 9123
0227 1205 2801 4213 5726 7937 9374	0322 2039 3843 4931 6644 7699 9299
0475 1253 2979 4231 5827 8130 9535	0382 2091 3871 5017 6690 7725 9375
0493 1290 3055 4371 5958 8131 9660	0429 2218 3882 5108 6701 7787 9437
0499 1391 3164 4389 6124 8138 9762	0461 2381 3985 5139 6729 8018 9480
0582 1574 3182 4397 6398 8146 9769	0558 2526 4036 5492 6781 8195 9489
0690 1750 3198 4414 6402 8326 9841	0667 2593 4088 5522 6833 8226 9565
0698 1772 3287 4424 6480 8445 9935	1298 2649 4270 5667 6912 8230 9595
0798 1785 3449 4432 6941 8526	1306 2870 4325 5856 7016 8287
0822 2098 3554 4616 6952 8549	1619 2877 4495 5917 7032 8311
0831 2203 3836 4665 7019 8639	1725 2939 4519 5952 7039 8340
0865 2207 3855 5079 7042 8661	1747 3061 4719 6134 7111 8539
0950 2332 3990 5176 7328 8665	1761 3065 4723 6233 7280 8546

THANGAM NALLANERAM GAME THURSDAY Draw No:141 DrawDate on:22/02/18	
THANGAM SERIES	NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 729235	1st Prize Rs.50,000/- 721450
2nd Prize Rs.7,000/- 65517	2nd Prize Rs.7,000/- 48343
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
00327 34677 35305 48298 52373	08216 12894 22021 23292 26416
52463 62814 67906 88416 89654	52370 60282 61249 76105 80159
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0712 1040 1316 1512 2963 5227 5679	0251 1265 4170 4838 5040 5340 6419
6158 6853 8706	6957 7839 8707
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1614 3293 4533 4597 4724 4865 7018	0014 2885 3705 4455 4473 5090 6155
7415 7545 8488	7254 8029 9900
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0123 1586 3093 4868 6327 7680 8818	0045 1272 3152 4471 6939 8005 9257
0315 1677 3101 4921 6356 7684 8948	0209 1631 3432 4760 7200 8182 9349
0316 1695 3115 4925 6795 7789 9032	0268 1842 3453 4941 7272 8330 9357
0471 1723 3179 5358 6802 7802 9159	0353 1849 3490 5121 7320 8347 9724
0629 1848 3211 5393 6940 7992 9285	0406 1851 3538 5201 7421 8447 9739
0719 2001 3314 5428 6942 8192 9363	0516 1895 3575 5371 7535 8496 9827
0811 2188 3518 5475 7112 8240 9372	0572 1937 3630 5400 7572 8527 9858
0991 2215 3608 5624 7154 8308 9601	0683 2037 3660 5590 7707 8538 9861
1092 2239 3991 5640 7156 8328 9912	0833 2078 3711 5676 7720 8551 9879
1156 2249 4007 5717 7188 8507 9917	0855 2365 3753 5794 7854 8697 9931
1226 2348 4247 5898 7392 8521	0885 2386 3792 6031 7897 8713
1259 2615 4399 6053 7464 8614	0943 2451 3839 6159 7922 8750
1365 2765 4727 6119 7544 8712	1029 2491 3928 6645 7956 8795
1558 2878 4766 6221 7664 8739	1135 2565 4404 6774 7966 8907
1568 3038 4841 6290 7673 8748	1195 2858 4439 6886 8001 9169

KUMARAN VISHNU FIRE THURSDAY Draw No:141 DrawDate on:22/02/18	
KUMARAN SERIES	VISHNU SERIES
1st Prize Rs.50,000/- 723452	1st Prize Rs.50,000/- 567892
2nd Prize Rs.7,000/- 96827	2nd Prize Rs.7,000/- 59514
3rd Prize Rs.3,500/-	3rd Prize Rs.3,500/-
04187 05142 15949 47012 65928	05000 11550 18797 20749 46851
70166 78572 85726 96108 98936	75326 82082 88034 95786 96560
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0140 0347 0783 2643 3591 4982 7219	1666 2388 3336 3922 4035 4037 5450
8291 8470 9476	6174 7107 9751
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0898 2179 2422 3420 6441 7243 7877	2681 2988 3633 3661 4527 6222 7310
8380 9145 9240	7904 8898 9337
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0033 1436 2550 4319 6170 7962 9108	0122 2521 3819 4824 6087 7368 8788
0254 1458 2762 4354 6539 8243 9192	0336 2597 3887 4970 6171 7380 8865
0468 1479 2774 4443 6600 8249 9205	0348 2660 3923 5003 6187 7432 8973
0505 1486 2840 4559 6773 8318 9293	0674 2793 3944 5036 6212 7472 8975
0659 1559 2932 4897 6897 8389 9643	0772 2822 4053 5158 6283 7539 9258
0720 1664 3014 4917 6930 8413 9687	1309 2954 4284 5198 6354 7548 9325
0765 1830 3165 5112 7180 8635 9786	1328 3003 4340 5230 6511 7981 9540
0784 1832 3172 5424 7228 8708 9798	1674 3171 4358 5236 6529 8113 9789
0807 1906 3178 5688 7270 8721 9806	1692 3203 4387 5247 6544 8183 9790
0981 2034 3495 5871 7319 8828 9984	1709 3275 4501 5427 6627 8209 9896
0992 2243 3511 5926 7379 8863	2145 3355 4637 5448 6807 8248
1057 2322 3515 5972 7438 8874	2304 3405 4743 5505 6963 8404
1086 2342 3778 6092 7455 8933	2317 3550 4768 5516 7142 8662
1229 2445 4068 6099 7648 8950	2371 3673 4770 5954 7227 8730
1342 2535 4197 6145 7727 9046	2507 3760 4787 5957 7260 8770

వారం - వర్జ్యం

23-2-2018 శుక్రవారం
హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
ఫాల్గుణమాసం శుక్లపక్షం
అష్టమి రా. 12.43
కృత్తిక మ. 12.43
రా. ఉ. 10.30-12.00
యమ. మ. 3.00-4.30
వ. తె. 3.53-5.24వ

19 వేల ఎకరాల్లో 'ఫార్మా'

>> ల్యాబోరేటరీస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, నోవార్టిస్ ఇండియా అధ్యక్షుడు జావెద్ జియా,డెలాయిట్ వైస్ చైర్మన్ గ్రేగోరెరే తదితరులు పాల్గొంటారు. 23వ తేదీన జరిగే సెషన్‌లో కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి సురేశ్‌ప్రభు,మంత్రి కెటిఆర్ పాల్గొననున్నారు. ప్రపంచ మార్కెట్‌లో వస్తున్న మార్పులు,అందుకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. హెచ్ఐసిసిలో ఫార్మా అనుబంధ రంగాలపై ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. 50కి పైగా దేశాలకు చెందిన కార్పొరేట్ కంపెనీలు తమ ఉత్పత్తులు,యంత్ర పరికరాలను ప్రదర్శించనున్నాయి. సదస్సు ప్రారంభ సమయంలో సాండ్ ఆర్ట్ అందరినీ అలరించింది. బయో ఏషియో ప్రయాణాన్ని సాండ్ ఆర్ట్‌లో అద్భుతంగా వివరించారు. 2004 నుంచి లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్‌లో హైదరాబాద్ ప్రపంచ గుర్తింపును సాధించిన అంశాన్ని ప్రధానంగా తీసుకుని ఈ సాండ్ ఆర్ట్‌ను గీశారు. స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తకు జీనోమ్ వ్యాలీ అవార్డు ప్రతిష్టాత్మక జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డుకు ఈ ఏడాది స్విట్జర్లాండ్‌కు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ మైఖేల్-ఎన్-హాల్ ఎంపికయ్యారు. సదస్సు ప్రారంభ వేదికపై మంత్రి కెటిఆర్ ఆయనకు అవార్డును ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మలేషియాకు చెందిన ఇన్వెస్ట్ సెలంగర్ సంస్థ మధ్య ఒప్పందం జరిగింది.

తెలుగు రాష్ట్రాల సిఎస్‌లకు

ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల సిఎస్‌లకు ఎన్‌హెచ్‌ఆర్‌సి(నేషనల్ హ్యూమన్ రైట్ కమిషన్) నోటీసులు జారీ చేసింది. ప్రైవేటు, కార్పోరేటు కళాశాలల్లో విద్యార్థులపై ఒత్తిళ్లే ఆత్మహత్యలకు దారితీసున్నాయంటూ సుప్రింకోర్టు న్యాయవాది శ్రవణ్‌కుమార్ ఎన్‌హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి నాలుగు వారాల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై పూర్తిస్థాయిలో నివేదికను సమర్పించాలని తెలుగు రాష్ట్రాల సిఎస్‌లను ఆదేశించింది.

అవినీతిలో మన ర్యాంకు 81

>> ఉన్నాయని హెచ్చరించింది. అవినీతిలో అత్యంత భారీస్థాయిలో ఉన్నప్పటికీ కనీసం పత్రికా స్వేచ్ఛపరంగా కూడా అధ్వాన్నంగా ఉన్నాయి. ఈదేశాల్లోనే జర్నలిస్టులు ఎక్కువ హత్యలకు గురైనట్లు సమాచారం. గడచిన ఆరేళ్లలో 15 మంది జర్నలిస్టులు అవినీతి కథాంశాలపై పనిచేసిన వారిని హత్యచేసారని జర్నలిస్టుల పరిరక్షణ కమిటీ(సిపిజె) వెల్లడించింది. తాజా ర్యాంకింగ్‌లో న్యూజిలాండ్, డెన్మార్క్ దేశాలు అత్యంత గరిష్టస్థాయిలో ఉన్నాయి. 89, 88 ర్యాంకుల్లో ఉన్నట్లు అంచనావేసింది. ఇతరత్రాచూస్తే సిరియా, దక్షణ సూడాన్; సోమాలియా దేశాలు 14,12, 9 ర్యాంకుల్లో ఉన్నట్లు వెల్లడించింది. చైనార్యాంకకుపరంగాచూస్తే 77వ ర్యాంకులో ఉంది. బ్రెజిల్ 96వ ర్యాంకులో ఉంది. రష్యా 37నుంచి 135వ స్థానంలోనికి వెళ్లింది. 29 స్కోరింగ్‌లోఉన్నట్లు వెల్లడించింది. పత్రికాస్వేచ్ఛ, ఇతర స్వచ్ఛందసంస్థలు వంటి వాటివిషయంలో కూడా అవినీతి ఎక్కువగా ఉన్నట్లు అంచనావేసింది. సిపిజె పరంగాచూస్తే గడచిన ఆరేళ్లలో పదిమంది జర్నలిస్టుల్లో తొమ్మిదిమందికిపైగా చంపివేసారు. అవినీతిపరంగా మాట్లాడేందుకు ఏ కార్యకర్తకానీ, జర్నలిస్టు కానీ ఎక్కడా భయపడటంలేదని, ప్రస్తుతం వస్తున్న కథనాలు మీడియాసాహసోపేతమైన నిర్ణయాలేనని ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ వస్తున్నట్లు ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ మేనేజింగ్‌డైరెక్టర్ పాట్రిసియా మోరిరా వెల్లడించారు. నిర్భయంగా మాట్లాడేవారికి భద్రత, రక్షణ కల్పించాల్సిన బాద్యత ప్రస్తుత సమాజంపై ఉందన్నారు.



గురువారం రాష్ట్రపతి భవన్‌లో ప్రిన్స్ కరీం ఆగాఖాన్ రాష్ట్రపతి కోవింద్‌తో భేటీ అయిన దృశ్యం

'రోటోమాక్' పెన్నుల కొఠారీ అరెస్టు

>> ధోరణితోను తప్పించుకునేవిధంగా ఉన్నాయని అందువల్లనే వారిని అధికారికంగా అరెస్టుచేసి కస్టడీ విచారణచేయాల్సి ఉందని సిబిఐ అధికార ప్రతినిధి వెల్లడించారు. వరుసగా నాలుగోరోజు సైతం కొఠారిని సిబిఐ అధికారులురపశ్నించినఅనంతరం అధికారులు అరెస్టులుచేయాలనినిర్ణయించారు. కాన్పూర్‌లోని ఆయననివాసం, కార్యాలయాల్లో సోదాలు చేసిన అనంతరం సిబిఐ అరెస్టులుచేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడా ఇచ్చిన ఫిర్యాదుపై సిబిఐ కేసు నమోదుచేసింది. బిఒబితోపాటు మరికొన్ని బ్యాంకుల కన్సార్టియంకు రుణాలు తీసుకుని ఎగవేసారన్న ఫిర్యాదులున్నాయి. అంతేకాకుండా నిధులదుర్వినియోగం, ఫెమా నిబంధనల ఉల్లంఘన కింద కేసులు నమోదయ్యాయి. మొత్తం బ్యాంకులన్నింటికీ కలిపి వడ్డీతో సహా రూ.3695 కోట్లు బకాయిపడ్డారు. రొటోమాక్‌గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు విక్రమ్‌కొఠారి, ఆయన సతీమణి సాధనా కొఠారి, కుమారుడురాహుల్‌కొఠారి, బ్యాంకు అధికారులు కొందరినినిందితులుగా చేర్చారు. అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కూడా మనీలాండరింగ్ ఆరోపణలపై కొఠారిలను విచారిస్తోంది. ఆదాయపు పన్నుశాఖ ఇప్పటికే కొఠారి స్థిరాస్తులను అటాచ్‌మెంట్‌చేసింది. కాన్పూర్, అహ్మదాబాద్; గుజరాత్‌లలోని ఆస్తులన్నీ అటాచ్ చేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడా తన ఫిర్యాదులో రొటోమాక్ ఓవర్సీస్‌సప్లయిర్స్, అండ్ బయర్స్ హాంకాంగ్, దుబాయి, షార్జా శాఖలు మూసివేసినట్లుగా ఉన్నాయని తేలడంతో బ్యాంకు సిబిఐకి ఫిర్యాదులుచేసింది. ప్రమోటర్లు నకిలీ వాణిజ్యం దందా నిర్వహిస్తున్నట్లుఆరోపించింది. పంజాబ్‌నేషనల్‌బ్యాంకులో రూ.11,400 కోట్లనీరవ్‌మోడీకుంభకోణం తదనంతరమే విక్రమ్‌కొఠారి ఉదంతం వెలుగుచూడటంతో బ్యాంకులపై విశ్వాసం సన్నగిల్లుతున్నదని ఆర్థికరంగ నిపుణులసైతం వ్యాఖ్యానిస్తున్నారు.

పాలమూర్‌లో ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి

పనిచేయని ఏజెన్సీల తొలగింపు,కొత్త వాటికి కేటాయింపు

ఖరీఫ్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల నుంచి పూర్తి ఆయకట్టు

నేడు, రేపు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో హరీష్ పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తి చేసి నాలుగు ప్రాజెక్టుల కింద నిర్ణీత ఆయకట్టుకు నీరివ్వాలని ఆయన చెప్పారు. శుక్ర,శనివారాల్లో రెండు రోజుల పాటు పాలమూరు జిల్లాలో తాను పర్యటించనున్నట్లు మంత్రి ప్రకటించారు. పాలమూరులోని నాలుగు ప్రాజెక్టుల పురోగతిని హైదరాబాద్‌లోని జలసౌధలో ప్యాకేజీల వారీగా సూ క్ష్మ స్థాయిలో మంత్రి సమీక్షించారు. శుక్రవారం రాత్రి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌ల పాలమూరు ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించను న్నట్లు మంత్రి హరీష్‌రావు చెప్పారు. ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల పనులకు చెందిన పెండింగ్ భూసేకరణ, ఇసుక రీచ్‌ల సమస్య తదితర సమస్యలను సమావేశంలో చర్చించనున్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమ, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉండటం పట్ల మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే భూసేకరణ పనులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల పనులను షెడ్యూల్ ప్రకారం చేయకుండా జాప్యం చేస్తున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. పాలమూరు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నత్తనడకన పనిచేస్తున్న ఏజెన్సీలను 60 నిబంధన కింద తొలగించి,వేరే ఏజెన్సీలకు పనులు అప్పగించాలని అధికారులకు చెప్పారు. కల్వకుర్తి నుంచి నీటి విడుదల కొనసాగుతున్నందున గత మూడు నెలలుగా నిర్మాణ పనులకు అంతరాయం ఏర్పడిందని ఇరిగేషన్ ఇంజనీర్లు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నెలాఖరులో నీటి విడుదలను నిలిపి పనులను వేగవంతం చేయాలని మంత్రి కోరారు. కల్వకుర్తి లిఫ్ట్-3లో నాలుగు పంపులు పనిచేస్తున్నా యని,5వ పంపు బిగింపు పనులను వేగవంతం చేసి మార్చి చివరికల్లా పూర్తి చేయాలని హరీష్‌రావు ఆదేశించారు. లిఫ్ట్2 నుంచి లిఫ్ట్3 వరకు తవ్విన టన్నెల్‌లో 1.2 కిలోమీటర్ల లైనింగ్ పనులను జూలై వరకు పూర్తి చేయాలని చెప్పారు. జూలై తర్వాత ఏజెన్సీలకు గడువు పెంచేది లేదని మంత్రి స్పష్టం చేశారు. కాలువల కట్ల 2 మీటర్ల ఎత్తును పెంచే చర్యలు చేపట్టాలని మంత్రి హరీష్‌రావు కోరారు.కాలువలలో పూడిక తొలగింపు, ఇతర శిథిలాలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అన్నారు. డి-82 కాలువ తవ్వకం పనులను జూలై వరకు పూర్తి చేయాలన్నారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో పూర్తి ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలని మంత్రి హరీష్‌రావు సూచించారు. కల్వకుర్తి,భీమ,నెట్టెంపాడు,కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల కింద ఇప్పటికే 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు మంత్రి చెప్పారు. కల్వకుర్తి నుంచి 3.75 లక్షల ఎకరాలకుగాను 2.50లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చినట్లు హరీష్‌రావు తెలిపారు. భీమ కింద 2 లక్షల 3వేల ఎకరాలకుగాను 1 లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చినట్లు వెల్లడించారు. నెట్టెంపాడు కింద 2 లక్షల ఎకరాలకుగాను లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చినట్లు చెప్పారు. కోయిల్‌సాగర్ కింద 50వేల ఎకరాలకుగాను 20వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చినట్లు ఇరిగేషన్ మంత్రి వివరించారు.అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 15వేల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో తలపెట్టినున్న చంద్రసాగర్ ఎక్స్‌టెన్షన్ కెనాల్ నిర్మాణ పనుల ఆమోదానికి ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపించాలని మంత్రి హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ ఈఎన్సీ మురళీధర్‌రావు,మహబూబ్‌నగర్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ ఖగేందరరావు,ఎస్‌ఈలు భద్రయ్య, రఘునాధరావు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మార్చి 13న ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్రవ్యాప్త బంద్

పంజాగుట్ట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో మార్చి 13న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఈ మేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తమను మోసం చేసిందన్నారు. 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పిన బిజేపి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. మేకలను, పులులను ఒకే చోట ఉంచి రిజర్వేషన్‌లు అమలు చేయడం వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతోందన్నారు. వర్గీకరణ డిమాండ్‌తో నిర్వహించనున్న బంద్‌కు అన్ని పార్టీల మద్దతును కోరామన్నారు. ఇప్పటికైన పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును పెట్టాలని లేనిపక్షంలో ఊరుకునేది లేదని హెచ్చరించారు.

రాష్ట్రంలో మార్చి 19 నుంచి ఏప్రిల్ 19 వరకు విద్యార్థులకు ఉచిత నీట్, ఎంసెట్, జెఇఇ కోచింగ్

హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: ఈ వేసవిలో శిక్షణా కార్యక్రమం మార్చి 19 నుంచి ఏప్రిల్ 19 వరకు పాత పది జిల్లా కేంద్రాల్లో 50 మంది బాలురు, మరో 50 మంది బాలికలతో ఉచిత నీట్, ఎంసెట్, జేఈఈ కోచింగ్ కేంద్రాలను నిర్వహిస్తామని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి డా.ఎ.అశోక్ ప్రకటించారు. విద్యార్థులకు ఏప్రిల్ 20 నుండి 30 వరకు ఆన్‌లైన్ ప్రాక్టీసింగ్ కొరకు ప్రతిసెంటర్ నుండి ఐదుగురుని ఎన్నుకుని 10 రోజులు ఆన్‌లైన్ శిక్షణ అందజేస్తామన్నారు. గురువారం తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నీట్, ఎంసెట్, జేఈఈ శిక్షణ కార్యక్రమంలకోసం అధ్యాపకులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి అశోక్ అధ్యక్షత వహించగా, తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ డైరెక్టర్ ఏ. సత్యనారాయణరెడ్డి, కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి పివిఆర్‌కే మూర్తి, గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ ప్రెసిడెట్ డా. మధుసూధన్‌రెడ్డి, సెక్రెటరీ జనరల్ కె. కృష్ణకుమార్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రభుత్వకాలేజీల అధ్యాపకులకు నీట్, ఎంసెట్, జేఈఈల పరీక్షలకు ఎలా విద్యార్థులను సమాయత్తం చేయాలో తగినసూచనలు,సలహాలు, మెళకువలను అధ్యాపకులకు ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో అందజేశారు. ఈసమావేశంలో మోడల్ స్కూల్స్ డైరెక్టర్ ఏ. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత శిక్షణ కాలంలో స్టేట్ మోడల్ స్కూల్స్ వారు విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలను అందజేస్తామన్నారు. గుణశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీలకు ప్రహారీగోడలు, మరుగుదొడ్లు ఫర్నిచర్, ఇతర సౌకర్యాలను, విద్యార్థులకు కల్పించడంలో ఆర్థిక సాయం అందజేస్తామన్నారు.పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందజేస్తామన్నారు. ఈసందర్భంలో శిక్షణా విషయమై తగిన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. డా. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ స్వచ్ఛందంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఉచితంగా విద్యార్థులకు వేసవిలో నిర్వహించే నీట్, ఎంసెట్, జేఈఈలకు శిక్షణ అందజేస్తారని ప్రకటించారు. తెలంగాణ ఇంటర్‌బోర్డు కార్యదర్శి డా.ఎ.అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేయటంలోభాగంగా పక్కాభవనాల నిర్మాణాలు, ప్రహారిగోడల నిర్మాణాలు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ల్యాబ్స్ పరికరాలు, ఆట పరికరాలు సమకూర్చడం జరిగిందన్నారు. బయోమెట్రిక్‌ద్వారా ఉచిత విద్య, పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు అందజేస్తామన్నారు. ప్రభుత్వ కాలేజీల బలోపేతానికి అధ్యాపకులు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అడ్మిషన్స్, విద్యార్థులకు బోధన విషయంలో ఎంతో మెరుగ్గా పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ పాటవాలను వెలికితీసి వారికి బంగారు భవిష్యత్తు అందించంలో వారి కలలను సాకారంచేయడంలో భాగంగా మంత్రి శ్రీహరి ఆలోచనలకూ అనుగుణంగా విద్యార్థులకు నీట్, ఎంసెట్. జేఈఈలకు తగిన శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి జాతీయ పోటీపరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ ముందుకొచ్చి తాము విద్యార్థులకు ఉచితంగా సామాజిక బాధ్యతతో ఎలాంటి ఫలాపేక్ష లేకుండా నీట్, ఎంసెట్, జేఈఈ కోచింగ్ ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు అభినందిస్తున్నానని అశోక్ వెల్లడించారు.

తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయంగా

కోఠిఉమెన్స్‌కళాశాల

సిఎం కెసిఆర్ ఆమోదంతో వచ్చే విద్యాసంవత్సరం నుంచే ప్రారంభం: మంత్రి కడియం



కోఠి కళాశాలలో తనిఖీ చేస్తున్న ఉపముఖ్యమంత్రి కడియంశ్రీహారి

గోషామహల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహారి ఆకస్మికంగా కోఠిలోని ఉమెన్స్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం నేరుగా ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయానికి వెళ్లారు. అక్కడినుంచి ప్రిన్సిపల్, అద్యాపకులతో కలిసి కళాశాల ప్రాంగణాన్ని తిరగి పరిశీలించారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి అనువైన స్ధలమన్నారు. ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఆమోదముద్ర వేయించనున్నట్లు చెప్పారు. కళాశాలలో ఉన్న వసతులను కూడా పరిశీలించారు. భోధనా తీరుపై, విద్యావిధానంపై విద్యార్ధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరం నడ్డిబోడ్డున ఉన్న కోఠి ఉమెన్స్ కళాశాల సుమారుగా 40 ఎకరాల్లో విస్తరణలో ఉందన్నారు. కళాశాలలో వసతులు కూడా పర్వాలేదన్నారు. ఈ కళాశాల్లో 31 జిల్లాల విద్యార్థీనులున్నారన్నారు. వీరితోపాటు విదేశాలకు చెందిన చాలావరకు విద్యార్ధినులు కూడా చదువుతున్నట్లు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉండేదన్నారు. రాష్ట్రం వేరైన తరువారత తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఉండాలనేది ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుబంధ కాలేజీకి 37కోట్ల రూపాయలను మంజూరు చేయడంతో కళాశాలలో వివిద అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు చెప్పారు. అధికారులు నివేధిక ఇచ్చిన తరువాత కావాల్సిన వసతులను కూడా కల్పిస్తామన్నారు. ఇదే విషయాన్ని కేంద్రమానవ వనరులఅభివృద్ధిశాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ప్రస్తుతం కోఠి ఉమెన్స్ కళాశాలలో 42 యు.జి కోర్సులు, పిజికోర్సులు నడుస్తున్నాయన్నారు. కడియంశ్రీహారి వెంట ఉన్నతావవిద్యాశాఖ కమీషనర్ నవీన్‌మిట్టల్, ఉస్మానియా విశ్వవిద్యాలయం విసి. రామచంద్రం, రిజిస్ట్రార్ గోపాల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్‌ప్రశాంత్ ఆత్మ, కళాశాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు పెడితేనే ఎంఒయు

- పరిశీలన, చర్చలు తరువాతే ఒప్పందాలు - ఎపి రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయం

ఉత్తరాంధ్ర ప్రతినిధి, ప్రభాతవార్త: రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ఆసక్తి కనబరిచిన పారిశ్రామిక సంస్థల అన్నింటితో ఇకపై అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయరాదని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. అవగాహన ఒప్పందాల మీద సంతకాలు చేసిన తరువాత వెనక్కుతగ్గుతున్న సంస్థల సంఖ్య పెరుగుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. దీంతో ఈనెల 24 నుంచి 26 వరకూ విశాఖ వేదికగా జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకోనున్న అవగాహన ఒప్పందాల సంఖ్య గణనీయంగా తగ్గనున్నది. పరిశ్రమలు స్థాపించడానికి ఆసక్తి చూపించిన సంస్థలు దీనికి సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేసిన తరువాతనే చర్చలతో ముందుకు వెళ్ళాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2016, 2017లలో విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో 876 అవగాహన ఒప్పందాలు కుదిరాయి. వీటిలో 2017లో జరిగిన సదస్సులో 586 ఒప్పందాలు కుదరగా మిగిలిన 290 ఒప్పందాలు 2016లో జరిగాయి. అయితే వీటిలో ప్రభుత్వం తాజాగా నిర్వహించిన పరిశీలనలో 306 అవగాహన ఒప్పందాలు కార్యరూపం దాల్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని తేలింది. భాగస్వామ్య సదస్సుపై ప్రతిపక్షం నుంచి వస్తున్న విమర్శలను తిప్పి కొట్టేందుకు, వాస్తవ పెట్టుబడులు వచ్చేలా చూడడానికి ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకుంది. దీంతో విశాఖ వేదికగా జరగనున్న మూడవ భాగస్వామ్య సదస్సులో గత రెండు సదస్సులో జరిగిన విధంగా కాకుండా ఎంపిక చేసిన పారిశ్రామిక సంస్థలతో మాత్రమే అవగాహన ఒప్పందాలను కుదుర్చుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజా పరిస్థితులతో ఈఏడాది 400 అవగాహన ఒప్పందాలపై మాత్రమే సంతకాలు చేసే అవకాశాలు ఉన్నాయి. వీటి ద్వారా రాష్ట్రాలకు 3లక్షల కోట్ల రూపాయల విలువ చేసే పెట్టుబడులు వస్తాయని అంటున్నారు. సదస్సు ప్రారంభమయ్యే నాటికి మరికొన్ని సంస్థలను గుర్తించి వాటితో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు చెపుతున్నాయి.

పాతాళంలో పచ్చ బంగారం ధర

క్వింటాల్‌కు రూ. 8 వేల నుండి రూ. 3500 వరకు తగ్గిన వైనం

లబోదిబోమంటున్న పసుపు రైతులు, పసుపు పంట ఒక ఎకరానికి 1 లక్ష వరకు ఖర్చు

మార్కెట్‌లో పసుపు పంట విక్రయిస్తే ఎకరానికి 70వేలు మాత్రమే

ఎకరాకు 30వేలు నష్టపోతున్న రైతులు, ప్రభుత్వం మద్దతు ధర అందజేయాలని డిమాండ్

దిగుబడి ఎకరానికి 15 నుండి 20 క్వింటాళ్లు, నేడు ఆందోళనకు సిద్ధమౌవుతున్న రైతులు



ధర పడిపోవడంతో పసుపుకుప్పపై దిగాలుగా కూర్చున్న మహిళా రైతు

జగిత్యాల, ఫిబ్రవరి 22, (ప్రభాతవార్త ప్రతినిధి: అరుగాలం శ్రమించి పంటలు పండిస్తున్న రైతాంగానికి దిగుబడి వచ్చిన పంటను విక్రయిస్తే పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో లబోదిమోమంటున్నారు. పసుపు పంట సంవత్సర కాలం కష్టపడి పసుపు పంట పండించగా ఈ సంవత్సరం మొదటిలో 8వేల నుండి మొదలు కాగా గురువారం ఒకే సారి రూ. 3500 ధర పడిపోవడంతో పసుపు రైతులు తలలు పట్టుకోవడమే కాకుండా ప్రభుత్వ మద్దతు ధర అందజేయాలని జగిత్యాల జిల్లాలో పసుపు రైతులు ఆందోళనకు శుక్రవారం ఆదోళనకు సిద్దమయ్యారు. జగిత్యాల జిల్లాలో రైతులు సుమారు 45 నుండి 50 వేల ఎకరాలలో రైతులు పసుపు పంట పండిస్తుంటారు. జిల్లాలో లక్ష్మిపూర్, వెల్దుర్తి, ఇటిక్యాల తదితర గ్రామాల్లో పసుపును ప్రధాన పంటగా వేస్తుంటారు. ఒక సంవత్సర కాలం అందే ఈ పసుపుకు ఎకరాన ఒక లక్ష రూ.ల వరకు ఖర్చు వస్తుంది. దిగుబడులు మాత్రం 16 నుండి 20 క్వింటల్ల వరకు వస్తుంది. కాగా ఎండనక వాననక అహర్నిషలు శ్రమించి పసుపు పంట పండిస్తున్న రైతులు 3500 ధర పలకడంతో ఎకరాన ఖర్చు ఒక లక్ష పెడితె 70వేలు మాత్రమే రాగా ఎకరాన 30 వేల వరకు రైతు నష్టపోతున్నాడు. అంతే కాకుండా పసుపు విక్రయాలు జగిత్యాల ఉమ్మడి జిల్లాలో మార్కెట్ లేకపోవడంతో 100 కి.మీ.లు నిజామబాద్, పసుపు మార్కెట్‌కి వెళ్ళి విక్రయిస్తున్నారు. కాగా ఈ సంవత్సరం మొదటిలో క్వింటాల్‌కు పసుపు ధర 8 వేలు ఉండగా వారం రోజుల క్రితం 6వేలు 2 రోజుల క్రితం 5 వేలు ఒప్పుడు ఒకేసారి గురువారం రోజున 3500లు పలకడంతో రైతులు లబోదిబోమనడమే కాకుండా పసుపు అమ్మాలావద్దాఅని తికమకపడి తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారు. గత సంవత్సరం 8 వేల నుండి 10వేల పైన ఉండగా ఇంతకు ముందు 2 సంవత్సరాల క్రితం 10 వేల నుండి 12 వేల వరకు ఉండగా ఈ సంవత్సరం ఇంత ధర తక్కువగా ఉండడంతో రైతులు తీవ్ర అసహనానికి గురి అవుతున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా ఉన్న పొన్నం ప్రభాకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మార్క్‌ఫెడ్ ద్వారా పసుపును కొనుగోలు చేసారని, దానివల్ల రైతులకు లాభంతోపాటు వందల కి.మీ వెళ్ళి పసుపును అమ్ముకునే పరిస్థితి తప్పింది. ఇప్పటికైనా ప్రభుత్వం పసుపుకు మద్దతు ధరతోపాటు బోనస్ అందజేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో క్వింటాల్ పసుపుకు 1500 బోనస్ అందజేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ సంవత్సరం ప్రభుత్వం క్వింటాలుకు 15వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే జగిత్యాల జిల్లాలో వెంటనే పసుపు మద్దతు ధర కేటాయించాలని కోరుతూ రైతులు మూకుమ్మడిగా ట్రాక్టర్ల ద్వారా ర్యాలీగా నిరసన తెలుపుతు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడంతోపాటు ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్‌కు 15వేలు ప్రకటించకపోతె రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఉద్యమం చేపడుతామని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వార్త


చదువుని మించిన ధనం అన్నది లేనేలేదు. అది మంచి రోజులలో ఆభరణంగా ఉంటూ, చెడు రోజుల్లో ఆశ్రయాన్ని కల్పిస్తుంది.

-అరిస్టాటిల్

అప్పుల కోసం రైతాంగం తిప్పలు

ద్వేషం బలంగా ఉన్నప్పుడు విజ్ఞత లోపిస్తుందంటారు. వాస్తవాలు ఎలా ఉన్నా సరే నిజమేమిటో తమకే స్పష్టంగా తెలిసినా సరే ఏ అవకాశం దొరికినా, ప్రత్యర్థులను ఎలా అప్రతిష్టపాలు చేయాలన్న ఆరాటమే తప్ప రాజకీయపక్షాల్లో విజ్ఞత కన్పించడంలేదు. తాము ఏమి మాట్లాడుతున్నారో ఆ పలుకులను ప్రజలుఎంతవరకు విశ్వసిస్తున్నారో పట్టించుకోరు. వారి ధ్యేయం,లక్ష్యం ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టి లాభపడడమే. ఇలాంటి చర్యలు, మాటలు, ప్రకటనల వల్ల ఎంతటి అపహాస్యం పాలవుతున్నారో ఎంతో అనుభవం ఉన్న పెద్దలు కూడా గమనించకపోవడం దురదృష్టకరం. నష్టాల ఊబిలో కూరుకుపోతున్న వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించేందుకు శాయశక్తుల కృషి చేస్తామని అధికారంలో ఉన్నవారే కాదు ప్రతిపక్షంలో ఉన్నవారు కూడా ముక్తకంఠంతో వినిపిస్తుంటారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి ఎంతవరకు అమలు అవుతున్నాయి? క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఏమిటి? వ్యవసాయరంగం ఇంతటి సంక్షోభంలో కూరుకుపోవడానికి కారణాలు ఏమిటి?తదితర అంశాలపై సమగ్రమైన నిర్దిష్టమైన పరిశీలన, పరిశోధన లేకుండానే మాటల యుద్ధం చేస్తున్నారు. మీవల్లనే రైతాంగానికి ఈదుస్థితి దాపురించిందని, అధికార పక్షాన్ని ప్రతిపక్షాలు నిందిస్తుంటే ఇంతకాలం మీరు ఒరగబెట్టిన కార్యక్రమాలే ఈ పరిస్థితికి మూలకారణమని అంతకు ముందు అధికారంలో ఉన్న నేతలను ప్రస్తుతం అధికార పీఠం నుండి పాలకులు ప్రతిస్పందిస్తున్నారు. వాదనలు, ప్రతివాదనలే తప్ప క్షేత్రస్థాయిలో విషయాలు పరిశీలించి సమస్యలను పరిష్కరించేవైపు అడుగులు వేయడం లేదు. అన్నిటికంటే ముఖ్యంగా ఇప్పుడు వ్యవసాయరంగం ఎదుర్కొంటున్నది రుణవసతి. సకాలంలో రుణాలు అందడం లేదు. పంట రుణాలు రెన్యువల్ చేయడంలో కూడా కొన్ని బ్యాంకు యాజమాన్యాలు తీవ్రజాప్యం చేస్తున్నాయి. అప్పు పుట్టక రైతులుపడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. మరోకపక్క పాతబకాయిలు వసూలు చేసుకునేందుకు బ్యాంకర్లు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులపై తీవ్ర ఒత్తిడి పెంచుతున్నారు. అసలు అప్పుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. పూర్వీకుల నుంచి కూడా గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు ఏదో ఒక వ్యవస్థ ఏదో ఒక రూపంలో కొనసాగుతూ ఉండేది. ఆ గ్రామ అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధవడ్డీలు అంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు బస్తా రెట్టింపు వసూలు చేసే విధానం కూడా చోటు చేసుకుంది. ఈ నాగు అపరాధ వడ్డీ చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయి. దీన్ని నుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పుల బాధతో సతమతమైపోతున్న గ్రామీణపరిస్థితులు అర్థం చేసుకున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ పాలకులు 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. 1911 మార్చి పదిహేడున గుంటూరుజిల్లా స్థాయిసహకార బ్యాంకు ఆవిర్భవించింది. అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతారామయ్య వంటివారు కలిసి విజయవాడ కోఆపరేటివ్ బ్యాంకు నుస్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పటాభిసీతారామయ్య భూములను తనఖాపెట్టుకొని దీర్ఘకాల రుణాలుఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలో మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవెల్లూరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులు కల్పించడంతో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్ని వడ్డీ చక్రవడ్డీరూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు అవి ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. ముఖ్యంగా వడ్డీ వ్యాపారుస్తులకు చెందిన వ్యక్తులు డబ్బులు వసూలు చేయడంలో ఎంత కర్కశంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలుకథలుగా చెప్పుకుంటారు. మొత్తం మీద గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశించడంతో ఆ బాధలుపోయాయని రైతులు ఆనందించారు. అంతేకాకుండా రుణగ్రస్తులపై అలాంటి అవమానకర ఒత్తిళ్లు తీసుకురాకుండా ప్రభుత్వం కూడా ఆనాడు చర్యలు తీసుకుంది. కానీ ఆ తర్వాత వాణిజ్యబ్యాంకులు కూడా రైతులకు రుణాలు అందించడంలో పోటీ పడ్డాయి. పాలకుల ఒత్తిడి, గ్రామీణ ప్రాంతంలో ఉన్న అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపెద్ద బ్యాంకులు సైతం గ్రామాలబాటపడ్డాయి. వ్యవసాయరంగానికి ఎంతో చేయూతనిచ్చాయి. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. బ్యాంకులే సంక్షోభంలో ఇరుక్కున్నాయి. బడా వ్యాపారులు బ్యాంకులను వేలకోట్లలో ముంచుతున్నారు. ఇంకొకపక్క మొన్నటి పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి లాంటి సంస్కరణలు కూడా బ్యాంకింగ్ రంగంపై ప్రభావం చూపుతున్నాయి. బ్యాంకులపై విశ్వాసం సన్నగిల్లుతున్నది. డబ్బు తీసుకుంటున్నారే తప్ప తిరిగి బ్యాంకుల్లో జమచేయడానికి ఇష్టపడడం లేదు. ఫలితంగా నేటికీ ఎన్నోబ్యాంకులు నో క్యాష్‌బోర్డులుపెడుతున్నాయి. ఏదో ఒక సాకుతో పంటరుణాలను సైతం రెన్యువల్ చేయడం లేదు. ఇటు బ్యాంకింగ్ వ్యవస్థ రుణాలు ఇవ్వడంలో చేతులు ఎత్తేయడం అంతకుపూర్వం గ్రామాల్లో వ్యవస్థ కనుమరుగు కావడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. ఒకపక్క పాలకులేమో రుణాలకు సంబంధించిన నిర్దిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నారు. బ్యాంకు అధికారులకు రుణాల విషయంలో ఆదేశాలు ఇస్తున్నారు. కానీ చాలా బ్యాంకులు ఆదేశాలను పాటించే పరిస్థితులు లేవు. పాలకులకు ఈ వాస్తవాలు తెలిసినా నిస్సహాయంగా ఉండిపోతున్నారు. ఫలితంగా వ్యవసాయరంగం కొత్త సమస్యల్లో కూరుకుపోతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాం.

లోక్ కళ్యాణం, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా జర్నలిజం ఉండాలి.నారధుడే మొదటి జర్నలిస్టు.



వెంకయ్యనాయుడు
ఉపరాష్ట్రపతి

మానసిక ఒత్తిడిని జయించడంపై పాఠశాల స్థాయిలోనే పాఠ్యాంశంగా పెట్టి చిన్నారుల్లో అవగాహన కల్పించాలి.



దీపికా పదుకొనే
ప్రముఖ బాలీవుడ్ నటి

రాజకీయంలో కమల్ రాణించేనా?

కమల్‌హాసన్ రాజకీయరంగ ప్రవేశం చేసి మక్కల్ నీది మయ్యం(ప్రజాన్యాయకేంద్రం) పార్టీని స్థాపించారు. భారత దేశంలోనే తమిళనాట రాజకీయరంగం భిన్నంగా ఉంటుంది. అవినీతి, అక్రమాలు తమిళనాట పెరిగిపోతున్నాయి. ప్రజలు కూడా రాజకీయాలంటే ఈసడించుకునే పరిస్థితి నెలకొంది. జయలలిత మరణం తర్వాత అధికారంలోకి రావడానికి వివిధ పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నాయో! సున్నితమనస్తత్వం గల కమల్‌హాసన్ తన పార్టీని తమిళనాడులో ఎలా విస్తరింపచేస్తారో,అభిమానుల ఆరాధ్యుడైన కమల్ రాజకీయరంగంలో కూడా రాణించి అవినీతి, అక్రమాలు లేని నూతన తమిళ రాజ్యాన్ని ఆవిష్కరింపచేస్తారని ఆశిద్దాం.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్‌జిల్లా

అంగడి ప్రాంతాల్లో ఇబ్బందులు

జంటనగరాలలో పలుప్రాంతాలలో వారాల ప్రకారం రోజుకొక చోట చొప్పున ప్రతి వారంలో ఏడు రోజులూ వేర్వేరు ప్రాంతాలలో కూరగాయల అంగడి కొనసాగుతుంది. వినియోగదారులకు కూరగాయల కొనుగోలుకై దూరప్రాంతాలకెళ్లకుండా తమ ప్రాంతంలోనే వారానికోరోజు వారానికి సరిపడా కూరగాయలు కొనే వీలుంది. అయితే ఈ అంగడి చాలా ప్రాంతాలలో సిటీ బస్సులు,భారీ వాహనాలు తిరిగే రోడ్లపై రెండు వైపులా పెట్టడం వలన ఈ రోడ్లు జనంతో కిక్కిరిసి, భారీగా ట్రాఫిక్‌జామ్ అవుతుంది.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

ఉపాధ్యాయ నియామకాల్లో జాప్యం

ప్రభుత్వం గతఏడాది ప్రకటించిన ఉద్యోగాల నియామకాల ప్రకటనల పరీక్షల ఫలితాలు కచ్చితంగా ఫలానా తేదీకల్లా ప్రకటిస్తామని ఆర్భాటంగా ప్రచారం చేసింది. కానీ విచిత్రంగా ఈసారి తెలంగాణ విద్యాశాఖకు సంబంధించిన గురుకుల ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, సర్టిఫికెట్ల వెరిఫికేషన్, నియామక ఉత్తర్వులు వగైరాలన్నింటిలోనూ విపరీతజాప్యం జరుగుతోంది. పి.జి.టికి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను టి.ఎస్.పి.ఎస్.సి,వారు పరిశీలించారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు కూడా అందచేశారు. తిరిగి వీళ్లకు గురుకుల సొసైటీ అధికారులు సర్టిఫికెట్లను పరిశీలిస్తామని మళ్లీ ప్రకటించారు.

-జి.అశోక్,గోదూర్, జగిత్యాలజిల్లా

విద్యావిధానంలో సంస్కరణలు

నేటి విద్యావిధానం లోపాలతో కూడుకొని సాగుతున్నది. ఎన్ని సంస్కరణలు వచ్చినా విద్యార్థులపై ఒత్తిడి తగ్గడం లేదు. మార్కులు లేదా మంచి గ్రేడులే లక్ష్యంగా చదువు చదువు చదువే తప్ప ఆట,పాటలు, కళలు, నైతికవిద్య కరవైంది. ప్రైవేట్ పాఠశాలల్లోనైతే మరీ ఎక్కువ ఒత్తిడిపిల్లలపై ఉంది. ఇది విద్యార్థుల ప్రవర్తనపై దుష్ప్రభావాన్ని చూపుతుంది. ఫలితంగా చాలామంది విద్యార్థుల ప్రవర్తన గాడి తప్పుతున్నది. విద్యార్థులకు నిత్యం చదువుతోపాటు ఆటపాటలు తప్పనిసరిగా ఉండాలి. కళలనూ నేర్పాలి. అయితే నైతికవిద్య తప్పనిసరి అని మరవరాదు.

-ఎస్.శ్రీనివాస్, హైదరాబాద్

పేరుకు మాత్రమే స్వచ్ఛభారత్

దేశవ్యాప్తంగా స్వచ్ఛసేవా కార్యక్రమం జయప్రదంగా ముగిసిందని కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించుకుంది. గత మూడేళ్లుగా చేపడుతున్న స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ్ పథకాల ద్వారా పరిసరాల పరిశుభ్రత 25 శాతం పెరిగిందని కూడా ప్రధాని ప్రకటించారు. అయితే ఈ నినాదాలు, ప్రకటనల హోరు కేవలం కాగితాలపై పరిమితం తప్ప క్షేత్రస్థాయిలో ఏమాత్రం ప్రభావం చూపలేదన్నది నగ్నసత్యం. నగరాల నుండి గ్రామాల వరకు ఎక్కడ చూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది.

-కె.రామస్వామి, నల్గొండ

నీటి కరవు

ప్రస్తుత మన జీవనంలో నీరు కోసం రెండు ప్రాంతాలు, దేశాలు,రాష్ట్రాలు పోరాటం జరుపుతూ ఉండటం మనం గమనిస్తూ ఉన్నాం. కానీ మనిషికి ప్రాథమిక అవసరమైన తాగునీరు లభించని గ్రామాలను చూస్తే ముందుకెళ్లుతున్న మనదేశం నీరులేక వెతుకులాట ప్రారంభిస్తోందన్న అనుమానం కలుగుతోంది. 'నీటి పొదుపు -రేపటికి గెలుపు' అన్న సూత్రాన్ని ఆచరిద్దాం.

-ఎస్.శేషసాయికుమార్, రామచోటి, కడపజిల్లా

రహదారి నియమాలు పాటిద్దాం

రహదారి నియమాలు పాటించడం వల్ల మన ప్రాణాలను మన మేకాపాడుకున్నవాళ్లమవుతాం. హెల్మెట్ ధరించడం,వేగ నియంత్రణ, మద్యపానం సేవించడం అనంతరం వాహన చోదనం ఇలాంటి వాటివల్ల ఇబ్బందులు పడటమేగాక పక్కన వారికి సైతం అనేక ప్రాణాపాయ విపత్కర పరిస్థితులు ఏర్పడతాయి. ప్రతి ఒక్కరూరహదారి నియమాలు పాటించాలి.

-ఎస్.సునీల్‌కుమార్, తిరుపతి

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

సవాలుగా మారిన ఉద్యోగాల కల్పన

ఎన్.మోహన్‌రావు

వ్యవసాయేతర రంగాలలో ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. దాదాపు ఎనిమిది రంగాలలో అంటే ఉత్పాదక, నిర్మాణ, వాణిజ్య, రవాణా, హోటల్-రెస్టారెంట్, ఐటి/బిపిఒ, విద్య, ఆరోగ్య రంగాలలో ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం తాజాగా సర్వే నిర్వహించింది. ఈ రంగాల్లో ఇంతవరకు 64వేల ఉద్యోగాలు మాత్రమే గత ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు కల్పించడమయిందని తేలింది. అయితే ఇదే సమయంలో ఉత్పాదక రంగంలో 87వేల ఉద్యోగాలు కోల్పోవడమయింది. దీన్ని బట్టి 'భారత్‌లో తయారీ' లక్ష్యం బహుదూరంలో ఉందన్న సంకేతాలు అందుతున్నాయి. లేబర్ బ్యూరో త్రైమాసిక సర్వే ప్రకారం విద్య, వైద్యరంగాల్లో 2017 ఏప్రిల్-జూన్ మధ్య 1.3 లక్షల ఉద్యోగాలు కొత్తగా చేరాయని స్పష్టమయింది. అయితే మిగతా ఉత్పత్తి, నిర్మాణ, వాణిజ్యం, రవాణా, వసతి రెస్టారెంట్లు రంగాల్లో ఐటి/బిపిఒ పరిశ్రమలలో మొత్తం 66వేల ఉద్యోగాలు కోల్పోయినట్టు బయటపడింది. భారీగా ఉద్యోగాలను కల్పించే విద్యారంగం ఇదే కాలంలో 99వేల ఉద్యోగాలను కల్పించగలిగింది. 2016 ఏప్రిల్ నుంచి నడుస్తున్న ఫార్మేట్ రెగ్యులర్, క్యాజ్‌వల్ ఉద్యోగాలు స్వయం ఉపాధి ఉద్యోగాలు ఆయా రంగాల్లో ఎంతవరకు ఉన్నాయో తెలియచేస్తోంది. ఈ పరిస్థితి ఈ మూడు నెలలకే పరిమితం కాదని, 2016 ఏప్రిల్ నుంచి ఈ ఎనిమిది రంగాల్లో 4.8 లక్షల ఉద్యోగాలు కల్పించడమైందని తేలింది. ఈ మొత్తం ఉద్యోగాల్లో సగానికి సగం విద్యారంగంలో 1.7 లక్షలు, వైద్య ఆరోగ్య రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించడమయింది. గత 15 నెలల్లో ఈ పరిశ్రమల్లో ఉద్యోగాల కల్పనలో 2.3 శాతం అభివృద్ధి కనిపించిందని చెప్పవచ్చు. వార్షిక ప్రగతి మాత్రం 1.8 శాతంగా తేలింది. ఈ అభివృద్ధి రేటు ఉద్యోగాల మార్కెట్‌లో ఏటా కొత్త వారికి భద్రత కలిగించడానికి ఏమాత్రం చాలదు. తయారీ రంగంలో ఉద్యోగాల కల్పనలో పెరుగుదల, భారత్‌లో తయారీ కార్యక్రమంపై దృష్టి కేంద్రీకరించడం, గత 15 నెలల్లో ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. పారిశ్రామిక పెట్టుబడుల్లో మాంద్యం వాస్తవంగా ఆశ్చర్యం కలిగించడం లేదు. అయితే విద్య, ఆరోగ్య రంగాల్లో కొత్తగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు పురుషుల కన్నా ఎక్కువగా లభించడం సంతోషించదగ్గ పరిణామం. గత ఏడాది ఏప్రిల్-జూన్ మధ్య 64వేల కొత్త ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఇందులో 51వేల ఉద్యోగాలు మహిళలకే లభించగా, పురుషులకు కేవలం 13వేల ఉద్యోగాలు మాత్రమే ఉన్నాయి.

ఒకపక్క జనాభా అత్యధికంగా పెరిగి నిరుద్యోగుల సంఖ్య ఊహకు అందని రీతిగా పెరుగుతున్నా మరో వంక కృత్రిమ మేధస్సు, యాంత్రీకరణ విస్తరించి ఉద్యోగాల్లో కోత తప్పదన్న పరిస్థితులు ఎదురవుతున్నా యువతను వృత్తి నిపుణులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం ఇంకా ఒక రూపుదిద్దుకోవడం లేదు. మనదేశంలో వ్యవసాయం, చేతివృత్తుల్లో మూడు శాతం మందే వారసత్వంగా వస్తున్న మెలకువలను నేర్చుకోగలుగుతున్నారు. వృత్తి విద్యా శిక్షణ పొందుతున్నవారు దాదాపు రెండు శాతం వరకు ఉన్నారు. ఉద్యోగాల్లో చేరాక క్రమంగా మెలకువలు నేర్చుకుంటున్నవారు మూడు శాతం వరకు ఉంటున్నారు. వీరు తప్ప మిగతావారికి ఎలాంటి నైపుణ్యం అలవడడం లేదు.



2022 సంవత్సరం నాటికి 40.2 కోట్ల మందిని నిపుణులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ ఆ మేరకు ఏమాత్రం ప్రయత్నాలు జరగడం లేదు. నైపుణ్యభారత్ మిషన్ (స్కిల్ ఇండియా మిషన్) పేరుతో కార్యాచరణ రూపొందించారు. 22 మంత్రిత్వ శాఖలు, విభాగాల సహకారం తీసుకున్నారు. గత సంవత్సరం ఈ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎన్ఎస్‌డిసి) అయిదున్నర లక్షల మందికి శిక్షణ ఇచ్చిందని ప్రకటించారు. కానీ ఇందులో వాస్తవం ఎంత? అన్నది ప్రశ్నార్థకం. ఈ విధంగా శిక్షణ పొందిన వారిలో కేవలం 12శాతం మందికే ఉపాధి కుదిరింది. ఈ శిక్షణ తీరుతెన్ను లపై కాగ్ కొన్ని అభ్యంతరాలు 2015 నవంబరులో వ్యక్తం చేస్తూ తిరిగి సమీక్షించాలని సూచించింది. ఇదే విధంగా శారదాప్రసాద్ కమిటీ కొన్ని లోపాలు ఎత్తి చూపుతూ సరిదిద్దే చర్యలు చేపట్టాలని సూచించింది. అయినా ఆయా శాఖలు పట్టించుకున్నట్టు లేదు. ఒక ప్రణాళిక ప్రకారం యువకులను నిపుణులుగా తీర్చిదిద్దడంలో దక్షిణ కొరియా ఆదర్శంగా ఉంటోంది. 96 శాతం యువతకు నైపుణ్య కార్మికులుగా శిక్షణ ఇస్తోంది. జర్మనీ, జపాన్ దేశాల్లో మూడొంతుల మందికి వృత్తిలో శిక్షణ ఇస్తున్నారు. బ్రిటన్, కొరియా దేశాల్లో పాఠశాల దశ నుంచే విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి తగిన విధంగా తీర్చిదిద్దుతున్నారు. ఇదే విధంగా యువతకు శిక్షణ ఇవ్వాలన్న ప్రయత్నంలో మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలు ముందంజ వేస్తున్నాయి. పంజాబ్ వంటి రాష్ట్రాలు బ్రిటన్‌లోని నైపుణ్య కేంద్రాలతో ప్రత్యేక ఒప్పందాలు కుదుర్చుకొంటున్నాయి. రానున్న రోజుల్లో రోబోలతో పోటీ పడి ఉద్యోగాలుచేయాల్సిన పరిస్థితులు వస్తాయి. రోబోల వల్ల, ఇతర యంత్రాల వల్ల తమకు ఉద్యోగాలు దొరకవన్న ఆందోళన పడడం కన్నా డిజిటల్ ఇండియా, భారత్‌లో తయారీ వంటి పథకాల కింద లభించే ఉద్యోగాల్లో చేరడానికి తగిన సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యం సాధించడం ఎంతో అవసరం. దీనికి తగ్గట్టు విద్యారంగంలో ముఖ్యమయిన సంస్కరణలు తీసుకురావాలి. పాప్యులేషన్ రిఫరెన్స్ బ్యూరో నివేదిక ప్రకారం మరో 33 ఏళ్లలో భారత్ జనాభా 167 కోట్లకు మించిపోనున్నట్టు తెలుస్తోంది. ఇన్ని కోట్ల మందికి జీవనాధారం నగరాలు, పట్టణాలే. వీరందరికీ గృహాలు, రవాణా, వైద్యం, విద్య, తదితర మౌలిక సదుపాయాలు సమకూరాలంటే జనాభా నియంత్రణతోపాటు భవిష్యత్ దృష్టితో తగిన ప్రణాళికలు రూపొందించడం ఎంతో అవసరం. ఈనేపథ్యంలో 2050నాటికి కొన్ని కోట్లమందికి ఉద్యోగాలు కల్పించవలసి ఉంటుంది. 28 కోట్ల యువకులకు వృత్తి నైపుణ్యంలో తర్ఫీదు ఇవ్వక తప్పదు. ఇప్పటికే ఉపాధి కోసం నగరాలను వెతుక్కుంటూ వలస వెళ్లేవారి సంఖ్య కొన్ని కోట్లకు చేరుకుంది. ఏటా 90 లక్షల మంది వలస బాటపడుతున్నారు. ఈ వలసలను అరికట్టడానికే ఉపాధి హామీపథకం ప్రారంభమయినా అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదని మోడీ ప్రభుత్వం గుర్తించి ఈ పథకానికి 48వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించింది. ఉపాధి కార్డులు పొంది తగిన పని కల్పించాలని కోరేవారి సంఖ్య10కోట్ల కన్నా ఎక్కువగానే ఉంది. అయితే ఉపాధిహామీ పనులు 4.18కోట్ల కుటుంబాలకే దక్కుతున్నాయి. అవి ఏటా పొందుతున్న సగటు పని దినాలు యాభైలోపే అని గణాంకాలు వివరిస్తున్నాయి. వందరోజుల పనిని150రోజులకు పొడిగించాలని తమిళనాడు కేంద్రాన్ని కోరింది. 2016-17లో 31.5 కోట్ల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద పని అడిగిన వారికి పక్షం రోజుల్లోగా పని కల్పించాలని అలా చేయకుంటే తప్పనిసరిగా నిరుద్యోగభత్యం ఆయారాష్ట్రాలు చెల్లించాలని కేంద్రప్రభుత్వం ఆదేశిస్తోంది. గత పదకొండేళ్లుగా ఈ పథకం కిందనాలుగు లక్షల పదివేల కోట్ల రూపాయలు వెచ్చించినట్లు తెలుస్తోంది. కార్మికులకే వేతనాల కింద70శాతం నిధులు ఖర్చయినట్టు చెబుతున్నాయి. ప్రజాప్రయోజన నిర్మాణాలపనులు ఎంత వరకు జరిగాయో సరైన లెక్కలు లేవు. ఇందులో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. నకిలీ బిల్లుల బాగోతాలు, తప్పుడు లెక్కలు సాగుతున్నాయి. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం 93 లక్షల నకిలీ కార్డులను ఏరివేసింది. ఇలాంటి అవకతవకలు జరగకుండా చూస్తే 'ఉపాధి'హామీ పథకం నిజంగా నిరుద్యోగ గ్రామీణ యువతకు తగిన ఉపాధి కల్పిస్తుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

పర్యవేక్షణ పూజ్యం.. అవినీతికి ఆజ్యం



రావుల రాజేశం

తెలుగు రాష్ట్రాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు గాడి తప్పాయి. అరకొర వసతులు, అద్దె భవనాలతో అవస్తలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణాలోపం వల్ల అడ్డగోలుగా అవినీతి సాగుతుందని క్షేత్రస్థాయిలో ప్రచారం ఉంది. సిబ్బంది కొరత, ఉన్న సిబ్బందికి పనిభారం వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పరిపాలన గాడితప్పింది. ఏ లక్ష్యంతో అంగన్ వాడీ కేంద్రాలు ఏర్పాటు చేశారో ఆ లక్ష్యం ఏనాడో పట్టాలు తప్పింది. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీప్రైమరీ స్కూళ్లుగా మార్చామని పాలకులు గొప్పలు చెప్పుకుంటున్నా అంగన్‌వాడీలు ఆహార పంపిణీ కేంద్రాలుగా మారాయి. పసి పిల్లలకు విద్యాగంధం అందించాల్సిన కేంద్రాల నిర్వాహకులు 40 రకాల రికార్డులు పూరించడంలోనే బిజీగా ఉంటున్నారు. కనీ సం అక్షర పరిజ్ఞానం కూడా ఈ కేంద్రాలు కల్పించడం లేదనే ఆరోపణలున్నాయి. ఎన్నోరకాల కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నా ఆహారంపెట్టి, రెండు లేదా మూడు గంటలపాటు పిల్లలను కేంద్రంలోనే ఉంచుకుంటున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చిన్నారులు,బాలింతలు, కిశోరబాలికలు, చిన్నపిల్లల ఆరోగ్యసంరక్షణతోపాటు చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించడం వంటి కార్యక్రమాలు చేయాల్సి ఉన్నా అవి సాగడం లేదు. సరస్వతీ కేంద్రాలుగా మారాల్సిన అంగన్‌వాడీలు ఫుడ్ సప్లయ్ సెంటర్లుగా మారాయి. తెలుగు రాష్ట్రాల్లో అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రీస్కూలు విధానంలో నడపాలనీ, మహిళ, శిశు సంక్షేమ శాఖ జారీ చేసిన ఆదేశాలు అమలు కావడం లేదు.

తెలంగాణలో 149 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉండగా, గ్రామాల్లో 99 అర్బన్‌లో 25, ట్రైబల్ 25 ప్రాజెక్టులున్నాయి. 31వేల అంగన్‌వాడీలు, 3,989మినీ అంగన్‌వాడీలు ఉండగా, 22 లక్షల 28వేల మంది లబ్ధిదారులు ఉండగా వీరిలో గర్భిణీలు, బాలింతలు ఐదు లక్షల మంది ఉన్నారు. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాలోపు చిన్నారులు పది లక్షల 43వేల మంది, 3-6 సంవత్సరాలలోపు పసిపిల్లలు ఆరున్నరలక్షల మంది ఉన్నారు. తెలంగాణలో 149 ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో 5,479 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 1360 టీచర్, 1010 మినీ అంగన్‌వాడీ, 3109 హెల్పర్ పోస్టులు ఎన్నో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్నా అవి భర్తీ కావడం లేదు. సూపర్‌వైజర్, ప్రాజెక్టు ఆఫీసర్ పోస్టులు ఎన్నో ఏళ్ల నుంచి ఖాళీగా ఉండటంతో సరైన పర్యవేక్షణ సాగడం లేదు. ఒక్క సూపర్ వైజర్ ఒక్కో మండలం బాధ్యతలు మాత్రమే తీసుకోవల్సి ఉండగా, మూడు నుంచి నాలుగు మండలాలకు ఇన్‌ఛార్జీలుగా పనిచేస్తున్నారు. అధిక పనిభారం వల్ల సూపర్ వైజర్లు ఉన్న పనిని చేయలేకపోతున్నారు. ప్రాజెక్టు పరిధిలోని క్లస్టర్‌లోను సందర్శించి వాటి పనితీరును బేరీజు వేయాల్సిన పర్యవేక్షకులు విధులను నిర్వహించడంలో టెన్షన్ పడుతున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ కేంద్రాలు మౌలిక సదుపాయాలు లేక గందరగోళంలో పడ్డాయి. అరకొర వసతుల మధ్యే కేంద్రాలు అష్టవ్యస్తంగా నడుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో 80 శాతం భవనాలు అద్దెభవనాల్లో ఉన్నాయి. వాటికి స్వంత భవనాలు నిర్మించడంలో పాలకులు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. అద్దె భవనాల్లో సెంటర్లు నడపడం వల్ల నిర్వాహకులకు చిన్నారులకు తలనొప్పిగా మారింది. భోగసు హాజరు వేసి విద్యార్థుల సరుకులను మాయం చేస్తున్నారని సెంటర్ల నిర్వాహకుల ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని సెంటర్లలో టీచర్లు, విద్యార్థుల సరుకులను దారిమళ్లిస్తుంటే ఆయాలు పట్టుకొని అడ్డుకుంటారు. కొన్ని సెంటర్లలో దారిమళ్లిన అంగన్‌వాడీ టీచర్ల మీద సూపర్ వైజర్లు బ్లాక్‌మెయిల్ చేసి మామూళ్లు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మండల సర్వసభ్యసమావేశాల్లో సమగ్ర శిశు అభివృద్ధి అంశం మీద చర్చ జరిగితే మీ సెంటర్‌ను మీరు బాగు చేసుకోండి' మీ టీచర్ తప్పుచేస్తే మాకు ఓరల్‌గా వద్దు. లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయండి అంటారు. కొన్ని సెంటర్లలో న్యూట్రిషన్ ఫుడ్‌ను దుర్వినియోగం చేస్తున్నారని గ్రామస్తులు, ఆయాలు ఫిర్యాదులు చేస్తున్నా వారిని పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ కార్యక్ర మాలకు అంటూ టీచర్లకు ఎన్నో పనులు అప్పగించడం వల్ల కేంద్రాల నిర్వహణ గాడితప్పుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగు నీరు, మరుగుదొడ్లు, గదులు వంటి కనీస సౌకర్యాలు కూడా ఉండటం లేదు. సరుకులు నిల్వ చేయడానికి గదులు కూడా దొరకని పరిస్థితి. ప్రహారీగోడ మరుగుదొడ్లు లేకపోవడం వల్ల కేంద్రాలు అసౌకర్యాలకు నిలయంగా మారాయి. సూపర్‌వైజర్, ప్రాజెక్టు అధికారి, వంటి పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల లక్ష్యానికి దూరంగా ఉన్నాయి. ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యం అందిస్తున్నారు. అదేం పాపమో చిన్నారులకు, గర్భిణీలకు బాలింతలకు సర్కారు దొడ్డు బియ్యం అందించడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. గుడ్ల విషయంలో కూడా అనేక ఆరోపణలు ఉన్నాయి. చిన్నసైజు గుడ్లను పిల్లలకు పెట్టి పౌల్ట్రీ వారికి కాసుల పంట పండిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. చాలా సందర్భాల్లో కేంద్రాలు పిల్లలకు అందుబాటులో ఉండటం లేదు. పిల్లలకు దగ్గరలో పర్మినెంట్ భవనాలు నిర్మించాల్సి ఉంది. ఇంటర్ డిగ్రీ, పూర్తి చేసిన అంగన్‌వాడీ టీచర్లకు టీచర్ ట్రైనింగ్ శిక్షణ ఇచ్చి ఆంగ్ల మీడియంలో బోధించే అవకాశం కల్పిస్తే ప్రైవేట్ కాన్వెంట్‌లకు వెళ్లే వారికి కళ్లెం పడుతుంది. మండలానికో సూపర్ వైజర్ బాధ్యతలు ఎం.ఇ.ఒ వంటి వారికి సీనియర్ హెచ్ఎమ్‌సికి ఇస్తే సెంటర్ల పనితీరు మెరుగుపడుతుంది. టీచర్లు, ఆయాల జీతా లు పెంచడం హర్షణీయం. కాని పెరిగిన జీతాల నిష్పత్తిలో వారి తో సర్వీస్ తీసుకోవడం లేదని ప్రజాప్రతినిధులు అంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీప్రైమరీ ఇంగ్లీషు మీడియం స్కూళ్లుగా మార్చాలే తప్ప, ఫుడ్ సప్లయ్ సెంటర్స్‌గా మార్చరాదు.

ఇటుక బట్టీ కార్మికుల వెట్టిచాకిరీ

పి.వెంకటేశం

చట్టాలున్నాయి. కార్మికులకు భద్రత కల్పించడానికి కార్మిక శాఖ యంత్రాంగం ఉంది. అయినా కూలి పనుల పేరుతో వెట్టిచాకిరీ చేయించుకుని మనుషుల్ని పీల్చి పిప్పి చేసే నిర్వాకాలు మాత్రం ఆగడం లేదు. పేదరికం, నిరక్షరాస్యత, కుటుంబ భారం ఎవరినైనా ఎంత పనినైనా చేయిస్తుంది. తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో ఈ వెట్టిచాకిరీ దర్జాగా సాగుతోంది. ఆదిలాబాద్, యాదగిరి, కరీంనగర్ ప్రాంతాల్లో ఎన్నో ఇటుక బట్టీలున్నాయి. అక్కడికి వెళ్లి చూస్తే ఎంత మంది దీనంగా తమ శక్తికి మించి రెక్కలు ముక్కలు చేసుకుని వెట్టిచాకిరీ పనులు చేస్తున్నారో బాలల నుంచి మహిళలు, వృద్ధులన్న తారతమ్యం లేకుండా ఎందరు తమ ఎముకల గూడును గుల్ల చేసుకొంటున్నారో, ఎంత మంది తమయజమానుల రాక్షసత్వానికి బలవుతున్నారో తెలుస్తుంది. రోజుకు పగటిపూట 15 గంటలకు మించి పని చేయించుకోవడమే కాక సరైన తిండి పెట్టడం కానీ, మంచినీళ్లు ఇవ్వడం కానీ యజమానులు చేయడం లేదు. ఎవరైనా ఇదేం పని అని నిలదీస్తే కాళ్లతో తన్నడం, కర్రలతో బాదడం నిత్య అనుభవాలవుతున్నాయి. గతంలో తెలంగాణలోని ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో ఇటుక బట్టీల వద్ద వెట్టిచాకిరీతో మగ్గిపోయే ఒడిసా కూలీలను స్వచ్ఛంద సేవా సంస్థలు, కార్మికశాఖ సిబ్బంది కలిసి రక్షించగలిగారు. కానీ ఈ వ్యధార్థ గాధలు ఆగిపోవడం లేదు. కొనసాగుతూనే ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా గోదావరి ఖనిలోని ఇటుక బట్టీ వద్ద వెట్టిచాకిరీకి గురయి హింసల పాలవుతున్న 12 మంది వలస కార్మికులను స్థానిక సేవాసంస్థలు చొరవ తీసుకొని ఫిబ్రవరి 19న రక్షించగలిగాయి. ఈ 12 మందిలో ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. వీరతా ఒడిసాకు చెందినవారు. ఒడిసాలోని బాలంగీర్ జిల్లా పాత నగర్‌కు చెందిన ఈ మూడు కుటుంబాల వారిని కూలి డబ్బులు ఎక్కువగా ఇస్తామని,సదుపాయాలు కల్పిస్తామని ఒక దళారీ నమ్మిం చి ఇక్కడకు తీసుకువచ్చారు. వచ్చిన కొన్ని రోజులకే ఇటుక బట్టీ యజమాని, సిబ్బంది నిజస్వరూపం బయటపడింది. రోజూ పగటి పూట 15 గంటలకు మించి పనిచేయించడం, తిండి సరిగ్గా పెట్టక పోవడం, ఇతర సదుపాయాలు సమకూర్చకపోవడం నిత్యకృత్యమైంది. మొదట వారు కరీంనగర్ శివారునగల చింతకుంట ఇటు కల బట్టీ పనులకే జనవరి 27 నుంచి ఫిబ్రవరి మూడు వరకు పరి మితమయ్యారు. స్థానిక ఎన్‌జిఒలు వీరి దీనస్థితి పసిగట్టి కార్మిక శాఖ విభాగానికి ఫిర్యాదు చేయడం, అధికారులు ఆ ప్రదేశానికి చేరుకునేలోగా కార్మికులందరినీ అక్కడి నుంచి యజమానులు పెద్దపల్లి జిల్లాకు తరలించడం క్షణాల్లో జరిగిపోయింది. మొత్తం మీద అధికారులు వీరిని పట్టుకోగలిగారు. ఇటుక బట్టీల వద్ద కార్మికు లు వెట్టిచాకిరీ చేయడమేకాక అనేక చిత్రహింసలకు గురయ్యారు. ఏమాత్రం కనికరం లేకుండా హింసించేవారని బాధితుడు రమేష్ మహానంద్ చెప్పాడు. కాలిన సిగరెట్‌తో ఒళ్లంతా వాతలు పెట్టేవారని మరో కార్మికుడు హిమాంశు వాపోయాడు. ఇక మహిళా కార్మికుల బాధలు చెప్పలేం. ఏదో ఒక రూపంలో వీరిని వేధిస్తుండేవారు.

ఇటుక బట్టీల్లో తయారైన ఒక ఇటుక ఖరీదు రూ. ఐదు వరకు ఉంటుంది. కానీ ఆ ఇటుక తయారీకి ఎంత మంది పసివాళ్లు తమ శ్రమను అర్పిస్తున్నారో,వారి జీవితాలు ఎటువంటి చదువుసంధ్యలు లేక కేవలం కుటుంబాల పోషణకు ఎలా కరిగిపోతున్నాయో తెలిస్తే ఆవేదనే తప్ప మరేమీ తోచదు. గత మూడునాలుగు రోజులుగా భాగ్యనగరానికి 50 మైళ్ల పరిధిలో ఉన్న యాదాద్రి ప్రాంతంలోని 28ఇటుక బట్టీలపై దాడులు జరిపి దాదాపు 400మంది పసివాళ్లను ఆవెట్టి చాకిరీ నుంచి రక్షించగలిగారు. యాదగిరి ఏరియా ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులు ఒడిశాలోని బలంఘీర్, నౌపడా జిల్లాలకు చెందినవారు. ఈ ఇటుకల యాజమానులు బాల కార్మిక చట్ట నిబంధనలనుఉల్లంఘించడమేగాక వీరికివేతనాలు చెల్లించడంలోనూ అన్యాయంగా వ్యవహరిస్తున్నారు. ఇటుక తయారీ ఏ మాత్రం ఆలస్యమైనా వీరి వేతనాల్లో కోత కోస్తున్నారు. అంతేకాక భౌతికంగా హింసించడం,ధూషించడం వంటి అవాంఛనీయ పరిస్థితులు నిత్యం మామూలు అవుతున్నాయి. కొయా అనే ఆమె తన ముగ్గురు కూతుళ్లతో ఇటుక బట్టీల వద్దనే బతుకు సాగిస్తోంది. 'మా బతుకంతా రుణభారంతోనే నడుస్తోంది. రోజూ తిండి కోసం, వ్యవసాయం కోసం, రుణాలు చేయవలసి వస్తోంది. ఇంతేకాక ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేయాలి.ఆ కారణంగా రుణభారం జీవితాంతం వెంటాడడమేతప్ప అంతుండడం లేదు. అని కొయా కంటతడి పెట్టుకుంది. ఇటుక బట్టీల యజమా నులు లెక్క జమలేకుండా వారానికి 300 రూపాయలు వంతున వీరికి చెల్లిస్తు న్నారని పోలీసులు చెప్పారు. నోట్లరద్దు వీరి బతుకులను మరీ దుర్భరం చేసింది. కొన్నివారాలు ఎలాంటి డబ్బులులేక పస్తుండ వలసి వచ్చింది. మా అమ్మా నాన్నలు సబ్సిడీ బియ్యాన్ని బ్లాక్‌మార్కెట్‌లో కొని మాకు తిండిపెట్టారు. చాలా సందర్భాలలో మాకు తిండి పెట్టడానికి వారు పస్తులుండవలసి వచ్చిందని ఒక బాలకార్మి కుడు చెప్పడం హృదయాన్ని కదిలిస్తుంది. ఈ కార్మిక కుటుంబాలు చాలా వరకు వ్యవసాయం మీద ఆధారపడుతున్నాయి. అయినా ప్రతి సీజన్‌లో రుణాలు చేయవలసి వస్తోంది. ఆదివాసీలు వ్యవసాయం కోసం ఏటా రూ.15వేల నుంచి రూ.20వేల వరకు రుణం తీసుకోవడం, తిరిగి చెల్లించే సమయం వచ్చే సరికి వ్యవసాయం దెబ్బతినడమో లేక మరేనష్టమో వారిని వెంటాడుతోంది. దాంతో 6నెలలపాటు ఎవరిదగ్గరైనా వెట్టి కార్మికులుగా బతకవలసి వస్తోంది. డిసెంబర్ నుంచి జూన్‌వరకు నిర్విరామంగా రాత్రీపగలు పనిచేస్తుంటారు. 15 రోజులకొకసారి ఒక రోజు మాత్రమే విశ్రాంతి తీసుకుంటారు. ఇటుక బట్టీల యజమానులు వీరికి డబ్బు ఆశ చూపించి రోజుకు తమ కోటా 2 వేల ఇటుకలు తయారయ్యేలా ఎక్కువగా పనిచేయిస్తుంటారు. వీరి శ్రమ దోపిడీ కావడమే కాకుండా వారిపై వివక్ష కూడా కొనసాగుతోంది.

యాదాద్రి జిల్లానే కాదు తెలంగాణలోని కరీంనగర్, పెదపల్లి ప్రాంతాల్లోని ఇటుక బట్టీల్లో ఒడిస్సా కార్మికులు 13వేల మంది పని చేస్తున్నారు. వీరందరికీ ఇటుక బట్టీలే ఆధారమవుతున్నాయి. ఈవిధంగా ఒడిస్సా నుంచి ఇక్కడకు వలసవచ్చి కొన్ని నెలల పాటు ఇటుక బట్టీల్లో వెట్టిచాకిరీ చేసే కుటుంబాల దీనగాధలు ప్రభుత్వ దృష్టికి సరిగ్గా రాకపోవడం దారుణం. బాలకార్మిక చట్టాలు, కార్మిక వేతన చట్టాలు, ఆరోగ్యభద్రత, విద్యాహక్కు తదితర చట్టా లెన్ని ఉన్నా బాలకార్మిక వ్యవస్థ చాపకింద నీరులా సాగిపోతోందే తప్ప అడ్డుకట్టపడడం లేదు. ఈ కుటుంబాలకు చెందిన పిల్లలు చదువులేక ఇటుకల తయారీలో మట్టిలో మట్టయిపోతున్నారు. వీరంతా ఒరియా వారయినందున ఒరియాలోనే చదువులు సాగేలా ప్రభుత్వా లు కానీ ఇటుక బట్టీల యాజమాన్యాలు కానీ ఏమాత్రం ఏర్పాట్లు చేయడం లేదు. కొన్ని చోట్ల వీరికి ప్రత్యేకంగా సర్వశిక్ష అభియాన్ స్కీమ్ కింద చదువులు చెప్పించాలనుకున్నా సరైన వేత నాలు చెల్లించలేకపోవడంతో పాఠాలు చెప్పడానికి ఏ టీచర్ ముందు కు రావడం లేదు. కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు వీరికి చదువు చెప్పించాలని ప్రయత్నాలు చేస్తున్నా ప్రభుత్వపరంగా సరైన ప్రోత్సా హం,శ్రద్ధ లేకపోవడంతో పసికార్మికుల చేతులు పలకాబలపం పట్టడానికి బదులు ఇటుక మట్టితోనే మోటుతీరుతున్నాయి.

రేపటి నుంచి భాగస్వామ్య సదస్సు

మూడు రోజులు విశాఖలోనే సిఎం చంద్రబాబు

హాజరుకానున్న ఉప రాష్ట్రపతి వెంకయ్య - తరలిరానున్న రాష్ట్ర మంత్రి వర్గం

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: భాగస్వామ్యసదస్సు నిర్వహణకు విశాఖలో అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయి. శనివారం నుంచి మూడు రోజులపాటు జరగనున్న సదస్సులో ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, పలువురు రాష్ట్ర మంత్రులు ఈ సదస్సునకు హాజరుకానున్నారు. శనివారం మధ్యాహ్నం వెంకయ్యనాయుడు మూడవ భాగస్వామ్య సదస్సును ప్రారంభిస్తారని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఆయన కలెక్టర్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ హరినారాయణ్, జేసీ - 2 డాక్టర్ సిరి, ఇతర అధికారులతో కలిసి సదస్సు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సదస్సు ప్రాంగణంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత రెండు సదస్సులకు భిన్నం గా మూడవ సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. సదస్సు జరిగే మూడు రోజులపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నగరంలోనేఉంటారని మంత్రి గంటా స్పష్టం చేశారు. సదస్సులో పాల్గొని ముఖ్యమంత్రి వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలతో ముఖాముఖి చర్చలు జరుపుతారని ఆయన వివరించారు. సదస్సులో పాల్గొనడానికి చెన్నై నుంచి 24 ఉదయం 8.30 చంద్రబాబునాయుడు విశాఖకు చేరుకుంటారు. 26 తేదీ సాయంత్రం ఆయన తిరిగి విజయవాడ వెళ్తారు. ఏపీకి సంబంధించి ఏర్పాటు కానున్న సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూడు రోజులు పాల్గొంటారని మంత్రి గంటా వివరించారు. 24న ఏపిఐఐసి గ్రౌండ్స్‌లో నిర్మించనున్న కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి వెంకయ్యనాయుడు, చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ఈ సదస్సులో 20 దేశాలకు చెందిన వాణిజ్యశాఖల మంత్రులు, దాదాపు 2000 మంది ప్రతినిధులు హాజరవుతారని గంటా వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్న ప్రభుత్వం విశాఖ సదస్సు ద్వారా భారీగా పెట్టుబడులను తీసుకు రావాలన్న పట్టుదలతో ఉందని మంత్రి గంటా స్పష్టం చేశారు. దీనికోసం ఆటోమెబైల్, జౌళి, ఎలక్ట్రానిక్స్, పర్యాటక రంగం, వైద్య రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఎనిమిది సదస్సులను నిర్వహిస్తోందని, వీటిలో పెటుబడి అవకాశాలను పారిశ్రామిక సంస్థలకు వివరిస్తామని మంత్రి గంటా వివరించారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా అతిథులందరికీ అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిందని గంటా చెప్పారు. ఈ ఏడాది జరగనున్న భాగస్వామ్య సదస్సులో మూడు లక్షల కోట్ల రూపాయల విలువ చేసే పెట్టుబడులకు సంబంధించి ఎంవోయులు కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులు దేశంలో ఎక్కడా లేని విధంగా విజయం సాధించాయని మంత్రి గంటా చెప్పారు. సంతకాలు చేసిన అవగాహన ఒప్పందాలలో దాదాపు 30శాతం కార్యరూపం దాల్చాయని గుజరాత్ రాష్ట్రంలో ఇది 14 శాతం మాత్రమే ఉందని మంత్రి గంటా వివరించారు. సదస్సు ద్వారా వస్తున్న పెట్టుబడులపై ప్రతిపక్షాలు అనవసరమైన రాద్ధాంతాన్ని సృష్టిస్తున్నాయని ఆయన ఆరోపించారు. వాస్తవ పరిస్థితులను చర్చించడానికి ప్రభుత్వం బహిరంగ చర్చకు సిద్ధంగా ఉందని గంటా స్పష్టం చేశారు. పారిశ్రామికాభివృద్ధికి సంబంధించిన అన్ని వివరాలు సిఎం డాష్ బోర్డులో ఉన్నాయని వీటిని చూసి వాస్తవాలు తెలుసుకోవాలని ఆయన ప్రతిపక్షాలకు విజ్ఞప్తిచేశారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచి రాష్ట్రాభివృద్ధికి దోహద పడే భాగస్వామ్య సదస్సుకు ఎలాంటి ఆటంకాలు కల్పించవద్దని ఆయన ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు.

అంతా సక్రమమే

ఏపిఐఐసి గ్రైండ్స్‌లో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణ బాధ్యతలను లూలూ సంస్థకు అప్పగించడాన్ని మంత్రి గంటా పూర్తిగా సమర్థించారు. ప్రభుత్వ స్థలాన్ని సంస్థకు అప్పగించడం లేదని కేవలం 33 సంవత్సరాల లీజుకు మాత్రమే ఇస్తున్నామని ఆయన చెప్పారు. కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించినప్పుడు తక్కువ ధరకు లూలూ సంస్థ టెండర్లు దాఖలు చేసిందన్నారు. ఆ సంస్థ గతంలో చేపట్టిన పనులను, వాటి నాణ్యతను సంస్థ ఆర్థిక పరిస్థితిని పరిశీలించిన తరువాతనే టెండర్‌ను ప్రభుత్వం ఖరారుచేసిందని మంత్రి గంటా స్పష్టం చేసిందన్నారు. లూలూ సంస్థ విశాఖలో నిర్మించనున్న కన్వెన్షన్ సెంటర్ ఆసియా ఖండంలోనే అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్‌గా ఉంటుందన్నారు. దాదాపు పది వేల మంది ఒకేసారి కూర్చునేవిధంగా అత్యాధునిక సౌకర్యాలతో విశాఖ కన్వెన్షన్ సెంటర్ రూపుదిద్దుకుంటుందని ఆయన చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు కన్వెన్షన్ సెంటర్ నిర్మాణాన్ని రాజకీయం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.

కేంద్ర మంత్రుల రాక అనుమానమే!

ఉత్తరాంధ్ర ప్రతినిధి, ప్రభాతవార్త: విశాఖ వేదికగా శనివారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు ఎంత మంది కేంద్ర మంత్రులు హాజరవుతారన్న అంశంపై భారీగా చర్చలు జరుగుతున్నాయి. గత ఏడాది విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో కేంద్ర మంత్రులు వెంకయ్యనాయుడు, సుజనా చౌదరి, అశోక్ గజపతిరాజు, నితీష్ గడ్కరీ, సురేష్‌ప్రభు, ధర్మేంద్ర ప్రధాన్, నిర్మలా సీతారాం తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీతో సత్‌సంబంధాలు కొనసాగిన సమయంలో జరిగిన సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రులు రాష్ట్రంపై వరాలు జల్లు కురిపించారు. కేంద్రం రాష్ట్రంలో చేపట్టనున్న పథకాలను సదస్సులో కుదిరిన అవగాహనా ఒప్పందాల జాబితాలో చేర్చడంతో 2017 భాగస్వామ్య సదస్సులో 7,05,894 కోట్లరూపాయల విలువ చేసే ఒప్పందాలు కుదిరాయని అప్పట్లో ప్రకటించారు. అయితే తాజా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం రాష్ట్రంలో అమలు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసిన పథకాలను భాగస్వామ్య సదస్సు జాబితాలో చేర్చే అవకాశాలు లేవని అంటున్నారు. ఈ సారి సదస్సుకు ఎంత మంది కేంద్ర మంత్రులు హాజరవుతారన్న అంశంపై కూడా స్పష్టత రావడంలేదు. ఇంతవరకూ సురేష్ ప్రభు పేరు మాత్రమే ఖరారు అయింది. ఈయన కాకుండా రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనా చౌదరిలు సదస్సుకు హాజరు కానున్నారు. సదస్సుకు హాజరు కానున్న కేంద్ర మంత్రుల జాబితాలో ఎంజె అక్బర్, నితీష్ గడ్కరీ, హర్షవర్ధన్, రవిశంకర్ ప్రసాద్, ధర్మేంద్ర ప్రధాన్‌ల పేర్లు ఉన్నాయి. అయితే ఇంత వరకూ సురేష్ ప్రభు మినహా మరెవరూ సదస్సుకు హాజరు అవుతున్న వర్తమానం పంప లేదు. ఎంత మంది కేంద్ర మంత్రులు సదస్సుకు హాజరవుతారని ప్రశ్నించినప్పుడు రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు కూడా స్పష్టమైన సమాధానాన్ని ఇవ్వలేదు. కేంద్ర మంత్రులు సదస్సుకు హాజరవుతారంటూ వ్యాఖ్యానించి ఆయన సమాధానాన్ని దాటవేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని విభజన హామీలు అమలు కావడం లేదంటూ తెలుగుదేశం పార్టీ కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్న సమయంలో భాగస్వామ్య సదస్సుకు ఎంత మంది కేంద్ర మంత్రులు హాజరవుతారనేది ప్రశ్నార్థకంగా మారింది. గతంలో ఇలాంటి కార్యక్రమాలు జరిగినప్పుడు కేంద్ర మంత్రులు భారీ సంఖ్యలో వస్తారంటూ ప్రకటనలు వచ్చేవి. ప్రస్తుతం మాత్రం కేంద్ర మంత్రుల ప్రస్థావన లేకుండానే భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లు సాగుతున్నాయి.

సిఎం చంద్రబాబు నంద్యాల నుంచి

పోటీ చేస్తే మంచిదే.. స్వాగతిస్తాం

- పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు తెలుగుభాష అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.800కోట్లు అడిగాం
- కర్నూలులో మకాం పెడతా, కార్పొరేషన్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి విజయానికి కృషి చేస్తా
- నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె తదితర పట్టణాల్లో భూమాదంపతుల విగ్రహాలు
- మార్చి12న దివంగతనేత భూమానాగిరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తాం: మంత్రి అఖిలప్రియ

కర్నూలు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీచేస్తే మంచిదేనని, సిఎం ఆ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని స్వాగతిస్తామని రాష్ట్ర పర్యాటక, తెలుగుభాష సాంస్కృతికశాఖ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. కొద్దిరోజులుగా సోషల "మీడియాలో 2019 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో సిఎం చంద్రబాబు నంద్యాల అసెంబ్లీ నుంచి పోటీ చేస్తారని, ఆయన తనయుడు నారా లోకేష్ ఇంతవరకు సిఎం చంద్రబాబు ప్రాతినిథ్యం వహించిన కుప్పం నుంచి పోటీ చేస్తారని హల్‌చల్ చేసిన అంశంపై మంత్రి ప్రశ్నించగా ఆమె సమాధానమిచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం కర్నూలు నగరానికి వచ్చిన భూమా అఖిలప్రియ వారి సమీప బంధువు నివాసంలో 'ప్రభాతవార్త ప్రతినిధికి' ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో అనేక విషయాలు వెల్లడించారు. మంత్రి అఖిలప్రియ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని ఏ నియోజకవర్గం నుంచైనా పోటీచేసే హక్కు ఉందని, ఆయన నంద్యాల నుంచి పోటీచేస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. నంద్యాల అభివృద్ధికి సంబంధించి ఆమె స్పందిస్తూ గత ఆగస్టులో నిర్వహించిన నంద్యాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో నంద్యాల అభివృద్ధికి మంజూరు చేసిన పేదలకు పక్కాగృహాలు, రహదారుల నిర్మాణం, నంద్యాలలో రోడ్ల విస్తరణ పనులు దాదాపు 70శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు త్వరిగత గతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాయలసీమ ప్రాంతంలో దేవాలయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వాన్ని ఇదివరకే రూ.100కోట్లు అడిగామని, ఆ నిధులు విడుదలైతే జిల్లాలోని శ్రీశైలం, అహోబిలం, యాగంటి, మహానంది, తదితర దేవాలయాల పురోభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కర్నూలు నగరంలో జగన్నాథగట్టు ప్రాంతంలోని రెండెకరాల్లో శిల్పారామం ఏర్పాటు చేస్తామని ఇందుకోసం రూ.10కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. వీటిలో రూ.7కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, రూ.3కోట్లు కేంద్రప్రభుత్వం భరిస్తుందన్నారు. రూ.30కోట్లతో రాజధాని అమరావతిలో శిల్పారామం ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె అన్నారు. రాష్ట్రంలో పర్యాటక సాంస్కృతిక పురావస్తు తెలుగుభాషల అభివృద్ధికి



ఈఏడాది బడ్జెట్‌లో 800కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఆర్థికశాఖమంత్రి ఎనమల రామక్రిషుడును కోరామని, అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. శిల్పకళలో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఆళ్లగడ్డలో వచ్చే ఏప్రిల్‌లో శిల్పులు తయారు చేసిన శిల్పాలను ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఇలాంటి ప్రదర్శనలు దేశరాజధాని ఢిల్లీ, ఆర్థికరాజధాని అయిన ముంబయి నగరాల్లో మాత్రమే నిర్వహించేవారన్నారు ఆళ్లగడ్డలో శిల్పాల హబ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, రూ.30కోట్లు వ్యయం చేసి శిల్పాల తయారీలో నైపుణ్యం ప్రదర్శించేందుకు భవనాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ క్రీడలను ప్రోత్సహించేందుకు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. 23 నుంచి 25 వరకు కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో దూల్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించేందుకు వివిధ రకాల క్రీడాపోటీలు, రైతులను ప్రోత్సహించేందుకు వృషభరాజముల బలప్రదర్శన పోటీలను ఈనెల 23నుంచి 25వరకు నిర్వహిస్తున్నారన్నారు. కర్నూలు జిల్లా అభివృద్ధిపై సిఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రైతుల, మహిళల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఈ సారి కరవు ఏర్పడకుండ సిఎం పటిష్టమైన చర్యలు తీసుకున్నారన్నారు. రైతులు పండించిన కందులు, తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. జిల్లాలో తన తండ్రి దివంగత భూమా నాగిరెడ్డి టిడిపిలో చేరిన తర్వాత తమ పార్టీ బలోపేతమైందన్నారు. తన తండ్రి ప్రథమ వర్ధంతిని మార్చి 12న ఆళ్లగడ్డలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భూమాదంపతుల ఘాట్ వద్ద పెద్దఎత్తున బహిరంగసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి భూమా దంపతుల అభిమానులు వేలసంఖ్యలో పాల్గొంటారన్నారు. పార్టీలకు అతీతంగా తన తండ్రి వర్ధంతికి బిజెపి, టిఆర్ఎస్, వైసిపి, కాంగ్రెస్ పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నట్లు ఆమె చెప్పారు. జిల్లా రాజకీయాల్లో ముఖ్యంగా నంద్యాల పార్లమెంటులో సేవచేసి ప్రజల్లో చెరగని ముద్రవేసుకున్న తనతల్లిదండ్రులు స్వర్గీయ భూమానాగిరెడ్డి, శోభానాగిరెడ్డి విగ్రహాలను నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, కోవెలకుంట్ల, మహానంది, శ్రీశైలం, సంజామల మండలంలోని గిద్దలూరు గ్రామాల్లో ఆవిష్కరణ చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇకనుంచి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆమె అన్నారు. ఆళ్లగడ్డ, నంద్యాలతో పాటు కర్నూలు నగరంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. త్వరలో కర్నూలు నగరంలో ఇల్లు తీసుకుంటానన్నారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి అభ్యర్థుల గెలుపుకోసం పనిచేస్తానని ఆమె అన్నారు. అంతే కాకుండ జిల్లా కేంద్రంలో తాను మకాంవేస్తే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి సారించడానికి తన వద్దకు వచ్చే అన్నివర్గాల ప్రజల సమస్యల పరిష్కరించేందుకు వీలు పడుతుందని ఆమె అన్నారు. తాను జిల్లాలో టిడిపి నేతలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారు తమ దృష్టికి తెచ్చే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఒక వైపు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ మరో వైపు నేతలు, కార్యకర్తల సమన్వయం చేసుకుంటూ రానున్న 2019 సాధారణ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలోని కర్నూలు, నంద్యాల పార్లమెంటు స్థానాలతో పాటు 14అసెంబ్లీ స్థానాల్లో టిడిపి జెండా ఎగురు వేసేందుకు తాను కృషి చేస్తానని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో జిల్లాలో పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. పనిచేస్తున్న ప్రభుత్వానికే ప్రజలు పట్టం కడతారని, నంద్యాల అసెంబ్లీ ఎన్నిక, కాకినాడ పురపాలక ఎన్నికలే రుజువు చేశాయని మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.

గల్ఫ్ ప్రవాసుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ ఆర్‌సి కుంతియా, ఆయననేతృత్వంలో కువైట్‌లో పర్యటించిన పిసిసి బృందం

వంద మందికి టికెట్ ఖర్చులు భరించాలని నిర్ణయం, 20 మందికి కాంగ్రెస్ తరపున సహాయం



హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: గల్ఫ్‌దేశాల్లో వలస కూలీలుగా వెళ్లిన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీరిపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ రామచంద్ర కుంతియా విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో మాజీ ఎంపి వి.హనుమంతరావు, ఎన్‌ఆర్‌ఐసెల్ చైర్మన్ వినోద్‌కుమార్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ కువైట్ ప్రభుత్వం ప్రకటించిన ఆమ్నెస్టీ పథకంలో తిరిగి భారతదేశానికి రావాలనుకుంటున్న వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సహాయ సహాకారాలు అందించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రతినిధి బృందం ఇటీవల కువైట్ వెళ్లి అక్కడి భారతీయులతో సమావేశమైయ్యామని తెలిపారు. భారతీయ రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడి మరో రెండు నెలల పాటు క్షమాభిక్ష పథకాన్ని కొనసాగించేలా ప్రయత్నించామని చెప్పారు. న్యాయపరంగా, వీసాలు, పాస్‌పోర్టులకు సంబందించిన సమస్యలను కూడా పరిష్కరిం చేందుకు కృషి చేశామని పేర్కొన్నారు. కువైట్‌లో అక్రమంగా ఉన్నట్లు గుర్తించిన వారిలో 30వేల మంది భారతీయులు ఉన్నారని, వారిలో 17వేల మంది తెలుగువారు ఉన్నారని తెలిపారు. తెలంగాణ వారు 5వేల వరకు ఉన్నారని తెలిపారు. వీరికి కనీసం దేశానికి తిరిగి రావడానికి టికెట్ చార్జీలు కూడా లేని దుస్థితి ఉందన్నారు. వెయ్యిమంది చిన్న చిన్న సమస్యలతో తప్పుడు కేసులతో జైళ్లలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 150మంది చిన్నారులు దేశానికి తిరిగి రావడానికి సరైన గుర్తింపు సర్టిఫికేట్లు లేక ఇబ్బంది పడుతున్నారని, వీరందరిని ఆదుకోవాల్సి న బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కువైట్‌లో క్షమాభిక్ష పథకాన్ని ఏప్రిల్ 22 వరకు పొడిగించిందని ఈ పథకాన్ని భారతీయులు వినియోగించుకునేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. పాలకుల నుంచి సరైన స్పందన రావడం లేదని విమర్శిం చారు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి నేటి వరకు గల్ఫ్ దేశాల నుంచి 600మంది భారతీయులు మృత్యువాత పడి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మృతదేహాలు వచ్చినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయని తెలిపారు. గల్ఫ్ ప్రవాసుల కోసం చట్టం తీసుకువస్తామని చెప్పి నాలుగేళ్లు గడుస్తు న్నాయని, చట్టం తీసుకురాకపోగా కనీసం ఏ ఒక్కరికి పరిహారం అందించలేదన్నారు. గతంలో గల్ఫ్‌దేశాల్లో చనిపోయిన వారికి 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ నేడు ఒక్కరికీ పరిహారం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలకు వీరిపై కనీసం కనికరం లేకుండా పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కువైట్‌లో పర్యటించి ప్రవాస భారతీయుల్లో తెలుగువారి భాగోగులు తెలుసుకోవడంతో పాటు వంద మందికి టికెట్‌లు అందించాలని నిర్ణయించిందని, ఇప్పటికే 20టికెట్‌లను అందించిందని వెల్లడించారు. ఎన్నారై సెల్ చైర్మన్ విజయ్‌కుమార్‌తో పాటు, గల్ఫ్ ఎన్నారై విభాగం కన్వీనర్ నంగి దేవేందర్‌రెడ్డి, డాక్టర్ జెఎస్ వెంకట్, కెఎస్ రాం, ప్రవాసి సంక్షేమ వేదిక అధ్యక్షులు మంద భీంరెడ్డి బృంధం పర్యటించిందని వివరించారు.

టిఆర్‌ఎస్‌కు చివరి బడ్జెట్ ఇదే

బస్సుయాత్రతో జనంలోకి వెళ్తాం

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతాం

సేవాదళ్‌కు పార్టీలో ప్రాధాన్యం

సేవాదళ్ సమ్మేళనంలో పిసిసి చీఫ్ ఉత్తమ్



గురువారం హైదరాబాద్‌లోని ఇందిరా భవన్‌లో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: తెలంగాణలో టిఆర్‌ఎస్ సర్కార్‌కు ఇదే చిట్టచివరి బడ్జెట్ అని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా ఆనందంగా లేదని, నాలుగు కోట్ల ప్రజల్లో కెసిఆర్ కుటుంబంలోని నలుగురు తప్ప ఎవరు బాగుపడలేదని విమర్శించారు. టిఆర్‌ఎస్ పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు తీవ్రంగా నష్టపోయారని, అవినీతి అప్పులు తప్ప రాష్ట్రానికి ఏమి మిగలేదన్నారు. గురువారం గాంధీభవన్ ఆవరణలోని ఇందిరాబవన్‌లో జరిగిన సేవాదళ్ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. సేవాదళ్ చైర్మన్ కనుకుల జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎఐసిసి ఇంచార్జీ రామచంద్ర కుంతియా, మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ, కార్యనిర్వాహక అధ్యక్షులు భట్టి విక్రమార్క హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సేవాదళ్‌కు ఘనమైన చరిత్ర ఉందని, స్వాతంత్ర సంగ్రామంలో సేవాదళ్ మిలిటెంట్ పాత్ర పోషించి బ్రిటీష్ వారిని గడగడలాండించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన తొలి సంస్థ సేవాదళ్ అత్యంత క్రమశిక్షణ గల సంస్థ అని కొనియాడారు. సేవాదళ్ దేశం కోసం చేసిన పోరాటాలకు బ్రిటీష్ వారు భయపడి కొంతకాలం నిషేధించారని ఆయన గుర్తు చేశారు. సేవాదళ్ ప్రాధాన్యత తగ్గకుండా తిరిగి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు మరింత గుర్తింపు ఇవ్వడంతో పాటు పార్టీ అండగా ఉంటుందన్నారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను వంచించిందని నాలుగేళ్లలో ఐదు లక్షల కోట్లకు పైగా బడ్జెట్ కేటాయింపులు జరిపినా రైతుల కోసం మద్దతు ధరలు ఇవ్వలేదన్నారు. విద్యార్థులకు ఫీజు రియెంబర్స్‌మెంట్‌కు నిధులు లేవంటున్నారని, ఉద్యోగాలు ఇవ్వడం లేదని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు డబ్బులు లేవు, కానీ కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి మాత్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నారని, కెసిఆర్ పాలన అంటే అవినీతి, అప్పులే కనిపిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు లక్ష్యాలకు భిన్నంగా కెసిఆర్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. నేడు తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు టిఆర్‌ఎస్‌కు శత్రువులుగా మారారని, తెలంగాణ ద్రోహం చేసిన వారు ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్నారని, ఇది దురదృష్టకరమైన విషయమని పేర్కొన్నారు. కెసిఆర్ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను టిఆర్‌ఎస్‌లోకి చేర్చుకుని అదే తాను సాధించిన గొప్పతనంగా భావిస్తున్నారని విమర్శించారు. ఈనెల 26 నుంచి కాం గ్రెస్ పార్టీ ప్రజా చైతన్యయాత్ర పేరుతో జనంలోకి వెళుతున్నామని తెలిపారు. తెలంగాణ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను నియంతృత్వ పోకడలను, మానవహక్కుల ఉల్లంఘనలను, అన్ని వర్గాలను మోసం చేసిన తీరును ప్రజలకు వివరిస్తామన్నారు. నేరెళ్లలో దళితులపై దాడులు, ఖమ్మంలో గిరిజన రైతులకు బేడీలు వేసి వేధించడం, మైనార్టీలు, గిరిజనులకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మోసం చేయడం, మహిళలకు, మాల, మాదిగలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించకపోవడం వంటి అంశాలను ప్రజా చైతన్య యాత్రలో ఎండగడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏ కార్యక్రమాలు చేపట్టనుందే తెలియజేస్తామని వివరించారు. ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ రామచంద్ర కుంతియా మాట్లాడుతూ దేశంలో సేవాదళ్ చేసిన కృషి మరువలేదని, స్వాతంత్రం వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ బలపడడంలో సేవాదళ్ కృషి అనిర్వచనీయమని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ లాంటి శక్తులు నేడు బిజెపిని వెనుక నుంచి పాలన సాగిస్తున్నాయని లౌకిక విధానాలకు భిన్నంగా పని చేస్తుందని ఇది దేశానికి ఎంతో నష్టం చేకూరుస్తుం దన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకులందరినీ మనం శత్రువులుగా భావించి ఐక్యంగా పని చేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. యువతకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఇప్పటికే ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, యువత అంతా పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీలో పని చేసే వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాష్ట్రంలో బంగారు తెలంగాణ అంటు ప్రచారం చేస్తున్నారని కెసిఆర్ కుటుంబం మాత్రమే బంగారు కుటుంబంగా మారిందని విమర్శించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేవాదళ్ 92ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తూ 93వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం అభినందనీయమన్నారు. 1885 కాంగ్రెస్ ఏర్పాటైతే 1923లో నాగ్‌పూర్ కేంద్రంగా సేవాదళ్ ఏర్పాటైం దన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ సేవాదళ్‌కు మొదటి అధ్యక్షుడని తెలిపారు. ఇదే నాగ్‌పూర్ కేంద్రంగా 1925లో ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పాటైందన్నారు. అయితే 2002వరకు ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేయలేదని విమర్శించారు. మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ, మాజీ ఎంపి వి.హనుమంత రావులు మాట్లాడుతూ క్రమశిక్షణ గల కాంగ్రెస్ సైనికులు సేవాదళ్ కార్యకర్తలని ప్రశంసించారు. సేవాదళ్‌కు తగిన గుర్తింపు రావాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ జెండా మోసిన వారికి అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఎంఎఖాన్, ఎమ్మెల్సీ పొంగులేటి సుధా కర్‌రెడ్డి, టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ చైర్మన్ కోదండరెడ్డి, సేవాదళ్ తెలంగాణ ఇంచార్జీ కెకె పాండే తదితరులు పాల్గొన్నారు.

టిఆర్‌ఎస్ ఫిరాయింపులను ప్రోత్సహించడం సిగ్గుచేటు

ప్రభుత్వ తీరుపై మేధావులు, అన్ని వర్గాల్లో తీవ్ర అసంతృప్తి!

కుటుంబ పాలనకు సాగనంపేందుకు అందరూ సిద్ధం

ఒబిసి మోర్చా రాష్ట్ర వర్క్‌షాపులో బిజెపి ఎల్‌పి నేత జి.కిషన్‌రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: టిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ రాజ్యాంగబద్దంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను పార్టీ ఫిరాయింపులను ప్రోత్స హించడం సిగ్గుచేటని బిజెపి శాసనసభా పక్ష నాయుడు జి.కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే టిఆర్‌ఎస్ కుటుంబ పాలన సాగుతుందని, ఈప్రభుత్వంలో తెలంగాణ ద్రోహుల పెత్తనమే సాగుతుందని ఆయన ఘాటుగా విమర్శించారు. బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని బంజాఫంక్షన్ హాల్‌లో మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్ అధ్యక్షతన జరిగిన వర్క్‌షాపులో కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యమకారులను అవహేళన చేసినవారే మంత్రులుగా ఉన్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనేకమంది విశ్లేషకులు, మేధావి వర్గం రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. రాష్ట్రంలో ఏసంఘాలను కదిపినా ప్రజలు తీవ్ర అసంతృప్తితో కేసిఆర్ కుటుంబ పాలనను.. ఈప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్దమయ్యారని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం కేసిఆర్ వెంట ఉన్నవారందరూ తెలంగాణను వ్యతిరేకించిన వారేనని ఆయన ధ్వజమెత్తారు. మజ్లీస్ పార్టీ తెలంగాణను వ్యతరేకించిందని కానీ.. కేసిఆర్ అసదుద్దీన్, అక్బరుద్దీన్‌లను చోరోపక్కన పెట్టుకుని పాలన సాగిస్తుడని విరుచుకుపడ్డారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా అని కేసిఆర్ హామీ ఇచ్చారనీ.. తీరా తెలంగాణ వచ్చాకా ఆయన కుటుంబ పాలన సాగుతుందని ఆయన మండిపడ్డారు. ఇవ న్నీ ప్రస్తుతం కనపడకపోయిన 2019 ఎన్నికల్లో ఫలితం కేసిఆర్‌కు కనపడుతుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు ఆందోళన చేస్తుంటే ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖలు రాస్తున్నాడు కానీ ఓట్లు వేయించుకుని రైతుల గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఆయన దుయ్యబట్టారు. కేసిఆర్ ఇచ్చే 4వేలకు రైతులు ఆత్మభిమానం చంపుకోరని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బిజెపి ముస్లీంలకు వ్యతిరేకం కాదని.. మతపరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. బిసిల సంక్షేమం లక్ష్యంగా పని చేస్తా మని కిషన్‌రెడ్డి ప్రకటిం చారు. రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో బిజెపి ఏ విధంగా అధి కారం లోకి రావాలి? అనే అంశంపై ఈసద స్సులో చర్చించా మన్నారు. తెలంగాణలో మూడు పార్టీల మధ్యనే రాజకీయ పోరు సాగనుందని తెలిపారు. 2019 ఎన్నికల్లో బిజెపికే సానుకూల పరిస్థితిలు తున్నాయని తెలుస్తుం దన్నారు. అధికారంలో ఉన్న టిఆర్‌ఎస్ కాంగ్రెస్ ప్రజల ఆశలు నెరవేర్చడలంలో విఫలమైందని కిషన్‌రెడ్డి విమర్శించారు. అందుకే ప్రజలు బిజెపికి అధికారం కట్టబెట్టాలని చూస్తున్నారన్నారు. మెజారిటీ ఉన్న గ్రామ స్థాయి నుండి ఎంపీల వరకు అందర్ని రాజ్యాంగ విరుద్దంగా పార్టీలో చేర్చుకున్నారని ఆయన ఆరోపించారు తెలంగాణ చరిత్రను టిఆర్‌ఎస్ నీరుగార్చిందని కిషన్‌రెడ్డి ఆందోవ్యక్తం చేశారు. శాసనమండలిలో పార్టీ ఫ్లోర్లలీడర్ ఎన్. రాం చందర్‌రావు తొలుత ఈవర్క్‌షాపును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి.. మాట్లాడుతూ వెనుకబడిన కులాల నుండి ఒకదేశ రాష్ట్రపతిగా చేసింది బిజెపి అని ఆ ఘనత బిజెపికే దక్కుతుందన్నారు. అంతేకాక దేశంలోనూ బిసిలకు చెందిన ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల బిజెపికే మాత్రమే అధికసంఖ్యలో ఉన్నాన్నారు. బిసిలకు దక్కాల్సి న ఉద్యోగాలు రోస్టర్ విధానంలో అవకతవకల వల్ల బిసిలకు న్యాయం జరగడం లేదన్నారు. రాష్ట్రంలో బిసిలకు దక్కాల్సి న రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వ ఓటుబ్యాంకు రాజకీయాల వల్ల బిసిలు తీవ్రంగా నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్‌పై ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదన్నారు. ముస్లీం రిజరే వ్షన్‌లు 12% పెంచాలని టిఆర్‌ఎస్ ప్రభుత్వం చూస్తుందని, దాని ఫలితంగా మజ్లీస్ పార్టీకి ప్రభుత్వం కొమ్ముకాస్తుందని ఆరోపించారు. అనేక కులాలను కూడా బిసిల్లో చేర్యాలని చూస్తుందన్నారు. దీనివల్ల బిసిల రిజర్వేషన్‌లు కూడా చీలే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. 1000 కోట్లు ఎంబిసి కార్పోరేషన్‌కు కేటాయించారు కాన అందులో ఎంత ఖర్చు పెట్టారో చెప్పాలని ప్రభుతా న్విని రాంచందర్‌రావు సూటిగా ప్రశ్నించారు. దీనివల్ల ఇంతవరకు ఏ ఒక్కరికీ లాభం చేకూరలేదన్నారు. గతేడాది 1.50 వేల కోట్లు బడ్జెట్ పెట్టారు అందులో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. కాంగ్రెస్ పారీ 50 ఏళ్ల పాలనలో ఏం చేసిందో చెప్పాలన్నారు. మోడీ చెప్పిన విధంగానే కష్టపడిన వారికి పని ఉంటుందని చెప్పారు. ఒక పేదవాడు బ్యాంకు మెట్లు ఎక్కించిన వ్యక్త మోడీయేనన్నారు. 1.50 వేల కోట్ల జన్ ధన్ ఖాతాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్దిపొందిన నగదు నేరుగా పోతుందన్నారు. కోట్లాది రూపాయల స్కాం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన విమర్శించారు. బ్యాంకు దొంగల బండారం బయటపెట్టింది బిజెపియేనని, బ్యాంకులు నష్టాల్లో నడపటం, కోట రూపాయలు ఇచ్చి బ్యాంకుల అప్పులకు కారణం కాంగ్రెస్ పార్టీయేనని రాంచంర్‌రావు ఆరోపించారు. 2019 ఎన్నికల వరకు మనమంతా కలిసి ప్రజల్లోకి వెళ్లి మోడీ చేసిన గొప్పపనులను తెలియజేయాలని కోరారు. ఓబిసి మోర్చా ఈకార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని రాంచందర్‌రావు పిలుపునిచ్చారు. ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిల అభివృద్ధి చెందకుంటే అది అభివృద్దేకాదన్నారు. 70 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిసిల చట్టబద్దత కలిగిన కమిషన్‌ను ఏర్పర్చిన ఘనత నరేంద్రమోడీకి దక్కిందన్నారు. బిసిలకు ఉద్యోగాలను ఓపెన్ క్యాటగిరిలో కలవటం ద్వారా బిసిలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. బిసి సబ్‌ప్లాన్‌కు రూ.20 వేల కోట్లు ఇస్తామని బిసి ప్రజాప్రతినిధులకు చెప్పి ఆతర్వాత రూ.8 వేల కోట్లు మాత్రమే ఇస్తానని అది కూడా ఇవ్వలేదని ఇది కేసిఆర్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమి నర్సింహ యాదవ్ దుయ్యబట్టారు. మార్చి 24న బిసిల మహా సంగ్రామ బహిరంగసభను నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 52% జనాభా ఉన్నా అసెంబ్లీలో బిసిల ఎమ్మెల్యేలు 19 మంది మాత్రమేనని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు అత్యధికంగా బిసిలు ఉన్న ఏకైక పార్టీ బిజెపియేనని ఆయన గుర్తు చేశారు. అన్నిమోర్చాల కంటే ఓబిసి మోర్చా నాయకులు పార్టీని విస్తరించడానికి విశేషకృషి చేస్తున్నారన్నారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు పేరాల శేఖర్‌రావు మాట్లాడుతూ బహుజన కులాల 50% మద్దతు సంపాదిస్తేనే పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పెరిగే అవాకశముందన్నారు. బిజెపి భవిష్యత్ బిసి మోర్చాపైనే ఆధారపడి ఉందని తేల్చిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రమిచ్చే నిధుల ద్వారా సంక్షేమ పథకాలను తమ పథకాలుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఇంకా ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానంద్, పిఎన్.చారి, నీలకంఠం రాజు, ప్రధాన కార్యదర్శులు అంజనేయులు, వెంకట్‌రాములు, రాష్ట్ర కార్యదర్శులు కటకం నర్సింగ్‌రావు, సత్యనారాయణగౌడ్, మల్లేష్‌యాదవ్, అధికార ప్రతినిధి డా. సుభాష్ చంద్రభోస్, రాష్ట్ర పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అవనికి కవిత అభినందన

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: యుద్ద విమానాన్ని సొంతంగా నడిపిన ప్రథమ భారత మహిళా అవని చతుర్వేదిని పార్లమెంటు సభ్యులు కల్వకుంట కవిత అభినందించారు. మిగ్ -21 బైసన్ ఎయిర్‌క్రాఫ్ట్‌ను ఆమె ఈనెల 19న గగనతలంలోకి తీసుకెళ్లారు.

లౌకిక వాదానికి ప్రతీక కాంగ్రెస్: ఉత్తమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: లౌకిక వాదానికి ప్రతీక కాంగ్రెస్ అని, పార్టీ సిద్ధాంత పునాదులలోనే లౌకికవాదం ఉందని టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 60వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. రాజీవ్‌గాంధీ సాలిడారిటీ కమిటీ చైర్మన్ టిపిసిసి ప్రధానకార్యదర్శి అఫ్జలుద్దీన్ అధ్యక్షతన ప్రకాశం హాల్‌లో జరిగిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పటానికి ఉత్తమ్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందే ఎఐసిసి అధ్యక్షులుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను ఎఐసిసి అధ్యక్షులుగా నియమించిందని, తొలి ప్రభుత్వంలోనే అబుల్ కలాం ఆజాద్‌ను మేదావిగా గుర్తించి ఆయనను విద్యాశాఖ మంత్రిగా అవకాశం ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు సమానహక్కులు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఉజ్మాషాకీర్, ప్రేమలతా అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. గాంధీభవన్‌లో మాజీ ఎంపి వి.హనుమంతరావు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



గురువారం కోరుట్లలో మాట్లాడుతున్న మండలి చైర్మన్ స్వామిగౌడ్

కుల వృత్తుల జీవనాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: మండలి చైర్మెన్ స్వామిగౌడ్

మెట్‌పల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని కులాల కులవృత్తులను ప్రోత్సాహించి వారి అభివృద్ధికి పాటుపడడమే టిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని శాసన మండలి చైర్మెన్ స్వామిగౌడ్ అన్నారు. గురువారం కోరుట్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపనకు, ప్రారంభోత్స వాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ నుండి మెట్‌పల్లికి చేరుకున్న శాసనమండలి చైర్మెన్ స్వామిగౌడ్‌కు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, పూదరి నర్సాగౌడ్‌లు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యేతో కలిసి స్వామిగౌడ్ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కులవృత్తులను ప్రోత్సా హించి వారి అభ్యున్నతికి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామన్నారు. కుల వృత్తుల అభివృద్ధిలో భాగంగానే పట్టణంలోని గౌడ కులాస్థుల సంఘ భవనానికి నిధులు కేటాయించమన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో సంఘ భవనాలకు ఎమ్మెల్యేలు సిఫార్సు చేస్తే తన స్వంత నిధుల నుండి నిధులు కేటాయిస్తామన్నారు టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలు దేశంలోనే ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. ముఖ్య మంత్రి కెసిఆర్ విజన్ ఉన్న నాయకుడని కొని యాడారు. దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని కొనియాడారు. గోదావరి నదిని రివర్స్ పంపింగ్ ద్వారా మళ్ళించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి కెసిఆర్ సూచనలతో అద్భుతంగా ఇంజనీర్లు డిజైన్ చేశారాని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కోరుట్ల నియోజకవర్గంలో అన్ని కుల సంఘాలకు సంఘ భవనాలను మంజూరు చేశామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గౌడ కులాస్థుల అభివృద్ధికి ఎంతో పాటుపడుతున్నానని తెలిపారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకట్‌రెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి శాసన మండలి చైర్మెన్ స్వామిగౌడ్ హాజరై గౌడ కులాస్థులనుద్దేశించి మాట్లాడారు. గౌడ కులాస్థులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈత చెట్లను నాటించామన్నారు. గుడుంబాను పూర్తిగా నిర్మూలించామని పేర్కొన్నారు. స్వామిగౌడ్‌కు మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్ గజమాల వేసి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి, కోరుట్ల మండలాలలోని గౌడ కులాస్థులు హాజరయ్యారు.

శాసన మండలి చైర్మెన్ స్వామిగౌడ్‌కు ఘన స్వాగతం: మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులాస్థులు శాసన మండలి చైర్మెన్ స్వామిగౌడ్‌కు స్వాగతం పలికేందుకు భారీ ఎత్తున మోటార్ సైకిళ్ళ ర్యాలీ నిర్వహించారు. అడుగడుగున జనం నీరాజనం పలికి గజమాలతో సత్కరించారు. ఇట్టి సన్మానికి ముగ్దుడైన స్వామిగౌడ్ గౌడ కులాస్థులకు, నిర్వహకులకు, నర్సాగౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద కళ్యాణ మండప నిర్మాణానికి రూ.5లక్షల నిధులతో ప్రొసిడింగ్ కాపీని గౌడ కులాస్థులకు అందజేసి భూమి పూజ చేశారు.

కోజన్‌కొత్తూర్‌లో వృద్ధాశ్రమం ప్రారంభించిన స్వామిగౌడ్: ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్-కోజన్‌కోత్తూర్ గ్రామంలో శ్రీకృష్ణ సాయి వృద్ధాశ్రమాన్ని శాసన మండలి చైర్మెన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు కలిసి గురువారం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్‌ఎస్ నాయకులు, తదితరులున్నారు.

కెసిఆర్‌ను పరామర్శించిన గవర్నర్ నరసింహాన్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి22: సోదరి విమలాబాయి వియోగంతో బాధపడుతున్న టిఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ ఇఎస్‌ఎల్ నరసింహాన్ పరామర్శించారు. గురువారం మధ్యాహ్నాం గవర్నర్ నరసింహాన్ దంపతులు బేగంపేటలోని ప్రగతి భవన్‌కు వెళ్లి కెసిఆర్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అక్కడే ఉన్నారు.

ఇ-పాస్ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి

17000 రేషన్ దుకాణాల్లో ఇ-పాస్ యంత్రాలు, ప్రతినెల 12-15 శాతం మిగులు

23 నెలల్లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం,

రూ.578కోట్లు ఆదా: పౌరసరఫరాల శాఖ కమిషనర్ సి.వి.ఆనంద్



గురువారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ సి.వి.ఆనంద్

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ విధానం విజయవంతంగా పూర్తయిందని, 17000 రేషన్ దుకాణాల్లో విజయవంతంగా అమలు చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ సి.వి.ఆనంద్ స్పష్టం చేశారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పౌరసరఫరా శాఖలో చేపట్టిన సంస్కరణలకు వివరించారు. ఐటి ప్రాజెక్టులో కఠినమైన ఈ పాస్ విధానాన్ని విజయంతంగా అమలు చేస్తున్నామని, గత పది నెలలుగా ఐటి బృందం, జాయింట్ కలెక్టర్లు, తహశీల్దారు ఇలా అందరూ రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలో సైతం పర్యటించి ఆ ప్రాంఆలకు సంబంధించిన సమాచారాన్ని ఎన్‌ఐసి, యుఐడిఎఐ సర్వర్లతో అనుసంధానం చేసి, వేలిముద్రలు, బయోమెట్రిక్ డాటాను పంపే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. డీలర్లు, రాజకీయ నాయకులు, లబ్దిదారులు నుంచి ఎదురైన సవాళ్లను అధిగమించి ప్రతిష్టాత్మక ఈ పాస్ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేశామని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో లబ్దిదారులకు చేరవలసిన రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా, రేషన్ డీలర్ల అక్రమాలకు చెక్ పెట్టడంలో ఈ పాస్ విధానం విజయవంతం అయిందన్నారు. 2016లో మార్చిలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 1545 షాపుల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిందని తెలిపారు. ఈ విధానం అమలుకు ముందు రేషన్ డీలర్లు, అధికారులు, వ్యాపారులు కుమ్మక్కు కావడంతో రేషన్ బియ్యం పక్కదారి పట్టేదన్నారు. ఇప్పుడు మాత్రం ఆపరిస్థితి లేదన్నార. రేషన్ దుకాణాల్లో బోగస్ కార్డులు, బినామీ డీలర్లు ఇలా అన్నింటికి చెక్‌పెట్టారు. ఈ విధానం అమలులోకి రావడంతో రేషన్ దుకణాలకు వెళ్లేందుకు అనర్హులు జంకుతున్నారని, దీంతో పాటు ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం పెద్ద ఎత్తున ఆదా అవుతుందని, సగటునున ప్రతి నెల 10-15 శాతం మంది లబ్దిదారులు అసలు రేషన్ దుకాణాలకు రావడం లేదు. 15శాతం వరకు బియ్యం మిగులుతుండడంతో పెద్ద ఎత్తున ప్రజాధనం ఆదా అవుతుందని తెలిపారు. ప్రతి నెల సగటను 1.75లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ పాస్ విధానం ప్రారంభించిన నాటి నుంచి ప్రతినెల సగటను 20వేల మెట్రిక్ టన్నుల మిగులుతున్నాయని తెలిపారు. 23నెలలో 4.20కోట్ల లావాదేవీలు జరిగాయని, 2,15,759 మెట్రిక్ టన్నుల బియ్యం మిగులు కాగా రూ.578.90కోట్లు ఆదా జరిగిందన్నారు. ఈ నెల ఇ-పాస్ విధానం పూర్తిగా అమలులోకి రావడం వల్ల రూ.800-850కోట్లు వరకు ఆదా అవుతుందని తెలిపారు. అంతేకాకుండా రేషన్ షాపుల్ల పలు సంస్కరణలు తీసుకుని వచ్చామని తెలిపారు. ఆన్‌లైన్‌లో లావాదేవీలను ప్రత్యక్షంగాచూడటం, రేషన్ పోర్టబిలిటి, ప్రతినెల 1-15వ తేది వరకు ఖచ్చితంగా రేషన్ సరుకుల పంపిణీ చేయడం, మొబైల్ ఫోన్‌కు రేషన్ సమాచారం, తూకంలో తేడాల నివారణకు చర్యలు, తదితర వాటిని అమలు చేసామని తెలిపారు.

మిషన్ భగీరథ చెల్లింపులపై జిఎస్టి అవగాహన

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మిషన్ భగీరథ చెల్లింపులను మరింత సరళతరం చేయడానికి, జిఎస్‌టిపై అవగాహన కల్పించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు, డిఏఓలకు ఎర్రమంజిల్‌లోని ఆర్‌డబ్లుఎస్‌ఎస్ కార్యాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు. తెలంగాణ డైరక్టర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేష్‌బాబు, మిషన్ భగీరథ జవహర్, జిఎస్‌టి నిపుణులు సతీష్ ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని అధికారులకు జిఎస్‌టికి సంబంధించిన వివరాలు తెలియజేశారు. జిఎస్‌టిపై సమగ్ర అవగాహన తెచ్చుకుంటే భగీరథ బిల్లుల చెల్లింపు మరింత సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్‌ఎస్ ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహదారు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు కృపాకర్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, విజయ్‌ప్రకాష్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



చుడీదార్‌లలో...

పిల్లల డ్రెస్సుల్లో నేటి లేటెస్ట్ ట్రెండ్ చుడీదార్‌లు. ఇందులో కొన్ని అనార్కలీ మోడల్స్‌యితే, కొన్ని లాంగ్ ఫ్రాక్ మోడల్, కొన్ని షార్ట్ లెన్త్ మోడల్స్‌లో వస్తున్నాయి. కొన్ని డ్రెస్సులు మెడచుట్టూ కుందన్‌వర్క్‌తో చూడముచ్చటగా ఉంటున్నాయి. కొన్ని డ్రెస్సులు ప్యాచ్‌వర్క్‌తో చాలా ఆకట్టుకుంటున్నాయి. ఖరీదు కొంచెం ఎక్కువైనా ఇలాంటి డ్రెస్సుల్లో చిన్నారులను చూస్తే మురిసిపోవాల్సిందే.





ఫ్యాషన్

ఫ్యాషన్







మసాలా దాల్

కావలసినవిబిఎర్రకందిపప్పు-రెండు కప్పులు
గుమ్మడికాయ బద్ద-పావుకిలో
పండిన టమాటాలు-ఒక కిలో
పెద్ద ఉల్లిపాయలు-4, పుదీనా ఆకులు-అరకప్పు
పచ్చిమిరపకాయలు-6, కొత్తిమీర-ఒక కట్ట
అల్లం-ఒక అంగుళం ముక్క, ఎండుమిరపకాయలు-6
వెల్లుల్లిరేకలు-12, నూనె- 3/4 కప్పు
ధనుజీరాపొడి- ఒక టీ స్పూన్
యాలుకలు-6, లవంగాలు-6
ధనియాలు-ఒక స్పూన్
దాల్చిన చెక్క-ఒక అంగుళం ముక్క
లవంగాలు-12, ఉప్పు-ఒక టేబుల్‌స్పూన్
జీలకర్ర-ఒక టేబుల్‌స్పూన్, చింతపండు-పావు కప్పు

తయారుచేసే విధానం

కందిపప్పు ముందు రాత్రిగానీ లేదా వండేందుకు ముందు కనీసం మూడు గంటల సేపు నానబెట్టండి. టమాటోలను తరిగి ముక్కలుగా కోసుకోండి. పప్పును కడిగి శుభ్రం చేయండి. నాలుగు కప్పుల నీరుపోసి చేర్చి మెత్తగా ఉడికించి, వార్చి తీసుకోండి. ఉల్లిపాయలను సన్నగా తరిగి 3/4కప్పు నూనెను వేడిచేసి అందులో ఉల్లిముక్కలను వేసి బంగారు రంగు వచ్చే వరకూ వేయించండి. అందులో నూరిన మసాలా ముద్దను ధన్‌జీరా పొడిని చేర్చి కలపండి.నూనె మసాలాలు విడిపోతుండగా వార్చి పెట్టుకున్న పప్పు మిశ్రమాన్ని ఇందులో వేయండి. సన్నని మంటమీద ఉడకనివ్వండి. అర్ధగంట ఉడకనిచ్చి తరిగిన పుదీనా, కొత్తిమీర, చింతపండురసం వేసి కలపండి. కూర ఇగిరి దగ్గర పడుతుండగా దించండి. టమాటో రైస్‌తో కలిపి వడ్డించితే చాలా రుచిగా ఉంటుంది. ❒



కులాసానిచ్చే కూరగాయలు

ఆరోగ్యానికి శాకాహారం ఎంతమంచిదన్నది అందరికీ తెలిసిందే. కాని వాటిని తినే విషయంలో మాత్రం చాలా నిర్లక్ష్యం వహించి, ముప్పు తెచ్చుకుంటున్నారు. అసలు ఏ కూరలో ఏమేమి లాభాలున్నాయి, వాటినెలా తినాలనేది తెలుసుకుందామా!

◆ ముల్లంగి మధుమేహాన్ని తగ్గిస్తుంది. చలికాలంలో దీన్ని తినడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొనవచ్చు. సీజన్‌లో దీన్ని ఎండబెట్టి ఉంచుకుంటే కావలసినప్పుడు ఉడకబెట్టుకోవచ్చు. జీర్ణకోశం దెబ్బతిని జీర్ణశక్తి తగ్గిపోతే, బంగాళాదుంపను రసంగా చేసి రోజుకి రెండుసార్లు, రెండు చెంచాల చొప్పున తాగాలి. బంగాళాదుంపలను దంచి, ఆ ముద్దను కాలినచోట పెడితే మంట తగ్గిపోతుంది.

◆ వంకాయ కూరలను వెల్లుల్లి, ఇంగువ వేసి వండుకొని తింటే జీర్ణకోశంలోని వాయువు తొలగి కడుపు ఉబ్బరం తగ్గుతుంది. గ్యాస్, వాయు, వికారాలకు ఇది అద్భుతమైన ఆహారం. వంకాయలను కాల్చిగాని, ఉడికించిగాని పచ్చడి చేసుకుని తిన్నా మంచి ఫలితముంటుంది.

◆ టమాటాలు షుగర్ వ్యాధిని అదుపుచేస్తాయి. సూప్ చేసుకొని తాగితే మంచిది. టమాటాల రసం, కాకరకాయ రసం కలిపి తాగితే అనేక రోగాలు నయమవుతాయి. డయాబెటిస్‌ని శాశ్వతంగా దూరం చేస్తుంది ఈ రసం. పచ్చిటమాటాలు ఆకలిని పెంచి అరుగుదలకు తోడ్పడతాయి. నీరసాన్ని, బలహీనతను తగ్గిస్తాయి. ఈ రసాన్ని ఉదయం, సాయంత్రం తగినంత ఉప్పుగాని, చక్కెరగాని వేసుకొని తాగితే చర్మం ఎండిపోయినట్లుండడం తగ్గి నిగారింపు వస్తుంది.

◆ బొప్పాయిలోని విటమిన్-ఎ ఉండడం వల్ల దృష్టిలోపాలను రాకుండా చూస్తుంది. జీర్ణశక్తిని పెంచుతుంది. చంటిపిల్లల తల్లులు దీన్ని కూరగా చేసుకుని తింటే పిల్లలకు పాలు సమృద్ధిగా ఉంటాయి. ప్రేగులను శుభ్రపరుస్తుంది. లివర్ దోషాలను సవరిస్తుంది.

◆ కాకరకాయ షుగర్‌వ్యాధిని పోగొడుతుంది. కడుపులో నులిపురుగులంటే చచ్చిపోతాయి. ఈ కూరను తరుచూ తింటుంటే, గ్యాస్, కడుపుఉబ్బరం, అజీర్ణం తగ్గుతాయి. ఆకలిని పెంచుతుంది. దీన్ని ఉడికించినా వేపుడుగా చేసినా, పోషకాలను కోల్పోము. వేసవికాలంలో తింటే ఎండవల్ల వచ్చే పుళ్లు, సెగగడ్డలు రాకుండా ఉంటాయి.

◆ బెండకాయ జ్ఞాపకశక్తిని పెంచుతుంది. దీంట్లో ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఉత్తరదేశంలో బిండీ దీని జన్మస్థానం. కాచిన వారం రోజుల్లోగా వాడుకోకపోతే వేగంగా ముదిరిపోతాయి. బెండకాయ విత్తనాల నుండి తీసిన నూనెను కొంతమంది వంటల్లో ఉపయోగిస్తారట. గింజలను ఎండబెట్టి, పొడిచేసి కాఫీలాగా తాగుతారట.

◆ గుమ్మడి, దోస, సొరకాయల్లో పోషకవిలువలు ఎక్కువగా ఉండడమే కాక, శరీరానికి తగినంత నీరు కూడా లభ్యమవుతుంది.

◆ కేరట్, కీరదోస, దొండకాయలు, పచ్చివాటిని తినవచ్చు. ఆరోగ్యాన్నివ్వడమే కాక, వికారాన్ని అరుచిని పోగొడతాయి.

◆ అరటిదూట కడుపునొప్పిని పోగొడుతుంది. నులిపురుగులును పోగొడుతుంది. అరటిదవ్వని చిన్నచిన్నముక్కలుగా తరిగి ఎండబెట్టుకొని పౌడర్‌గా చేసుకోవాలి. ఆ పొడిని చక్కెరతోగాని, తేనెతో గాని తీసుకుంటుంటే గర్భాశయ వ్యాధులుంటే తగ్గిపోతాయి. అరటిదూట కిడ్నీలోని రాళ్లను కరిగించడంలో ముఖ్యపాత్ర వహిస్తుంది. దూటలను పొడిగా చేసి తింటుంటే రక్తవిరేచనాలు తగ్గిపోతాయి. లంగ్స్‌కి రక్షణగా పనిచేసి ఊపిరితిత్తుల వ్యాధిని నివారిస్తుంది. అరటి పిందెలను ఎండబెట్టి, పొడిచేసి తింటుంటే అమీబియాసిస్ తగ్గుతుంది. ముదిరిన అరటికాయను ఎండబెట్టి, పొడిచేసి తింటుంటే ఒకవేళ హెర్నియా ఉంటే తగ్గిపోతుంది. అరటి పువ్వు కూర వడియాలు, ఊపిరితిత్తులకు మంచివి. అన్నం హితవు కలిగిస్తుంది. పొట్టభారాన్ని తగ్గిస్తుంది.

◆ కేబేజీ, కాలీఫ్లవర్‌లు కేన్సర్ వ్యాధిని నివారిస్తాయి. కేబేజీని రసం చేసుకొని తాగుతుంటే కడుపులోని అల్సర్‌లు మానిపోతాయి. శరీర బరువును అదుపులో ఉంచుతుంది. 75గ్రా. కేబేజీని ముక్కలుగా చేసిగాని, రసంగాగాని తీసుకుంటుంటే వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కేబేజీని నూరి రాస్తే గజ్జి కురుపులు తామర నయమౌతాయి. కీళ్లవాపులు, పంటివ్యాధులు తగ్గిపోతాయి. చిలగడ దుంపలు అన్నం కన్నా మంచి ఆహారం అని నూతన పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ❒

పిల్లలతో సున్నితంగా...

పిల్లల కోసం ఆస్తులు కూడబెట్టడం, కోరినవన్నీ క్షణాల్లో సమకూర్చడంతో తల్లితండ్రుల బాధ్యత తీరుతుందని నేడు చాలామంది ఉద్యోగస్థులైన తల్లితండ్రులు అనుకుంటున్నారు. కాని అలా లేదు నేటి పరిస్థితి. వారి అభిరుచులను ప్రోత్సహించడం, మానసికానందాన్ని కలిగించడం, మేమున్నాం అనే భావనను అందించడం కూడా తప్పనిసరి విధి అయ్యింది. మరి పిల్లలకు నచ్చిన దిశలో మెలుగుతూ, వారిని ఎలా మనబాటలోకి ఎలా తీసుకురావాలో పరిశీలిద్దామా!



ఇద్దరూ ఉద్యోగస్థులు కావడం, కుటుంబబాధ్యతలు వాటివల్ల ఎదురయ్యే ఒత్తిడితో తల్లిదండ్రులు పిల్లలకోసం కేటాయించే సమయం రానురాను తగ్గిపో తుంది. ఇది పిల్లలకూ, పెద్దలకూ మధ్య దూరం పెంచుతోంది. మానసికంగా ఏర్పడే ఈ అంతరం, భారీ బహుమతులు కొనివ్వడం, పెద్ద స్కూళ్లలో చేర్పించడం, విహారయాత్రలకు పంపడంతో తీరుతుందని చాలామంది అనుకుంటున్నారు. కాని అది వాస్తవం కాదు. వ్యక్తిత్వ వికాసానికి, మానసిక స్థిరత్వానికి అవి ప్రత్యామ్నాయాలు కావని పలు అధ్యయనాలు వెల్లడించాయి. పిల్లల చదువు, ఆటలు, విజయాలు, వైఫల్యాల్లో తల్లిదండ్రులు పాలుపంచుకోవాలి. దీనివల్ల భావోద్వేగపరంగా చక్కగా ఎదగడానికి ఆస్కారం ఏర్పడుతుంది.

అనుబంధాలకు ప్రాధాన్యం

నేడు ఎటుచూసినా పోటీ అన్నది నిజమే. అలాగని ఆ జోరులోనే సాగిపోతూ అనుబంధాలను, బంధుత్వాలను పట్టించుకోకపోతే పదిమందిలో మెలగడం, విభిన్న వ్యక్తిత్వాలను అర్థం చేసుకోవడం పిల్లలకు ఎలా అలవడుతుంది. అయితే చదువు, లేదంటే టీవీలు, సినిమాలు, పిల్లలు ఈ వ్యాపకాల్లోనే మునిగిపోతే పరిశీలన, ప్రపంచజ్ఞానం ఒంటబట్టవు. తల్లిదండ్రులు ఎంత బిజీగా ఉన్నా రోజూ కొంత సమయం కుటుంబానికి కేటాయించాలి. ఉదయాన్నే వాకింగ్‌కి వెళ్లడం, అందరూ కలిసి భోజనం చేయడం, బంధువులింట్లో ఫంక్షన్లకు హాజరవడం వంటివన్నీ పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో సాయపడతాయి. ఇందుకోసం తల్లిదండ్రులు తమ దైనందిన ప్రణాళికను కొంత మార్చుకోవల్సి రావచ్చు కానీ అలా చేయడం వల్ల ఎన్నో విధాలమేలు.

ఆహ్లాదంతోనే ఆనందం

పని ఒత్తిడి తాలూకూ చిరాకు. కోపాన్ని పిల్లలపై ప్రదర్శిస్తుంటారు కొందరు తల్లితండ్రులు. అది వారిలో అభద్రతాభావాన్ని కలిగిస్తుంది. దాంతో ఏది చెప్పాలన్నా సంశయిస్తారు. పిల్లల్లో ఆ అభిప్రాయం ఏర్పడకుండా ఉండాలంటే, తల్లిదండ్రులు కోపాన్ని నియంత్రించుకోగలగాలి. పిల్లలు తమ మనసు లోని ప్రతి భావాన్ని బయటకి చెప్పాలనుకుంటారు. ఈ విషయాన్ని గమ నించి, వారు చెప్పేవి సహనంగా వింటూ, అవసరమైన సలహాలనిస్తుంటే వారికి కలిగే ఆనందం అంతా ఇంతా కాదు. అది వారిలో చెప్పలేనంత భరోసాను నింపుతుంది. ఎన్ని చిరాకులున్నా ఇంట్లో ఆహ్లాదకరమైన వాతావ రణాన్ని సృష్టించడం తల్లిదండ్రుల బాధ్యత. మంచి తల్లితండ్రులు మాత్రమే గొప్ప బిడ్డలను తయారుచేయగలరు. సంతోషంగా గడిపే భార్యాభర్తలే పిల్లలు చురుగ్గా ఉండేందుకు కారణమవుతారని నిపుణుల అభిప్రాయం.

ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కొన్నిసార్లు పిల్లలు తప్పటడుగులు వేస్తుంటారు. అందుకే స్నేహితుల గురించి, పాకెట్‌మనీని ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారు. వంటివన్నీ ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకోవాలి. అలాగని అతిగా ఆంక్షలు విధిస్తే అసలుకే వినడం మానేస్తారు. సున్నితంగా వ్యవహరిస్తూనే క్రమశిక్షణ అలవాటు చేయాలి.

చదువుతో పాటు అదనంగా నేర్చుకునే వ్యాపకాలు ఈ రోజుల్లో ఎన్నో ఉన్నాయి. ఇలాంటి విషయాల్లో పెద్దపెద్ద వాళ్ల అభిప్రాయాలను పిల్లలపై రుద్దకూడదు. వారి అభిరుచులకే ప్రాధాన్యమివ్వాలి. ఆ దిశగా తర్ఫీదు నిప్పించాలి. అప్పుడే ఆ అంశాన్ని మనస్ఫూర్తిగా నేర్చుకోగలుగుతారు. ❒

కాబోయే తల్లుల కోసం

మాతృత్వం అనేది స్త్రీకి దేవుడిచ్చిన వరం. గర్భం అనేది వరమే అయినా, ప్రసవం అయ్యేటంత వరకూ స్త్రీలు ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. ఈ సమయంలో ఎదురయ్యే ఆరోగ్యసమస్యలతో పాటు అనవసర ఆందో ళన, ఒత్తిడి వారిని ప్రశాంతంగా నిద్రపోనివ్వవు. వీటన్నింటిని పక్కనపెట్టి గర్భవతులు ప్రశాంతంగా నిద్రపోవాలంటే కొన్ని సూచనలు మీకోసం.



వ్యాయామం: శరీరం బాగా అలసిపోయినప్పుడే ప్రశాంతమైన గాఢనిద్రపడుతుంది. వ్యాయామం చేయడం వలన త్వరగా అలసట కలుగుతుంది. ఇది అందరికీ తెలిసిన విషయం. గర్భవతులు కూడా ఈ చిట్కాను పాటిస్తే మంచి ఫలితం కనబడుతుంది. అయితే వీరు బరువైన ఎక్సర్‌సైజులు కాకుండా తేలికపాటి ఎక్సర్‌సైజులు అదీ డాక్టర్ సలహా మేరకు చేసినట్టయితే రాత్రి సమయంలో నిద్రలేమి నుంచి కొంతవరకూ తప్పించుకోవచ్చు.

తలగడ లేదా దిండుపిల్లో : గర్భవతులు రాత్రి పడుకోబోయే ముందు నడుం, పొట్ట, కాళ్లకింద భాగంలో దిండు పెట్టుకుంటే మంచిది. ఎడమవైపు తొడ దగ్గర దిండు పెట్టుకుంటే మంచిదని వైద్యులు చెబుతున్నారు.

పోషకాలు : గర్భిణులు నిద్రపోవడానికి కనీసం పావుగంట ముందు గోరువెచ్చని పాలు తాగితే గాఢ నిద్రపోవడానికి అవకాశాలు ఎక్కువ. అంతేకాకుండా గర్భవతులు తాము తీసుకునే ఆహారంలో కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లు అధికంగా ఉండేవిధంగా చూసుకోవాలి. రాత్రి భోజనం అయిన వెంటనే గర్భవతులు ఎప్పుడూ నిద్రపోకూడదు.

రిలాక్సేషన్: రిలాక్సే షన్ అన్నది గర్భవతులకే ఎక్కువ అవసరం అని నిపుణులు అంటున్నారు. నిద్రపోవ డానికి ముందు మంచి పుస్తకాలు చదవడం, యోగాలాంటివి ప్రాక్టీసు చేస్తే మనస్సు, శరీరం రెండూ తేలికపడి ప్రశాంతంగా నిద్రపడుతుంది.

మెడిటేషన్: మెడిటేషన్ వలన మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుంది. అయితే గర్భవతులు మాత్రం డాక్టర్ సలహా తీసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ మెడిటేషన్ చేయకూడదు. ❒

రుగ్మతల సూచిక

తలనొప్పి, దగ్గు, అలసట తదితర సాధారణ అనారోగ్యలక్షణాలు ఒక్కోసారి ప్రమాదకరమైన రుగ్మతలకు సూచికలు కావచ్చంటున్నారు నిపుణులు ఉదాహరణకు...

▌చర్మంపై దురద సాధారణంగా అలెర్జీ వల్ల వస్తుంది. కానీ దీంతో పాటు కామెర్లు, శారీరక అలసటా ఉన్నాయంటే అది కాలేయానికి సంబంధించిన అనారోగ్యం కూడా కావచ్చని అనుమానించాలి.

▌పాదానికి ఎప్పుడైనా చిన్న దెబ్బ తగలడం లేదా పుండు రావడం సాధారణం. అవి ఒకటి రెండు రోజుల్లో తగ్గి మాయమైపోతాయి. కానీ పాదంమీద వచ్చిన పుండు లేదా ఏర్పడిన గాయం ఎప్పటికీ తగ్గడం లేదంటే అది మధుమేహానికి ఒక సూచీ.

▌చేతివేళ్ళ గోళ్లు ఉబ్బినట్లు, వంకర్లు తిరిగినట్లు కనిపిస్తే అందుకు రక్తంలో ఆక్సిజన్ లేమి ఒక కారణం కావచ్చు. దీనివల్ల ఊపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సమస్యలు వచ్చే ఆస్కాం ముంది. అందుకని పై లక్షణాలు కనిపిస్తే వైద్యుణ్ని సంప్రదించడం మంచిది.

▌రొమ్ము దగ్గర చర్మం పొడిబారడం, దద్దుర్లు, సాధారణ చికిత్సకు తగ్గడం లేదంటే క్యాన్సర్ నిపుణుల్ని కలపడం మేలు. ఎందుకంటే రొమ్ముక్యాన్సర్ లక్షణాల్లో ఇదీ ఒకటి.

▌ఉదయం లేస్తూనే నీరసం, తలనొప్పి...ఈ సమస్యలు దీర్ఘకాలం వేధిస్తుంటే అలసత్వం పనికిరాదు. వాతావరణం లేదా పరిసరాల్లోని కార్బన్‌మోనాక్సైడ్ మీపై విషప్రభావం చూపి ఉండొచ్చునేమో నిర్ధారించుకోవాలి. ❒



దైవమే సృష్టిని సృష్టించాడు

ఆధ్యాత్మికం

దివ్యఖుర్‌ఆన్ సృష్టి ప్రారంభానికి ముందు దానికి సంబంధించిన వివిధ దశలను, యుగాలను, రోజులను గురించి ప్రస్తావించింది. రోదసీ శాస్త్రం (కాస్మాలజీ), సముద్రశాస్త్రం (ఓషనాలజీ), ఖగోళశాస్త్రం (ఆస్ట్రానమీ), చివరకు గర్భస్థపిండ అధ్యయనం (ఎంబ్రియాలజీ) గురించిన ప్రస్తావనలు కూడా ఈ సందర్భంగా దివ్యఖుర్‌ఆన్‌లో కనబడతాయి. పద్నాలుగు వందల సంవత్సరాల క్రితమే తల్లి గర్భంలో పిండం పరిణామక్రమాన్ని ఖచ్చితంగా దివ్యఖుర్‌ఆన్ ఎలా వివరించిందన్నది నేడు వైద్యశాస్త్రాన్ని ఒక నిరక్షరాస్యుడైన వ్యక్తి మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఆ విషయానికి సంబంధించి మార్పులు చేర్పులకు గురైన మతగ్రంధాల వల్ల ఏర్పడిన అపోహలను చక్కదిద్దడం జరిగింది. జీవపరిణామక్రమాన్ని కూడా దివ్యఖుర్‌ఆన్ ఈ సందర్భంగా ప్రస్తావించింది. జీవావిర్భావానికి సంబంధించిన మట్టి, నీరు (వీర్యం, వీర్యసంబంధిత ద్రవాల) గురించి కూడా తెలిపింది.



సృష్టికర్త: విశ్వం, విశ్వంలోని సమస్తం ఏదీ సృష్టించబడక ముందు వీటన్నింటిని సృష్టించిన సృష్టికర్త ఉన్నాడని విశ్వసించడం హేతుబద్ధమైన ఆలోచన. ఆయన నిత్యుడు, ఆద్యంతరహితుడు, సాటిలేనివాడు, ఆయన్ను పోలినవారు మరొకరెవ్వరూ లేరు. ఆయన్నే దివ్యఖుర్‌ఆన్ అల్లాహ్ అని ప్రస్తావించింది. అంటే దేవుడు, ఆరాధనకు అర్హుడైన ఏకైక దైవం.

ప్రపంచాలు: నేల, సముద్రాలు కలిసి ఈ భూప్రపంచం అనేది ఇతర ప్రపంచంలోని ఒకటి. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, ఇతర గ్రహాలు ఇలా మనం లెక్కపెట్టలేనన్ని ఖగోళాలు ఉన్నాయి. ఇవన్నీ కలిసి విశ్వంగా ఏర్పడ్డాయి. ఒకప్పుడు ఇదంతా ఒక చాలా పెద్దఖాళీ ప్రదేశం అనీ, పొగవంటి వాయువులతో ని ప్రదేశం అని దివ్యఖుర్‌ఆన్ తెలుపుతోంది.

అల్లాహ్‌కు సరిసమానుడు లేడు: అల్లాహ్‌కు సరిసమానుడు మరొకడు లేడు. రూపాలను పోలిన దేవుడు మరొకడు లేడు. అల్లాహ్ ఒకరికి పుట్టినవాడు కాదు. తల్లిదండ్రులు లేరు. ఆయన కనినవాడుకాని, కనబడువాడుకాని కాదు. ఆల్లాహ్ దప్పులుకాని, తూగుకాని, మలమూత్ర సంబంధములుగాని లేవు. ఆయనకు బిడ్డలుగాని, సంతాన సంబంధాలుకాని లేవు. ఆయన ఎలాంటి లోపాలు లేక ఏకత్వం గలిగి అన్నివిధాల పరిపూర్ణుడు. అల్లాహ్ ఈ సృష్టిని ఆరు దినాలలో సృష్టించాడు. ఏడవదినాన తన సింహాసనంపై విశ్రమించాడు. 'సూర్యచంద్రులను నియంత్రణలో ఉంచినది కూడా ఆయనే. ప్రతి ఒక్కటీ నిర్ధారిత సమయంలో తిరుగుతోంది. కార్యక్రమాల నిర్వహణకర్త కూడా ఆయనే' (సూరఅర్రాద్-2) సూర్యచంద్రులు దేవుని అదుపులో ఉన్నాయి. వాటి పరిభ్రమణ సంబంధించి దేవుడు నిర్ధారించిన సమయాన్ని, నియమాలను అవి ఖచ్చితంగా పాటిస్తూ ప్రళయదినం వరకూ అవి అలాగే నడుస్తూ ఉంటాయి.

- షేఖ్ అబ్దుల్‌హాఖ్

రొమాంటిక్ థ్రిల్లర్‌గా బెల్లంకొండ కొత్త చిత్రం



బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా యువ ప్రతిభాశాలిశ్రీనివాస్ దర్శకత్వంలో రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కన్ను చిత్రం ప్రారంభోత్సవం గురువారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియెలో భారీస్థాయిలో ఘనంగా నిర్వహించారు.. వంశధార క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నవీన్ శొంటీనేని (నాని) నిర్మిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సినీ ప్రముఖులు , రాజకీయ ప్రముఖులు సి.కల్యాణ్, కెఎస్‌రామారావు, ఎంఎస్ రాజు, అభిషేక్, శ్రీఇవాస్,బి.గోపాల్, ఎస్.గోపాలరెడ్డి, జీవన్‌రెడ్డి ఎమ్మెల్యే, మహేందర్‌రెడ్డి,జెమిని కిరణ్, బెల్లకొండ సురేష్, రాజ్ కందుకూరి, మధుర శ్రీధర్, డాలీ తదితరులు పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ క్లాప్ ఇచ్చారు.. తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ రామ్మోహనరావు గౌదవ దర్శకత్వం వహించారు. ఎపిలోని గురజాల ఎమ్మెల్యే యరపతినేనిశ్రీనివాసరావు, దర్శకుడుశ్రీవాస్ కలిసి కెమెరా స్విచ్చాన్ చేశారు. జీవన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డిలు కలిసి స్క్రిప్టును బృందానికి అందించారు.. చిత్ర నిర్మాత నవీన్ శొంటినేని మాట్లాడారు.. మా బ్యానర్ నుంచి వస్తున్న మొదటి సినిమా ఇది అన్నారు. చాలా డిఫరెంట్‌గా ఉంటుందని అన్నారు. హీరో బెల్లంకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, నవీన్‌తో కలిసి సినిమా చేద్దామని ఎప్పట్నుంతో అనుకొంటున్నానని, ఇన్నాళ్లకు శ్రీనివాస్ చెప్పినకథ నచ్చటంతో ప్రాజెక్టు సెట్ అయ్యిందన్నారు. ఇంతవరకూ నా కెరీర్‌లో మాత్రమే కాదు అసలుతెలుగు చిత్రసీమలో ఎవ్వరూ చూడని సరికొత్త పాయింట్‌తో ఈసినిమా తెరకెక్కనుందన్నారు.. దర్శకుడుశ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను నా కథను నమ్మి తనకుఅవకాశం ఇచ్చిన నిర్మాతగారికి జీవితాంతం రుణపడిఉంటానని అన్నారు. రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్‌మార్చి 2 నుంచి ప్రారంభమవుతుందన్నారు.. ఈచిత్రంలో హీరో బెల్లంకొండ శ్రీనివాస్ సరసన ఇద్దరు స్టార్ హీరోయిన్లు నటించనున్నారని అన్నారు. త్వరలో వివరాలు తెలియజేస్తామన్నారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ జిల్లాకు చెందిన నవీన్ శొంటినేని ఈచిత్రంతో నిర్మాతగా చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలోకెమెరా మెన్ చోటా.కె.నాయుడు తదితరులు మాట్లాడారు.

ముంబై భామ అమైరా దస్తూర్ టాలీవుడ్ అరంగేట్రం గురించి కొన్నేళ్లుగా వార్తలు వస్తూనే ఉన్నాయి.. ఎట్టకేలకు రీసెంట్‌గా మనసుకు నచ్చింది.. చిత్రంతో తెలుగు తెరంగేట్రం చేసింది.. ఇప్పటికే రాజుగాడు అంటూ రాజ్‌తరుణ్‌తో చేసిన మరోసినిమా రిలీజ్‌కి రెడీగా ఉంది.. సెన్సేషనల్‌కామెట్స్ చేయటంతో అమైరా దస్తూర్ ఏమాత్రం వెనుకడుగు వేయదంటున్నారు.. రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో ర్యాపిడ్ ఫైర్ మాదిరిగాకొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పింది.. వీటిలో ఈమె కన్యత్వం గురించిన ప్రశ్నకు ఇచ్చిన జవాబు. హైలెట్ అవుతోది.. ప్రస్తుతం 24 ఏళ్ల వయస్సు అమైరాకు.. ఓ చిక్కు ప్రశ్న ఎదురైంది.. నా పెళ్లి జరిగే వరకు నేనే వర్జిన్‌గానే ఉంటాను.. అంటూ టకీమని ఆన్సర్ ఇచ్చింది..ఒకవేళ తనకు సూపర్ పవర్స్ కానీ ఉంటే మెరుపు మాదిరి వేగాన్ని ఎంచుకుం టుందట.. ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళ్లేదైనా మార్చ గలిగితే మాత్రం.. అమెరికా ప్రెసిడెంట్‌గా ట్రంప్‌ఎంపకి కాకుండా ఉండేలా చర్యలు తీసుకుం టుందట.. ఈమేరకు జవాబులిచ్చింది చిన్నది.



సూపర్ పవర్స్ ఉంటే!

రెండు చిత్రాల నిర్మాతల మధ్య కుదిరిన ఒప్పందం

ఏప్రిల్ 20న 'భరత్ అనే నేను'.. మే 4న 'నాపేరు సూర్య'..

ఏప్రిల్ 26న 'భరత్ అనే నేను', నా పేరు సూర్య విడుదలవుతున్నట్టు మీడియాలో వార్తలు వచ్చిన నేప థ్యంలో తెలుగు సినీ రంగానికి చెందిన కొందరు ప్రముఖులు దిల్ రాజు, కెఎల్ నారాయణ, నాగబాబు మధ్య కనీసం రెండు వారాలు గ్యాప్ ఉండాలన్న ఉద్దేశ్యంతో ఏప్రిల్ 20న 'భరత్ అనేనేను', మే 4న నా పేరు సూర్య.. నా ఇల్లు ఇండియా చిత్రాలను విడుదల చేయటానికి నిర్ణయించామన్నారు. ఇండ్రస్టీలో ఆరోగ్యకరమైన



సమక్షంలో ఈచిత్రాల నిర్మాతలు ప్రత్యక్షంగా సమావేశం అయ్యారు. రెండు భారీచిత్రాలు ఒక ర్జోఉ విడుదల కావటం ఇండస్ట్రీకి శ్రేయస్కరం కాదని భావించిన వీరు ఒక అవగాహనకు వచ్చారు.. ఈసందర్భంగా నిర్మాతలు డివివి దానయ్య, లగడపాటి శ్రీధర్, బన్నీవాసు, మాట్లాడారు.. ఈ రెండు భారీ చిత్రాల వాతావరణం ఉండాలన్న అభిప్రాయంతో తీసుకున్న ఈనిర్ణయాన్ని సపోర్ట్ చేసి మా హీరోలకు, దర్శకులకు, నిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 20న భరత్ అనే నేను, మే 4న నా పేరు సూర్య విడుదల తేదీలు ఖరారు అయిన నేపథ్యంలో దిల్‌రాజు, డాక్టర్ కెఎల్ నారాయణ,నాగబాబు మాట్లాడారు..

'సమ్మోహానం'



సుధీర్‌బాబు, బాలీవుడ్ నటి ఆదితిరావు హైదరీ జంటగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్న చిత్రానికి సమ్మోహనం అనేపేరును ఖరారు చేశారు.. గురువారం సాయంత్రం 4.41 గంటలకు టైటిల్‌ను ప్రకటించారు. చిత్ర దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ, సమ్మోహనం. అంటే మంత్రముగ్ధులని చేసే ఒక అందమైన ఆకర్షణ..ఒక మ్యూజికల్ ఎట్రాక్షన్ ..మా చిత్రంలో హీరోహీరోయిన్ల మధ్య సమ్మోహనమైన రొమాన్స్ ఉండటంతోపాటు మిగతా పాత్రలకి ఉండే విభిన్నమైన ఆకర్షణలు మెప్పిస్తాయి.. ఓ కొత్త పోకడ ఉన్న నవతరం ప్రేమకథా చిత్రంగా ఉంటూనే ఆద్యంతం హాస్యం సజీవమైన కుటుంబ బంధాలు, ఉద్వేగ భరిత సన్నివేశాల సమాహారంగా సమ్మోహనం తెరకెక్కతోందని అన్నారు. చిత్ర నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, కథకు యాప్ట్‌గా ఉండేలా సమ్మోహనం టైటిల్‌ను ఖరారు చేశామన్నారు. ఇప్పటి వరకు మూడు షెడ్యూల్స్ పూర్తయ్యాయని, ఈనెల 22 నుంచిమార్చి 3 వరకు నాలుగో షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతుందన్నారు. దాంతో 80శాతం షూటింగ్ పూర్తవుతుందని, మార్చి 3వ వారం నుంచి ఏప్రిల్ 3 వరకు హిమాచల్ ప్రదేశ్, ముంబైలో షూటింగ్ చేస్తామన్నారు. వివేక్ సాగర్ సంగీతం అందించారన్నారు. ఇది ఫీల్ గుడ్ ఫిల్మ్, ప్రేమ, వినోదం ప్రధానంగా ఉంటాయన్నారు. మే మూడో వారంలో చిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.



'నమస్తే హైదరాబాద్'

పిసి క్రియేషన్స్ పతాకంలో , మనోహర్ చిమ్మని దర్శకత్వంలో రూపొందుతున్న పక్కా కమర్షియల్ యూత్ ఎంటర్‌టైనర్ తెలంగాణ సినిమా 'నమస్తే హైదరాబాద్').. ఈసినిమాలో కొత్త సింగర్స్‌ను పరిచయం చేయాలన్న ఉద్దేశ్యంతో సంగీత దర్శకుడు ప్రదీప్ చంద్ర సారథ్యంలో రెండు రోజుల నూతన గాయనీగాయకుల ఆడిషన్‌ను గురువారం ఫిల్మ్‌నగర్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంపత్ కుమారస్వామిచిలగాని, మహిళా అధ్యక్షురాలు , కోశాధికారి నిర్మల ఫేడర్ ఆన్ చేసి, ఆడిషన్‌ను ప్రారంభించారు.. సంతప్‌కుమారస్వామి మాట్లాడుతూ, తెలంగాణ దర్శకుడుమనోహర్ చిమ్మని రూపొందిస్తున్న ఈసినిమా ద్వారా నూతన నటీనటులతోపాటు నూతన గాయనీగాయకులను పరిచయం చేస్తుండటం నిజంగా అభినందనీయమని అన్నారు.. ఈసినిమా అద్భుత విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు మనోహర్ మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావం తరా ్వత ఒక తెలంగాణ దర్శకుడిగా తాను రూపొందిస్తున పక్కా తెలంగాణ యూత్ ఎంటర్‌టైనర్ చిత్రం అన్నారు. సినిమాలో అంతర్లీనంగా మంచి సందేశం ఉంటుందన్నారు. ఎంతో మందిని ఎన్నోవిధాలుగా ప్రభావితం చేసిన చరిత్ర ఉన్న హైదరాబాద్ నగరం నేపథ్యంలో రూపొందిస్తున్న ఈసినిమా కోసం తెలంగాణ నుంచి మరికొంత మంది కొత్తగాయనీగాయకులు కూడ పరిచయం చేయాలని భావించి ఆడిషన్ నిర్వహిం చటం జరిగిందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు ప్రదీప్‌చంద్ర తదితరులు మాట్లాడారు..

'వాడేనా' గీతాలు

నిర్మాణి ఫిలిమ్స్ బ్యానర్‌పై ఓం సాయిరామ్ సమర్పణలో శివ తాండేల్, నేహా దేశ్‌పాండే జంటగా నటిస్తున్న చిత్రం 'వాడేనా'.. సాయి సునీల్ నిమ్మల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని మణిలాల్ మచ్చి అండ్ సన్స్ నిర్మిస్తున్నారు.. మ్యాంగో మ్యూజిక్ ద్వారా మార్కెట్‌లో లభ్యంకానున్న ఈచిత్రం గీతావిష్కరణ బుధవారం సాయంత్రం ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగింది.. ముఖ్యఅతిథిగా విచ్చేసిన దర్శక,నిర్మాత ఎన్.శంకర్ బిగ్ సిడిని ఆవిష్కరించరాఉ.. మరో అతిథి నిర్మాత రాజ్ కందుకూరి థియేట్రిలక్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు.. ఈసందర్భంగా శంకర్ మాట్లాడారు.. ట్రైలర్, సాగ్స్, ఆర్ఆర్ బాగున్నాయన్నారు. మనం వాడే పదమే వాడేనా క్యాచీగా ఉండే టైటిల్



కనుక తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నానన్నారు.. రాజ్‌కందుకూరి మాట్లాడుతూ సైలెంట్‌గా వచ్చి పెద్ద హిట్ కొట్టి సినిమా అవుతుందని భావిస్తున్నానని అన్నారు.ఈసినిమా చిత్ర దర్శక, నిర్మాతలకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ కిరణ్ వెన్న, నిర్మాతల్లో ఒకరైన ధృవ్, తదితరులు మాట్లాడారు. హీరోయిన్ నేహా దేశ్‌పాండే మాట్లాడుతూ, అడ్వెంచర్, ట్రెక్కింగ్ లాంటివి ఈసినిమాలో చేశామన్నారు. సినిమా బాగా వచ్చిందన్నారు.. దర్శకుడు సాయి సునీల్ నిమ్మల మాట్లాడుతూ, ఎన్‌శంకర్‌గారిని చూసి ఇన్‌స్పైర్ అయ్యానని అన్నారు. రాజ్ కందుకూరిగారి పెళ్లిచూపులు సినిమాను 22సార్లుచూసి ఎంతో నేర్చుకున్నానని అన్నారు. అందుకే వీరిద్దరినీ ఈ ఆడియో వేడుకకు ఆహ్వానించటం జరిగిందన్నారు..హీరో శివ తాండేల్, నిర్మాత మణిపాల్ మచ్చి, అజయ్ గోష్, అపురూప్, కాసర్ల శ్యాం, టిఎస్ఆర్ ,రాకెట్ రాకేష్, భీమేశ్వర చారి, లోబో , లిప్సిక పాల్గొన్నారు.



సీనియర్ హీరో శ్రీకాంత్ నటించిన 'రా..రా'చిత్రం అన్ని పనులు పూర్తిచేసుకుని నేడువిడుదల కానుంది.. ఈసందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు..

నా సినిమాకు దర్శకుడు లేడు

ఈసినిమా గురించి? ఇది నా 125వ సినిమా అనుకుంటా.. మొదటిసారి నా కెరీర్‌లో హర్రర్ సినిమా చేశాను.. సినిమా కూడ బాగా వచ్చింది

హారర్ సినిమాలు చాల వచ్చాయ్ కదా.. మీచిత్రం ఎలా ఉండబోతోంది? ఇది కొంచెం డిపరెంట్ .ఇందులో దెయ్యాలు మనుషకలకి భయపడిపోతాయి.. అలాగే వాటికి మనుషలకి మధ్యన సెంటిమెంట్ కూడ ఉంటుంది..

ఇందులో మీ క్యారెక్టర్ ఏంటి? ఇందులో నేనుమూవీ డైరెక్టర్ ..హిట్ కోసం హారర్ సినిమా చేయాలనుకుని చివరికి దెయ్యాలతోనే సినిమా చేస్తాను.దెబయ్యంతో ప్రేమలో కూడ పడతాను.

దర్శకుడి పేరు బయటకు రాలేదు ఎందుకని? మా సినిమాకు దర్శకుడు లేడు. సినిమా మధ్యలో నిర్మాతకు, దర్శకుడికి పడలేదు. చిన్నచిన్న గొడవలు మొదలయ్యాయి. కాంప్రమైజ్ చేయటానికి ట్రై చేశా.. కానీ కుదర్లేదు. దాంతో అతను తప్పుకున్నాడు. కథ అతనిది కాకపోవటంతో వేరే పెద్ద దర్శకుడు డైరెక్టు చేశారు. అతని పేరు బయటపెట్ట దలుచుకోలేదు..

మీ చిన్నబ్బాయి రోహన్ కూడ సినిమా చేస్తున్నాడని విన్నాం? అవును చేస్తున్నాడు.. ప్రస్తుతం ఆ షూటింగ్‌ల్లోనే ఉన్నాడు.. అది కూడ హారర్ చిత్రం.. ప్రభుదేవాతో కలిసి చేస్తున్నాడు..

మీ పెద్దబ్బాయి రోషన్ సినిమా ఎపుడు? ఇంకో మూడేళ్ల తర్వాత పూర్తిస్థాయి హీరోగా వస్తాడు. ఇపుడు లాస్ ఏంజిల్స్‌లో యాక్టింగ్ డిప్లొమో చేస్తున్నాడు.

'సిటీమార్'



హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన సూపర్‌హిట్ చిత్రం 'దువ్వాడ జగన్నాథం'లోని సిటీ మార్ సిటీ మార్.. అనేసాంగ్ ఎంత పాపులర్ అయ్యిందో మనకు తెలిసిందే. స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌ఓలనే బిగ్గెస్ట్ హిట్ మూవీగా నిలిచిన సినిమాలో హిట్ సాంగ్‌లోని సిటీమార్.. అనే టైటిల్‌తో త్వరలోనేఓ సిని మా తెరకెక్కనుండటం విశేషం.. హరీష్ శంకర్...ప్రస్తుతం దిల్‌రాజు బ్యానర్‌లో 'దాగుడుమూతలు' అనేసినిమాను రూపొందించే పనిలో భాగంగా స్క్రిప్ట్ వర్క్‌తో బిజీగా ఉన్నారు. ఈసినిమా పూర్తికాగానే జవాన్ చిత్రాన్నినిర్మించిన అరుణాచల్ క్రియేషన్స్ పతాకంపై కొమ్మలపాటి కృష్ణ నిర్మాణంలో హీరష్ శంకర్ సిటీమార్ సినిమాను డైరెక్టు చేస్తారు. ఈసినిమాలో వరుస హిట్స్ సాధిస్తున్న యువ కథానాయకుడు ఈసినిమాలో హీరోగా నటించనున్నారు. త్వరలోనే చిత్ర యూనిట్ పూర్తి వివరాలను తెలియజేయనుంది.

సూరత్ వజ్రాలహబ్‌పై నీరవ్‌మోడీ ఎఫెక్ట్!

నమ్మకం తగ్గిపోతోందని ఆందోళన



సూరత్/ముంబయి,ఫిబ్రవరి 22: వజ్రాలవ్యాపారి నీరవ్‌మోడీ పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.11,400 కోట్ల కుంభకోణంతో ఆ ప్రభావం తమపై ఎక్కడ పడుతుందోనని సూరత్, ముంబయిలలోని వజ్రాల వ్యాపారులు, ముడివజ్రాల శుద్ధి సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కుంభకోణంతో వజ్రాలవ్యాపార రంగంపై నమ్మకం సన్నగిల్లుతుందన్న ఆందోళన పెరిగింది. ప్రపంచానికి మజ్‌గా సూరత్‌లోని వజ్రాల వ్యాపారం నిలిచింది. వజ్రాల కటింగ్‌పాలిషింగ్ రంగానికి సూరత్ ప్రముఖంగా నిలిచింది. పిఎన్‌బి కుంభకోణంతో ఈ ప్రాంతంలోని వజ్రాల సంస్థలు ఇప్పటికే చోక్సీ గీతాంజలి, నీరవ్‌మోడీలతో వ్యాపార సంబంధాలను నిలిపివేసారు. కేవలం మాటపైనే ఆధారపడి నడిచే ఈ రంగం నీరవ్‌మోడీ కుంభకోణంతో భారీగా దెబ్బ తిన్నదని ఒక సంస్థప్రతినిధి వెల్లడించారు. చోక్సీ గీతాంజలి జెమ్స్‌ను 12 ఏళ్లక్రితమే నిలిపివేసామని కంపెనీ సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో నిలిపివేసినట్లు వెల్లడించారు. వజ్రాలవ్యాపారం ఎక్కువగా రుణాలపైనే నడుస్తుంది. 30 నుంచి 180రోజులలోపు ఈ రుణాలను చెల్లించాలిస ఉంటుంది. ప్రాధాన్యత క్రమంలో వజ్రాలు సరఫరా చేసిన కాలపరిమితిలోపు ఆయా సంస్థలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ కుంభకోణానికి సంబంధించి మొత్తం స్పష్టత రావాల్సి ఉంది. ఎక్కువమంది గీతాంజలి జెమ్స్‌తో ట్రేడింగ్ నిలిపివేసారు. ఏడేళ్ల క్రితమే నిలిపివేసినట్లు సూరత్ డైమండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబూభాయ్ ఎం గుజరాతి వెల్లడించారు. వాస్తవానికి ప్రపంచంలో 90శాతం వజ్రాలు సూరత్‌లోనే శుద్ధి అవుతుంటాయి. ముంబైలోని తమ ఆఫీసుల ద్వారా పెద్దపెద్ద వజ్రాల సంస్థలు ట్రేడింగ్ నిర్వహిస్తాయి. సూరత్ డైమండ్ సంఘం అంచనాలప్రకారం 2016-17లోనే లక్షకోట్ల రూపాయల విలువైనవి వచ్చాయని అంచనా. చోక్సీ వ్యాపారం ఎక్కువగా సింథటిక్ డైమండ్లపైనే ఉంటుందని, ఇవి ఎక్కువగా అమెరికాలోనే మార్కెట్ అవుతాయని గుజరాతి వెల్లడించారు. డీబీర్స్ గ్లోబల్ సైట్‌హోల్డర్‌గా గీతాంజలి వ్యవహరిస్తోంది. అయితే ప్రస్తుత స్థితి ఏమిటన్నది తెలియదని గుజరాతి వెల్లడించారు. మరొక సూరత్‌వజ్రాల వ్యాపారి మాట్లాడుతూ కొన్నేళ్లక్రితమే మోడీకి వజ్రాలు సరఫరా చేసామని, అయితేముందస్తు చెల్లింపులు తీసుకుని పంపిణీచేసామన్నారు. ఈ కుంభకోణాల ఉదంతం వల్ల వజ్రాల మార్కెట్‌లో నమ్మకం దెబ్బతింటుందని, మరింతగా నిబంధనలు కఠినతరం అవుతాయని కొందు చెపుతున్నారు. అర్జవ్ డైమండ్స్ అధినేత మాట్లాడుతూ ఇటువంటి వాటితో వజ్రాల మార్కెట్‌లో మరింత నిబంధనలు పెరుగుతాయని ఆర్థిక రంగ మార్కెట్లతోపాటు వజ్రాలమార్కెట్‌లో కూడా లావాదేవీలు దెబ్బతింటాయని చెపుతున్నారు. సూరత్‌లోని వజ్రాలవ్యాపారుల్లో అధికభాగం తమను మోడీ,చోక్సీలు మోసగించినట్లు చెపుతున్నారు. టికుజెమ్స్ వంటి సంస్థలనుమోసగించినట్లు చెపుతున్నారు. పిఎన్‌బి ఉదంతం వల్ల చిన్న వజ్రాల సంస్థలకు మరింత కష్టం కలుగుతుందని అన్నారు. ఇప్పటికే చిన్న చిన్న వ్యాపారులకు బ్యాంకులు రుణాలిచ్చేందుకు విముఖత చూపిస్తున్నట్లు టికుజెమ్స్ అధినేత వెల్లడించారు. తాను సొంతంగా దరఖాస్తు చేసిన రుణాన్ని 2009లో తిరస్కరించారని అన్నారు. కొన్నేళ్లక్రితం విన్‌సమ్ వజ్రాలసంస్థపై ప్రభుత్వం చర్య తీసుకోవడంతో ఈ ఉదంతం మరింత కఠినతరం అయింది. నవాడియా అనే వజ్రాల వ్యాపారి మాట్లాడుతూ తాను ఆర్‌టిఐ కింద ఆర్‌బిఐకు దరఖాస్తు చేసానని ఇంతభారీ మొత్తం ఎలా విన్‌సమ్‌కు రుణం ఇచ్చారని ప్రశ్నించానని అయితే తమవద్ద ఇందుకు సంబంధించిన సమాచారం లేదని జవాబు వచ్చిందని నవాడియా వెల్లడించారు. విన్‌సమ్ డైమండ్స్ జ్యుయెలరీ సంస్థఉద్దేశ్య పూర్వక ఎగవేతదారుగా ప్రకటించారు. రూ.4680.04 కోట్ల స్టాండర్డ్ చార్టర్డ్‌బ్యాంకు ఆధ్వర్యంలోని బ్యాంకుల కూటమికి రుణాలను ఎగవేసినట్లు తెలిసిందే.

మాల్యా నీలాద్రి విల్లా వేలం!

ముంబయి, ఫిబ్రవరి 22: యునైటెడ్ స్పిరిట్స్ మాజీ ఛైర్మన్ విజయ్‌మాల్యాకు చెందిన దక్షిణ ముంబైలోని నీలాద్రివిలాసాన్ని యుఎస్ఎల్ యాజమాన్యం విక్రయం చేయతలపెట్టి ఆఫర్లుపిలిచింది. అత్యంత విలాసవంతమైన స్థిరాస్తి విలువ రూ.300కోట్లుగా ఉంటుంది. బ్రిటిష్ లిక్కర్ దిగ్గజం డియాజియో పిఎల్‌సి అధీనంలోకి వెళ్లిన యునైటెడ్ స్పిరిట్స్‌ఇప్పుడు 16వేలచదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన స్థిరాస్తిని విక్రయించాలని నిర్ణయించింది. నీలాద్రి పేరిట ఉన్న ఈ భవనాన్ని వచ్చే వారంనుంచి బిడ్డింగ్ కు ప్రవేశపెడతామని యుఎస్ఎల్ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఈ భవనం వేలం వేస్తే రూ.280 కోట్లు నుంచి రూ.300కోట్లవరకూ రాబడి వస్తుందని చెపుతున్నారు. మాల్యాతోపాటు ఇతర సీనియర్‌మేనేజర్లు కూడా ఈభవనంలో ఉండేవారని అంచనా. స్విమ్మింగ్ పూల్, ప్రైవేటు లాన్స్, ఇతరఅధునాతన వసతులున్నాయి. ఈ స్థిరాస్తి సంబంధించి ఎలాంటి లిటిగేషన్ లేదని బ్యాంకర్ల పరంగా కూడా ఎలాంటి సమస్యలు లేవని యుఎస్ఎల్ వెల్లడించింది. యుఎస్ఎల్‌కు ఉన్న 13 రియల్టీ ఆస్తుల్లో ఒకటిగా ఈ భవనం ఉంది. మాల్యా గత ఏడాది వీటిని కొనుగోలుచేసేందుకు విఫలం కావడంతో యుఎస్ఎల్ తిరిగి వేలంవేస్తోంది. యుఎస్ఎల్‌నుంచి ఛైర్మన్‌గా వైదొలిగిన తర్వాత 13 దేశీయ స్థిరాస్తులు కొనుగోలుకు అనుమతించాలని మాల్యా కోరారు. ప్రాధాన్యేతర ఆస్తులను నగదీకరిం చాలన్న తమ విధానంలో భాగంగానే నీలాద్రిని వేలం వేస్తున్నట్లు వెల్లడించారు. జెఎల్ఎల్ ఇండియా ఈ లావాదేవీకి సలహాదారులుగా వ్యవహరిస్తున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
బయోకాన్	617.35	6.13
గ్లాస్కో	2424.00	1.63
ఎస్‌బ్యాంకు	316.40	1.36
టెక్‌మహీంద్రా	602.15	1.30
ఇన్ఫోసిస్	1160.50	1.03
జిందాల్‌స్టీల్	251.20	1.64
కోరమండల్	521.90	2.70
ప్రెస్టీజ్	317.30	2.60
ఇక్రా	3870.45	2.01
ఎల్‌అండ్‌టి	1291.25	0.63
అపోలోటైర్స్	263.00	0.50

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

ఒఎన్‌జిసి	186.20	-2.05
అంబుజాసిమెంట్స్	256.55	-1.95
ఐడియా	81.25	-2.40
ఎన్ఎండిసి	126.90	-1.63
టాటామోటార్స్	358.55	-1.59
జెట్‌ఎయిర్‌వేస్	734.50	-1.53
డాక్టర్‌రెడ్డీస్	2121.30	-2.19
ఐడిఎఫ్‌సిబ్యాంకు	51.45	-1.53
సైయింట్	620.00	-1.61
ఎన్‌బిసిసి	192.90	-2.35
టాటాగ్లోబల్	262.35	-1.67

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	75
డ్రెస్డ్	(Dressed)	97
విత్ స్కిన్	(with skin)	141
స్కిన్‌లెస్	(Skinless)	160

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (23 - 2 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	375	Vijayawada
గోదావరి	375	Godavari
విశాఖపట్నం	375	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	403	Chittoor
చెన్నై	410	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	380	New Delhi
కోల్‌కతా	415	Kolkata
బెంగళూరు	395	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	22 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30990	31220
22 క్యారెట్లు (10గ్రా)99.5	29110	29340
వెండి .999 (కేజీ)	41679	41728
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30980	31210
22 క్యారెట్లు (10గ్రా)99.5	29100	29330
వెండి .999 (కేజీ)	41676	41716
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30990	30790
22 క్యారెట్లు	29210	28910
వెండి బార్ (కేజీ)	41671	41721
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	31030	31270
22 క్యారెట్లు (10గ్రా)	29150	29390
వెండి (కేజీ)	41685	41742
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30990	31240
22 క్యారెట్లు (10గ్రా)99.5	29120	29360
వెండి .999 (కేజీ)	41679	41695
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	30990	31240
22 క్యారెట్లు	29120	29360
వెండి బార్ (కేజీ)	41679	41695

బిఎస్ఇలో లిస్ట్ అయిన జిహెచ్‌ఎంసి బాండ్లు

రూ.వెయ్యికోట్ల బాండ్ల జారీకి సన్నద్ధం

హైదరాబాద్, ఫిబ్రవరి 22: నిధుల సమీకరణ కోసం హైదరాబాద్ మహానగర పాలక సంస్థ అధికారికంగా బాంబే స్టాక్ ఎక్చేంజ్ లిస్టింగ్‌లో నమోదైంది. జిహెచ్ఎంసి కేంద్ర కార్యాలయంలో ఈ మేరకు ఏర్పాటు చేసిన లిస్టింగ్ కార్యక్రమంలో బిఎస్ఇ, ఎస్‌బిఐ, జిహెచ్ఎంసి, సహా ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే ఎలక్ట్రానిక్ బిడ్డింగ్‌లో పాల్గొన్న జిహెచ్ఎంసి బాండ్లకు అనూహ్య స్పందన వచ్చింది. వ్యూహాత్మక రహదారుల పథకం కోసం ఈ నిధులను వెచ్చించనున్నారు. ఆర్థిక క్రమశిక్షణ, ఆదాయ మార్గాల స్థిరత్వం లాంటి కేటగిరీల్లో హైదరాబాద్ నమ్మకమైన పురపాలక సంస్థగా రెటింగ్ సాధించటంతో బాండ్ల జారీ సులువైంది. దశల వారీగా ఎస్ఆర్‌డిపి కోసం వెయ్యి కోట్ల రూపాయలను బల్దియా బాండ్ల రూపంలో సేకరించనుంది. దేశంలోనే పుణె నగరం తర్వాత బాంబే స్టాక్ ఎక్చేంజ్ ద్వారా ఎలక్ట్రానిక్ బిడ్డింగ్‌తో జిహెచ్ఎంసి బాండ్ల ద్వారా నిధులు సమీకరించుకుంటోంది. దేశంలోని స్థానిక సంస్థలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలన్న ప్రధాని మోడీ పిలుపుమేరకు జిహెచ్ఎంసి స్వయంగా నిధుల సమీకరణ వైపు మొగ్గుచూపింది. ప్రముఖ రేటింగ్ సంస్థలు కేర్, ఇండియా రేటింగ్, జిహెచ్ఎంసి ఆర్థిక పరిపుష్టి, ఆదాయ మార్గాలకు గాను చక్కని ఆర్థిక క్రమశిక్షణ కింద మంచి రేటింగ్



ఇవ్వటం ద్వారా నిధుల సమీకరణ సులువైంది. ఈ నెల 14న ముంబయిలో నిర్వహించిన ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా జిహెచ్ఎంసి జారీ చేసిన బాండ్లకు అనూహ్య స్పందన కనిపించింది. కేవలం నిమిషాల వ్యవధిలోనే నిర్దేశిత రెండు వందల కోట్ల రూపాయల నిధుల కోసం బిడ్డింగ్‌కు వెళ్లగా 452 కోట్ల రూపాయల వరకు బిడ్డర్లు ముందుకు వచ్చారు. తొలిదశగా 200కోట్లు మాత్రమే జిహెచ్ఎంసి సేకరించింది. కేవలం 8.9శాతం రేటుకే బిడ్లు వచ్చాయి. ఇప్పటికే జిహెచ్ఎంసి ఖాతాలో నగదు జమ కూడా అయింది. దేశంలోనే హైదరాబాద్ మహానగర పాలక సంస్థ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందని, స్థానిక సంస్థలు ప్రభుత్వాలపై ఆధారపడకుండా సొంతంగా నిధులు సమకూర్చుకోవడం మిగతా స్థానికసంస్థలకు ఆదర్శమని ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి ఎస్‌కె జోషి అన్నారు. ప్రస్తుతం రేటింగ్ సంస్థల అంచనా ప్రకారం డబుల్ ఏ స్టేబుల్ స్థాయిని సాధించిన జిహెచ్ఎంసి భవిష్యత్తులో ట్రిబుల్ ఏ పాజిటివ్ సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

జ్యుయెలరీ కౌంటర్‌లో అమ్మకాల జోరు!

ముంబై, ఫిబ్రవరి 22: పంజాబ్ నేషనల్ బ్యాంకు ముంబై బ్రాంచీ ద్వారా బయటపడ్డ కుంభకోణం నేపథ్యంలో జ్యుయెలరీ కౌంటర్లలో అమ్మకాలు కొనసాగుతున్నాయి. వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీతో పాటు గీతాంజలి జెమ్స్ చీఫ్ మెహుల్‌చోక్సీ సైతం కుంభకోణంలో భాగస్వాములు కావడంతో ఇన్వెస్టర్లు జ్యుయెలరీ కౌంటర్లలో అమ్మకాలకే ప్రాధాన్యమిస్తూ వస్తున్నారు. దీంతో గీతాంజలి జెమ్స్ షేరు 65శాతం పడిపోగా, పిసి జ్యుయెల్లర్స్ సైతం 42 శాతం దిగజారడం గమనించదగ్గ అంశం. గీతాంజలి జెమ్స్ కౌంటర్ వరుసగా ఏడో రోజు స్టాక్ ఎక్చేంజీలలో లోయర్‌సర్క్యూట్‌ను తాకింది. ప్రస్తుతం బిఎస్ఇలో ఈ షేరు 5శాతం పతనమై రూ.26.10 వద్ద ఫ్రీజయ్యింది. ఇది చరిత్రాత్మక కనిష్టంకాగా, గత ఆరు రోజులుగా ఈ కౌంటర్ లోయర్ సర్క్యూట్‌ను తాకుతూ వస్తున్న సంగతి తెలిసిందే. వెరసి 65శాతంపైగా పనతమైంది. ఇంతకు ముందు ఈ షేరు 2016 మార్చి 1న 30 దిగువకు చేరి రికార్డు కనిష్టాన్ని నమోదు చేసుకుంది.కాగా, బిజినెస్ లావాదేవీలకోసం ఎల్‌యుటి, ఎల్‌ఒసిలను వినియోగించమని, డైమండ్ల కొనుగోలు విషయంలో విదేశీ లావాదేవీలు నిర్వహించలేదని స్పష్టంచేసినప్పటికీ పిసి జ్యుయెలర్స్‌కు సైతం అమ్మకాల సెగ తగలడం గమనించదగ్గ అంశం. ప్రస్తుతం బిఎస్ఇలో ఈ షేరు 3.4శాతం పతనమై రూ.335వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.344



దిగువకు చేరింది. ప్రభుత్వ రంగ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) ముంబై బ్రాంచీలో జరిగిన రూ.11,400కోట్ల మోసంలో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీతోపాటు, గీతాంజలిజెమ్స్ చీఫ్‌మేనేజర్ చోక్సీకి భాగం ఉన్నట్లు వెల్లడికావడంతో సిబిఐ కేసులు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)ఇప్పటికే పలుచోట్ల సోదాలు నిర్వహించగా, ఆదాయపన్ను శాఖ గీతాంజలి జెమ్స్‌కు చెందిన కొన్ని ఆస్తులనూ సీజ్ చేసింది. ఉద్యోగులకు సైతం వార్నింగ్ లేఖలువెళ్లాయి. ఈపరిణామాల నేపథ్యంలో గీతాంజలి జెమ్స్ షేరు విలువ భారీగా పతనమవుతోంది.

నిధులు లేకపోతే మీ ఆస్తులు అమ్మండి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: బకాయిలు పడ్డ బ్యాంకర్లను చెల్లించేందుకు తమ వద్ద నిధులు లేవని రూ.6 వేల కోట్లు మాత్రమే చెల్లిస్తామని పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) చేతులెత్తేసిన వైనంపై ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు స్పందించారు. ఒకవేళ మీ దగ్గర నిధులులేకపోతే, కంపెనీకి చెందిన నాన్ కోర్ ఆస్తులను అమ్మకానికి పెట్టి నిధులు సమకూర్చాలని సూచించారు. రుణ అవసరాల కోసం మేము మీకు ఈక్విటీని అందించాం. ఇప్పుడు బకాయిలు చెల్లించేందుకు మీ దగ్గర నిధులు లేకపోతే నాన్ కోర్ ఆస్తులను అమ్మి నగదు సమకూర్చుకోండి అనిసదరు అధికారి స్పష్టంచేశారు. మ్యూచువల్ ఫండ్ వ్యాపారం కోసం ఆ బ్యాంకు దక్షిణ ఢిల్లీలోని ప్రధాన కార్యాలయాన్ని అమ్మకానికి పెట్టాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ పిఎన్‌బికి దాదాపు రూ.11,400కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టి విదేశాలకు పారిపోయాడు. పిఎన్‌బి మధ్యవర్తిగా ఉండి అతడికి రుణాలు ఇప్పించడంతో ప్రస్తుతం బ్యాంకులు పిఎన్‌బినే ఆబకాయిలు చెల్లించాల్సింది గా డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ త్వరలోనే



బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోంది. ఇప్పటికే నీరవ్ ఆస్తులపై ఇడి, సిబిఐ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. పలు ఆస్తులను, భారీగా వజ్రాభరణాలను స్వాధీనం చేసుకున్నారు. తాజాగా ఆయనకు చెందిన తొమ్మిది లగ్జరీ కార్లను స్వాధీనం చేసుకున్నారు.

నీరవ్‌మోడీకి గట్టి షాకిచ్చిన ఇడి

ముంబై, ఫిబ్రవరి 22: పిఎన్‌బి మెగా కుంభకోణంలో డైమండ్ వర్తకుడు నీరవ్‌మోడీ, గీతాంజలి గ్రూప్ యజమాని మెహుల్ చోక్సీలకు ఇడి మరో గట్టి షాక్ ఇచ్చింది. మోడీ, అతని కంపెనీకి చెందిన విలువైన కార్లను సీజ్ చేసింది. అలాగే వీరిరువురికి చెందిన షేర్లను, మ్యూచువల్ ఫండ్స్‌ను స్థంభింపచేసింది. 11,400కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం మోడీకి చెందిన రూ.7.80కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్స్, షేర్లను ఫ్రీజ్ చేసింది. అలాగే చోక్సీ చెందిన 86.72 కోట్లరూపాయల విలువైన షేర్లను స్తంభింపచేసింది. మోడీకి, కంపెనీకి చెదిన 9లగ్జరీ కార్లను కూడా ఇడి స్వాధీనం చేసుకుంది. ఈ



కార్లలో రోల్స్ రాయిస్ ఘోస్ట్, రెండు మెర్సిడెస్ బెంజ్ జీఎల్ 250 సిడిఐ, ఒక పోర్షే పనామా, 3 హోండా కార్లు, ఒక టయోటా ఫార్చ్యూనర్ ఒక టయోటా ఇన్నోవా ఉన్నాయి. కాగా వేల కోట్ల రూపాయల మేర బ్యాంకులను ముంచేసి విదేశాలకు పారిపోయిన నీరవ్ మోడీ కేసులో ఇడి, సిబిఐ దర్యాప్తును ముమ్మరం చేశాయి. ఇప్పటికే పిఎన్‌బికి చెందిన ఉద్యోగులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించింది. అలాగే నీరవ్‌మోడీ సంస్థలు, గీతాంజలి సంస్థలపై కూడా చర్యలకు దిగింది. వీరి ఉద్యోగులను అరెస్ట్‌చేసింది. మరోవైపు అత్యుత్సాహంతో బ్యాంకు రికవరీని పరిమితం చేసుకుందంటూ పిఎన్‌బిపై మోడీ ఎదురుదాడికి దిగాడు. అలాగే నీరవ్ మోడీ విదేశాలకు పారిపోలేదనీ, వ్యాపార పనులమీద వెళ్లాడంటూ అతని కౌన్సిల్ వాదించిన సంగతి తెలిసిందే.

పాండ్స్ నుంచి స్టార్‌లైట్‌పర్ఫ్యూమ్ టాల్కమ్

హైదరాబాద్, ఫిబ్రవరి 22: ముఖవర్చస్సు, సౌందర్య ఉత్పత్తుల్లో 1846 నుంచి అగ్రగామిగా ఉన్న పాండ్స్ తాజాగా స్టార్‌లైట్ ఫాండ్స్‌పౌడర్‌ను మార్కెట్‌కు విడుదలచేసింది. కంపెనీ తన ప్రచారకర్త కాజల్ అగర్వాల్‌తోపాటు ఈ కొత్త ఫేస్ పౌడర్‌ను మార్కెట్‌కు విడుదల చేసింది. యూనిలీవర్ సొంతం అయిన తర్వాత కొత్త ఉత్పత్తులు మరిన్ని వచ్చాయి. క్లీన్సింగ్, హైడ్రేషన్, యాంటీ ఏజింగ్,టోన్ ప్రకాశింపచేసే ఉత్పత్తులతో యూనిలీవర్ నుంచి సరికొత్త పాండ్స్ స్టార్‌లైట్ సుగంధ టాల్కమ్‌పౌండర్ మరింత మార్కెట్ వాటా సాధిస్తుందని కంపెనీ చెపుతోంది. మహిళలకోసం సిగ్నేచర్ ఇంటర్నేషనల్ సుంగంధ పరిమళాల తరహా సువాసనలు కొత్త పాండ్స్ స్టార్‌లైట్ సుగంధ టాల్క్‌లో ఉంటాయని కాజల్ వెల్లడించింది. అంతర్జాతీయ సుగంధ పరిమళాలకు ధీటుగా స్టార్‌లైట్ పరిమళాలు మహిళలకు ఎంతో ఆస్వాదన కలిగిస్తాయన్నారు. కంపెనీ స్కిన్‌కేర్ ఇండియా ఉపాధ్యక్షుడు ప్రభా నరసింహన్ మాట్లాడుతూ ఈ కొత్త స్టార్‌లైట్‌టాల్క్‌ను అంతర్జాతీయ టాల్కమ్ పౌడర్లకు ధీటుగా రూపొందించామని, కస్టమర్ల నుంచి వచ్చే స్పందన ఆధారంగా మరింత మార్కెట్ పెరుగుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. పాండ్స్ ప్రచారకర్త కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ పాండ్స్ కొత్త స్టార్‌లైట్ పర్‌ఫ్యూమ్‌టాల్క్



ఆవిష్కరణలో భాగం కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఆరుగంటలపాటు సువాసనలు వెదజల్లుతుందని, 50 గ్రాములు రూ.55, 100గ్రాములు రూ.99, 300 గ్రాములు రూ.225లకు మార్కెట్‌లో లభిస్తుందని కంపెనీ ప్రకటించింది.

జియోపిక్స్ నుంచి ఎఫ్9 కొత్తఫోన్

హైదరాబాద్, ఫిబ్రవరి 22: శరవేగంగా వృద్ధి చెందుతున్న బ్రాండ్లలో ఒకటైన జియోక్స్ తన డ్యుయోపిక్స్ సిరీస్‌కు తాజాగా డ్యుయోపిక్స్ ఎఫ్9ను జోడించింది. అందం, సాంకేతికతల సమతుల్యతతో ఈ స్మార్ట్‌ఫోన్ రూపుదిద్దుకుంది. ఈ స్మార్ట్‌ఫోన్ గతంలోని వాటి కంటే కూడా మెరుగైన రీతిలో ఫ్లాష్‌తో పాటుగా డ్యూయల్ సెల్ఫీ కెమెరా (8ఎంపీఎఎఫ్,2ఎంపీఆటో ఫోకస్) కలిగి ఉంటుంది. దీంతో సూక్ష్మ వివరాలు కూడా వచ్చేలా సెల్ఫీలు తీసుకోవచ్చు.



8ఎంపీ రియర్ కెమెరా యొక్క వినూత్న క్వాడ్ ఫ్లాష్‌లైట్ తక్కువ వెలుతురు ఉన్నా చిత్రాలను కాప్చర్‌చేసేందుకు వీలుకల్పిస్తుంది. అధికశక్తివంతమైన 2500 ఎంఎహెచ్ బ్యాటరీ బ్యాకప్‌తో నంబర్‌వన్ అనుభూతినిస్తుంది. ఈ సందర్భంగా జియోక్స్ మొబైల్స్ సిఇఒ దీపక్‌కాబు మాట్లాడుతూ, డ్యుయోపిక్స్‌సిరీస్‌కు లభించిన ప్రశంసలు, అమిత స్పందనలు తాజాధోరణులకు అనుగుణంగా వినియోగదారుల అవసరాలు గుర్తించేలా చేశాయి. డ్యూయల్ సెల్ఫీ విభాగంలో నూతన విప్లవంగా, డ్యుయోపిక్స్ ఎఫ్9తో, బడ్జెట్‌ధరలో అధునాతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడం మాకెంతో ఆనందదాయమన్నారు.

అమ్మకాలకే మొగ్గుచూపిన ఇన్వెస్టర్లు

ముంబయి, ఫిబ్రవరి 22: భారత్ స్టాక్ మార్కెట్లు గురువారం ఆసాంతం మందగమనంతోనే కొనసాగడంతో స్వల్ప నష్టాలతో ముగిసాయి. రిలయన్స్ మారుతిసుజుకి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల్లో లాభాల స్వీకరణకు మొగ్గుచూపించడంతో మార్కెట్లకు నష్టాలు తప్పలేదు. వివిధ సూచీల్లో కొంత వరకూ అనిశ్చితి కొనసాగింది. ఎస్‌అండ్‌పి బిఎస్ఇ సెనెక్స్ 25.36పాయింట్లు నష్టపోయి 33,819.5 పాయింట్లకుచేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 14.75 పాయింట్లు నష్టపోయి 10,382.7 పాయింట్లవద్ద నిలిచింది. నిఫ్టీ నెక్స్50సూచి సైఊతం సీమెన్స్, కాల్గేట్ పామొలివ్, కుమ్మిన్స్ ఇండియా,భారత్ ఎలక్ట్రానిక్స్, టాటాపవర్,టొరెంట్‌ఫార్మా, పిఎన్‌బి ఐడియా సెల్యులర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, మదర్ సన్‌సుమి, భెల్, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్, టైటాన్, డిఎల్ఎఫ్, సెయిల్ వంటి సంస్థల షేర్ల అమ్మకాలతో కొంత వెనకబడ్డాయి. ఇక డాక్టర్ రెడ్డీస్, ఒఎన్‌జిసి వంటి సంస్థలు సైతం రెండు శాతం క్షీణించాయి. ఫిబ్రవరి నెల ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాలపరిమితి ముగియడంతో సెంటిమెంట్ దెబ్బతిన్నది. గ్లోబల్ మార్కెట్ల ధోరణులు, కేంద్ర బ్యాంకు తాజా విధానాల సమీక్ష వంటివి కీలకం అవుతున్నాయి. రూపాయి క్షీణత, అంతర్జాతీయ ధోరణుల మందగమనం వంటివాటితో పాటు ఆర్‌బిఐ మినిట్స్ విడుదల వంటివి మార్కెట్లపై ప్రభావం చూపించాయి. ఫిబ్రవరి ఆరు ఏడు తేదీ సమావేశంలో ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ ద్రవ్యోల్బణం పెరుగుతున్నదన్న ఆందోళన వ్యక్తం చేసింది. ఆర్థికరికవరీ మందగమనంగా ఉందని అంచనా వేసింది. డాలర్‌తో రూపాయిమారకం విలువలు 34 పైసలు దెబ్బతిన మూడునెలల కనిష్టస్థాయిని చేరాయి. 65.10గా మారాయి. సెన్సెక్స్ 6.18శాతం క్షీణించింది. నిఫ్టీ కూడా 6.20శాతం క్షీణించింది. మార్కెట్ల నుంచి విదేశీ నిధులు నిరంతరంగా బైటికి వెళ్లిపోవడం వల్లనే మార్కెట్లకు అనిశ్చితి ఏర్పడిందని అంచనా. పంజాబ్‌నేషనల్ బ్యాంకు కుంభకోణంతో మరింతగా మార్కెట్లకు మాంద్యం ఏర్పడింది. ఆసియా మార్కెట్లలో నీరసించిన ధోరణులు, ఫెడ్‌రిజర్వు మినిట్స్, అమెరికా వడ్డీరేట్లు వంటివి మార్కెట్లలో ఇన్వెస్టర్లకుకీలకమయ్యాయి.సెన్సెక్స్ 33,817.09 పాయింట్లకు దిగువన ట్రేడింగ్ ముగించాయి. ఇంట్రాడేలో మాత్రం 33,691.42 పాయింట్లుగా ఉన్నాయి. ఎట్టకేలకు మార్కెట్లు 25.36 పాయింట్ల దిగువన ముగిసాయి. 33,819.50 పాయింట్ల దిగువకు చేరాయి. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు 1214.18 కోట్ల రూపాయలు నికరంగా విక్రయించారు. దేశీయ ఇన్వెస్టర్లు 1375.49 కోట్లు మార్కెట్లలో కొనుగోళ్లు జరిపినట్లు తేలింది. మార్కెట్లలో ఎక్కువగా ఆయిల్ అండ్‌గ్యాస్, విద్యుత్, ఇంధనం, టెలికాం, ఆటోరంగాలు నష్టపోతే ఐటి, లాభాల్లో ముగిసింది. సన్‌ఫార్మా,అదాని పోర్టులు, కోటక్ బ్యాంకు,ఇండస్ ఇండ్ బ్యాంకులు ఎక్కువ లాభాలుసాధించాయి. డా.రెడ్డీస్, ఒఎన్‌జిసిపవర్ గ్రిడ్, టాటామోటార్స్ సంస్థలకునష్టాలు తప్పలేదు.



మోడీపై పిఎన్‌బి ఆగ్రహాం

ముంబై, ఫిబ్రవరి 22: తనను సర్వనాశనం చేశారంటూ పంజాబ్ నేషనల్ బ్యాంకుకు నీరవ్ మోడీ రాసిన లేఖపై, బ్యాంకు ఆగ్రహం వ్యక్తంచేసింది. తన కంపెనీలకు జారీచేసిన లెటర్స్ ఆఫ్ అండర్ టేకింగ్ అక్రమమైనవని, ఫారిన్ ఎక్చేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ ఉల్లంఘనకు పాల్పడుతున్నాయని, అందుకే ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని గట్టి చురకలే అందించింది. ఈనేపథ్యంలోనే స్కాంను బయటికి వెల్లడించామని పేర్కొంది. నీరవ్ పొందిన మొత్తం రుణ ప్రక్రియ మనీలాండరింగ్ కిందకి వస్తుందంటూ పిఎన్‌బి స్పష్టంచేసింది. మీరు ఎల్‌ఒయులను అక్రమంగా పొందారు. కొందరు బ్యాంకు అధికారుల ద్వారా అనధికారిక మార్గంలో వీటిని ఉపయోగించుకున్నారు. ఇలాంటి వాటిని బ్యాంకు ఉపేక్షించదు. ఈ అక్రమ కార్యకలాపాలు ఫెమా, మనీలాండరింగ్ ఉల్లంఘనల కిందకి వస్తారు. ఈ కార్యకలాపాలను లా అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టికి తీసుకురావాలని బ్యాంకు నిర్ణయించిందని తెలిపారు. బ్యాంకు యాజమాన్యం అత్యుత్సాహంతో వ్యవహరించి, తన దారులన్నింటినీ మూసివేసిందని ఆరోపిస్తూ బ్యాంకు యాజమాన్యానికి నీరవ్‌మోడీ ఒక లేఖ రాసిన సంగతి తెలిసిందే. తన బ్రాండును దెబ్బతీసిందని ఆరోపించారు. పిఎన్‌బి తనపై అన్నీ తప్పుడు ఆరోపణలు చేసిందనీ, ఇప్పటికైనా ఫైర్‌స్టార్ గ్రూపునకు చెందిన విలువైన ఆస్తులను విక్రయించి, బకాయిలు తీర్చే అవకాశం ఇవ్వాలని కోరాడు.



యి అని నీరవ్ మోడీ లేఖకు స్పందిస్తూ పిఎన్‌బి జనరల్ మేనేజర్ అశ్విని వాట్స్ తిరిగి లేఖ రాశారు. ఈ లేఖపై పిఎన్‌బి ఈ విధంగా స్పందించింది.

విస్తరణదిశగా వాల్‌మార్ట్

న్యూయార్క్, ఫిబ్రవరి 22: రాబోయే రోజుల్లో వినియోగదారులకు మరింత చేరువయ్యే దిశగా ప్రముఖ రిటైల్‌చైన్ కంపెనీ వాల్‌మార్ట్ అడుగులు వేస్తోంది. ఇందుకోసం తన వెబ్‌సైట్లో ఫ్యాషన్, గృహోపకరణాల అమ్మకాలను చేరుస్తూ కొన్ని మార్పులు, చేర్పులు చేయనున్నట్లు గురువారం వెల్లడించింది. వచ్చేసంవత్సరం నుంచి అందుబాటులోకి రానున్న వెబ్‌సైట్ ద్వారా వినియోగదారుల అభిరుచికి తగినట్లు పచారీ సామాన్లు, ఆర్థికలావాదేవీలు, ఫ్యాషన్‌ఉత్పత్తులు, గృహో పకరణాలు చేర్చనుది. ఈ నేపథ్యంలో ప్రముఖ వస్త్ర ఉత్పత్తుల కంపెనీ లార్ట్, టేలర్ నుంచి కొన్ని ఉత్పత్తులను సమీ కరించుకొని అమ్మకాలు జరపనుంది. వినియోగదారులు తమ అభిరుచికి తగినట్లుగా ఎలాంటి మార్పులు కోరుకుంట న్నారో తెలుసుకునేందుకు కూడా ఇందులో అవకాశం కల్పించనుంది. సులభంగా, వేగంగా అందరికీ నప్పే విధంగా తమ ఇ-కామర్స్ వెబ్‌సైట్లో మార్పులు చేయడమే తమ ముందున్న లక్ష్యమని కంపెనీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఆంటోనా సాహో పేర్కొన్నారు. ఇప్పటికే ఇ-కామర్స్ రంగంలో దూసుకుపోతున్న అమెజాన్‌ను లక్ష్యంగా చేసుకొని వాల్‌మార్ట్ ఈ ముందడుగు వేస్తోంది.

ట్రుడావు విందులో ఖలిస్తాన్‌నేతకు ఆహ్వానమా!

తప్పు తెలుసుకుని ఉపసంహరించిన భారత్ హైకమిషన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: కెనడా ప్రధాన మంత్రి పర్యటన మొత్తం వివాదాలతోనే నడుస్తోంది. నిన్న మొన్నటివరకూ పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ ఆయనను కలవరని ప్రచారం జరిగితే ఎట్టకేలకు కథసుఖాంతం అయింది. తాజాగా ఒక శిక్ష పడిన ఖలిస్తాన్‌నేతకు కెనడా ప్రధాని ట్రెడావు కుటుంబంతో ఇచ్చిన విందుకు ఆహ్వానించడం, ఆ నేత కెనడా ప్రధాని భార్యతో కలిసి ఫోటోకు పోజివ్వడం తీవ్ర వివాదాస్పదమైంది. ఖలిస్తాన్ సానుకూలవాదంతో ఉన్నారని ట్రుడావుపై పంజాబ్ పాలకవర్గం కినుకతో ఉంటే ఇప్పటికే మరికొన్ని వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఇండో కెనడియన్ బిజినెస్ మెన్ జస్పాల్ అత్వాల్‌నుసైతం ఈ విందుకు ఆహ్వానించడాన్ని పంజాబీలు విమర్శిస్తున్నారు. ఏ కార్యక్రమానికికూడా అత్వాల్‌ను ఇప్పటివరకూ ఆహ్వానించలేదని, ఈ సంఘటన ఎలా జరిగిందనేది పరిశీలిస్తామని కనెడా పిఎంఒ కార్యాలయం వెల్లడించింది. భారత విదేశాంగశాఖ మంత్రి ఈ సంఘటనపై వ్యాఖ్యానించేందుకు తిరస్కరించింది. అత్వాల్ మరో ముగ్గురు నాయకులపై 1986 దాడులకు సంబంధించి హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. అకాలిదల్ నేత మల్‌కియాత్‌సింగ్ సిద్దును వాంకోవర్ ఐలాండ్‌వద్ద బంధువులను కలుసుకునేందుకు వస్తుండగా హత్యాయత్నానికి పాల్పడ్డారన్న అభియోగాలున్నాయి. పంజాబ్ ప్రభుత్వంతో సిద్ధు అప్పట్లో సహాయ మంత్రిగా ఉన్నారు. ఈ దాడిలో గాయపడి తర్వాత కోలుకున్నారు. ఆ తర్వాత సిక్కు మిలిటెంట్లు ఆయన్ను 1991లో పంజాబ్‌లోనే కాల్చివేసారు. ఇంటర్నేషనల్ సిఖ్ యువ సమాఖ్యకు అత్వాల్ మాజీ సభ్యుడిగా ఉన్నారు. స్వతంత్ర సిక్కురాజ్యం, ఖలిస్తాన్ ఏర్పాటుకు సానుకూలవాద సంస్థగా నిర్ణయించిన ఈ సంఘంను కెనడా నిషేధించింది. 2003లోనే ఉగ్రవాదసంస్థగా పేర్కొన్నది. న్యూఢిల్లీలో ముందురోజు రాత్రి కెనడా భారత రాయబారి నాదిర్ పటేల్ ట్రుడావు గౌరవార్ధం విందు ఏర్పాటుచేస్తే ఆ విందుకు అత్వాల్‌ను కూడా ఆహ్వానించారు. తదనంతరం వివాదం చెలరేగడంతో ఉపసంహరించుకున్నారు. ప్రధాని రక్షణకు సంబంధించి తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయబోమని హైకమిషన్ వెల్లడించింది. ఇండో కెనడా రాజకీయవేత్త బ్రిటిష్ కొలంబియాలో ఉంటున్న ఉజ్జల్ దోసాంజ్‌ను హత్యచేసేందుకుసైతం ప్రయత్నించారని అత్వాల్‌పై ఆరోపణలున్నాయి. ఖలిస్తాన్ ఉద్యమానికి వ్యతిరేకవ్యాఖ్యలు చేసినందుకుగాను 1985లో ఈ దాడికి పాల్పడినట్లు అభియోగాలున్నాయి. కెనడా లిబరల్‌పార్టీలోనికి ఖలిస్తాన్ సానుకూల వాదులుసైతం చొరబినట్లు తెలుస్తోందని హైకమిషన్ అధికారి ఒకరు వెల్లడించారు. అత్వాల్‌ను దోసాంజ్ కేసులో శిక్షపడలేదని, సాంకేతికంగా గుర్తించాల్సి ఉందని అన్నారు. పంజాబ్‌మంత్రిపై దాడిజరిగిన తర్వాత ఏడాదికి ఈ దాడిజరిగింది. కెనడా రాజకీయ వేత్తలు రాజకీయాలను స్పష్టంచేస్తోందని, ఖలిస్తానీలు కెనడా ప్రభుత్వంలో ఉన్నారన్నది స్పష్టం అవుతున్నదన్నారు. అత్వాల్‌కు భారత ప్రభుత్వం వీసా ఇచ్చింది. ఖలిస్తానీ నేతల బ్లాక్ లిస్ట్‌నుంచి అత్వాల్‌పేరును తొలగించారా. అన్నది పరిశీలించాల్సి ఉంది. సిక్కు వేర్పాటువాదులపట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వ వైఖరి వెల్లడికావాల్సి ఉందన్నారు. కెనడా ప్రధాని సోఫీ ట్రుడావుతో కలిసి అత్వాల్ ఉన్న ఫోటో కనిపించిందంటే ప్రస్తుతం ట్రుడావు ప్రతినిధిబృందంతో భారత్‌లో పర్యటిస్తున్నట్లుగా తెలుస్తోందని టొరంటో సన్‌పత్రిక ఉటంకించింది. అత్వాల్‌కెనడా మౌలిక వరరుల మంత్రి అమర్‌జీత్ సోహి, ఎంపి సోనియాసిద్ధుతో కూడా ఉన్నట్లు ఫోటోల్లో కనిపించారు. గౌరవనీయ హైకమిషనర్ నాదిర్ పటేల్ జస్పాల్ అత్వాల్‌ను విందుకు ఆహ్వానించినట్లుగా ఉందని కెనడా పత్రిక వెల్లడించింది. అయితే అత్వాల్ స్పందిస్తూ తాను ఈ విందుకు హాజరుకావడంలేదని తాను ముంబైలో బిజినెస్‌ఫనిమీద ఉన్నట్లు వెల్లడించారు. తాను సొంతంగా ఈ నెల 11వ తేదీన ుంచి భారత్ పర్యటనలో ఉన్నానని కెనడా ప్రధాని ప్రతినిధి బృందంతో కాదని స్పష్టంచేసారు. అయితే టొరంటో సన్‌మాత్రం అత్వాల్ ట్రుడావు ప్రతినిధి బృందంతోనే వచ్చారని వెల్లడించింది. 1986లో అకాలిదల్‌నేత సిద్దు తన మేనకోడలి పెళ్లికి హాజరవుతుండగా ఆయన కారుపై సిక్కు మిలిటెంట్ల దాడిజరిగింది. ఆయనపై ఐదు బుల్లెట్ కాల్పులు జరిగినా ఆయన రికవరీ అయ్యారు. తదనంతరం 2011లో అత్వాల్ 28వేల డాలర్ల నునష్టపోయినట్లు తేలింది. బ్రిటిష్ కొలంబడియా బీమా కంపెనీకిసంబంధించి ఒక కార్‌బీమా మోసం ఉన్నట్లు తేల్చారు. కెనడా లిబరల్‌పార్టీలో ఆయన కీలక నేతృత్వ స్థాయిలతోనే పనిచేసినట్లు అంచనా. నేషనల్‌పోస్ట్ ఎవ్వరూ కెనడా అధికారికంగా ప్రకటించలేకపోతున్నారని, అత్వాల్‌నేరాలు, సిక్ వేర్పాటు చరిత్ర వంటివాటిని అధిగమించి భారత్‌లో అధికారిక కార్యక్రమాలకు ఎలా హాజరయ్యారని ప్రశ్నించింది. ఇప్పటికే ట్రుడావు పర్యటనపై భారత్ ప్రభుత్వం మౌనం వహించింది. ప్రధాని మోడీ సైతం ట్రుడావుకు స్వాగతం పలికేందుకు ఎయిర్‌పోర్టుకు రాలేదు. గుజరాత్‌లో కూడా ఆయన ట్రుడావుతో కలిసి రాలేదు. ట్రుడావు పర్యటన ఎనిమిది రోజుల్లో కేవలం సగంరోజు మాత్రమే అధికారిక చర్చల కోసం కేటాయించారు. అధికారకార్యక్రమాల్లో పాల్గొం టారు. అంటే ప్రధాని మోడీ వంటి వారితో చర్చలు జరుపుతారని పరిశీలకులు చెపుతున్నారు.

భారత్, భూటాన్‌లను చైనా వేరుచేయాలని చూస్తోంది

భారత్ మాజీ భద్రతా సలహాదారు మీనన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: భారత్ భూటాన్‌లను చైనా వేరుచేయాలని చూస్తోందని, డోక్లామ్‌ను సాకుగా తీసుకుని ఈ విభజన కుట్రకు పాల్పడుతున్నదని మాజీ భద్రతా సలహాదారు శివవంకర్‌మీనన్ వెల్లడించారు. 73రోజుల ప్రతిష్ఠంభన జరిగిన తర్వాత డోక్లాంమ్ ట్రైజంక్షన్‌లో భారత్‌వైపు రోడ్డు నిర్మాణాన్ని చైనా సైన్యం నిలిపివేసింది. అయితే భారత ప్రభుత్వం ఈ సమస్యను అత్యంత చాకచక్యంగా ఎదుర్కొన్నదని ప్రశంసించారు. 2010నుంచి 2014వరకూ జాతీయభద్రతా సలహాదారుగా పని చేసిన మీనన్ ఎక్కువ యుపిఎ హయాంలోనే పని చేసారు. దేశ సరిహద్దులను రక్షించే క్రమంలో ఒక సమీకృత కార్యాచరణ అవసరం అవుతుందన్నారు. డోక్లామ్‌లో గత ఏడాది చోటుచేసుకున్న కార్యకలాపాలు చైనా తన సైనిక పాటవాన్ని ప్రదర్శించేందుకు మాత్రమే చేసిందని, తమ ఆధిపత్యం కొనసాగిస్తోందని, అంతేకాకుండా భూటానీయులను భారత్ నుంచి వేరుచేయాలన్న లక్ష్యంతో ఉందని ఆయన పేర్కొన్నారు. భారత్ భూటాన్ దేశాలు అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయని, ఆదేశానికి మిలిటరీ మద్దతు కూడా చేస్తున్నదని ఆయన అన్నారు. భూటాన్‌కు రక్షణ కవచంగా భారత్‌ని లుస్తుందని, డోక్లామ్‌లో భారత్ సరైనరీతిలో స్పందించిందని అన్నారు. మీనన్ భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా 2006 నుంచి ఆగస్టు 2009 వరకూ పనిచేసారు. డోక్లామ్ జంక్షన్‌పై చైనా, భూటాన్ దేశాలకు వివాదం ఉంది. భారత్ జోక్యంతో 73 రోజులపాటు డోక్లామ్ వద్ద చైనా సైనికులు నిర్మించే రోడ్డును నిలిపివేయడంతో ఈ ప్రతిష్ఠంభన ఎట్టకేలకు ఆగస్టు 28వ తేదీ ముగిసింది. భూటాన్, భారత్ నుంచి మిలిటరీ, రక్షణ సహకారం అందుకుంటున్నది. ఈశాన్య రాష్ట్రాల్లోని ప్రజలను విశ్వాసంలోకి తీసుకుని సైన్యం పనిచేయాలని సూచించింది. ప్రజలను తమతో తీసుకువెళ్లాలని కూడా ఆయన అన్నారు. రక్షణరంగంలోని అత్యున్నతస్థాయి నిపుణులు ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్, నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబావంటి వారు కూడా ఈ సరిహద్దు సమస్యలు, ఈశాన్యంలో సరిహద్దుల రక్షణ అన్న అంశంపై జరిగిన సదస్సులో పాల్గొన్నారు.

వైద్యుల పదవీ విరమణ వయస్సు పెంపుపై వివాదం

63 ఏళ్లకు పెంచాలంటున్న ప్రభుత్వ వైద్యుల సంఘం

తీవ్రంగా వ్యతిరేకిస్తున్న జూనియర్ డాక్టర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: : తెలంగాణలో ప్రభుత్వ వైద్యుల పదవీ విరమణ వయస్సు పెంపుపై వివాదం రాజుకుంటున్నది. పక్క రాష్ట్రం ఏపీలో ఉన్న మాదిరిగా పదవీ విరమణ వయస్సును 63 ఏళ్లకు పెంచాలని తెలంగాణ మెడికల్ జేఏసీ ప్రతి నిధులు మంత్రి లక్ష్మారెడ్డిని కలసి విజ్ఞప్తి చేశారు. దీం తో పాటు ప్రతీ ఏడాది విధిగా ప్రమోషన్లను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలలో ఇటీవలే పెంచిన విధంగా ప్రస్తుతం ఉన్న పదవీ విరమణ వయస్సును 58 నుంచి 63కు పెంచాలని వినతిపత్రం సమర్పించారు. ఈమేరకు వైద్యుల మద్దతు కూడగట్ట డంలో భాగంగా గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో ప్రభుత్వ వైద్యులలో సమావేశాలు సైతం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు చాలా తక్కువ సంఖ్యలో అందుబాటులో ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రతీ రోజూ భారీ సంఖ్యలో రోగులు వస్తుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నేటి వరకు చాలా ఏళ్లుగా ప్రభుత్వం వైద్యుల నియామక ప్రక్రియను చేపట్టలేదు. దీంతో ఆయా ఆసుపత్రులలో మౌలిక సౌకర్యాల కొరత సంగతి అలా ఉంచితే, రోగుల సంఖ్యను అనుగుణంగా వైద్యులు అందుబాటులో లేకపోవడం లోపంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగంలో వైద్యుల కొరత ఉందని కేంద్ర ప్రభుత్వం గతంలోనే గుర్తించి వైద్యుల పదవీ విరమణపై రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయించుకోవాలని సూచించింది. దీంతో కొన్ని రాష్ట్రాలు వైద్యుల పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయనీ, ఏపీలో కూడా 63కు పెంచిందని గుర్తు చేశారు. కాగా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) టీచింగ్ ఫ్యాకల్టీని 70 ఏళ్ల వరకు పెంచుకునే అవకాశాన్ని కల్పించిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలనీ, దీనిలో భాగంగా పీజీ సీట్లను పెంచాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు, రాష్ట్రంలో వైద్యవిద్య ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ వైద్యుల సంఘం పేర్కొంటోంది. అయితే, ప్రభుత్వ వైద్యుల సంఘం విజ్ఞప్తిని జూనియర్ వైద్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పదవీ విరమణ వయస్సును పెంచాలన్న ప్రభుత్వ వైద్యుల సంఘం విజ్ఞప్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోనికి తీసుకోవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పదవీ విరమణ వయస్సు పెంచినట్లయితే వైద్యులు వయో భారంతో ఎక్కువ భారం మోయలేక పోతారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు చాలా చోట్ల ప్రమోషన్లు పొంది ఇతర వ్యాపకాలలు నిర్వహిస్తున్నారనీ, దీనికి అడ్డుకట్ట వేయవచ్చన భావిస్తన్నారు. దీంతో పాటు జూనియర్ వైద్యులకు సీనియార్టీ ప్రకారం దక్కాల్సిన పదవులు దక్కడం లేదనీ పైగా సీనియర్ వైద్యులు సక్రమంగా వధులకు హాజరు కాకుండా జూనియరలమైనే వదిలేసి వెళుతున్నారనే ఆరోపిస్తున్నాయి. తమ వాదనలకు అనుగుణంగా కొద్ది సేపు గాంధీ ఆసుపత్రిలో నినాదాలు చేశారు. పదవీ విరమణ వయస్సు పెంపుతో తమకు రావాల్సిన ప్రమోషన్లు అందకుండా పోతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాగాలాండ్ ఎన్నికల బరిలో 114 మంది కరోడ్‌పతిలు!



కోహిమా, ఫిబ్రవరి 22: నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 59శాతం మంది కరోడ్‌పతిలున్నట్లు తేలింది. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఎడిఆర్) సేకరించిన వివరాల ప్రకారం మొత్తం 193 మంది అభ్యర్థుల అఫిడవిట్లను పరిశీలించింది. మొత్తం 196 మందిలో 114 మంది అభ్యర్థులు కరోడ్‌పతిలు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఈనెల 27వ తేదీ నాగాలాండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. జెడియు నామినీ రమోంగో లోథాకూడా 38.92 కోట్లతో కుబేరునిగా నిలిచారు. నాగాలాండ్ యువజన సంస్థ కోహిమాలో నిర్వహించిన మీడియా సమావేశంలో హేకనీ జఖాలు యూత్‌నెట్ నాగాలాండ్ సంస్థ అధ్యక్షుడు ఈ వివరాలను వెల్లడించారు. ముగ్గురు అభ్యర్థుల అఫిడవిట్లను మాత్రమే పరిశీలనకు సాధ్యం కాలేదని నాగాలాండ్ ముఖ్యఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో అస్పష్టంగా ఉన్నట్లు వెల్లడించారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి లోథాకు 22,81,960 రూపాయలు చరాస్తులు, 38,69,40,000 రూపాయలు స్థిరాస్తులు ఉన్నట్లు తేలింది. శానిస్ స్థానం నుంచి జెడియు అభ్యర్థి ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. అకవి ఎన్ ఝిమోమి ఎపిపి టికెట్‌పై ఘాస్పని-1 అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేస్తున్నారు. ఆయనకు కూడా స్థిరచరాస్తులు భారీగానే ఉన్నాయి. నాగాల్యాండ్ ముఖ్యమంత్రి టిఆర్ జెలియాంగ్ నాగా పీపుల్స్ ఫ్రంట్ టికెట్‌పై ఊ పెరెన్ స్థానంలో పోటీకి నిలబడితే ఆయన తన అఫిడవిట్‌లో మొత్తం ఆస్తులు రూ.3.52 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన మాజీ సిఎం నైఫ్యూరియో స్థిరచరాస్తులు రూ.15.37 కోట్ల వరకూ ఉన్నాయి. మరో మాజీ ముఖ్యమంత్రి కెఎల్ చిషి మొత్తం ఆస్తులు రూ.38.20 కోట్ల రూపాయలుగా ప్రకటించారు. అయితే ఆయనకు అత్యంత ఎక్కువ అప్పులుకూడా ఉన్నాయి. రూ.89 లక్షల అప్పులున్నాయి. ఇతర అభ్యర్థులవర్గంగా అత్యంత తక్కువ ఆస్తులున్న వారిలో టి.నాగం పాయ్, చినకాయ్ కోన్యా, కె.కికోకోన్యాక్, జఖాలు పేద అభ్యర్థులుగా ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పోమ్‌చింగ్ స్థానంనుంచి పోటీచేస్తున్న ఎన్‌గాం పాయ్ ఆస్తులు రూ.5వేలు మాత్రమేనని వెల్లడించారు. ఎన్‌పిఎఫ్ నామినీ కోన్యా టెహోక్‌స్థానం నుంచి పోటీచేస్తున్నారు. ఆయన ఆస్తులు రూ. 10వేలుగా ప్రకటించారు. కె.కికో కోన్యాకెన్‌డిపిపి అభ్యర్థి మోకా నియోజకవర్గంనుంచి పోటీచేస్తుంటే ఆయన ఆస్తులు రూ.20వేలుగా ఉన్నట్లు అఫిడవిట్ అందచేసారు. 46 మంది అభ్యర్థులు స్థిరాస్తులు ఐదుకోట్లకుపైబడి ఉన్నాయి. 42మంది అభ్యర్థులు ఆస్తులు రూ.2 కోట్లు ఆపై ఉన్నట్లు విశ్లేషకులు వెల్లడించారు. మొత్తం 60 మంది అభ్యర్ధుల ఆస్తులు రూ.50 లక్షలు ఆపై ఉన్నట్లు వెల్లడించారు.

26 మంది అభ్యర్థుల ఆస్తులు చూస్తే రూ.10 లక్షలు ఆపై ఉన్నాయని, 19 మంది ఆ స్తులు రూ.10 లక్షలకు తక్కువగానే ఉన్నాయని యూత్‌నెట్, ఎడిఆర్‌లు వెల్లడించాయి. వీరిలో మొత్తం 27 మంది అభ్యర్థులు తమ ఆదాయ వనరుల మూలాలను వెల్లడించలేదని జఖలు వెల్లడించారు. ఎడిఆర్ విశ్లేషనలనుబట్టి చూస్తే ముగ్గురు అభ్యర్థులు తమపై క్రిమినల్ కేసులున్నట్లు వెల్లడించారు. వీరంతా ఎన్‌పిఎఫ్, ఎన్‌డిపిపి, బిజెపిల నుంచే ఉన్నారు. ఇతర అభ్యర్థుల్లో నిరక్షరాస్యులు 16 మంది ఉన్నారు. వీరి అక్షరాస్య ఎనిమిదో తరగతికి పైబడి లేదు. ఐదుగురు డాక్టరేట్లు ఉన్నారని ఎడిఆర్ వెల్లడించింది. కేవలం ఏడుగురు అభ్యర్ధులు మాత్రమే 25 నుంచి 30 ఏళ్లలోపు ఉన్నారని, 29 మంది అభ్యర్థులు 31 నుంచి 40 ఏళ్ల లోపు ఉన్నట్లు మిగిలిన వారంతా 40 ఏళ్లకు పైబడిన వారే అభ్యర్థులుగా ఉన్నట్లు ఎడిఆర్, యూత్‌నెట్ వెల్లడించింది.

ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు సమర్ధించిన రక్షణశాఖ



ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: పాకిస్తాన్, చైనా దేశాలు అక్రమంగా బంగ్లాదేశీ వలసదారులను భారత్‌లోకి పంపిస్తున్నాయని, అత్యధికంగా వీరిలో ముస్లిం జనాభాయే ఉందని అందువల్ల భారత్‌ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని సైనికదళాల అధిపతి బిపిన్ రావత్ చేసిన వ్యాఖ్యలను రక్షణ శాఖ సమర్ధించింది. అస్సాంకు చెందిన రాజకీయ పార్టీ అఖిలభారత యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ వృద్ధిచెందడం ఆందోళనకరమని రావత్ వెల్లడించారు. ఈ పార్టీకి ఎక్కువగా బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి వస్తున్న ముస్లింల మద్దతు ఎక్కువ లభిస్తోందని ఆయన అన్నారు. అయితే పార్టీ అధిపతి బద్రుద్దీన్ అజ్మల్ ఆర్మీచీఫ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సైనికశాఖమాత్రం ఆర్మీచీఫ్ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయ, మతపరమైన వ్యాఖ్యలు లేవని ఈశాన్యభారత్‌లోని డిఆర్‌డిఒ భవన్‌లో జరిగిన సదస్సులో ఆయన వాస్తవాలను ప్రకటించారన్నారు. ఆర్మీచీఫ్ ఈ సదస్సులో అభివృద్ధి, వనరుల పెంపుపై అధ్యయనం వంటి అంశాలపై మాత్రమే మాట్లాడదరని వెల్లడించింది. ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన రాజకీయ పార్టీ బిజెపికంటే ఎక్కువ వేగంగా వృద్ధిచెందుతోందని, ఎఐయుడిఎఫ్ ఆప్ లాంటి పార్టీలు పెద్ద రాజకీయ పార్టీల్లో పరిపాలనా పరమైన లోపాలవల్లనే ప్రాంతీయంగా పైపైకి వస్తున్నట్లు వెల్లడించారని అజ్మల్ తన ట్విట్టర్‌లో వెల్లడించారు. ఇలాంటి వ్యాఖ్యలతో ఆర్మీ చీఫ్ ఏమైనా రాజకీయాల్లోకి వస్తున్నారా అనిప్రశ్నిస్తూ రాజ్యాంగపరంగా అలాంటి వెసులుబాటు ఏమీ లేదని పేర్కొన్నారు. ఆర్మీచీఫ్ వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్రపతి, ప్రధాన మంత్రికిసైతం ట్విట్టర్ సందేశాలు కోట్ చేసారు. ఆర్మీచీఫ్ స్వయంగా తన ప్రసంగంలో రాజకీయ పార్టీలను లాగాల్సిన అవసరం ఏమొచ్చిందని, భారతీయ పౌరులు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన పార్టీపై ఎందుకు వ్యాఖ్యలు చేయాల్సి వస్తోందని అన్నారు. ముందురోజు ఆర్మీ చీఫ్ మాట్లాడుతూ చైనా మద్దతుతో పాకిస్తాన్ అక్రమ వలసలను బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు ప్రోత్సహిస్తోందని అన్నారు. ఆయన రెండు దేశాలను ప్రత్యేకించి పేర్లను ఉదహరించకపోయినా భారత్ పశ్చిమ పొరుగుదేశం, ఉత్తర పొరుగు దేశం అని మాట్లాడటంతో చైనా, పాకిస్తాన్‌లు అని స్పష్టం అయింది. ఇలాంటి విచ్ఛన్నకర క్రీడలను ఎక్కువగా పశ్చిమదేశం కొనసాగిస్తోంది, ఇందుకు ఉత్తరదిశగా ఉన్న దేశం మద్దతు ఇస్తోందని అన్నారు. ప్రభుత్వం ఈశాన్యంవైపు చూపు అన్నది సరైన ధృక్పథంతోనే వ్యవహారిస్తున్నదని ఆయన అన్నారు. ఎఐయుడిఎఫ్ బిజెపికంటే శరవేగంగా నడుస్తోందని అస్సాంలో ఈ పార్టీ మరింత వేగంగా పుంజుకుంటున్నదని, ఇందుకు ప్రధానం వలసలేనని ఆర్మీచీఫ్ వెల్లడించడంతో ఎఐయుడిఎఫ్ అధినేత అజ్మల్ తీవ్రంగా స్పందించారు.

బడ్జెట్‌కోసమే పారిక్కర్ డిశ్చార్జి

సాయంత్రానికల్లా లీలావతికిచేరిన సిఎం



పానాజి,ఫిబ్రవరి 22: అనారోగ్యం నుంచి పూర్తి స్వస్థత చేకూరిన తర్వాత ముంబై లీలావతి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన గోవా ముఖ్యమంత్రిమనోహార్ పారిక్కర్ గురువారం రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. పారిక్కర్ ఆసుపత్రినుంచి అత్యవసర పనిఉందని బైటకు వచ్చారు. చికిత్స కొనసాగించేందుకు తిరిగి గురువారమే ఆసుపత్రికి వస్తారని లీలావతి ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ముఖ్యమంత్రి కేబినెట్ సమావేశం కూడా నిర్వహిస్తారని తదనంతరమే ముంబైకు వెళతారని విజయ్ సర్దేశాయి అనే మంత్రి వెల్లడించారు. గోవాఫార్వార్డ్‌పార్టీనుంచి సర్దేశాయి వ్యవసాయ మంత్రిగా ప్రాతినిధ్యంవహిసుత్నన్నారు. గోవా మెడికల్ కళాశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం ఫుడ్‌పాయిజన్ ఆరోపణలపై లీలావతి ఆసుపత్రికి ఈనెల 15వ తేదీ చికిత్సకోసం చేరారు. స్వల్పస్థాయిలో పాంక్రియాటిస్ ఉన్నదన్న నిర్ధారణపై ఆయనకు చికిత్సలు చేస్తున్నారు. మనోహార్ బడ్జెట్ పరంగా కేవలం ఐదునిమిషాలు మాత్రమే మాట్లాడారు. మధ్యాహ్నం మూగు గంటలకు బడ్జెట్‌ప్రవేశపెట్టిన తర్వాత ఆయన శాసనసభ నిరవధిక వాయిదా పడిన తర్వాత వెళ్లిపోయారు. తనకు అస్వస్థత కారణంగా మొత్తం బడ్జెట్‌ను చదవలేకపోతున్నట్లు వెల్లడించారు. ఈ ఆర్థికసంవత్సరంముగిసేలోపే తాను సప్లిమెంటరీ గ్రాంట్ల డిమాండ్‌ను ప్రవేశపెడతానని వెల్లడించారు. తాను చికిత్సలో ఉన్నంతకాలం ప్రభుత్వం నడిచేందుకు వీలుగా ఒక నిర్దిష్ట ప్రణాళిక రూపొందించినట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. ఆయనకున్న ఐదు పోర్టుఫోలియోలను తాత్కాలికంగా ఇతర మంత్రులకు కేటాయించారు. ఆర్థికశాఖతోపాటు సాధారణ పరిపాలన, మానవవనరులు, హోం, విజిలెన్స్ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ఐతే అధికారికంగా ఎలాంటి ధృవీకరణ జరగలేదు. మహారాష్ట్ర వాది గోమం తక్‌పార్టీ, గోవా ఫార్వార్డ్ పార్టీ, మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్ధుల మద్దతుతో గోవా బిజెపి ప్రభుత్వం పాలనచేస్తోంది. ఇద్దరు మిత్రపక్షాలపరంగా ప్రభుత్వం స్థిరంగా ఉందని, పారిక్కర్ ప్రభుత్వంపై వారు విశ్వాసం వ్యక్తంచేసినట్లు పరిశీలకులు చెపుతున్నారు. ఆయన సత్వరమే కోలుకుని వస్తారని ఆశాభావం వ్యక్తంచేసారు. వ్యవసాయ మంత్రి సర్దేశాయి మా ట్లాడుతూ బిజెపికంటే ముఖ్యమంత్రికి రాష్ట్రంపై ఎక్కువ అంకితభావం ఉందన్నారు. పారిక్కర్‌వల్లనేప్రభుత్వం వచ్చిందని, గవర్నర్‌కు ఇచ్చిన రెండు మిత్రపక్షాల లేఖ లు చూస్తేనే అర్ధం అవుతుందని సర్దేశాయిఅన్నారు. తాము పారిక్కర్‌కు మాత్రమే మద్దతిస్తున్నామని, బిజెపికి కాదని సర్దేశాయిస్పష్టంచేసారు. పారిక్కర్‌వల్లనే గోవాలో స్థిరమైనప్రభుత్వం వచ్చిందని ఆయన అన్నారు.

సీనియర్ సిటిజన్లకు ఉచిత జెరూసలెం పర్యటన

ఓటర్లను ఊరిస్తున్న కాంగ్రెస్, బిజెపిలు



కోహిమా, ఫిబ్రవరి 22: క్రిస్టియన్‌జనాభా అత్యధికంగా ఉన్న నాగాలాండ్‌లో ఓటర్లను ఆకర్షించేందుకు బిజెపి సీనియర్ సిటిజన్లకు జెరూసలెం ఉచిత పర్యటన ఏర్పాట్లుచేస్తామని ప్రకటించింది. అంతేకాకుండా సీనియర్‌సిటిజెన్‌బోర్డు ఏర్పాటుచేసి సాలీనా 50మందిని లక్కీడ్రాతీసి జెరూసలెం పవిత్రస్థలానికి పంపిస్తామని బిజెపి మేనిఫెస్టోలో వెల్లడించింది. ఓపక్క ముస్లింలకు సబ్సిడీని రద్దుచేసిన కేంద్ర ఎన్‌డిఎ ప్రభుత్వం నెల రోజుల తర్వాత జరగనున్న నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకోసం ఓటర్లకు ఉచిత జెరూసెలం ట్రిప్‌లని పేర్కొంటూ గేలం వేస్తున్నదన్న విమర్శలు ఎదురయ్యాయి. నెలరోజుల క్రితమే మక్కాకువెల్లే యాత్రీకులకు సబ్సిడీని రద్దుచేసిన సంగతి తెలిసిందే. ఈవారంలోనే విడుదలచేసిన మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఒక బోర్డును ఏర్పాటుచేసి మైనార్టీలకు హోలీ ల్యాండ్ జెరూసలెంకు సబ్సిడీ ఖర్చుతో పర్యటన ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చింది. ఈనెల 27వ తేదీ పోలింగ్‌కువెళుతున్న నాగాలాండ్‌లో కాంగ్రెస్, బిజెపిలు వరాలతో పోటీపడుతున్నాయి. బిపిపి 20స్థానాల్లో పోటీచేస్తుంటే ఎన్‌డిపిపి మిగిలిన స్థానాల్లో పోటీచేస్తోంది. కాంగ్రెస్‌పార్టీపరంగా కేవలం 18స్థానాల్లో మాత్రమే పోటీచేస్తోంది. ఈదశలో ఓటర్లను ఆకట్టుకునేందుకు సబ్సిడీతోకూడిన పర్యటనలు ప్రకటించాయి. అయితే ఈ ప్రకటనను శక్తివంతమైన చర్చి సంస్థలు ఆహ్వానించలేదు. రాజకీయ పార్టీలు మతపరమైన సెంటిమెంట్‌తో ఆకట్టుకోవాలని చూస్తున్నాయని వాదించాయి. హజ్‌సబ్సిడీలను నిలిపివేసిన బిజెపి జెరూసలంకు ఉచిత పర్యటన ఏర్పాటుచేస్తామని నాగాలాండ్‌కోసం ప్రకటించడం ఆశ్చర్యంకలిగిస్తోందని కొందరు మతపెద్దలు వెల్లడించారు. నాగాల్యాండ్ బాప్టిస్ట్ చర్చి కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి జెల్హోకేహో మాట్లాడుతూ కేంద్రం చర్యలు విస్మయం కలిగిస్తున్నాయని అన్నారు. ఈ సంస్థపరంగా మొత్తం నాగాల్యాండ్‌లో 1500కుపైగా బాప్టిస్ట్ చర్చిలకు ప్రాధాన్యంవహిస్తోంది. రాజకీయ పార్టీలు అభివృద్ధిపై ఖర్చుచేయాలని, చౌకబారు రాజకీయాలతో ఓటర్లకు గేలం వేయవద్దని వెల్లడించింది.

అవినీతిపరులు సులువుగా తప్పించుకుంటున్నారు

సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కుంభకోణాల్లో పాత్రధారులు, అవినీతికర ప్రముఖులు సులువుగా భారత్‌నుంచి వెళ్లిపోగలుగుతున్నారని సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కరత్ విమర్శించారు. ఎన్‌డిఎ ప్రభుత్వంలోనే పాత్రధారులు, సూత్రధారులు యధేచ్ఛగా దేశం వీడి వెళ్లిపోతున్నారని ఆయన గుర్తుచేసారు. ఆయన ప్రజల ప్రజాస్వామ్యం పత్రికలో రాసిన తాజా సంపాదకీయంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం దారుణమైనదని, విస్మయం కలిగించేదిగా ఉందన్నారు. భారత్ బ్యాంకింగ్ చరిత్రలోనే అత్యంత ఘోరమైన అవినీతి అఇ అభిప్రాయపడ్డారు. నీరవ్ మోడీ, ఆయన మేనమామ మెహుల్ చోక్సీ కుటుంబసభ్యులు సులువుగాను, సుఖవంతంగా దేశం విడిచి వెళ్లిపోయారని, జనవరి మొదటి వారంలోనే దేశం దాటి వెళ్లిపోయారని కారత్ వ్యాఖ్యానించారు. ఈ నేరపూరిత అవకతవకలపై సిబిఐను దర్యాప్తు చేయాలని కోరారని, ఇదే విధానం గతంలో లలిత్ మోడీ, విజయ్‌మాల్యాపట్ల అనుసరించినట్లు కారత్ పేర్కొన్నారు. కొందరు బిజెపి నాయకులు నీరవ్ మోడీ, చోక్సీలకు సన్నిహితంగా ఉన్న అంశాన్ని కూడా ఆయన ఉటంకించారు. ప్రధాన మంత్రిపై నేరుగా విమర్శల దాడికి దిగిన కారత్ ఎన్‌డిఎ ప్రభుత్వం అవినీతిరహిత ప్రభుత్వం కొనసాగిస్తామని ఎన్నోసార్లు ప్రవచించిందని, రాఫెల్ యుద్ధ విమానం డీల్, నీరవ్ మోడీ కుంభకోణంవంటివి తాజాగా వెలుగు చూసాయని అన్నారు. అవినీతి రాజకీయవేత్తలతో ఉన్న సంబంధాలు, నిగూఢ మూలధన విధానాలు వంటివి బ్యాంకింగ్‌లో నిరర్థక ఆస్తులు పెరిగేందుకు దోహదంచేస్తున్నాయన్నారు. ఒక్క పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణమే కాదని, మొత్తం 612 కోట్ల రూపాయలతో కూడిన 8670 కేసులు ఆర్‌టిఐ దరఖాస్తుకు స్పందనగా వచ్చిన ఈ కుంభకోణాలు ఆరుబిలియన్ రూపాయలుగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. బ్యాంకింగ్‌రంగాన్ని సరళీకృతం చేయడం, పర్యవేక్షణ నుంచి మినహాయించడంవల్లనే జరుగుతున్నదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను లాభాల్లోకి రావాల్సిందేనన్న ఆదేశాలుసైతం ఇలాంటి అవకతవకలకు చోటుకల్పిస్తున్నాయన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేయడంతోపాటు బ్యాంకులు ప్రభుత్వం కూడా పంజాబ్ నేషనల్ బ్యాంకుతరహా కుంభకోణాలకు బాధ్యత వహించాలని, ఇలాంటి అసమర్ధ సరళీకత విధానాలవల్లనే ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యవస్థ క్షీణిస్తోందని, జాతీయకరణ చేసినా కూడా ప్రయోజనం లేకుండా ఉందన్నారు.





ద్రాక్షపండు చిక్కటి రక్తాన్ని కూఆ శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది. దీని మూలంగా అన్ని కండరాలు తగినంత రక్తం పొందుతాయి.

రక్తంను శుభ్రపరుస్తాయి. రక్త శుద్ధీకరణ లక్షణాలు కారణంగా, ద్రాక్ష... చర్మ వ్యాధులను తొలగించడం ద్వారా చర్మం మృదువైనదిగా మరియు కాంతివంతంగా తయారవుతుంది. ద్రాక్ష వినియోగం కారణంగా థోరాక్స్ వంటి అనేక వ్యాధులు నాశనమవుతాయి. ద్రాక్షరసం సేవిస్తే ఆరోగ్యకరమైన రక్తప్రసరణ ఉంటుంది. ఈ రసం వల్ల పిత్తముకు, మెదడుకు చల్లదనాన్ని అందిస్తుంది. జ్ఞాపక శక్తిని మరింత వేగంగా చేస్తుంది. ద్రాక్షతో కంటిచూపుకు కూడా అధిక ప్రయోజనం. ద్రాక్షపండ్ల వాడకంతో మహిళల్లో అందం ఆకర్షణను పెరుగుతుంది. ప్రత్యేకంగా సన్నని మరియు శారీరక బలహీనమైన మహిళల్లో రక్తం అభివృద్ధి చేయడానికి ద్రాక్షపండ్లను ఉపయోగిస్తారు. ఇది శారీరక రంగును పెంచుతుంది. బాలింతలకు

ఆరోగ్యరక్ష ఈ ద్రాక్ష

ఆరోగ్యానికి ద్రాక్ష ఔషధంలా పనిచేస్తుందని మనకందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు ఇదే విషయాన్ని నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. దీన్ని సంస్కృతంలో, ద్రాక్షలు అంటారు. అంతేకాదు ద్రాక్షపండ్లను తింటే వాంతులు, కడుపు ఉబ్బరం, కామెర్లు వంటి అనారోగ్య పరిస్థితులకు చెక్ పెడతాయి. ద్రాక్షారసము తీసుకోవడం ద్వారా పురుషులు, మహిళలు, పిల్లలు సమృద్ధిగా ఆరోగ్యాన్ని పొం దుతారు. ఎటువంటి వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ద్రాక్ష చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే ఇది చాలా త్వరగా జీర్ణమవుతుంది. భౌతికంగా బలహీనపడిన పురుషులు మహిళలు కొన్ని ద్రాక్ష తినడానికి ఉండాలి. ఇది అతిసార బాధితులకు మంచి ఉపశమనాన్ని ఇస్తాయి. ద్రాక్షలు ఎక్కువ రుచి కలిగించే పండు. గర్భంతో ఉన్న మహిళలు పుష్కలంగా ద్రాక్షను ఉపయోగించుకోవచ్చు. ఇది అధిక శక్తిని ఇస్తుంది. ద్రాక్షను ఉపయోగించడంలో రక్తహీనత మెరుగుపడుతుంది.



మాలిక్, సిట్రిక్ యాసిడ్ మరియు టార్టారిక్ ఆమ్లం వంటి ఎలిమెంట్స్ ఇది



ద్రాక్షరసం వల్ల మరింత ఆర్యోగం లభిస్తుంది. సుగర్‌వ్యాధి గ్రస్తులకు ఇవి అంత శ్రేయస్కారం కాదు. జర్వం ఉన్న సమయంలో ద్రాక్షను తినకూడదు. ద్రాక్ష తీగ కూడా ప్రయోజకరంగా ఉంటుంది. ద్రాక్షపండ్ల వల్ల కడుపులో మంటను అదుపు చేస్తుంది. మూత్రాశయంతో బాధపడేవారికి ద్రాక్షపండ్లు మంచిది. గొంతు, కీళ్ళనొప్పులు వాపు వంటి వ్యాధుల నివారణకు ద్రాక్షపండ్లు ఉపయోగపడతాయి. రుతుస్రావంతో బాధపడే మహిళలు ద్రాక్షపండ్లను తింటే మంచి ఫలితం ఉంటుంది.

ఇందులో ఇనుము పుష్కలంగా లభిస్తుంది. ద్రాక్షపండ్లతో చర్మసౌందర్యం మీ సొంతం..

ఇంటి పైకప్పు అందంగా దిద్దండి



ఈ రోజుల్లో ఆధునిక కవర్లు వాడకంలో ఉన్నాయి. వాల్పేపర్ కూడా దీనిని ఉపయోగించవచ్చు. ఆధునిక శైలి సరళరేఖకు మరియు పైకి క్రింది భాగానికి ఎక్కువ డిమాండ్ ఉంది. దీనితో పాటుగా, ప్లాస్టిక్ రంగుతో కూడా రంగులను చిత్రీకరించవచు. పదార్థంలో, ముందు జిప్సన్ షీట్ పునరుత్పాదక మరియు sobar లుక్ ఇస్తుంది. రంగు మార్చండి సీలింగ్ చాలా తెలుపు పెయింట్ కానీ మీరు విసుగు ఉంటే, అప్పుడు మీరు కొన్ని ఉపాయాలు ప్రయత్నించవచ్చు. పైకప్పు గోడ ఇల్లు గోడలతో తేలిక ఉంటే అది అందమైనదిగా కనిపిస్తుంది. లేత, ఊదారంగు ఉన్నట్లయితే, గది యొక్క గోడలపై రంగును కొట్టండి, అప్పుడు గోధుమ లేదా పసుపు రంగు గదిని పైకప్పు మీద వెలిగిస్తారు. గది పైకప్పు మరియు నేల చేయడానికి మధ్య తేడా కంటే సాధారణంగా ఇటువంటి ముదురు నీలం ఊదా, గ్రీన్ పైకప్పు కృష్ణరంగులు వాడాలి. పైకప్పు మరియు గోడలపై వేర్వేరు రంగులు మీ ఆసియా దేశానికి ఒక అందమైన రూపాన్ని అందిస్తుంది. మీకు కావలసిన వెచ్చని గదులు ఎంచుకోండి. గది పైకప్పు లేదా మనిషి యొక్క నీలంరంగులు పసుపు ప్రకాశవంతమైన వెలుగుతుంది ఇది పర్యావరణం మీద గణనీయమైన ప్రభావాన్ని, ఒక శృంగార తేలికైన Asamniరంగు వాతావరణంలో బెడ్‌రూమ్ పైకప్పు నిర్మిస్తే భర్త, భార్య మధ్య ప్రేమ పెరుగుతుంది. అదేవిధంగా నారింజ, ఆకుపచ్చ, ఎరుపు పిల్లలు రంగురంగుల రగ్గులు వంటి పిల్లల గదిలో సంతోషంగా ఉంచబడ్డాయి. అందమైన రూపకల్పనలో పైకప్పు అందంగా చేయడానికి, PAPపారిస్ ప్లాస్టర్ కూడా. దీనిని ఉపయోగించి, గది యొక్క పైకప్పు అందంగా మారుతుంది. మీ బడ్జెట్ తక్కువగా ఉంటే మరియు పైప్పైశితిశిను రూపొందించడం సాధ్యంకాదు, అప్పుడు శితిశియొక్క విమానం పూత ఖచ్చితంగా పూర్తిచేయాలి. ఈ గోడలపై పెయింట్ తెస్తుంది. రాయల్ టచ్ పైకప్పు వస్తాయి. ఇంటికి వివిధ సృజనాత్మకత నుంచి చూడడం.. గాజు అంచులు యొక్క పైకప్పు మీద జరిగింది. చిన్న రంగురంగుల ముక్కలు అందమైన లుక్ ఇస్తుంది. ఇది గది పరిమాణం పెద్దదిగా చేస్తుంది. అంతే కాకుండా వివిధ రకాల పెయింట్ కంపెనీల సీలింగ్‌పై రంగులు, కళా ఖండాలు చెకకబడతాయి. థీమ్ ప్రకారం, హౌస్ అలంకరణ నేపథ్యం ఉపయోగించబడింది. పైకప్పు కూడా అదే ప్రకారం రూపకల్పన చేయాలి. ఈ సాంప్రదాయక, సమకాలీన, ఫ్యూజన్ రిపీట్ చేయండి. ఈ రోజుల్లో సీలింగ్‌లో బహుళ పొరలను సిద్ధం చేసే ధోరణి ఉంది. ఈ డిజైన్ కూడా ఆచరణాత్మకమైనది. కలప, ఏరినా, లోహ గ్లాస్, ఫ్యాబ్రిక్ Taksrcd వర్ణము, Ksarvings పలకలు. గాజు సీలింగ్ లేనప్పుడు ఎంపికల కొరత లేదు. గది చాలా పెద్దగా అద్భుతంగా కనిపిస్తోంది. గ్లాస్ ఫ్యాబ్రిక్ సీలింగ్‌లో చంద్రుని లైటింగ్‌ను ఉపయోగించవచ్చు. లేకుంటే అది పొదుపుగా ఉంటుదిద. మార్కెట్లో సీలింగ్ గోడకు వివిధ రకాల ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయి. వెదురు, సిరామిక్ పలకలు, వాల్ వంటి ఇతర ఎంపికలు ఉన్నాయి. పైకప్పున దీపాల యొక్క కాంతి ప్రభావం సౌందర్యం, ఏదైనా గది అలంకరణలో పెద్ద మార్పును సృష్టించగలదు. ఇవి రెండు రకాలు. కర్వ్ లైటింగ్ మరియు దాగి ఉన్న లైట్స్ కర్వ్ లైటింగ్ గది రూపాన్ని మెరుగుపరుస్తుండగా, పక్కనే ఉన్న లైటింగ్ గదిని ప్రకాశవంతంగా చేస్తుంది. సీలింగ్‌లో పసుపు సంగ్రహించిన లైటింగ్ గదిలో ఒక సాంప్రదాయిక భావాన్ని ఉత్పత్తి చేస్తుంది. అయితే పదునైన తెల్లని కాంతిని అది సమకాలీన రూపాన్ని ఇస్తుంది.

చాండిలియర్ల ఉపయోగం గదిని రాయల్‌లుక్‌ను కూడా ఇస్తుంది. వుడెన్ సీలింగ్ ఒక ఇంటికి టచ్ ఇవ్వాలని కోరుకుంటే, అప్పుడు వుడెన్ సీలింగ్ ఉత్తమమైనది. దీని కోసం, వారు పెయింటెడ్ మైకాను ఉపయోగించడం ద్వారా పెయింట్ లేదా చెక్కడం ఉపయోగించి భిన్నంగా అన్వయించవచ్చు. చెక్క సీలింగ్ రాయల్ లుక్ కోసం గాజుతో రూపొందించబడింది. దీనితోపాటు, చీకటి మరియు హెగస్టైగ వంకర గోడ కాగితం కలయిక ముఖ్యంగా నచ్చింది. ఇది ప్రాచీన రూపానికి మాత్రమే పాలిష్ చేయబడుతుంది.

కూరగాయలతో ఊబకాయం మాయం



ఊబకాయం ఉన్న వారు ఎక్కువ కూరగాయలు, పండ్లు తినాలి. ఎందుకంటే అవి సమృద్ధిగా నీరు, ఫైబర్ కలిగి ఉంటాయి. దీనితో కడుపు త్వరగా నిండిపోతుంది.

కైలరీ చీజ్, ఫ్రెంచ్ ఫ్రైస్, చోల్‌బట్టర్, బర్గర్స్, శాండ్విచ్స్, సమోసాలు, కచోరీ, ఫ్రైడ్ వంటి తీసుకుంటే ఊబకాయం వస్తుంది. డాక్టర్ బర్బెరారోల్స్ 20 సంవత్సరాలు మాయోక్లినిక్ (అమెరికా)లో ఊబకాయం తగ్గడానికి తీసుకోవాల్సిన ఆహారపదార్థాల గురించి అధ్యయనం చేశారు. వారి ప్రయోగశాలలో ఆహారాన్ని తీసుకుంటూ అధ్యయనంలో పాల్గొన్నవారి వ్యక్తుల ఫొటోలు తీశారు. బర్బెరా ప్రకారం కూరగాయలు, పండ్లు తీనేవారి బరువు తగ్గుతుంది. కాబట్టి మీ బరువు తగ్గించడానికి పండ్లు, కూరగాయలను తిని, వేయించిన సమోసా, శాండ్విచ్ లాంటి వాటిని నియంత్రించండి.

చక్కని మోముకోసం..

ముఖానికి

అందం బుగ్గలు. అందం సున్నితత్వం మీద ఆధారపడి ఉంటుంది. మీరు నవ్వుతున్నప్పుడు చెంప మీద పింపిల్స్ ఉంటే అంత అందగా కన్పించవు. బుగ్గలు మృదువుగా, చక్కగా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. బీట్‌రూట్‌ను గ్రైండ్ చేసి బుగ్గలకు రాసి అరగంట తర్వాత ముఖం కడుక్కోవాలి. కొన్ని రోజుల పాటు ఇలా చేస్తే మీ బుగ్గలు మృదువుగా తయారవుతాయి. అలాగే పాలల్లో గులాబీ ఆకులను వేసి ఆ పాలతో ముఖానికి మర్దనా చేయాలి. అలా నాలుగు, ఐదు రోజులు చేస్తే మీ ముఖం రంగు మారుతుంది. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం బుగ్గలను ముడిపాలతో శుభ్రం చేయాలి. ఇలా చేస్తే బుగ్గలకు మంచి కాంతి వస్తుంది. గుడ్డలోని పచ్చని సోనను ముఖానికి పూయాలి. తర్వాత ఇరవై నిమిషాలు అరనిచ్చి ముఖం కడగాలి. బుగ్గలు పింక్ కలర్‌లో కనిపిస్తాయి. బుగ్గల మీద అరచేతితో రుద్దకూడదు. ఇది బుగ్గల మీద అదనపు ఒత్తిడికి కారణమవుతుంది. బుగ్గలు అందాన్ని కోల్పోతాయి. బుగ్గలను మెత్తని టవల్‌తో తుడవాలి. గట్టిగా, వేగంగా తుడవకూడదు. రకరకాల సౌందర్యసాధనాలు ఉపయో గించకండి. సౌందర్యసాధనాలు ఉపయో గించేటప్పుడు మీ శరీర సున్నితత్వాన్ని బట్టి ఉపయోగించండి. ఏది పడితే అవి ఉపయోగిస్తే బుగ్గలపై పింపుల్స్ వచ్చే అవకాశం ఉంటుంది. ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటే ముఖం అందగా కన్పిస్తుంది. ఎప్పుడూ సంతోషంగా ఉండి నవ్వ డానికి ప్రయత్నించండి. అప్పుడు అందంగా కన్పిస్తారు.



మర్దన శరీర సంజీవని

ఆరోగ్యం కలిగిన వ్యక్తికి మర్దన చేయడం వల్ల శరీరంలోని స్ఫృహను బదిలీ చేస్తుంది. అలాగే ఏదైనా వ్యాధి కలిగిన వ్యక్తికి మర్దన చేయడం ద్వారా వ్యక్తి ఆరోగ్యకరమైన ప్రయోజనాలు పొందుతాడు.

మర్దన ద్వారా శరీరానికి బలం శక్తి వస్తుంది. వ్యాధులతో పోరాడటానికి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మసాజ్ సాధారణంగా ఆవ నూనెతో చేస్తారు. కానీ మీకు అందు బాటులో ఉన్న దేశీయ నెయ్యి, ఆలివ్ ఆయిల్, బాదం ఆయిల్ ను ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల మరింత లాభం ఉంటుంది. శరీరాన్ని మసాజ్ చేయడం ద్వారా శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది. తద్వారా శరీరం అంతటా రక్తం ప్రవహిస్తుంది. శరీరంలో వేడి ఉన్నప్పుడు కార్బన్ డై ఆక్సైడ్ రూపంలో, చెమట రూపంలో చెత్త అంతా బయటపడుతుంది. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. అలాగే శరీరాన్ని మసాజ్ చేయడం ద్వారా ముఖం కాంతివంతంగా తయారవుతుంది. జుట్టు కూడా బాగా పెరుగుతుంది. రోజూ శరీరాన్ని మసాజ్ చేస్తే జీర్ణశక్తి పెరుగుతుంది. చేపనూనెతో మసాస్ చేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుంది. కడుపులో ఇబ్బంది ఉన్నప్పుడు, శ్వాస వ్యాధితో బాధపడేవారు మసాజ్ చేయవద్దు. శరీరాన్ని మర్దన చేసినప్పుడు వెంటనే కప్పి ఉంచండి. అదనపు గాలిని అనుమతించవద్దు. ఎప్పుడైనా సరే మర్దన తర్వాత ముప్పై నిమిషాల తర్వాత సాన్నం చేయాలి.

శరీరాన్ని మసాజ్ చేయడం ద్వారా శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది.
రోజూ శరీరాన్ని మసాజ్ చేస్తే జీర్ణశక్తి పెరుగుతుంది.
ఎప్పుడైనా సరే మర్దన తర్వాత ముప్పై నిమిషాల అనంతరం సాన్నం చేయాలి.



ఆర్టీసీ కార్మికులకేదీ ఉద్యోగ భద్రత

అద్దె బస్సులు, ఔట్‌సోర్సింగ్‌నుఎత్తివేయాలి, కార్మికులవల్లే తెలంగాణ వచ్చిందన్న కృష్ణయ్య



బహిరంగసభలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, చిత్రంలో ఎంఎన్, హనుమంతు

విద్యానగర్, ఫిబ్రవరి 22,ప్రభాతవార్తఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ జాతీయ మజ్దూరు యూనియన్ (టిజెఎంయు) డిమాండ్ చేసింది. సంస్థలో అద్దె బస్సులు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరింది. ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ఛలో బస్‌భవన్ పేరిట టిజెఎంయు గురువారం ఆందోళనకు దిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు టి.సుధాకర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు, ప్రజల మనోభావాలను పాలకులు గుర్తించడం లేదన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ తీవ్రతను సోనియాగాంధీ గుర్తించేలా చేసిన ఘనత ఆర్టీసీ కార్మికులకే దక్కుతుందన్నారు. సకల జనుల సమ్మె ఉద్యోగులు తెగించి పాల్గొన్నందునే కేంద్రం దిగివచ్చి తెలంగాణను ఇచ్చిందన్నారు. తెలంగాణ కోసం అలు పెరుగని పోరాటం చేసిన ఆర్టీసీ ఉద్యోగులను అధికారంలోకి వచ్చాక టిఆర్‌ఎస్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నాలుగేళ్ల గడిచినా సకల జనుల సమ్మె కాలాన్ని స్పెషల్ క్యాజువల్ లీవ్‌గా పరిగణించకుండా కార్మికులను వేధిస్తున్నారని మండిపడ్డారు. టిఆర్‌ఎస్ ఉద్యమ పార్టీ అయినప్పటికి హక్కుల సాధనకుఎవరూ ఉద్యమించినా పాలక పక్షం నుంచి స్పందన లేదని, పైఆ ఆందోళనలను అణచి వేస్తుందని విమర్శించారు. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి అన్ని కేటగిరిల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. టిడిపి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్టీసీలో కీలకమైన కండక్టర్లు, డ్రైవర్ల శ్రమకు తగిన ఫలితం లేదన్నారు. అరకొర వేతనాలు, పని ఒత్తిడితో సిబ్బంది అవస్థలుపడుతుంటే ఉన్నతాధికారులు మాత్రం కోట్లాది రూపాయలను వృధాగా ఆడంబరాల కోసం ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. దశాబ్దాల నాటి రన్నింగ్ టైమ్‌ను పెంచి ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని ఎంఎన్ శ్రీనివాస్ సూచించారు. టిజెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ 2017 ఏప్రిల్ నుంచి ఇవ్వాల్సిన వేతన సవరణను అమలు చేయాలన్నారు. కార్మికులపై పనిభారాన్ని తగ్గించడంతోపాటు మహిళ కండక్టర్ల విధులను రాత్రి ఎనిమిదిలోపు ముగిసేలా చూడాలని కోరారు .తార్నాక ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చి, విధి నిర్వహణలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు పదిహేను లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ యాజమాన్యం చేసే అక్రమాలకు మద్దతు ఇస్తున్న అధికార టిఎంయు పట్ల అప్రమత్తంగా ఉండాలని హనుమంతు హెచ్చరించారు. కార్మికుల సమస్యలు తీరే వరకు ఆందోళనలు చేపడుతామని స్పష్టంచేశారు. డివికె రావు, గోవర్ధన్, జివికెరెడ్డి, కృష్ణ, సతీష్, అమిన్ సహా వివిధ జిల్లాలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో హాజరైన ఈ సభకు ముందు శంకర్‌మఠ్ చౌరస్తానుంచి బస్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

టీచర్ల దగ్గర తుపాకులుంటే కిల్లర్లు పారిపోతారు : ట్రంప్

-స్కూళ్లలో గన్నులుండటంలో అర్థంలేదన్న టీచర్ల ఫెడరేషన్

-తాను టీచర్లకు శిక్షణ ఇవ్వాలని అన్నానని మాటమార్చిన ట్రంప్

-మీడియా తప్పుదోవ పట్టించిందని ట్రంప్ రుసరుసలు

ట్రంప్ వ్యాఖ్యలపై అమెరికాలో సర్వత్రా నిరసన



వాషింగ్టన్, ఫిబ్రవరి22,ప్రభాతవార్త ఇటీవల ఫ్లోరిడాలోని స్కూల్‌లో జరిగిన కాల్పుల ఘటనలో 17మంది పిల్లలు చనిపోయిన విషయం తెలిసిందే. దీనిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గురువారం ట్విట్టర్ సంచలన వ్యాఖ్యలు చేసారు. టీచర్ల దగ్గర తుపాకులుండాలని అప్పుడేవారుకూడా కిల్లర్లపై దాడిచేస్తే కిల్లర్లు తోకముడుస్తారని ట్రంప్ ట్వీట్ చేసారు. ఆయన ట్వీట్‌లపై అమెరికాలో సర్వత్రా నిరసన వ్యక్తం అయింది. అందరూ తుపాలు చేతబూని స్కూళ్లకు వెళ్లటంలో అసలు అర్థంలేదని స్కూల్‌లో ఏజరుగుతుందో అని అందరూ ఆందోళన చెందుతారని అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ సంస్థ వ్యాఖ్యలు పోస్టు చేసింది. నిరసలన మధ్య ట్రంప్ వెంటనే వివరణలు కూడా పోస్టు చేసారు. తాను టీచర్ల దగ్గర తుపాకులు ఉండాలని అనలేదని.. ఆపత్కాలంలో వారు కూడా దాడిచేసేలా వారికి తగిన శిక్షణ ఇస్తే కొంత ఫలితం ఉంటుందని అన్నా నని సమర్థించుకున్నారు. నేరగాళ్ల తపాకులతో దాడిచేస్తుంటే పోలీసులకు సమాచారం అంది అక్కడికి వెళ్లటానికి ఎంత లేదన్నా 5నుండి8 నిమిషాలు పడుతోందని.. టీచర్లు, వాలంటీర్ల దగ్గర తపాకులు ఉండి వారూ దాడి చేస్తే కొంత ప్రాణనష్టం తగ్గుతుందని ట్రంప్ ట్విట్టర్‌లో వివరణను పోస్టు చేసారు. తన వ్యాఖ్యలను కొన్ని ఛానల్‌ంస తప్పుదోవ పట్టించాయని అమెరికా మీడియాపై నిరసన వ్యక్తం చేసారు.

మయన్మార్‌లో రోహింగ్యాలను సమాజం బహిష్కరించటం దారుణం



బంగ్లాదేశ్‌లోని సైనిక గుడారాలలో దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్న మయన్మార్ నుండి వలస వెళ్లిన లక్షలాది రోహింగ్యాలు (ఫైల్‌ఫోటో)

-వార్షిక నివేదికలో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్

-మెజారిటీలు మైనారిటీలపై దాడులు చేయటం అనైతికం

-మయన్మార్‌లో సైన్యం మానవ హక్కులను హరించింది

-అమెరికా,రష్యాలు రోహింగ్యాల దుస్థితిపై స్పందించటంలేదు

లండన్,ఫబ్రవరి22,ప్రభాతవార్తమయన్మార్‌లో రోహింగ్యాలపై దాడులను అక్కడి సమాజం సమర్థించటం,సైన్యం నైతిక విలువలు కోల్పోయి నందువల్లే పెద్దపెట్టున రోహింగ్యాలు దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడినాయని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ గురువారం తన వార్షిక నివేదికలో పేర్కొంది. మైనారిటీలపై దాడులు చేయటం దారుణమని, సైన్యం మైనారిటీల పట్ల ప్రవర్తిస్తున్న తీరును అక్కడి మెజారిటీలు సమర్థించటం అమానవీయమని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ జనరల్ సెక్రెటరీ సలిల్ షెట్టీ వ్యాఖ్యానించారు. ఇటీవల అమెరికా కూడా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఈ అంశాన్ని లేవనెత్తింది. మైనారిటీలపై దాడులను మెజారిటీలు సమర్థించటం అరాచకం కన్నా దారుణమని, ఇది నైతికంగా దిగజారటమేనని మయన్మార్‌పై మండిపడింది. మయన్మార్‌లో సైన్యం దాడులు తట్టుకోలేక ఇప్పటివరకూ సమారు 6.9లక్షల రోహింగ్యాలు బంగ్లాదేశ్ చేరారు. తినటాని తిండి చాలక, మంచినీరు దొరకక,అంటువ్యాధులు సోకినా తగిన వైద్యం అందక అక్కడ సైనిక గుడారాలలో వారి పరిస్థితి దారుణంగా ఉంది. అమెరికా,రష్యా లాంటి ధనిక దేశాలు లక్షలాది రోహింగ్యాలు ప్రత్యక్షంగా నరకం అనుభవిస్తుంటే వారిపట్ల కనీస బాధ్యతను చూపించటంలేదని, మానవహక్కులను హరిస్తున్నా సరిగా స్పందిచటం లేదని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తప్పు పట్టింది. పైగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముస్లింలపై ద్వేషాన్ని వెళ్లగక్కుతూ రోహింగ్యాలలో మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆమ్నెస్టీ తన నివేదికలో పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు ఎక్కువ అవుతున్నాయని ఆమ్నెస్టీ ఆందోళనలు వెలుబుచ్చింది. ఈజిప్టు,టర్కీ,చైనా,మయన్మార్.. ఇలా చాలాదేశాలలో విలేకరులపై దాడులు చేసి జైళ్లలో పెడుతున్నారని పేర్కొంది. ఇది పత్రికా స్వేచ్ఛను, మానవ హక్కులను హరించటమే అని వ్యాఖ్యానించింది.

'ఈశాన్య'రాజకీయం లాభసాటి వ్యాపారం

కోట్లకు పడగలెత్తుతున్ననేతలు



నార్త్ ఈస్ట్

గౌహతి, ఫిబ్రవరి 22: ఈశాన్యరాష్ట్రాల్లో రాజకీయాలు పోటీచేసేఅభ్యర్థులకు లాభ దా యకంగా మారుతున్నట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. 2009లో అరుణాచల్‌ప్రదేశ్‌లో ఛాయాంగ్‌తజో స్థానంనుంచి రర్యా బాగాంగ్ టిఎంసి టికెట్‌పై పోటచేసారు. ఆఎన్నికల్లో ఆమె ఆస్తులు కేవలం రూ.4 లక్షలుగా ప్రకటించారు. అమె తిరిగి ఎన్నికలబరిలో 2014లో కాంగ్రెస్ టికెట్‌పై పోటీచేసారు. ఆసమయంలో ఆమె సంపద మొత్తం రూ.14.5 కోట్లుగా ఉన్నట్లు అఫిడవిట్‌దాఖలుచేసారు. బగాంగ్ ఈస్థానాన్ని పోటీలేకుండా ఎన్నికయ్యారు. ఆ తర్వాత బిజెపికి పార్టీ మారారు. కేవలం బగాంగ్ ఒక్కరే కాదు మరో ఎమ్మెల్యేగోజెన్ గాడి బసర్ స్థానంనుంచి పోటీచేసినపుడు 2009లో ఆయన ఆస్తులు 19 కోట్లుగా ఉన్నాయి. ఐదేళ్ల తర్వాత ఆ సంపద మొత్తం రూ.89 కోట్లకుపెరిగాయి. అంతకుముందు కాంగ్రెస్‌లో ఉన్న గాడి ఇపుడు బిజెపి ఎమ్మెల్యేగా కొనసాగారు. ప్రజాస్వామ్యసంస్కరణల సంఘం(ఎడిఆర్) తననివేదికలో కేవలం ఈశాన్యరాష్ట్రాలకే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా ఇదే ధోరణి ఎదురవుతున్నదని అన్నారు. ఎమ్మెల్యేల ఆస్తులు వివిద పార్టీలకు సంబంధించి ప్రతిపక్షంలో ఉన్నపుడు ఉన్న ఆస్తులకంటే అధికారపక్షంలో కొనసాగినపుడు రెట్టింపు అవుతున్నాయి. ఎడిఆర్ హెడ్ మేజర్ జనరల్ అనిల్ వర్మ మాట్లాడుతూ ఈథోరణి దేశవ్యాప్తంగా ఉన్నదని పేర్కొన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో 43 మంది ఎమ్మెల్యేల సగటు ఆస్తులు 2004లోను, తిరిగి 2009లోను చూస్తే 1.1 కోట్ల రూపాయలనుంచి రూ.2.4కోట్లకు పెరిగాయి. అంటే 240 శాతంపెరిగాయి. ఐదేళ్ల తర్వాత 2014లో వీరి సంపద 6.54కోట్లకు పెరిగాయి. అరుణాచల్‌ప్రదేశ్ వచ్చే ఏడాది ఎన్నికలకు వస్తోంది. 60 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. పొరుగుననే ఉన్న అస్సాంలో బిజెపి 2016లో అధికారంలోనికి వచ్చింది. అదే రకమైన ధోరణితో ఉంది. మొత్తం 99 మంది అభ్యర్థుల ఆస్తులు 2011లో ఎన్నికైనడపుడు, తిరిగిఐదేళ్ల తర్వాత మరోసారి ఎన్నికైనపుడు రూ. 1.33కోట్లనుంచి రూ.2.58 కోట్లకు సగటున పెరిగాయి.93శాతం వృద్ధి ఉంది. అలాగే మణిపూర్‌లో కూడా కాసాయం పార్టీ 2017లో అధికారంలోనికి వచ్చింది. 54 మంది ఎమ్మెల్యేల సగటు ఆస్తులు 2012లోను, తిరిగి 2017లో ఎన్నికైనపుడు రూ.95.95 లక్షలనుంచి రూ. 1.58కోట్లకు పెరిగాయి. మిజోంమ్‌లో కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు సగటు 36 మంది ఎమ్మెల్యేల ఆస్తులు 2008లో ఎన్నికైనపుడు తిరిగి 2013లో ఎన్నికైనసమయానికి 217 శాతంపెరిగాయి. రూ.82.81లక్షలనుంచి రూ. 2.62 కోట్లకు పడగలెత్తారు. ఈశాన్యరాష్ట్రాల్లో ఎమ్మెల్యేల ఆస్తులు భారీగాపెరుగుతున్నాయి. వనరులసంపద కూడా ఎక్కువగా లేదు. ఇవన్నీ అక్రమంగా సంపాదించిన ఆస్తులేనని ఇంఫాల్‌ఫ్రీప్రెస్ ఎడిటర్ ప్రదీప్ పాంజోబమ్ వెల్లడించారు. ఎస్‌టిలు ఈశాన్యరాష్ట్రాల్లోను, అస్సాంలోని కొండప్రాంతాలవారికి ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది. ఈప్రాంతంనుంచి వచ్చిన అభ్యర్థులు తమ ఆస్తులపై సరైన నివేదికలు సైతం ఇవ్వరు. అదే ఇతర ప్రాంతాల్లోని అభ్యర్థులకు ఈ నిబంధన వర్తించదు. ఈశాన్యరాష్ట్రాల్లోని మూడింటికి ఎన్నికలు జరుగుతున్నాయి. త్రిపురలో ఈనెల 17వ తేదీ పోలింగ్ జరిగింది. మేఘాలయ నాగాలాండ్‌లకు ఈనెల 27వ తేదీ ఎన్నికలు జరుగుతాయి. ఓట్ల లెక్కింపు మార్చి 3వ తేదీ జరుగుతుంది. 2008 నుంచి 2013లలో జరిగిన ఎన్నికలపరంగాచూస్తే 50 మంది ఎమ్మెల్యేల ఆస్తులు నాగాలాండ్‌లో సగటున ఒకకోటికి పెరిగాయి. నాగాలాండ్ అభ్యర్థుల ఎడిఆర్ నివేదికను చూస్తే 114 మంది కరోడ్‌పతి అభ్యర్థులు రంగంలో నిలిచారు. మొత్తం 196 మంది అభ్యర్థులున్నారు. వీరిలో 193 మంది అఫడవిట్‌లనుసంస్థపరిశీలనచేసింది.సగటు ఆస్తులు రూ.3.76 కోట్లుగా ఉన్నాయి. జెడియు అభ్యర్థి రమాంగో లోథా అస్తులే రూ.38.92 కోట్లుగా ఉన్నాయి. ఇక మేఘాలయలోని 47 మంది ఎమ్మెల్యేల ఆస్తులు 2008లోను, ఆపై 2013లోను చూస్తే సగటున 1.12కోట్లనుంచి రూ.3.93 కోట్లకు పెరిగాయి. ఐదేళ్లలోనే 250శాతంపెరిగాయి. ఈ నెలలో ఎన్నికలు జరుగుతున్న మేఘాలయలో మొత్తం 370 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో 152 మంది కరోడ్‌పతిలున్నారు. సగటు ఆస్తులు మేఘాలయలో చూస్తే 2018లో రూ. 3. 54కోట్లుగా ఉన్నాయి. ఎన్‌పిపి అభ్యర్థి ఉంగ్రామ్యనుంచి పోటీచేస్తున్న వారు ఎన్‌గైత్లాంగ్ ధర్ ఆస్తులు రూ.290 కోట్లుగా ఉన్నాయి. ఈ విధానాన్ని భిన్నంగా త్రిపురలోని సిపిఎం అధికారంలోని ప్రభుత్వంలో వేరుగా ఉన్నాయి. 54మంది సగటు ఎమెమ్మెల్యేల సగటు సంపద 2013లోను, తిరిగి ఇపుడు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా 47శాతం పెరిగాయి. అంటే రూ. 5 4. 80 లక్షలనుంచి రూ.80.42 లక్షలకు పెరిగాయి.

ప్రజాస్వామ్య దేశంలో సభలు, సమావేశాలకు, చర్చలకు, ఊరేగింపులకు పోలీసుల అనుమతి అవసరం లేదు

స్పష్టం చేసిన పౌరహక్కుల నేత హరగోపాల్

సైఫాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య దేశంలో సభలు, సమావేశాలు, చర్చలు, ఊరేగింపులకు పోలీసుల, ప్రభుత్వ అనుమతి అవసరం లేదని పౌర హక్కుల సీనియర్ నేత ప్రొఫెసర్ జి.హరగోపాల్ స్పష్టం చేశారు. వీటికి పోలీసులు రక్షణ కల్పించవలసింది పోయి నిర్బంధాన్ని విధించి వాటిని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రజాస్వామ్య ఫోరం ఆధ్వర్యంలో గురువారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు ప్రజా సంఘా ల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాల కంటే ప్రసుత టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎ క్కువగా నిర్బాంధాన్ని కొనసాగిస్తున్నదని, రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన పాలకులు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి పాలన కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. మావోయిస్టులపై నిషేదం ఉంది కాని మావోయిస్టు రాజకీయాలపై నిషేదం లే దని నాడు ముఖ్యమంత్రి కెసిఆర్ మావోయిస్టుల ఏజెండాయే తమ ఏజెండా అని ప్రకటించారని, తెలంగాణ వచ్చిన తరువాత పౌర హక్కుల సంఘంలో ఒకరిగా పనిచేస్తానని ప్రగాల్భాలు పలికారని, కాని నేడు ఎక్కడ చూసినా నిర్బాంధాన్ని కొనసాగిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. పోలీసులు సైతం తమ పరిధిలోనే ఉండాలని హరగోపాల్ హెచ్చరించారు. ప్రజలను చైతన్యవంతం చేసేందుకే సభలు, సమావేశాలు, చర్చలు, ఊరేగింపులు కొనసాగుతున్నాయని, మావోయిస్టులపైన ప్రారంభమైన నిర్బంధం ప్రజా సంఘాలపైన కొనసాగి ఆది టి-జెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ వరకు వచ్చిందని, నిషేదం, నిర్బంధం ప్రజాస్వామ్యానికి చేటని, పదవులు ఎవరికి శాశ్వతం కాదని ఆయన స్పష్టం చేశారు. 20న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యార్థి సంఘం జరపవలసిన 3వ రాష్ట్ర మహాసభలకు ప్రభుత్వం, పోలీసులు అనుమతి ఇవ్వకుండా 144వ సెక్షన్ విధించి సభలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యం కాదన్నారు. తిరిగి ఈ సభలు సజా వుగా జరిగేలా ప్రభుత్వం బాధ్యత వహించాలని, విద్యార్థి ఉద్యమాలపై ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్బంధకాండను ఎత్తివేయాలని హరగోపాల్ డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల నేతలు ర వీందర్, దుర్గా ప్రసాద్, ప్రసన్న,రాజు కోట శ్రీని వాస్, అరుణాంక్, మద్దిలేటి,రమేష్,సన్‌దీప్‌లు పాల్గొన్నారు.

హవాలా రాకెట్ ఛేదింపు-ముగ్గురు అరెస్ట్

సుమారు 28లక్షల రూపాయల స్వాధీనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపి శ్రీనివాసరావు, తదితరులు

నాంపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : నగరంలో ఒక పెద్ద హవాలా రాకెట్‌ను నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేదించి, ఆరుగురిని అరెస్టుచేసి, కోటి నలభైలక్షల ఎనభై వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకుని, ఆదాయపు పన్నుశాఖకు అప్పజెప్పి 10 రోజులు గడవకముందే అదే పంథాలో ఈరోజు గురువారం గుజరాత్ గల్లీ, కోఠి నుండి హవాలా మనీట్రాన్స్ ఫర్ చేస్తున్న రాకెట్‌ను సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరో హవాలా రాకెట్‌ను ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్టుచేసి వారినుండి 27,90,000 రూపాయల నగదును, హవాలా వ్యాపారానికి ఉపయోగిస్తున్న 7 మొబైల్ ఫోన్లు, 4 హవాలా చిట్స్‌ను, ఒక నగదు లెక్కించే యంత్రాన్ని, ఒక నకిలీ ప్రెస్ ఐడి కార్డును స్వాధీనం చేసుకున్నట్లు బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ హవాలా వ్యాపారంలో ఇక్కడ అందజేసిన సొమ్మును ఢిల్లీలో అందజేయడం జరుగుతుందన్నారు. రాజీవ్‌గాంధీనగర్, నిజాంపేట నివాసి, 65 ఏళ్ల వయస్సున్న మాదాపూర్‌లోని కెఎన్‌ఆర్ కన్స్‌ట్రక్షన్స్ లిమిటెడ్‌లో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్న దీవి మధుసూదనప్రసాద్ ఇక్కడి హవాలా ముఠాకు డబ్బులు అందజేస్తాడని, వీరు ఈ కన్స్‌ట్రక్షన్స్‌కి చెందిన ఢిల్లీలో ఉన్న తమ నెట్‌వర్క్ ద్వారా అక్కడి ప్రతినిధులకు కమిషన్ 0.6 నుండి 0.8శాతం మినహాయించుకొని ఆ డబ్బులు అందజేస్తుంటారన్నారు. మధుసూదన్ ప్రసాద్‌కు ఇద్దరు హవాలా ఏజెంట్లుగా గౌలిగూడ చమన్ నివాసి, 22ఏళ్ల హవాలా వ్యాపారి సోహన్‌లాల్ అలియాస్ సోను, సుల్తాన్‌బజార్ నివాసి 27ఏళ్ల మొబైల్స్ షాపున్న కిషోర్‌కుమార్ పనిచేస్తున్నారని, వీరు ముగ్గురిని అరెస్టు చేయడం జరిగిందని చెప్పారు. రాజస్థాన్‌కు చెందిన బల్వంత్‌సింగ్ అనే వ్యక్తి హైదరాబాద్‌లోని అశోక్‌బజార్‌కు మకాంమార్చి గౌలిగూడ చమన్ వద్ద గాజుల వ్యాపారం చేసేవాడని, ఈ వ్యాపారంలో నష్టమొచ్చేసరికి దేశంలో కొందరు హవాలా వ్యాపారం చేసే ఏజెంట్లు ఢిల్లీకి చెందిన కమల్, విక్రమ్‌లు, ముంబయ్‌కి చెందిన శంకర్‌లతో పరిచయం ఏర్పడి హవాలా వ్యాపారం ద్వారా ఎక్కువలాభాలు సాధించవచ్చునని తెలుసుకొని అశోక్‌బజార్-గౌలిగూడ, గుజరాత్‌గల్లీ-కోఠిలో ఉద్యోగులను ఏర్పాటు చేసుకుని కమీషన్ మీద హవాలా వ్యాపారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇతను వాట్సాప్ ద్వారా అందించే కరెన్సీ నోటు క్రమసంఖ్యను పంపి, అక్కడ అదేనోటును చూపించినట్లు డబ్బును అందజేస్తారని చెప్పారు. అయితే హవాలా వ్యాపారాన్ని చేస్తున్న బల్వంత్‌సింగ్ పరారీలో ఉన్నాడని, త్వరలో అతడ్ని పట్టుకొనేందుకు కృషిచేస్తున్న సీపి తెలిపారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి పి.రాధాకిషన్‌రావు నేతృత్వంలో సెంట్రల్‌జోన్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఎస్‌ఐలు జి.తిమ్మప్పలు సమయస్ఫూర్తితో అత్యంత చాకచక్యంగా వ్యవహరించి ఈ హవాలా రాకెట్‌ను ఛేదించినందుకు అభినందిస్తూ, వీరికి రివార్డులకు ప్రతిపాదిస్తున్నట్లు సీపి శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు.

మహిళా రేషన్‌షాప్ డీలర్లతో సిఎం ప్రగతి భవన్‌లో సమావేశం నిర్వహించాలని ధర్నా



అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న రేషన్ షాప్‌ల మహిళా డీలర్లు

సైఫాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: రాష్ట్రంలోని వేలాది మంది మహిళా రేషన్ షాప్‌ల సమస్యలను పరిష్కరించాలని ఇందుకోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రగతి భవన్‌లో సమావేశాన్ని నిర్వహించాలని కోరుతూ ఆనేక మంది గురువారం ట్యాంక్‌బండ్ వద్ద గల డా.బి.ఆర్.అంబేద్కర విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ రేషన్ షాప్ డిలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆనేక మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కన్వీనర్ వసంతమోహన్ మాట్లాడుతూ కెసిఆర్ ఆశా వర్కర్, అంగన్ వాడి వర్కర్స్, హోంగార్డులతో ప్రగతి భవన్‌లో సమావేశమై సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఆదే విధంగా మహిళా రేషన్ షాప్ డిలర్స్‌తో ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో సమావేశం నిర్వహించి తమ డిమాండ్లను అమలు చేయాలని కోరారు. 2015 నుంచి తమకు రావలసిన కమిషన్ బకాయిలను తక్షణమే చెల్లించాలని, హైదరాబాద్ నగరంలోని రేషన్ షాప్‌ల్లో ఈ పాస్ కమిషన్‌ను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. 6,200 ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి, వికలాంగ మహిళలు ఈ రేషన్ షాప్‌లు కొనసాగిస్తూ ప్రభుత్వాల తరపున ప్రజలకు సేవలు అందిస్తున్నారని, ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై ముఖ్యమంత్రి స్పందనను బట్టి భవిష్యత్తు కార్యక్రమాన్ని చేప డత మన్నారు. ఈ ధర్నాలో అసోసియేషన్ ప్రతినిధులు పద్మకుమారి, అనసూయ, రమాదేశి పాల్గొన్నారు

మోతె శోభన్‌రెడ్డికి రాజ్యసభలో అవకాశం కల్పించాలి: యూనియన్ నాయకులు



కార్మిక నేత మోతె శోభన్‌రెడ్డికి రాజ్యసభలో అవకాశం కల్పించాలని ప్లే కార్డులతో ప్రదర్శన నిర్వహిస్తున్న యూనియన్ నాయకులు

సైఫాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ (టిటియుసి) వ్యవస్థాపక అధ్యక్షుడు, టిఆర్‌ఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మోతె శోభన్‌రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విజ్ఞప్తి చేస్తూ ఆనేక మంది కార్మిక నేతలు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్లే కార్డుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు చంటికుమార్, నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎం.జయరాజ్, ఎడ్ల భాస్కర్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అనితానాయక్, సూర్యక్క తదితరులు మాట్లాడుతూ టిఆర్‌ఎస్ పార్టీ ఏర్పాటైనప్పటి నుంచి తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ వెంట ఉండి క్రీయా శీలక పాత్రను పోషించి, యూనియన్‌ను ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్న మోతె శోభన్‌రెడ్డి సేవలను గుర్తించి, తగిన గుర్తింపుగా రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలో ఆనేక సార్లు మోతె శోభన్‌రెడ్డి జైలుకు వెళ్ళడం కూడా జరిగిందని, ఇప్పటి వరకు ఆయన ఏలాంటి పదవులు అశించకుండా నిస్వార్థంతో టిఆర్‌ఎస్‌కు, యూనియన్‌కు సేవలు అందిస్తున్నారని వారు వివరించారు.

శోభన్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించేంత వరకు ఐక్యంగా కార్మికులు పోరాటాలు కొనసాగిస్తారని, అవసరమైతే ఉద్యమాన్ని నిర్వహిస్తారన్నారు.

ఎపికి హోదా ఇచ్చేది తెచ్చేది కాంగ్రెస్సే

రూ.5లక్షల కోట్లకు రెండు శాతం నిధులిచ్చారు

అసత్య ప్రచారంతో బిజెపి గొప్పలు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త: విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం రూ.5లక్షల కోట్ల మేర వివిధ ప్రయోజనాలు అందించాల్సి ఉండగా ఎంగిలి మెతుకులు మాదిరిగా రెండు శాతం రూ.11,667 కోట్లే విధిలించిందని పిసిసి ఉపాధ్యాక్షుడు డా. ఎన్.తులసీరెడ్డి విమర్శించారు. కాని ఇచ్చినవి ఇవ్వబోయేవి కలిపి రూ.3 లక్షల 75 వేల కోట్లు ఇచ్చినట్లు బిజెపి నాయకులు పచ్చి అబాద్ధాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాల్సింది కేంద్ర ప్రభుత్వమే కాబట్టి ఇప్పుడు అధికారంలో ఉన్నా ఎన్‌డిఏ ప్రభుత్వం ఆ హోదా ఇవ్వలేదు కనుక హోదాతో పాటు చట్టంలో పొందుపరిచిన హామీలన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాడబోయే యుపిఏ ప్రభుత్వం నెరవేర్చుతుందని జోస్యం చెప్పారు. ప్రత్యేక హోదా ఇచ్చేది తెచ్చేది రాబోయే ఎన్నికల్లో రాహూల్‌గాంధీ నేతృత్వంలోని తమ ప్రభుత్వమేనని తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేసారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌డిఓ కార్యాలయాలు వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యాక్రమాల్లో భాగంగా గురువారం పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున నిరసన దీక్ష నిర్వహించారు. పిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ ఛైర్మన్ జెట్టి గురునాథరావు అధ్యక్షతన జరిగిన కార్యాక్రమంలో తులసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. చట్టంలో పేర్కొన్న వాటిని ఇవ్వాడానికి కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు కావస్తున్న బిజెపి-టిడిపి చింతామణి నాటకాలు ఆడుతున్నాయని హేళన చేసారు. రాష్ట్రానికి కేటాయించిన వాటిలో మూడు ప్రదానమైన అంశాలు ఉన్నాయన్నారు. ప్రత్యేకహోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రాలకు ప్రత్యేక ప్యాకేజీ, విభజన చట్టంలోని 108 సెక్షన్ క్రింద 13వ షెడ్యూల్ ప్రకారం రూ. 5లక్షల కోట్ల విలువైన ప్రయోజనాలు ఇందులో ఉన్నాయన్నారు. 1) రెవెన్యూ లోటు, 2) కడపలో స్టీల్ ప్యాక్టరీ, 3) రాజధాని నిర్మాణానికి నిధులు, 4) రైల్వే జోన్, 5) విశాఖ-విజయవాడ మెట్రోరైల్, 6) విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడర్, 7) పెట్రో-కెమికల్ కాంప్లెక్స్, 8) దుగ్గరాజపట్నం పోర్టు, 9) ఐఐటి, ఐఐఎం వంటి కేంద్ర విద్యా సంస్థలు ప్రదానమైనవి అన్నారు. తొమ్మిదవ షెడ్యూల్ క్రింద 97 కార్పోరేషన్లు ఏర్పాటు, 10వ షెడ్యూల్ ద్వార 142 సాంకేతిక శిక్షణా సంస్థల ఏర్పాటు, కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ల పరిధి ఏర్పాటు నోటిఫికేషన్ ఉన్నాయన్నారు. ఇవి అమలు చేస్తే నవ్యాంధ్రా స్వర్ణాంధ్రా అవుతుందని తులసిరెడ్డి చెప్పారు. 2014లో కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వచ్చివుంటే ఇవి ఆచరణలోకి వచ్చేవి, కాని బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఏ అధికారం చేపట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను నిర్లక్ష్యం చేసిందని, చివరి బడ్జెట్‌లో కూడ నిధులు కేటాయింపు జరగలేదని విమర్శించారు. పైగ హోద ముగిసిన అధ్యాయం అని అంటున్నారని తులసిరెడ్డి ధ్వజమెత్తారు.

బోనకల్‌లో ప్రేమోన్మాది ఘాతుకం

ప్రేమించటంలేదని బాలికపై కత్తితో దాడి

బోనకల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త బరితెగించిన ప్రేమోన్మాదానికి బాలిక కత్తిపోట్లకు గురైన సంఘటన మండల కేంద్రం బోనకల్‌లో గురువారం చోటుచేసుకొంది. తనను ప్రేమించాలని వేదిస్తూ, బాలిక చదువు మానేసి ఇంటి వద్ద ఉంటున్నా వదిలిపెట్టని కామాంధుడు ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న సమయంలో దాడి చేసి చంపాలని చూశాడు. స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం మన్నెం అంజయ్య, లక్ష్మీల కుమార్తె యమున (17) బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. ఆమెకు బంధువు అయిన కోలా రామలింగయ్య కొంతకాలం డ్రైవర్‌గా పనిచేసి ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. యమునపై కన్నేసిన రామలింగయ్య ప్రేమ పేరుతో యమునను గత కొంతకాలంగా వేదిస్తున్నాడు. దీంతో యమున తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమేదు చేసిన పోలీసులు లైంగిక వేదింపుల చట్టంపై అరెస్టు చేసి జైలుకు పంపారు. కాగా గత వారం రోజుల క్రితం బెయిల్‌పై ఇంటికి వచ్చిన రామలింగయ్య యమునపై కక్షపెంచుకొని యమున ఒంటరిగా ఉన్న సమయంకోసం వేచి చూస్తున్నాడు. రామలింగయ్య ఆగడాలకు భయపడిన బాలిక చదువు మానేసి కొంతకాలంగా అమ్మమ్మ గారి ఇంటివద్ద ఉంటోంది. ఇంటర్ పరీక్షలు దగ్గిర పడుతున్న కారణంగా పరీక్షలకు తయారైయ్యేందుకు బోనకల్ వచ్చి చదువుకొంటోంది. కాగా కూలి పనులు చేసుకొని జీవించే అంజయ్య కుటుంబం గురువారం బయటకు వెళ్ళిన సమయంలో ఇంటిలో ఒంటరిగా ఉన్న యమున కోసం రామలింగయ్య ఆమె ఇంటికి వెళ్ళి బాలికను గదిలోకి తీసుకెళ్ళి గొంతు నులిమి, కత్తితో ఛాతిపై, ఉదరంపై పొడిచాడు. దీంతో బాలిక కేకలు వేయటంతో చుట్టుపక్కల వారు విని అక్కడకు రావటంతో రామలింగయ్య పరారయ్యాడు. వెంటనే బాలికను స్దానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎస్సై ఆలేటి ఇంద్రసేనారెడ్డి రామలింగయ్యను పట్టుకొనేందుకు మూడు టీములను ఏర్పాటు గాలిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్సీకార్పొరేషన్ ద్వారానే దళితుల అభివృద్ధి

పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి, దళితులకు సమన్యాయం

రూ150 కోట్ల బడ్జెట్-వి.సి, ఎం.డి విజయకుమార్

నెల్లూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త - సంక్షేమం రాష్ట్రంలో దళితులంతా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అందుకు గతంలో కంటే పదిరెట్లు నిధులు ఎస్సీ కార్పొరేషన్‌కు తీసుకు రావడం జరిగిందని ఎస్సీ కార్పొరేషన్ వి.సి.అండ్ మేనేజింగ్ డైరక్టర్ విజయకుమార్ పేర్కొన్నారు. నగరంలోని విపిఆర్ కళ్యాణ మండపం నందు గురువారం ఫెసిలిటేటర్లుతో సమీక్ష, దళిత ఉద్యోగులు ,నాయకులతో ఆత్మీయ సమావేశం ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి రోజ్‌మండ్ అధ్యక్షతన నిర్వహించగా ఎం.డి విజయకుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దళిత నాయకుల ఆత్మీయ సమ్మేళనం లో దళిత నాయకుల ,ఉద్యోగులనుండి ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరు వాటి అమలులో జరుగుతున్న అవకతవకలు, జాప్యం పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. వారి నుండి వచ్చిన అభిప్రాయాలను కూలంకషంగా పరిశీలించిన యం.డి అనంతరం మాట్లాడుతూ గతంలో ఎస్సీల అభివృద్ధి కోసం ఎస్సీ కార్పొరేషన్‌లకు రాష్ట్రానికి కేవలం 12నుండి 15కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించే వారని తెలిపిన ఆయన తాను ఎం,డిగా బాధ్యతలు చేపట్టిన మొదటి యేడాది రూ.65కోట్ల బడ్జెట్‌ను కేంద్రప్రభుత్వం నుండి తీసుకురావడం జరిగిందని తెలిపిన ఆయన రెండవ యేడాది గతంలో ఉన్న బడ్జెట్ కంటె పదిరెట్లు నిధులు రూ 150కోట్లను రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందన్నారు. బ్యాంకులతో నిమిత్తం లేకుండా నేరుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు నేడు ఇన్నోవా కార్లు వంటివి రూ 20లక్షలతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. భూమి అభివృద్ధికి ఒక హెక్టారుకు రూ 25వేలు చొప్పున అందిస్తున్నామని అలాగే మైనర్ ఇరిగేషన్ పథకం ద్వారా విద్యుత్ మోటారు ,బోరుబావి, వంటివి కూడా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్నామని పేర్కొన్నారు. నిరుపేదలైన వ్యవసాయ కూలీ మహిళలకు భూమి కొనుగోలు పథకం ద్వారా మెట్ట భూమి ఒక కుటుంబానికి 3ఎకరాలు చొప్పున రూ 9లక్షలు, నీటి వసతి కలిగిన భూములకు 12లక్షలు, మూడు పంటలు పండే భూమికి 15లక్షలు వెచ్చించి భూమిని ప్రభుత్వము కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించడం జరుగుతందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దళితులకు సమన్యాయం గా పంచాలని ప్రతి సమావేశంలో ఇ.డి లకు సూచిస్తున్నామని అలా జరగని పక్షంలో అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు ప్రతి గ్రామంలో అర్హులైన దళితులను గుర్తించి వారికి కార్పొరేషన్ ద్వారా అందే పథకాలను వివరించి పథకాలు వారికి చేరేలా కృషి చేయాలన్నారు. పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎస్సీల పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తూ న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌కు రెగ్యులర్ ఇడిని నియమించి పథకాలు త్వరిత గతిన లబ్దిదారులకు చేరేవిధంగా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొలుత అంబేద్కర్ ,జగ్జీవన్‌రాం చిత్ర పటాలకు నివాళులు అర్పించిన ఎం.డి అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇ.డి రోజమండ్, ఇ.ఓ. సుబ్రహ్మణ్యం, నూతన ఇ.డి శ్రీను కుమార్, శంకరయ్య సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న విజయకుమార్

రైలుకిందపడి ఇద్దరు ఆత్మహత్య

తూప్రాన్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త: రైలు కిందపడి ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం వెలుగుచూసింది. సంఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి... కామారెడ్డి జిల్లా కేంద్రం పద్మాజిగూడకు చెందిన ఒంటేద్దు కాశీరాం వరుసకు తమ్ముడి భార్య అయిన దేవేంద్రతో గత కొద్దిరోజుల నుంచి అక్రమ సంబంధం పెట్టుకొని సహజీవనం చేస్తున్నాడు. తమ్ముడు దుబాయ్‌లో ఉండగా అతని భార్య దేవేంద్ర గ్రామంలో ఉంటుంది. బుదవారం రాత్రి తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్‌కు రాత్రి సమయంలో యేడాది సంవత్సరం పాపతో అక్కడకు చేరుకున్నారు. రైల్వే స్టేషన్‌లో కొంత మంది ప్రయాణీకులు రాత్రి అయిందని ఇక్కడేం చేస్తున్నారని అడగ్గా మేడ్చల్‌లో శుభకార్యం ఉందని అక్కడకు బయలుదేరామని దారితప్పి ఇక్కడ దిగమన్నారు. అనంతరం పసిపాపను రైల్వే ప్లాట్ పాంవద్ద వదిలి రైల్వే పట్టాలపై పడుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గురువారం ఉదయం బ్రాహ్మణపల్లి గ్రామస్థులుగమనించి విగత జీవులుగా మారిన రెండు మృతదేహాలను చూసి భయందోళనకు గురయ్యారు. సమాచారాన్ని స్దానిక పోలీసులకు అందించడంతో అక్కడకు చేరుకున్నారు. రైల్వే పోలీసులు మృతదేహాలను పరిశీలించిశవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకు కామారెడ్డి రైల్వే ఆస్పత్రికి తరలించారు. అక్కడ లభ్యమైన ఆదార్‌కార్డుతో మృతులు కామారెడ్డి వాసులని కాశీరాం, దేవేంద్రగా పోలీసులు గుర్తించి కామారెడ్డిలోని పద్మాజివాడకు సమాచారం ఇచ్చారు. ఆత్మహత్యకు గల కారణాలు ఏమి తెలియకపోవడంతో రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



కాశీరాం, దేవేంద్ర ఫైల్‌పోటోలు.

తిరుమలలో పెరిగిన భక్తులు



నిండిన 26 కంపార్టుమెంట్లు

తిరుమల,ఫిబ్రవరి 22 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. గురువారం ఉదయంనుంచి రద్దీ మోస్తరుగా వుండటంతో సాయంత్రానికి తిరుమలకు చేరుకునే భక్తుల సంఖ్య విపరీతంగా వుంది. గురువారం సాయంత్రానికి స్వామివారి సర్వదర్శనానికి వైకుంఠం-2లో 27కంపార్టు మెంట్లునిండి భక్తులు సర్వదర్శనానికి 8 గంటలు పడుతోంది. సాయంత్రం 6గంటలవరకుసుమారు38వేల మందికి పైగా భక్తులు స్వామివారిని మహా లఘుదర్శనంలో దర్శించుకున్నారు. అర్ధరాత్రికి 62వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.

కార్పొరేట్లను తలదన్నేలా విఎంసి పాఠశాలలు



గురువారం విజయవాడ ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

మంత్రి నారాయణ

విజయవాడ (విఎంసి కార్పొరేషన్) ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: కార్పొరేట్ స్కూళ్ళను తలదన్నేలా మున్సిపల్ స్కూల్స్‌లో అన్ని మౌలిక వసతులు అధునాతన స్థాయిలో కల్పించి పిల్లలు చదువుకోటానికి వీలైన వాతావరణం కల్పించాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ తెలిపారు. గురువారం విజయవాడ ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో మంత్రి రాష్ట్రంలోని మున్సిపల్ కమీషనర్లతో, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 110 మున్సిపలిటీల్లో కోటి 43 లక్షల మంది జనాభా నివశిస్తున్నారని, వారికి మంచి శానిటేషన్, మంచి నీరు, తదితర వసతులు కల్పించాలని ఆదేశించామన్నారు. వసతుల కల్పనకు అందరు మున్సిపల్ కమీషనర్లు కృషిచేస్తున్నారని అభినందించారు. రాష్ట్రంలో అధికారులు 2016 అక్టోబర్ రెండుకే అన్ని మున్సిపాలిటీల్లో ఓడిఎఫ్‌ను డిక్లేర్ చేసి ప్రధానమంత్రి ప్రశంసలు అందుకున్నారన్నారు. సంవత్సరంలోపే ఎల్‌ఇడి బల్బులు ఏర్పాటు ప్రారంభించినందుకు ప్రధాని అభినందించారన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో గ్రీనరీ, ఫ్లవరింగ్ పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. అమరావతి రాజధానిలో గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి ఇబ్రహీంపట్నం వరకు 35 కిలోమీటర్ల గ్రీనరీ, ఫ్లవరింగ్ చాలా బాగా జరిగిందన్నారు. మున్సిపాలిటీల్లో ఎక్కువగా వున్న కుక్కలు, పందులను నిరోధించాలన్నారు.

ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.కోటి విరాళం


తిరుమల,ఫిబ్రవరి 22 ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ట్రస్టులలో ఎస్వీప్రాణదానట్రస్టు ఒకటి. ఈ ట్రస్టుకు అవసరమైన నిధుల సేకరణలో భాగంగా టిటిడి ఇచ్చిన పిలుపుతో మలేషియాకుచెందిన ప్రవాసభారతీయుడు సుగుమారన్ ఎస్వీ ప్రాణదానట్రస్టుకు కోటిరూపాయలు విరాళం అందజేశారు. చెక్కును జెఇవో శ్రీనివాసరాజుకు అందించారు. గురువారం ఉదయం తిరుపతిలోని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజును ఆయన నివాసగృహంలో కలిసిన ఈ సందర్భంగా ప్రవాసభారతీయుడి ఉదారతను జెఇవో కొనియాడారు. అనంతరం ఆయనకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించారు.



గురువారం తిరుమలలో ఎస్వీ ప్రాణదానట్రస్టుకు చెక్కు అందజేస్తున్న ప్రవాసభారతీయుడు సుగుమారన్

మెట్రో నగరాల్లో పేట్రేగిపోతున్న మృగాళ్లు

మహిళలపై జరిగిన ఆగడాలకు సంబంధించిన గణాంకాలలిలా ఉన్నాయి.2009వ సంవత్సరంలో మహిళలపై జరిగిన వేధింపుల మొదలు ఇతర అఘాయిత్యాలకు సంబంధించి 31 27 కేసులలో డెబ్బైకు పైగా అత్యాచార సంఘటనలు ఉన్నట్లు అంచనా,2010వ సంవత్సరంలో 3349 కేసులలో అత్యాచార సంఘటనలు 80 ఉన్నట్లు తెలుస్తోంది.2011 లో నమోదైన 3,5 66 కేసులలో 135 అత్యాచార కేసులున్నట్లు సమాచారం.



ఇల్లు దాటి చదువు. ఉపాధి చూసుకోకపోతే గడవని రోజులొచ్చాయి. ఎప్పుడూ అయినవాళ్ల అండ ఉండాలంటే కుదరడం లేదు. భయం అంటూ కూర్చుంటే జీవితంలో ఎంతో వెనుకబడి పోవాల్సిందే. అందుకే లేని ధైర్యం తెచ్చుకుని. తప్పని స్థితిలో బయటకు వస్తున్నారు మన మహిళలు. అలాంటివారినే కొందరు మృగమగాళ్లు టార్గెట్ చేసి వారి జీవితాలను చిదిమేస్తున్నారు. కామాంధుల చేతికి చిక్కిన యువతులలో అతికొద్దిమంది మాత్రమే న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తున్నారు. చాలా మంది తమలో తామే కుమిలి పోతున్నారు. ఈపరిస్థితి మెట్రో నగరాలలో ఎక్కువగా ఉంది. ఎక్కడెక్కడి నుంచో ఇక్కడకు చేరుకునే మహిళలు కామాంధుల చేతికి చిక్కుతున్నారు. అభాగ్యులను కాపాడేందుకు పోలీసు వ్యవస్థఉంది. కాని మన దేశంలో సరాసరి వెయ్యి మంది సామాన్యులకు ఒక్క పోలీసు ఉండగా ఒక్క విఐపి కాపలాకు ముగ్గురు పోలీసులు ఉన్నారు, ఇది మన వ్యవస్థ లోపమా లేక సామాన్యునికి శాపమా అన్నది బేతాళ ప్రశ్నగా మిగిలిపోయింది. ఢిల్లీ మహానగరంలో జరిగిన అత్యాచారంపై నిరసనజ్వాలలు పెరగడం, ఆజ్వాలల ధాటికి ఢిల్లీ ప్రభుత్వమే కాక కేంద్ర ప్రభుత్వం దిగి రావడం తెలిసిందే. అంతట నిరసనలకు కారణం ఒక్క రేప్ కాదు... ఎన్నో ఏళుగా జరుగుతున్న అత్యా చారాలు ఎప్పటి నుంచో లోలోపల మధన పడుతున్న యువత, ఢిల్లీ రేప్ సంఘటనతో రోడ్డెక్కింది. ఇంతఘోరం జరిగిన తరువాత కూ డా దేశంలో అత్యాచారాలు ఆగడం లేదు.

ఇది కామాంధుల పైశాచిక క్రీడ. ఇటువంటి రాక్షసత్వ కామాంధులు ఒక్క ఢిల్లీలోనే కాదు ప్రపంచ మంతా ఉన్నారు. అందుకే ప్రతిచోటా మహిళకు లైంగిక వేధింపులు, అత్యాచారాలు తప్పడం లేదు. మన దేశంలోని మెట్రో నగరాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. దేశ రాజధాని ఢిల్లీ నగరం అత్యాచార వికృత క్రీడలకు రాజధానిగా మారింది. ఢీల్లీలో సగటున ప్రతి 16 గంటలకు ఒక అత్యాచారం జరుగుతున్నట్లు ఆధికారిక లెక్కలు చెపుతున్నాయి. ఢిల్లీ నగరంలో దేశంలోని అన్ని ప్రాంతాల వారే కాక వివిధ ధేశాల వారు కూడా ఉంటున్నారు. అనేక భిన్న సంస్కృతులు అక్కడ ఉనాయి. నేర ప్రవృ త్తి కూడా ఎక్కువే. దీంతో అక్కడి మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఢీల్లీలో జరిగిన అత్యాచార సంఘటనల వివారాలను పరిశీలిస్తే అక్కడి దారుణ పరిస్థితి అర్థమవుతుంది. 2010 వ సంవత్సరంలో 414అత్యాచార కేసులు నమోదయ్యాయి. 2011 లో 568 కేసులు నమోదయ్యాయి. 2012 సంవత్సరంలో ఇంకా ఎక్కువే జరిగాయి. అయితే అధికారిక గణాంకాలు స్పష్టంగా లేవు. ఇవన్నీ కేవలం పోలీ సులను ఆశ్రయించిన బాధితులు ఇచ్చినఫిర్యాదుల మేరకు నమోదైన కేసులు. జరిగిందేదో జరిగింది. అందరికీ చెప్పుకుని అబాసు పాలవడమే కదా అని భావించిన వారు ధీర్ఘ కాలంగా ఇలాంటి అత్యాచారాలు జరుగుతున్నా తమబతుకింతేనని తమలో తాము కుంగిపోతూ సరిపెట్టుకుంటున్నారు.

ఇక హైదరాబాదు పరిస్థితి మిగిలిన అన్ని మెట్రో నగరాలకు చేరువలో ఉంది. హైదరాబాదులో మహిళలపై జరిగిన ఆగడాలకు సంబంధించిన గణాంకాలలిలా ఉన్నాయి. 2009వ సంవత్సరంలో మహిళలపై జరిగిన వేధింపుల మొదలు ఇతర అఘాయిత్యాలకు సంబంధించి 3127 కేసులలో డెబ్బైకు పైగా అత్యాచార సంఘటనలు ఉన్నట్లు అంచనా, 2010 వ సంవత్సరంలో 3349 కేసులలో అత్యాచార సంఘటనలు 80 ఉన్నట్లు తెలుస్తోంది. 2011 లో నమో దైన 3566 కేసులలో 135 అత్యాచార కేసులున్నట్లు సమా చారం. ఈవిధంగా అత్యాచార కేసులు కూడా ఏటేటా పెరుగుతునే ఉన్నాయి. మెట్రో నగరాలలో ఉన్న జీవన విధానం కారణంగా మహిళలు విద్య ఉపాది, తదితర కారణాలతో బయట తిరగడమే కాకరాత్రి సమయాలలో సైతం తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. అదే విధం గా జులాయిలుగా తిరిగే కుర్రాల సంఖ్య కూడా ఎక్కువే. దీంతో ప్రతి రోజు మృగాళ్ల అమ్మాయిల వెంటపడడం, బరితెగించి అత్యాచా రాలకు పాల్పడడం సాధారణ విషయమైంది. చాలా అత్యాచార సంఘటనల్లో బాధితులను భయపెట్టి బయటకు చెప్పావో నిన్ను చంపుతాం. నీకుటుంబాన్ని చంపుతామంటూ బెదిరిస్తారు. ధీంతో స గం కేసులు పోలీసు స్టేషన్ గడప ఎక్కడం లేదు. ఇక రాష్ట్రాల వారీగా మహిళల పై జరిగిన అత్యాచారాల వివారాలు ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. దేశం మొత్తం మీద అత్యాచార కేసులలో మధ్య ప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. అక్కడ జరుగుతున్న అత్యాచార సంఘటనలకు వ్యతిరేకంగా ప్రజా సంఘాలు తీవ్రస్థాయిలో ఉద్యమి స్తునాయి. రాష్ట్రాల వారీగా మొదటి నాలుగు రాష్ట్రాల వివరాలిలా ఉనాయి. మధ్యప్రదేశ్‌లో 12.010 పశ్చిమ బెంగాల్‌లో 11.427, ఉత్తర ప్రదేశ్‌లో 8.834, అస్సాంలో 8.060. ఇలా నగరాలే కాదు ఎక్కడ చూసినా మహిళలను కేవలం అందాల శృంగార మూర్తులుగానే చూస్తున్నారు తప్ప వారు మాతృమూర్తులన్న భావం మృగా ళ్లలో కనిపించడం లేదు. దీంతో అత్యాచారాల సంఖ్య పెరుగు తూనే ఉంది. ఇలాటి పరిస్థితిని అధిగమించాలంటే ప్రజా సంఘాల ఉద్యమం కాదు ప్రతి పౌరుడిలో చైతన్యం రావాలి. అప్పుడే గాంధీజీ కలలు కన్న స్వాతంత్ర్యం చూడగలం.

-వార్త రీసెర్చ్ డెస్క్

తెప్పల ట్రయల్ రన్ విజయవంతం

జెఇఓ శ్రీనివాసరాజు

తిరుమల,ఫిబ్రవరి 22 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి 25వతేదీ నుంచి ప్రారంభంకానున్న తెప్పోత్సవాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసినట్లు తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. శనివారం ప్రారంభమయ్యే తెప్పోత్సవాలకు తెప్పలను పూర్తిగా ముస్తాబుచేసినట్లు వెల్లడించారు. ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాల తెప్పల ప్రయోగాత్మకంగా ట్రయల్‌రన్ గురువారం సాయంత్రం శ్రీవారి పుష్కరిణిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జెఇవో శ్రీనివాసరాజు మాట్లాడుతూ తిరుమలలో ఈనెల 25 నుంచి మార్చి 1వతేదీ వరకు సాలకట్ల వార్షిక తెప్పోత్సవాలు జరగనున్న నేపథ ంలో తెప్పలను పరిశీలించడం జరిగిందన్నారు. టిటిడి ఇంజనీరింగ్ అధికారులు తెప్పను సర్వంసిద్ధంచేశారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఈనెల 25,26తేదీల్లో వసంతోత్సవం, సహస్రదీపాలంకారసేవలను, 27,28,మార్చి1 వతేదీల్లో ఆర్జితబ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీ పాలంకారసేవలను టిటిడి రద్దు చేసినట్లు జెఇవో శ్రీనివాసరాజు తెలిపారు. ఈ ప్రయోగాత్మ కపరిశీలనలో టిటిడి ఎఫ్‌సిఎవో బాలాజీ, ఎస్ఇలు రామచంద్రారెడ్డి, రమేశ్‌రెడ్డి, వున్నారు.



శ్రీవారిభక్తులకు సేవకులతో సేవలు

తిరుమల,ఫిబ్రవరి 22 ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామివారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు అవసరమైన సేవలందించేదిశగా, శ్రీవారిసేవకుల వినియోగంతో సేవాభావంతో విధులు కేటాయించాలని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు సూచించారు. శ్రీవారిసేవలో తీసుకువస్తున్న మార్పులకనుగుణంగా వారిని విధుల్లోకి తీసుకుని వారి సేవలను మరింత విస్తృతంగా అందుకోవాలన్నారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో గురువారం మధ్యాహ్నం శ్రీవారి సేవకుల సేవలు, వారికి కేటాయించే విధులు అంశాలపై సుదీర్ఘంగా నాలుగుగంటలపాటు చర్చించారు. భక్తులసంఖ్య పెరగడంతోబాటు తిరుమలలో విశేష పర్వదినాల్లో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, లోటుపాట్లు కలగకుండా శ్రీవారి సేవకులతో సేవలందుకోవాలని సూచించారు.



గురువారం తిరుమలలో సమవేశమైన జెఇఓ శ్రీనివావస్‌రాజు, తదితరులు

కల్తీ మాఫియాకు కళ్లెం వేయడం పాలక వర్గాల బాధ్యత

ఎక్కడ చూసినా కల్తీలు ఎలా ఎంతగా పెచ్చరిల్లుతున్నాయో తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు గత జనవరిలో ఎత్తి చూపింది. 'పాలు పప్పులు బియ్యం నుంచి అన్ని కల్తీ మయమే. ఇక గత్యంతరం లేక ప్రజలు విషపూరిత ఆహారం తీసుకుంటున్నారని ఆందోళన వెలిబుచ్చింది. దీన్ని నివారించ వలసిన అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడం, వ్యాపారుల స్వార్థ లాభాపేక్ష ఈ లొసుగుల్ని నిలదీసింది. ఏవేవి ఎక్కడ ఏ విధంగా కల్తీ అవుతున్నాయో అధికార యంత్రాంగానికి తెలిసినా అది మామూళ్ల మత్తులో జోగుతోంది. ఏదెలా గున్నా కల్తీల పీడ విరగడ చేసి ప్రజారోగ్యాన్ని సంరక్షించాల్సిన బాధ్యతప్రభుత్వాలదే. ప్రజల్లో ఈమేరకు అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామంటేచాలదు. ఇంకా ఏదో చేయాలి' అన్న హైకోర్టు సూచనలకు మద్దతుగా ఇటీవలనే ఆరోగ్య మంత్రుల సదస్సు ఏడు సంయుక్త తీర్మానాలను ఆమోదించడం స్వాగతించదగ్గ పరిణామం. కేంద్రం గతంలోనే రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు సిపార్సు చేసిన ప్రకారం ప్రతి వెయ్యి ఆహార వ్యాపార సంస్థలకు ఒక పర్యవేక్షణాధికారి అవసరం అయినప్పటికీ ఆ మేరకు నియామకాలు జరగడం లేదు. అదికారుల్లోనూ నకిలీ బాగోతం గాళ్ల భరతం పట్టాలన్న విద్యుక్త ధర్మం కన్నా లంచాల అత్యాశే ఎక్కువ కావడంతో పర్యవేక్షణ సోదాలు, చర్యలు మొక్కుబడిగా మారుతున్నాయి. ఆధునిక జీవనశైలిలో వేగం పెరుగుతున్నకొద్దీ ప్రజల అహారపుటలవాట్లలో పెద్దయెత్తున మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దాదాపు ప్రతిదానికీ వెలుపలి సేవలపై ఆధారపడుతున్న కుటుంబాల సంఖ్య పట్టణాల్లోనే కాదు, పల్లెల్లోనూ రోజురోజుకూ పెరుగుతోంది. ఇటువంటప్పుడు ఆహార పదార్థాలు నాణ్యతా ప్రమాణాల పరిరక్షణ తప్పనిసరి అని రాష్ట్రాల ఆరోగ్య శాఖమాత్యులు తాజాగా తీర్మానించడం సమంజసంగా ఉంది. రాష్ట్రసాయిలో ప్రయోగశాలల్ని పెంచి సమగ్ర ఆహార తనిఖీ వ్యవస్థలు విస్తరింప చేయడం అవసరం. అయితే ఈసందర్భంలో వీధుల్లో చిరువ్యాపారాలు సాగించే వారి ఉపాధికి గుదిబండగా ఈ తనిఖీలు కారాదు. ఈ చిరువ్యాపారులు బతుకు తెరువుకోసం సమీపదుకాణాల్లో లభ్యమయే వస్తు స్రగిని వినియోగిస్తారే తప్ప, కల్తీ కార్య కలాపాలకు వారు పాల్పడే అవకాశం ఉండదు. అందువల్ల అరికట్టాల్సింది సరకుల సరఫరాదారుల్ని. పైసాయి వ్యాపారులతో వీరు కుమ్మక్కైకృత్రిమ రంగులు, రసాయనాలు, నాసిరకం దినుసులు కుమ్మరించి ఆహార కల్తీకి తెగబడుతున్నారు. అటువంటి వారి ఆగడాలను అరికడితే కానీ కల్తీకి కచ్చితంగా కళ్లెం వేయలేరు. కల్తీని నిరోధించే నిఘా నిద్రపోతే ప్రజలు దగాపడక తప్పదు. ఆ విచక్షణ జ్ఞానంతోనే కల్తీరాయుళ్లకు యావజ్జీవిత ఖైదు విధించేలా శాసననిబంధనలు రూపొందించిన ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలను ఆదర్శంగా తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది. పాలలో కల్తీ తనిఖీ నిమిత్తం రాష్ట్ర జిల్లాస్థాయి కమిటీల్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వాస్తవానికి ఇదంతా ఏనాడో చేపట్టాల్సింది. పొరుగున బంగ్లాదేశ్ సురక్షిత ఆహార చట్టంలో భాగంగా కల్తీదారులకు మరణశిక్షను చేర్చింది. ఆహార భద్రతా ప్రమాణాల్లో సింగపూర్ అగ్రగామిగా ఉంటోంది. బ్రిటన్, స్పెయిన్, బ్రెజిల్, ఫ్రాన్స్ తదితర దేశాల్లోనూ ఆహార భద్రతా ప్రమాణాలపై నిఘా, పర్యవేక్షణ పకడ్బందీగా అమలవుతోంది. దేశీయంగా సాగుతున్న కల్తీ దందాను అరికట్టడానికి ఏడాది క్రితం కేంద్రానికి న్యాయ సంఘం(లా కమిషన్) కొన్ని సిఫార్సులు చేసింది. కల్తీల వల్ల మరణాలు సంభవించితే సంబంధిత బాధ్యులకు యావజ్జీవ శిక్ష విధించాలని సిఫార్సుల్లో పేర్కొంది. 2012 తరువాత దేశీయంగా ఆహార ప్రమాణాల నియంత్రణ నీరుకారిందన్నది వాస్తవం. ఈ లోటుపాట్లు నివారించడానికి కేంద్రపభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలి. రాష్ట్రాల స్థాయిలో నిఘా, పర్యవేక్షణ ముమ్మరం చేయాలి. ఆహార కల్తీ నేరానికి ప్రస్తుతం ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తున్నా నేరాలకు కళ్లెం పడడం లేదు. అందుకే ఈ శిక్ష చాలదని యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాలని లాకమిషన్ ప్రతిపాదించింది. అలాగే జరిమానా వెయ్యిరూపాయల నుంచి పది లక్షలకు పెంచాలని ప్రతిపాదించింది. మరోవైపు ప్రభుత్వం కల్తీ కేసులను వేగంగా విచారించడానికి ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఆహార కల్తీ లేకుండా నాణ్యమైనదిగా ఉండాలంటే తయారీలో అన్ని దశల్లో పక్కాగా పర్యవేక్షణ ఉండాలి. ప్రయోగశాలల్లో పరీక్షించాలి. ఇందులో ఎక్కడా అవినీతిఉండకూడదు. తయారీ సంస్థకు, వినియో గదార్లకు మధ్యసమన్వయ సహకారం ఉండాలి. ఎక్కడయినా లొసు గులు ఉంటే నిలదీసేలా వినియోగదారుల్లో చైతన్యం ఉండాలి. ఈ అంశాలు లేకుండా ఎన్ని చట్టాలున్నా ఏమీ చేయలేవు. ఈ కల్తీలదందా ఒక్కోముఖ్య నగరంలో వందల కోట్ల రూపాయల వరకు విస్తరించింది. రక్షిత ఆహారం లభించని దేశాల జాబితాలో మనదేశం అగ్రస్థానాన ఉండడం శోచనీయం. అయినా పాలక వర్గాలు ఏమాత్రం దీనిపై దృష్టిసారించడం లేదు. వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వశాఖ వినియోగదారుల సంక్షేమానికి బాధ్యతవహిస్తోంది. వినియోగదారుల పరిరక్షణ చట్టంవారి హక్కులను కాపాడడానికి ఉద్దేశించింది. వివిధ ఉత్పత్తులపై ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్న వినియోగదారుల విద్య, పరిశోధన కేంద్రం (సిఈఆర్‌సి), ఏ ఉత్పత్తి కొనాలి, ఏది కొనకుండా ఉండాలన్న దానిపై ప్రజలలో అవగాహన కల్పించడమే దాని లక్ష్యం. ఇన్ని కట్టుబాట్లు జరుగుతున్నా క్షేత్రస్థాయిలో ఫలితాలు రావడం లేదు. కల్తీకి అడ్డూఆపూ ఉండడం లేదు. కల్తీ ఆహార తయారీదారులు, విక్రయదారులపై సింగపూర్ అనుసరిస్తున్న వ్యూహం ఆదర్శనీయం. ప్రమాణాలు పాటిస్తున్న ఆహార విక్రేతలను ప్రోత్స హించడం, నిబంధనలు అతిక్రమించిన వారిని కఠినంగా శిక్షించడం, సింగపూర్ విధానం. క్షేత్రస్థాయి ఆహార తనిఖీ, నియంత్రణ అధికారులకు అపార అధికారాలు కట్టబెట్టింది. అన్ని ఆహార విక్రయ కేంద్రాల్లో ఆహార ప్రమాణాల సూచీని ప్రదర్శించాలని ఆదేశించింది. ఆ హార సమాచారం, భద్రత చట్టాలను ఉల్లంఘించే తయారీదారులు, రెస్టారెంట్లు, సూపర్‌బజార్లపై భారీగా జరిమానాలు విధిస్తుంటారు. ఐదుకోట్ల పౌండ్ల అంతకుమించి వార్షికాదాయం గల బడా సంస్థలు నిబంధనలు అతిక్రమిస్తే 30 లక్షల పౌండ్ల వరకు జరిమానా విధిస్తు న్నారు. అమెరికాలో ఆహార ప్రమాణాలకు ఎఫ్‌డిఎ (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) బాధ్యత వహిస్తోంది. 2015 నవంబరులో ఈ మేరకు ఆహార భద్రత ఆధునీకరణ చట్టం (ఎఫ్ఎస్ఎంఎ) రూపొం దింది. ఇక్కడ ఆహారభద్రత ప్రమాణాలను ద్వితీయపక్షం ధ్రువీకరిం చవలసి ఉంటుంది. సురక్షిత ఆహారచట్టంలో భాగంగా బంగ్లాదేశ్‌లో కల్తీదారులకు మరణశిక్ష విధిస్తున్నారు.

-వార్త రీసెర్చ్ డెస్క్

అమెరికాలో ఆహార ప్రమాణాలకు ఎఫ్‌డిఎ (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) బాధ్యత వహిస్తోంది. 2015 నవంబరులో ఈ మేరకు ఆహార భద్రత ఆధునీకరణ చట్టం (ఎఫ్ఎస్ఎంఎ) రూపొందింది. ఇక్కడ ఆహారభద్రత ప్రమాణాలను ద్వితీయపక్షం ధ్రువీకరిం చవలసి ఉంటుంది. సురక్షిత ఆహారచట్టంలో భాగంగా బంగ్లాదేశ్‌లో కల్తీదారులకు మరణ శిక్ష విధిస్తున్నారు. ఈ దేశాల మాదిరిగా మనదేశంలో కల్తీని నివారించడానికి తగిన ప్రయత్నం జరగడం లేదు. కల్తీ కేసులపై వెంటనే విచారణ జరిగేలా ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పా టు చేసి చట్టాల అమలులో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి.



క్రెడిట్ కార్డులతో బ్యాంక్‌లను బురిడీకొట్టించిన గ్యాంగ్ అరెస్ట్

కోటి 52లక్షలకు పైగా మోసం, 6లక్షల90వేలు స్వాధీనం



గురువారం బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో నిందితుడి వద్దనుండి స్వాధీనంచేసుకున్న వాటిని విలేకరులకు చూపిస్తున్న సిపి శ్రీనివాసరావు

నాంపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: నార్త్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు తమకందిన విశ్వసనీయ సమాచారం మేరకు క్రెడిట్ కార్డులతో పలు బ్యాంకులను బురిడీ కొట్టించి మోసానికి పాల్పడిన 10మంది గ్యాంగ్‌ను గురువారం అరెస్టుచేసినట్లు హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు గురువారం సాయంత్రం బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం తెలిపారు. ఈ ముఠా అంతా కలసి 125 క్రెడిట్ కార్డులతో హెచ్‌డిఎఫ్‌సి, ఎస్‌బిఐ, ఎస్‌సిబి, ఆర్‌బిఎల్ బ్యాంకులను మెస్సర్స్ పర్నికా నానో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఒక కోటి 52లక్షల 10వేల ఏడువందల అయిదు రూపాయలను మోసం చేసినట్లు, 6లక్షల 90వేల రూపాయలను, 19 సెల్‌ఫోన్లను, 3 సిపియులు, 3 మానిటర్లు, 2 కలర్‌ప్రింటర్లు, ఒక లాప్‌టాప్, 9 దొంగ ఓటరు కార్డులు, కొన్ని క్రెడిట్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సిపి తెలిపిన వివరాల్లోకి వెళితే ... దేవరకొండ మండలం, నల్గొండ జిల్లాకు చెందిన ప్రధాన పాత్రధారుడు 32 ఏళ్ల కుంభం రంగారెడ్డి 1988లో హైదరాబాద్ మకాం మార్చాడని, కంప్యూటర్ హార్డ్‌వేర్ వ్యాపారం చేసేవాడని, వచ్చే ఆదాయం చాలక పర్నికా నానో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే బోకస్ కంపెనీ కంప్యూటర్ డేటా ప్రాసెసింగ్ కోసమని ప్రారంభించినట్లు చెప్పారు. తర్వాత అబద్దపు పేర్లతో, తప్పుడు చిరునామాలతో 41మంది ఉద్యోగుల రికార్డును సృష్టించాడని, ముందుగా వాళ్లపేరు మీద ఓటర్ గుర్తింపుకార్డులను, వీటితో పాన్‌కార్డులను, బ్యాంకుల నుండి డెబిట్ కార్డులను తీసుకుని బ్యాంకుల్లో జీతాల చెల్లింపుకు వారి పేర్లమీద ఖాతాలను తెరిచాడన్నారు. 3నెలలపాటు ఆయా ఖాతాల్లో జీతాలను జమచేయడం, ఏనెలకానెల తనవద్దనే ఉన్న డెబిట్ కార్డులతో ఆ మొత్తాన్ని తీసుకోవడం చేసేవాడని, ఈ 3నెలల బ్యాంకు లావాదేవీలను చూపించి క్రెడిట్ కార్డుల కోసం రంగం సిద్ధంచేసుకొని దరఖాస్తుచేసి, ముందుగా మహంకాళి పోలీసు స్టేషన్ పరిధిలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నుండి 48 క్రెడిట్ కార్డులను తీసుకుని 45,72,000 రూపాయలను, బేగంపేట పిఎస్ పరిధిలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద 33 పొంది, 25,28,265 రూపాయలను, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు నుండి 41 క్రెడిట్ కార్డులు తీసుకుని 77,84,440 రూపాయలు, 3 క్రెడిట్ కార్డులను ద రత్నాకర్ బ్యాంక్ లిమిటెడ్ నుండి తీసుకుని 3,26,000 రూపాయలను క్రెడిట్ కార్డుల లిమిట్లను డ్రా చేసుకున్నాడని, మొత్తంగా ఒక కోటి 52లక్షల 10వేల 705 రూపాయలను మోసం చేశాడని తెలిపారు. ఇతనికి చిరునామా తదితర ప్రూఫ్‌ల కోసం బ్యాంకులు నియమించిన ఉద్యోగులను లంచాలిచ్చి వశపరుచుకొన్నాడని, వారూ నిందితులుగా ఈ కేసులో అరెస్ట్ చేయబడ్డారన్నారు. వీరిలో ప్రధాన నిందితుడు రంగారెడ్డి బావమరిది- వ్యాపారంలో పార్ట్‌నర్, ఎల్‌బి నగర్ నివాసి తిప్పర్తి వినయ్‌కుమార్‌రెడ్డి, నకిలీ ఓటరు, పాన్‌కార్డుల తయారీలో సహకరించిన ఇంటర్నెట్ సేవలందించే యజమాని హయత్‌నగర్ నివాసి మేకా సంతోష్‌రెడ్డి, ఎల్‌బి నగర్ ఎన్నికల సెక్షన్‌లో జిహెచ్‌ఎంసి ద్వారా నకిలీ ఓటరు కార్డులకు తోడ్పడిన మల్కాజ్‌గిరి నివాసి వరికుప్పల శ్రీకాంత్, ఎల్‌బి నగర్ జోన్‌లో నకిలీ ఓటరు కార్డులకు తోడ్పడిన ఎన్నికల సెల్ ఉద్యోగి విద్యానగర్ నివాసి మక్కాల నరేష్, హెచ్‌డిఎఫ్‌సి ఉద్యోగి- స్వైప్ మిషన్లను సప్లయ్‌చేసే చంపాపేట నివాసి గోపటోటి కిషోర్‌బాబు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్‌కార్డు దరఖాస్తుల పరిశీలించే ఏజెంట్ మాదన్నపేట నివాసి గోరంట్ల శైలేష్‌కుమార్, ఎస్‌బిఐ తరఫున సేల్స్, కలెక్షన్ ఏజెంట్ రెడ్డిపల్లి సందీప్‌కుమార్, ఎస్‌బిఐ వేరిఫికేషన్ ఎగ్జిక్యూటివ్ ఉప్పు ఆనంద్, ప్రధాన నిందితుడి వద్దనుండి నకిలీ క్రెడిట్‌లతో పెద్దమొత్తంలో మోసానికి సహకరించిన డిఎల్‌ఆర్‌ఎల్ కాలనీ, మీర్‌పేట నివాసి ముద్దనూరు పరమేశ్ కుమార్‌లు ఉన్నారని వివరించారు. ఈ మోసాలు అక్టోబరు 2013-ఫిబ్రవరి 2015ల మధ్య జరిగినవని చెప్పారు. ఇలాంటి మోసాలు ముందుందు జరుగకుండా బ్యాంకులను జాగృత పరుస్తామని, తగు సూచనలిస్తామని ఆయన పేర్కొ న్నారు. నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె.నాగే శ్వరరావు, ఎస్‌ఐలు కె.ఎస్.రవి, బి.శ్రావణ్ కుమార్, పి.చంద్రశేఖర్‌రెడ్డి, కె.శ్రీకాంత్‌లు నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ డిసిపి పి.రాధాకిషన్‌రావు నేతృత్వంలో దాడులు జరిపి నిందితులను అరెస్టు చేసినందుకు అభినందిస్తూ వారికి రివార్డులను అందించనున్నట్లు సిపి వి.వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.



గురువారం షాద్‌నగర్‌లోని ఎంవిఐ కార్యాలయంలో షాద్‌నగర్ ఎంవిఐని విచారిస్తున్న ఏసిబి డిఎస్‌పి

ఏసిబి వలలో అవినీతి చేప!

- షాద్‌నగర్ ఎంవిఐ కార్యాలయంపై ఏసిబి దాడులు
- 5వేల లంచం తీసుకుంటూ ఎంవిఐ, డ్రైవర్ పట్టివేత

షాద్‌నగర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త: డ్రైవింగ్ లైసెన్సులు, ఆర్‌సిలు, బ్యాచ్ నెంబర్లు కావాలంటే ఇక్కడ డబ్బులు ఇవ్వాల్సిందే. డబ్బులు ఇవ్వకుంటే ఎన్ని రోజులైనా వాటికి సంబంధించిన ఫైళ్లు కదలవు. దీంతో అధికారుల అవినీతికి విసుగు చెందిన మోటారు డ్రైవింగ్ పాఠశాల యజమాని ఏసిబి అధికారులకు సమాచారం అందించి ఏవిఐని, ఆయన డ్రైవర్‌ను పట్టించించారు. అవినీతి అధికారి ఏసిబి అధికారులకు చిక్కిన సంఘటన గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ఎంవిఐ కార్యాలయంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసిబి డిఎస్‌పి సూర్యప్రకాష్ వెల్లడించారు.

పట్టణంలోని తిరుమల మోటారు డ్రైవింగ్ స్కూల్‌ను నడిపిస్తున్న విజయేందర్‌రెడ్డి తన వద్దకు వచ్చిన వారికి సంబంధించి గత కొన్ని రోజుల క్రితం షాద్‌నగర్ ఏంవిఐ కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్సులు, లర్నింగ్ లైసెన్సులు, తదితర వాటి కోసం ధరఖాస్తు చేసినట్లు తెలిపారు. అయితే షాద్‌నగర్ ఎంవిఐ చక్రవర్తి పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. సుమారు 20రోజుల నుండి డబ్బులు ఇవ్వకపోవడంతో వాటిని మంజూరు చేయలేదని తెలిపారు. విసుగు చెందిన విజయేందర్‌రెడ్డి తమను ఆశ్రయించినట్లు తెలిపారు. ఎంవిఐ తన వ్యక్తిగత డ్రైవర్ బాలయ్య సహాయంతో డబ్బులను వసూలు చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్సుల జారీ కోసం గురువారం సాయంత్రం 5వేల రూపాయలను డ్రైవర్ బాలయ్యకు విజేందర్‌రెడ్డి ఇస్తుండగా పట్టుకున్నట్లు డిఎస్‌పి సూర్యనారాయణ తెలిపారు. డబ్బులు తీసుకున్న బాలయ్య, ఏవిఐ చక్రవర్తిని అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసిబి డిఎస్‌పి సూర్యనారాయణ తెలిపారు. ఈ దాడుల్లో ఏసిబి ఇన్‌స్పెక్టర్ లక్ష్మితో పాటుగా, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించిన ఏసిబి అధికారులు పాల్గొన్నట్లు ఆయన వివరించారు.

ఢిల్లీలో భారీ అంతర్జాతీయ పోర్న్ రాకెట్



-చిన్నారుల అశ్లీల చిత్రాలను అప్‌లోడ్ చేస్తున్న ముఠా
-పోలీసుల అదుపులో నలుగురు నిందితులు
-అమెరికా,పాకిస్థాన్,చైనా,శ్రీలంకలలో ముఠా సభ్యులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:సినిమా ఫక్కీలో ఉత్కంఠ భరితమైన పరిశోధన చేసి వెబ్‌సైట్లలో చిన్నారుల అశ్లీలదృశ్యాలను అప్‌లోడ్ చేస్తున్న అంతరాష్ట్రయ ముఠాను సిబిఐ గురువారం ఢిల్లీలో అదుపులోకి తీసుకుంది. మూడు నెలలల పాటు చేసిన స్ట్రింగ్ ఆపరేషన్‌లో దిమ్మతిరిగే నిజాలు బయటపడినాయి. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. డిగ్రీ చదివి నిరుద్యోగిగా ఉన్న నిఖిల్ వర్మ తన మొబైల్ ఫోనులోకి వాట్స్‌ప్‌లనుండి వచ్చే చిన్నారుల అశ్లీల ఫొటోలను, వీడియోలను... తిరిగి స్థానికంగా ఉన్న ఇంటర్నెట్ సెంటర్లనుండి ఇతర వెబ్‌సైట్లకు అప్‌లోడ్ చేస్తున్నాడు. అయితే అతని మొబైల్ నెంబరును, వాట్స్‌ప్‌లను బ్లాక్ చేయకుండా అతడిని వెంబడించి.. ఎక్కడెక్కడ నుండి అప్‌లోడ్ చేస్తున్నాడో ఆరా తీసారు. సాక్షాలు సేకరంచిన మీదట అతడిని అదుపులోకి తీసుకున్నారు. 119 సభ్యులున్న ఇంటర్నేషనల్ ముఠా అని..వాట్స్‌ప్‌లలో అశ్లీల చిత్రాలను పంపుకుంటూ వివిధ వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేయటం ప్రధాన వ్యాపకం అని తేలింది. గురుగాం, నోయిడా, ఢిల్లీ, ముంబాయిలలో ఉన్న మరో ముగ్గరు టీం నేరగాళ్లను గురువారం సిబిఐ అదుపులోకి తీసుకుంది. అమెరికా, పాకిస్థాన్, చైనా, శ్రీలంక... ఇలా చాలాదేశాలలో ఈ నెట్‌వర్కు ఉందని. ఇతర దేశాల నుండి మొబైల్ ఫోన్‌కు వాట్సాప్‌లో వీడియోలు, ఫోటోలు వస్తాయని... అయితే అక్కడ అప్‌లోడ్ చేసేందుకు వీలులేకుండా పోలీసుల గట్టి నిఘా ఉండటంతో మిగిలిన సభ్యులకు వీడియోలు పంపిస్తారు. ఇలా భారత్‌లో అదుపులోకు తీసుకున్న నలుగురు ఇప్పటికే వేలాది ఫోటోలను వీడియోలను అప్‌లోడ్ చేసారని పోలీసులు తెలిపారు.

టిడిపికి గుడ్‌బై చెప్పనున్న ప్రతాప్‌రెడ్డి



- తెలంగాణలో టిడిపికి ఎదురు దెబ్బ
- సిఎం ఇలాఖాలో టిడిపి స్థానం ఖాళీ?
- కాంగ్రెస్ గూటికి టిడిపి నేత

గజ్వేల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:తెలంగాణ తెలుగుదేశం పార్టీకి మరో ముఖ్యనేత గుడ్‌బై చెప్పేందుకు సిద్ధమయ్యారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీని అంతా తానేయి నడిపించిన వంటేరు ప్రతాప్‌రెడ్డి సైకిల్ దిగి కాంగ్రెస్ గూటికి చేరేందుకు పావులు కదుపుతున్నారు. జిల్లా అధ్యక్షునిగా, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా, గజ్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జీగా ఉన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి పార్టీ మారడం దాదాపు ఖాయమనే ప్రచారం జరుగుతోంది. ప్రతాప్‌రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం నుండి టిడిపి తరపున కెసిఆర్‌పై పోటీ చేసీ ఓడిపోయారు. కాంగ్రెస్ నుండి బరిలో నిలిచిన తూంకుంట నర్సా రెడ్డి ఎన్నికల తర్వాత కారెక్కారు. ఆయనకు రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పదవి దక్కింది. దీంతో గజ్వేల్‌లో గట్టి నాయకుడి వేటలో ఉన్న కాంగ్రెస్ మాస్ ఇమేజ్ కలిగిఉన్న వంటేరుపై ఫోకస్ పెట్టింది. ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వస్తే కాంగ్రెస్ బలం పుంజుకోవడంతో పాటు గజ్వేల్‌లో సత్తాను చాటుకునే అవకాశం ఉండటంతో ఇప్పటికే ఆయనను పార్టీలోకి ఆహ్వానం పలికి మంతనాలు జరిపినట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం ఆయన టార్‌ఎస్‌లో చేరుతారని ప్రచారం జరిగింది. కాని తర్వాత పరిస్థితులు మారడంతో ఆయన కాంగ్రెస్ వైపు మొగ్గ చూపారని, అధికారం పార్టీపై పోరాటాన్ని కొనసాగిస్తున్న వంటేరు ఓయూ ఘటనలో అరెస్ట్ కావడం జైలుకు వెళ్ళిన కూడా ఎవరూ పట్టించుకోలేదని అనుచరులు ఆగ్రహంతో ఉన్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నుంచి కూడా ఆహ్వానం అందడంతో ఆయన పార్టీ మారాలని అనుచరుల నుండి ఒత్తిడి పెరుగుతోంది. దీనిపై నియోజకవర్గంలోని గ్రామాల వారిగా అభిప్రాయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో అధికారం టిఆర్‌ఎస్‌ను ఎదుర్కోవాలంటే టిడిపి పార్టీని వీడడమే ఉత్తమమన్న అభిప్రాయాన్ని మెజార్టీ కార్యకర్తలు ఆయనకు సూచించినట్లు తెలుస్తోంది. ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి వస్తే ఆయన వెంట పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కాంగ్రెస్ నాయకులు సైతం అనుకూల సంకేతాలను పంపినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి ఉగాది పండుగ తర్వాత ప్రతాప్‌రెడ్డి సైకిల్‌ను వీడతాడన్న సమాచారం సాగుతోంది. అలాగే చంద్రబాబుతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది. ఒకవేళ కాంగ్రెస్‌లో చేరితే గాంధిభవన్ లేదా గజ్వేల్‌లో జరిగే భారీ సభలో చేరుతాడని ప్రచారం కొనసాగుతోంది.

న్యాయవాదులపై పోలీసుల ఉక్కుపాదం

ఫ్రం : కర్నూలు డెస్క్

ముఖ్యమంత్రి సభకు అడ్డుతగులుతారని ఎక్కడికక్కడ అరెస్టులు
బార్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షురాలికి గృహ నిర్బంధం

కర్నూలు,ఫి బ్రవరి 22,ప్రభాతవార్త:అభివృద్ధి వికేంద్రికరణలో బాగంగా రా,సీమలో హకోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు చేపడుతున్న ఉద్యమం రోజు,రోజుకు తీవ్రమవుతుంది. ఇప్పటికే గత 33 రోజులుగా రా,సీమలోని నాలుగు జిల్లాలో న్యాయవాదులు,వివిధ ప్రజా,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు,ఆందోళనలు,ధర్నాలు చేస్తున్న వీరి అంశంపై రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టన్నట్లుగా వ్యవహారిస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత ప్రాంతాల వారిగా అభివృద్ధి చేయాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో అభివృద్ధి అంటూ తాత్కలిక హైకోర్టు ఏర్పాటుకు పచ్చజెండా ఊపడం రా,సీమకు చెందిన ప్రజా వాదులను, విద్యార్థులను,న్యాయవాదులను నిశ్చేష్టులను చేసింది. దీంతో రోజుకో తీరులో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించిన న్యాయవాదులు, ప్రజా, విద్యార్థి సంఘాలు అనంతపురం జిల్లాలో నిర్వహించే ఓ బహిరంగ సభలో పాల్గొనేందుకు వస్తున్న ముఖ్యమంత్రి సభకు భారీ సంఖ్యలో న్యాయవాదులు వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని ముందుగానే పసిగట్టిన పోలీసుశాఖ న్యాయవాదులపై ఉక్కుపాదం మోపింది. బుధవారం రాత్రి 10 గంటల నుంచే పలువరు న్యాయవాదులను అరెస్టు చేసి జిల్లాలోని వివిద పోలీసు స్టేషన్లకు తరలించారు. జిల్లా న్యాయవాద సంఘం అధ్యక్షురాలు నాగలక్ష్మిదేవిని గృహ నిర్బందించారు. ఒక్క కర్నూలు నగరంలోనే కాదు జిల్లాలోని నంద్యాల,ఆదోని, ఆత్మకూరు,నందకొట్కూరు, ఎమ్మిగనూరు, వివిధ ప్రాంతాలకు చెందిన న్యాయవాదులను ఎక్కడికక్కడే అదుపులోకి తీసుకొని స్టేషన్లకు తరలించారు. కర్నూలులో న్యాయవాద సంఘం అధ్యక్షురాలు నాగలక్ష్మిదేవి అపార్ట్‌మెంట్‌కు చేరుకున్న మూడవ పట్టణ సిఐ సుబ్రమణ్యం ఆమె బయటకు వెళ్లకూడదని ఆదేశాలు చేశారు. ఈలోగా అక్కడికి చేరుకున్న పలువురు న్యాయవాదులు పోలీసులతో వాగ్వివాదంకు దిగారు. ఇదేమి నిర్బంధం అని ప్రజాస్వామ్ని ఖూని చేయడం పోలీసులకు మంచిది కాదన్నారు. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ పని తాము చేస్తున్నామని కావున సహాకరించాలని పోలీసులు న్యాయవాదులను కోరడం కనిపించింది. మొత్తంగా జిల్లాలో న్యాయవాదులను ఎక్కడికక్కడ నిర్బందించడం వివాదంకు కారణమైంది. నంద్యాల్లో కొంత మంది న్యాయవాదులను అరెస్టు చేసి అక్కడ రెండవ పట్టణ పోలీసు స్టేషన్ తరలించగా, ఇక కర్నూలులో సీనియర న్యాయవాదులు ఓంకార్,జయరాజ్,రవిగువేరా,పలువురిని అదుపులోకి వెల్దుర్తి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నిర్భందాన్ని ఉద్దేశించి జిల్లా భార్ అసోసియేషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన సీమను ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి తప్పుచేస్తుందన్నారు. ఈ నిర్లక్ష్యంకు భవిష్యత్తులో భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. సీమలోని కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని గత నెలరోజులకు పైగా న్యాయవాదులు తమ విధులను వదిలి కడుపులు కాల్చుకొని మరి రిలేదీక్షలు,ఆందోళనలు చేపడుతున్న ప్రభుత్వం చలనం లేకపోవడం శోచనీయమన్నారు. ఈ క్రమంలో అనంతపురంలో నిర్వహించే సభకు వస్తున్న ముఖ్యమంత్రికి సీమలో హైకోర్టు ఏర్పాటుకై వినతి పత్రం ఇవ్వాలని న్యాయవాద ప్రతినిధులు నిర్ణయం తీసుకుంటే కనీసం వినతి పత్రం ఇవ్వకుండా న్యాయవాదులను ముందస్తుగా ఎక్కడికక్కడ పోలీసు స్టేషన్‌లలో నిర్బందించడం,గృహ నిర్బందాలు చేపట్టడం ఎంతమాత్రం సరికాదన్నారు. అర్ధరాత్రి ఇళ్లలో జొరపబడి మహిళలని చూడకుండా పోలీసులు వ్యవహారించిన తీరు బాదకరమైందన్నారు. హైకోర్టు విషయంలో సీమ బిడ్డగా ఉండి ముఖ్యమంత్రి చంద్రబాబు సీమకు ద్రోహం చేస్తున్నారని దుయ్యబట్టారు. సీమలో హైకోర్టు స్థాపించాలని,రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్, ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతి పత్రం సమర్పించామన్నారు. సీమ జిల్లాలో ప్రజా ప్రతినిధులందరి నుంచి మద్దతు లేఖలు తీసుకున్నామన్నారు. తమ ఉద్యమానికి ప్రజా వాదులతో పాటు ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యార్థి,కార్మిక సంఘాలు కూడ మద్దతు ఫలికాయన్నారు. వీటిని చూసైనా ముఖ్యమంత్రి మనస్సు కరిగి రా,సీమలోని కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తారని ఆమె కోరారు. లేని పక్షంలో రాసీమలో హైకోర్టు సాధనకు ఎంతకైన తెగిస్తామన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన మొండి వైఖరిని విడనాడి ప్రజల సౌలభ్యం కోసం రాయలసీమలో హైకోర్టును స్థాపించాలని ఆమె డిమాండ్ చేశారు. దేశంలో చాల రాష్ట్రాల్లో రాజధాని ఓచోట హైకోర్టు మరోచోట

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

తెలంగాణ రైతు సంక్షేమ సమితి

పంజాగుట్ట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ప్రభుత్వం రైతులకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించక పోవడం వల్లే రైతులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారని తెలంగాణ రైతు సంక్షేమ సమితి అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రతి ఏటా వేల కోట్ల విలువైన పప్పు, నూనె, ధాన్యాలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటూ వారికి లాభాలు తెచ్చిపెడు తుందన్నారు. మార్కెట్ యార్డ్‌లో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు డబ్బుల కోసం ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని ఓ ప్రజాప్రతినిది అన్నారని, రైతుల ఆత్మహత్యలపై ఇలాంటి వ్యాఖ్యలు సరికావన్నారు. ఈ సమావేశంలో సామాజిక న్యాయ ఐక్య కార్యచరణ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పీవీ రాంనర్సయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ సాంబశివగౌడ్, దేవరకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నవ్యతకు ఎపి చిరునామా



గురువారం అనంతపురం జిల్లా ఎర్రమంచివద్ద ఏర్పాటు చేస్తున్న కియా పరిశ్రమ ఫ్రేమ్ వర్క్ ఆఫ్ ఇన్‌స్టలేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎపి సిఎం చంద్రబాబు

అందుకే కియా కార్ల పరిశ్రమ మన రాష్ట్రానికి వచ్చింది

రాష్ట్రంలో నదుల మహా సంగమం సృష్టిస్తాం

జలకళ, అవినీతి రహిత పాలనతోనే కియా రాక,2019 నాటికి పోలవరం పూర్తి

ఇతర రాష్ట్రాలకు ఇస్తున్న నేపథ్యంలో ప్రత్యేకహోదా ఇవ్వాల్సిందే

కియా పరిశ్రమవద్ద బహిరంగసభలో ఎపి సిఎం చంద్రబాబు

అనంతపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: రాష్ట్రంలో 13వేల కోట్ల పెట్టుబడులతో అతిపెద్ద కార్ల తయారీ పరిశ్రమ కియా తరలిరావడానికి పవర్ ఆఫ్ ఇన్నోవేషన్ ట్యాగ్‌లైన్‌గాఆంధ్రప్రదేశ్ మారడ మేనని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం అనంతపురం జిల్లా లోని పెనుకొండ సమీపంలోని ఎర్రమంచి వద్ద ఏర్పాటు చేస్తున్న కియా పరిశ్రమ ఫ్రేమ్ వర్క్ ఆఫ్ ఇన్‌స్టాలేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కియా మేనేజింగ్ డైరెక్టర్ కో కి యోం షిమ్‌తో పాటు రాష్ట్ర మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీతమ్మ, అమర్‌నా థ్‌రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, కెఎస్ జవహర్, శాసనసభ, మండలి చీఫ్ విప్‌లు పల్లె రఘునాథరెడ్డి, పయ్యావుల కేశవ్, ఎంపి నిమ్మల కిష్టప్ప, ఎమ్మెల్యేలు బికె పార్థసారథి, ఉన్నం హనుమంతరాయచౌదరి, ప్రభాకర్ చౌదరి, అత్తార్ చాంద్‌బాషా, ఈరన్న, విప్ యామినిబాల, జడ్‌పి ఛైర్మన్ పూల నాగరాజు, జిల్లా కలెక్టర్ వీరపాండియన్ తదితరులు పాల్గొ న్నారు. ఈసందర్భంగా పార్థసారథి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కియా కార్ల సంస్థ పవర్ ఆఫ్ సర్‌ప్రైజ్ ట్యాగ్‌లైన్‌గా కలిగి వుండగా తమ రాష్ట్రం పవర్ ఆఫ్ ఇన్నోవేషన్ ట్యాగ్‌లైన్ వుండటంతో మంచి అనుబంధం ఏర్పడిందని చమత్కరించారు.

రాష్ట్రానికి ఈపరిశ్రమ తరలిరావడానికి తాము రాష్ట్రంలో అందిస్తున్న అవినీతి రహిత పాలనే కారణమని, తమ ఎంఓయులోనే అవినీతి రహితంగా పరిశ్రమ స్థాపనకు సహకరిస్తామని పేర్కొన్నామంటూ వివరించారు. కాగా రాష్ట్రంలో పట్టి సీమ ద్వారా ఆదా అవుతున్న క్రిష్ణా జలాలను రాయలసీమ ప్రాంతానికి తరలిస్తున్నామని, ఇప్పటికే 144 టిఎంసిలు ఇచ్చామన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు జలాల కొరత లేనందునే కియా ఏర్పాటుకు మార్గం సుగమమం అయి ్యందని వివరించారు. కాగా రాష్ట్రంలో గోదావరి, క్రిష్ణా నదుల అనుసంధానంతోనే ఇలాంటి మంచి ఫలితాలు సాధిస్తున్న అనుభవాలను దృష్టిలో వుంచుకుని గోదావరి, క్రిష్ణా, పెన్నా, వంశధార, శారద ఐదు నదులను అనుసంధానం చేసి మహా సంగమం సృష్టిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంత చెరువులకు అందిస్తున్న నీటితో ఇప్పటికే జిల్లా పండ్లతోటల హబ్‌గా రూపుదిద్దుకుం టుండగా, కియా, తదితర పరిశ్రమల రాకతో పరిశ్రమలహబ్‌గా కూడా మార నుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దక్షిణ కొరియాలో అతిపెద్ద రెండవ వాహనాల తయారీ పరిశ్రమ రావడం వెనుక తపన పడ్డ, కృషి చేసిన అధికారులు, భూములు ఇచ్చిన రైతులు తదితరులందరిని పేరుపేరునా అభినందిస్తున్నా మన్నారు. జిల్లాలోని అన్ని చెరువులను నీటితో నింపుతామని, ఇప్పటికే జిల్లాలో 17.5 మీటర్లకు భూగర్భ నీటిమట్టం పెరిగి పశ్చిమ గోదావరి కంటే భూగర్భ జలమట్టంలో ముందుందన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల కోసం 53వేల కోట్లు ఖర్చు చేశామని, జీవనాడి అయిన పోలవరం సమీక్షకు ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చుకు న్నానని, 2019 నాటికి పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో వున్నామన్నారు. రానున్న ఏడాది 200 టిఎంసిల నీటిని గోదావరి నుండి ఎత్తిపోతల ద్వారా తీసుకుని వాడబోతున్నామని వెల్లడించారు. తమప్రభుత్వానికి వున్న దూర దృష్టితోనే 1946 ఎంఓయులు చేసుకున్నామని, 13.54 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నా యని, దీంతో 32 లక్షల ఉద్యోగాల కల్పన రాష్ట్రంలో సాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రభుత్వంతో ఒప్పందం కుదిరిన పరిశ్రమలతోనే 10 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. గతంలో తన కృషితో సైబరాబాద్‌ను సృష్టించి నాలెడ్జ్ సిటీగా చేశానని, నేడు అదే తరహాలో రాష్ట్ర అభివృద్ధికి పాటు పడ్తున్నానన్నారు. ఇన్నోవేషన్‌కు కొదువ లేని భారత సంతతి అమెరికాలో కూడా అత్యంత ఎక్కువ తలసరి ఆదాయం ఏడాదికి 85వేల డాలర్లు ఆర్జిస్తున్నారని, అది మనసత్తా అంటూ ఉదహరించారు. ప్రపంచంలోని పలు దేశాలను తిరిగి, పెట్టుబడుల ఆహ్వానిస్తూ సదస్సులను ఏర్పాటు చేసిన ఫలితాలు వస్తున్నాయని, రెండు రోజుల్లో విశాఖలో మరో సదస్సు నిర్వహించ నున్నామన్నారు. దావోస్ పర్యటన సందర్భంగా కొత్త రకం వ్యవసాయ ప్రయోగాన్ని చూశానని, త్వరలోనే రాష్ట్రంలో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టనున్నామ న్నారు. ఈపదార్థాన్ని భూమిలో కలిపితే వర్షం నీరు తడి ఆరునెలల దాక ఇంకిపోదని, దీంతో పంట కాలం పూర్తయి పంట తీసుకునే అద్భుత అవకాశం వుంటుందన్నారు. రాష్ట్రంలో గత కాంగ్రెస్ హయాంలో దయ్యాలు కూడా పించన్లు తీసుకున్నాయని, తాము వాటిని శ్మశానాలకే కట్టడి చేసి ప్రజలకు మాత్రమే అందిస్తున్నామని గత ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. 200 రూపాయల పింఛన్ ఇచ్చి రోజుకు 200 సార్లు రాజశేఖర్‌రెడ్డి చెప్పుకునేవారని, తాను వేయి రూపాయలు, 1500 పింఛన్ ఇస్తున్నాను కదా తమ్ముళ్లూ.. మీరేచెప్పండంటూ ప్రజలతో చప్పట్లు కొట్టించి వారిఅభినందన స్వీకరించారు.

అడ్డగోలు విభజన... ప్రత్యేక హోదాను

హక్కుగానే అడుగుతున్నాం : ఎపి సిఎం చంద్రబాబు

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా రాష్ట్రాన్ని విభజించారని, ఆసందర్భంగా రాష్ట్రానికి అందాల్సిన సహాయాల కోసం ప్రత్యేక హోదాను హక్కుగానే కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన స్థాయిలో చేయూతనివ్వక ఇబ్బందుల పాలు చేస్తున్నా అభివృద్ధిలో తాము ఆగడం లేద న్నారు. రాష్ట్రానికి రావాల్సిన సహాయం కోసం ఓపిగ్గా 29 సార్లు ఢిల్లీ పర్యటించానని, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలసి కోరానన్నారు. రాష్ట్ర విభజన సమయంలో రాజ్యసభలో ఇచ్చిన హామీ మేరకు చేయూతనివ్వాలని కోరుతున్నా మన్నారు.

తమకు అందాల్సిన స్థాయిలో సహాయ సహ కారాలు కేంద్రం నుండి సకాలంలో అందివుంటే అభివృద్ధి ఏస్థాయిలో వుండేదో ఊహించా లన్నారు. 14వ ఆర్థిక సంఘం అభ్యంతరం వుందంటూ హోదా ఇవ్వలేమన్న కేంద్రం నేడు కొన్ని రాష్ట్రాలకు ఇచే ్చందుకు ముందుకు వస్తున్న తరుణంలో ఏపికి హోదా కోసం తగ్గేది లేదని స్పష్టం చేశారు.హోదా ఇచ్చే అధికారం కేంద్రందీ అయినా వారినేమి అనకుండా నన్ను మాత్రం రోజు తిడ్తున్నారు తమ్ముళ్లూ అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల మనో భావాన్నిగుర్తించి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేన న్నారు. తమ నిరసన తెలియచేయడానికి జపాన్ తరహాలో అధికంగా పనిచేసి చూపుదామన్నారు. అడ్డగోలు విభజనకు గుణపాఠం చెప్పమని కోరితే 125 ఏళ్ల కాంగ్రెస్‌ను గల్లంతు చేశారని కేంద్రాన్ని పరోక్షంగా హెచ్చరించారు.



వర్మ మెడకు బిగుస్తున్న ఉచ్చు

విశాఖ పోలీసులు నోటీసులు జారీ

సిఐఐఎ సదస్సుకు ముందే అరెస్టుకు మహిళా సంఘాల డిమాండ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: జీఎస్‌టి సినిమాపై విరుచుకు పడుతున్న మహిళా సంఘాలు ఒకడుగుముందుకు వేసి వర్మను అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేస్తూ పోలీ సులకు ఫిర్యాదు చేశారు. అదీ కూడా నగరంలో జరగనున్న పారిశ్రామిక సదస్సుకు ముందే చర్యలు తీసుకోవాలని దీక్ష బూనారు. ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు వర్మకు నోటీ సులు జారీచేశారు. దర్యాప్తుకు హాజరు కావాలని నోటీసుల సారాంశం. ముఖ్యంగా నగర పోలీసులు వర్మపై 504, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మహిళా సంఘ నేతలపై అసభ్యకర పదజాలాలతో మానసిక క్షోబకు గురయ్యేలా మాట్లాడిన వర్మపై కఠిన చర్యలుతీసుకోవాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. అయితే మహిళలు పోలీసులకు ఓ మెలిక పెట్టారు. ఈనెల 24 నుంచి 26 వరకూ నగరంలో జరగనున్న భాగస్వామ్య సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రితోపాటు భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రులు దాదాపు 2000 మంది విశిష్ఠ అతిథులు రానున్న నేపథ్యంలో పోలీసులు బిజీ బిజీగా ఉన్నారు. దీంతో సదస్సు అనంతరం వర్మను పిలిపించి దర్యాప్తు చేపడతామని పోలీసులు చెప్తున్నప్పటికీ మహిళా సంఘాలు అందుకు ససేమీరా అంటున్నాయి. అయితే నోటీసులు ఇచ్చిన తరువాత దర్శకుడు రాంగోపాల్‌వర్మ స్పందనను బట్టి ఆయన్ను విచారణ నిమిత్తం విశాఖ తీసుకువచ్చేందుకు పోలీసులు వ్యూహాత్మకంగా ముందుకు వెల్తున్నారు. భారత దేశంలో మహిళలు అందరూ సిగ్గుతో తలదించుకునే విధంగా వర్మ తీరు ఉందని అటువంటివ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలే తప్ప జాప్యం చేయవద్దని మహిళా సంఘ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా పిఒడబ్ల్యు ప్రతినిధి లక్ష్మి, వెంకటలక్ష్మి, మహిళా సమాఖ్యప్రతినిధి విమల, సిఎంఎస్ ప్రతినిధి ఎల్ వెంకటలక్ష్మి, ఐద్వా ప్రతినిధి మణి, మాధవిలతోపాటు పెద్ద ఎత్తున మహిళలు డిమాండ్‌చేసిన వారిలో ఉన్నారు.

మార్చి 5నుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు



అమరావతి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త: వచ్చే నెల 5వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం జీవో విడుదలచేసింది. శాసనసభ, శాసనమండలి సమావేశాలు వెలగపూడి సచివాలయంలోని అసెంబ్లీ హాల్‌లో ప్రారంభం కానున్నాయి. మార్చి 5వ తేదీ సోమవారం ఉదయం 9.30గంటల నుంచి శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి.

ప్రత్యేకహోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం: ఎపి పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి


రోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ నాయకులు

చిత్తూరునగరం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ప్రత్యేక హోదా అంశంలో ఇటు రాష్ట్రప్రభుత్వం, అటు కేంద్రప్రభుత్వం మీనవేషాలు లెక్కిస్తూరెండూ డ్రామాలాడుతున్నాయని, వీరి డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. గురువారం చిత్తూరు నగరంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ప్రత్యేకహోదా ఆంధ్రుల ఆత్మగౌరవంపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రఘువీరారెడ్డి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల తీరుపై ధ్వజమెత్తారు. గతంలో తెలంగాణ, ఆంధ్రప్రజల అభీష్టం మేరకు తమ ప్రభుత్వం విభజనను చేపట్టిందని, విభజన సమయంలో రెండు రాష్ట్రాలకు సంబంధించిన అభివృద్ధి తదితర అంశాలపై పునర్విజన చట్టాన్ని అమలు పరచామన్నారు. అయితే తమ ప్రభుత్వం అనంతరం అధికారంలోకి వచ్చిన భారతీయ జనతాపార్టీ ఆ చట్టాన్ని అమలుపరచడంలో డ్రామాలాడుతున్నాయన్నారు.


గురువారం సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల

నిజామాబాద్‌లో రోడ్ల అభివృద్ధికి నిధుల సేకరణపై మంత్రి తుమ్మల సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: గురువారం సాయంత్రం తెలంగాణ సచివాలయంలోని అర్ అండ్‌బి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ సునీల్ శఱ్మ, ఇఎన్‌సి (అర్‌అండ్‌బి) రవీందర్‌రావు, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్త, కెనడా ప్రతినిధులతో రహదారుల అభ్యున్నతికనై నిధులు సేకరణపై సమావేశం నిర్వహించారు.

టిఆర్టీ అభ్యర్థులకు మాక్ పరీక్షలు!

సిజిజిలో సాంతికేక లోపాలతోనే తప్పులు పునరావృతం?

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: టిఆర్‌టి అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో మాక్ పరీక్షలు నిర్వహించాలని టిఎస్‌పిఎస్సీ నిర్ణయించింది. పరీక్ష హాల్‌లో అభ్యర్థులు గందరగోళం పడగకుండా తొలుత ప్రయోగాత్మకంగా టిఎస్‌పిఎస్‌సి వెబ్‌సైట్ ద్వారా ఈ మాక్ పరీక్షలు నిర్వహించే యోచనలో సదరు అధికారులు ఉన్నట్లు తెలిపారు. కాగా సీజీజీలో వస్తున్న సాంకేతిక కారణాల వల్లనే టీఆర్టీ హాల్ టికెట్ల జారీల ఓ తప్పులు దొర్లుతున్నాయని అధికారులు సమర్థించుకుంటున్నారు. అయితే ఈ సీజీజీ నిర్వహణను అధికార పార్టీ ప్రముఖుడికి సమీప బంధువు కావటం వల్లనే ఆయనపై పెద్దగా ఒత్తిడి తేలేకపోతున్నామని మరికొందరు అధికారులు లోపాయికారిగా చెప్పుకుంటున్నారు. టిఆర్‌టి నోటిఫికేషన్..దరఖాస్తు..హాల్ టికెట్ల జారీ వరకు ప్రతిదశలో ఏదో రకమైన తప్పులు దొర్లడం సాధరణంగా మారిపోయిందని అభ్యర్థులు వాపోతున్నారు.

నేడు మంత్రి లక్ష్మారెడ్డితో ఇరాన్ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డితో శుక్రవారం ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ దేశ ప్రతినిధుల బృందం ప్రతినిధులు భేటీ కానున్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరుగనుంది. మందులు, బయో టెక్నాలజీ రంగంలో పెట్టుబడులు, ఆరోగ్య రంగంలో సాంకేతికత, పరిశోధన, బయో ఇంజనీరింగ్ వంటి పలు అంశాలపై చర్చించనున్నారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు వైద్య,ఆరోగ్య శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొంటారు.

నాగంకు సహకరించం తేల్చేసిన ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీలోకి నాగం జనార్థన్‌రెడ్డి వస్తే సహకరించేది లేదని ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన అసెంబ్లీ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ ఎంపి స్థానంలో గట్టి పోటీ ఉండకూడదనే జైపాల్‌రెడ్డి నాగంను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొస్తున్నారని విమర్శించారు. నాగర్ కర్నూల్‌లో నాగం జనార్థన్‌రెడ్డికి క్యాడర్ లేదని, 20ఏళ్లుగా నాగంతో పోరాడుతున్నామని చెప్పారు. జైపాల్‌రెడ్డి, నాగం ఇద్దరూ కోవర్టులని విమర్శించారు. ఇప్పుడు నాగంకు టికెట్ ఇచ్చినా గెలిచే అవకాశం లేదని, తమని కాదని నాగంను పార్టీలోకి తీసుకుంటే సహకరించేది లేదని స్పష్టం చేశారు. డికె అరుణ వల్లే మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బ్రతికుందని దామోదర్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న జిల్లా ఉమ్మడి పాలమూరు జిల్లా అని, ఇంతటి పటిష్టానికి కారణం మాజీ మంత్రి డికె అరుణేనని తెలిపారు. నేడు కొంత మంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అరుణను బలహీన పర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీనే ఫణంగా పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి ఏనాడు మహబూబ్‌నగర్ జిల్లాను పట్టించుకోలేదని అసలు ఆయన కేంద్ర మంత్రి గా ఉండి కూడా జిల్లాకు పెద్దగా చేసిందేమి లేదన్నారు. గత ఎన్నికల్లో ఓటమి తరువాత జిల్లా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ వారి సమస్యలపై స్పందించలేదన్నారు. డికె అరుణ ముందుండి టిఆర్‌ఎస్‌కు ధీటుగా పార్టీని బలోపేతం చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో జైపాల్‌రెడ్డి నాగంతో పాటు మరికొంత మంది నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకువచ్చి అరుణను దెబ్బతీసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

మిషన్ భగీరథ ఇంట్రా పనులపై ప్రత్యేక దృష్టిసారించండి: ఆర్‌డబ్ల్యుఎస్ ఇఎన్‌సి సురేందర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మిషన్ భగీరథ ప్రధాన పనులు పూర్తయినందున ఇంట్రా విలేజ్ పనులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి అధి కారులకు సూచించారు. గురువారం ఎర్రమంజిల్‌లోని ఆర్ డబ్ల్యుఎస్ కార్యాలయంలో ఆయన జిల్లాల ఎస్‌ఈలు, ఈఈలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ప్రధాన పనులు అనుకున్న సమయానికి పూర్తిచేయడంపై ఆయన అధికారులను అభినందించారు. ఇంటింటికి నీటిని అందించాలన్న ముఖ్య మంత్రి కెసిఆర్ స్వప్నాన్ని సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ మరింత కష్టపడాలన్నారు. తెలంగాణ దాహార్తి తీర్చేందుకు ముఖ్యమంత్రి తలపెట్టిన మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. ప్రధాన పనులు పూర్తయిన వద్ద ట్రయల్ రన్ నిర్వహించాలని, ట్రయల్ రన్ విజయవంతం అయిన వాటిని ప్రారంభోత్సవాలకు సిద్ధంచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాల్లో ఉన్న ప్రస్తుతం పరిస్థితిని ఈఎన్‌షి సమీక్షించారు. ప్రధాన సెగ్మెంట్‌లను ప్రారంభించిన ప్రతి గ్రామానికి శుద్ధి చేసిన మంచినీరు చేరుతుందన్నారు. మిషన్ భగీరథ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. భగీరథ కట్టడాలు, నిర్మాణాలను ఫోటోలు తీసి వెబ్‌సైట్‌లో ఉంచాలన్నారు. తాగునీరు, పారిశుధ్యంపై ఆర్‌డబ్ల్యుఎస్‌ఎస్ రూపొందించిన కరదీపికను ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నిర్వహణపై పంచాయతీలు, వాటర్ సానిటేషన్ కమిటీలకు అవగాహన కల్పించేందుకు కరదీపికను రూపొందించాల న్నారు. మిషన్ భగీరథలో నీరు శుద్ధి చేసే ప్రక్రియతో పాటు సాంకేతిక అంశాలపై సమగ్ర సమాచారం ఈ కరదీపికలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు కృపాకర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, విజయ ప్రకాశ్‌తో పాటు కన్సల్టెంట్లు పాల్గొన్నారు.

విజయసాయి వ్యాఖ్యలపై భారీ దుమారం

మండిపడుతున్న ఐఎఎస్‌లు

విజయసాయిరెడ్డి పిలుపుతో అప్రమత్తమైన టిడిపి

వైఎస్సార్సీ ఎమ్మెల్యేలను లాగేందుకు టిడిపి కసరత్తు

అంతా రాజ్యసభ ఎన్నికల గారడీ అంటున్న టిడిపి నేతలు

ఎమ్మెల్యేలను కాపాడుకునే దిశగా వైఎస్సార్సీ అధిష్ఠానం

జగన్, విజయసాయిలపై డిజిపికి రాయపాటి ఫిర్యాదు

వి.ఎ.నారాయణ / అమరావతి ప్రధానకార్యదర్శి

వైఎస్సార్సీ సీనియర్‌నేత,రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయ ఐఎఎస్ అధికారులపై చేసిన అనుచిత వ్యాఖ్య లతో రాష్ట్రవ్యాప్తంగా దూమారం లేవడంతోపాటు ఐఎఎస్ అధికారులు నిరసనలు,ఆందోళనలు మొదలై రాష్ట్రమంత్రులు తీవ్రంగా ఖండించారు. వాస్తవంగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమంత్రి తనకు సుపరిచితులైన అధికార్లను నియామకం చేసుకొని పరిపాలించడం ఆనవాయితీ. సీఎం ఓలో పనిచేసే అధికారులు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు మిగిలిన గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రతిపనికి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లలేని పరిస్థితులున్నందున సీఎంఓలోని అధికారులే కీలకం.అయితే బాబు వద్దఉన్న ఐఎఎస్‌లను ముఖ్యమంత్రి పరుగులు తీయిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎంపి వి.విజయసాయిరెడ్డి గతంలో వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు టిడిపిలో చేరడంలో సీఎంఓ ఐఎఎస్‌ల పాత్రతో పాటు సీఎం స్పెషల్ చీఫ్ సెక్రటరీ సతీష్‌చంద్రను టార్గెట్ చేసుకొని విజయసాయిరెడ్డి విమర్శలు చేశారు.

ఒడిశా రాష్ట్రానికి చెందిన సతీష్‌చంద్ర రాష్ట్రంలో సీనియర్ ఐఎఎస్ అధికారిగా తెలియని వారుం దరు. ఆయన తొలినుంచి పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తూ అందరివాడిగా సామాన్యులకు సైతం సుపరిచితులు కావడంతో విజయ సాయిరెడ్డి వ్యాఖ్యలతోపాటు ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వంపై ప్రజలను రెచ్చ గొడుతూ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం కారణంగా ఆశాంతి నెలకొంటుందని వారిరు వురిపై చర్యలు తీసుకోవాలని డిజీపీ మాల కొండయ్యకు నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు గురువారం సాయంత్రం ఫిర్యాదుచేశారు.విజయసాయిరెడ్డి వ్యాఖ్యలతో టిడిపి అధిష్టానం అప్రమత్తమై తెదేపాలో చేరిన వైఎస్సార్సీ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు చేస్తూ అప్రమత్తమైయ్యారు. అలాగే పలువురు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు టిడిపిలోనికి రప్పించడానికి చర్చలు కొనసాగుతున్నాయి.త్వరలో జరిగే రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం వైఎస్సార్సీలో 45మంది ఎమ్మెల్యేలుండగా వారిలో ఇరువురినో,ముగ్గురినో టిడిపి వైపు లాగితే వైస్సార్సీకి వచ్చే రాజ్యసభలో ఆ ఒక్క సీటు కూడా గల్లంతేను. రాష్ట్రంలో 175 అసెంబ్లీలుండగా 2014 ఎన్నికల్లోను,రెండేళ్ళ క్రితం వైఎస్సార్సీ నుంచి టిడిపిలో చేరిన ఎమ్మెల్యేలతో కలుపుకొని 130 మంది ఎమ్మెల్యేలుండగా,వైఎస్సార్సీలో కేవలం 45మంది ఎమ్మెల్యేలున్నారు. టిడిపిలో వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు చేరి రెండేళ్ళయిన వారి గురించి వైఎస్సార్సీ అంటీ అంటన్నట్లు వ్యవహరిస్తూ వారిపట్ల నిర్లక్ష్య దోరణిలో వ్యవహరిస్తు న్నారనేది జగమెరిగిన సత్యం. తాజాగా వైఎస్సార్సీ అధిష్టానం టిడిపిలో చేరిన ఎమ్మెల్యేలపై దింపుడు కళ్ళం ఆశలతో తిరిగి వైఎస్సార్సీలోకి వారిని ఆహ్వానిస్తున్నారు.ఇంతవరకు టిడిపిలో చేరిన వైఎస్సార్సీ ఎమ్మెల్యేలపై వైఎస్సార్సీ నేతలు పలుమార్లు హెచ్చరించడం నియోజక వర్గాల్లో నిలదీయడంతో దీంతో టిడిపిలో చేరిన వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు తెదేపాలోనే కొనసాగు తామని తేల్చి చెబుతున్నారు. ఇదిలా ఉండగా గతంలో వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్మో హనరెడ్డి స్వయంగా తమతో 23మంది టిడిపి ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని టిడిపి ప్రభు త్వాన్ని కూల్చుతామని హెచ్చరికలు చేయడం విధితమే.దీంతో టిడిపి అధిష్టానం ప్రవేశపెట్టిన ఆకర్ష్‌తో వైసీపీ ఎమ్మెల్యేలు మరీ క్యూ కట్టి టిడిపిలో చేరారు.త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉన్న వైఎస్సార్సీ ఎమ్మెల్యేలను కాపాడుకోవడానికి రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి ఏకంగా ఐఎఎస్ అధికార్లను టార్గెట్ చేసుకొని అనుచిత వ్యాఖ్యలు చేయడంతో టిడిపి ప్రభుత్వానికి ముందస్తు హెచ్చరికలు తరహాలో విజయసాయిరెడ్డి ఊహిం చుకొని వ్యాఖ్యలు చేశారు. అయితే రాష్ట్రమంత్రులు, రాష్ట్రవ్యాప్తంగా ఐఎఎస్ అధికారులు విజయ సాయిరెడ్డిపై ఎదురుదాడికి దిగారు.అధికార టిడిపి నేతలు, ఐఎఎస్ అధికారులు విజయసాయిరెడ్డిపై వివిధ పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేయడానికి సిద్ధపడుతు న్నారు. సాధారణ ఎన్నికలకు మరోఏడాది గడు వుండగా విజయసాయిరెడ్డి వ్యాఖ్యలతో అధికార యంత్రాంగం ఎంతవరకు సహకరిస్తారో ననిఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ధోనీ పేరిట పలు రికార్డులు



సెంచూరియన్: ఆతిథ్య దక్షిణాఫ్రికాతో బుధవారం జరిగిన రెండో టీ20లో టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని హాఫ్ సెంచరీతో చెలరేగిన సంగతి తెలిసిందే. చాన్నాళ్ల తర్వాత ధోని హాఫ్ సెంచరీ నమోదు చేయడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. సోషల్ మీడియా వేదికగా ధోనిపై ప్రశంసల వర్షం కురిపించారు.

ఈమ్యాచ్‌లో ధోని కేవలం 28 బంతుల్లో నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో 52 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. టీ20లో ధోని ఇది రెండో హాఫ్ సెంచరీ కావడం విశేషం. టీ20ల్లో తొలి హాఫ్ సెంచరీ చేయడానికి 65 ఇన్నింగ్స్‌లు ఆడిన ధోని గత 12 ఇన్నింగ్స్‌లలో రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేయడం గమనార్హం. 16వ ఓవర్ నుంచే పాండే, ధోనిలు దూకుడుగా ఆడటంతో చివరి ఐదు ఓవర్లలో 69 పరుగులు వచ్చాయి. తొలి 10 ఓవర్లలో 85 పరుగులు చేసిన టీమిండియా చివరి 10ఓవర్లలో 103 పరుగులు చేసింది. ఈ ఇద్దరు ఐదో వికెట్‌కు అజేయంగా 98 పరుగులు జోడించారు. ఈ హాఫ్ సెంచరీతో అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ధోని అనేక రికార్డులు తన పేరిట సొంతం చేసుకున్నాడు. మనీశ్ పాండే-ధోని జోడీ ఐదో వికెట్‌కు అజేయంగా 98 పరుగులు జోడించారు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఐదో వికెట్‌కు అత్యధిక భాగస్వామ్యం నెలకొల్పిన జాబితాలో వీరు నాలుగో స్థానంలో నిలిచారు. ఈజాబితాలో షోయబ్ మాలిక్-మిక్కాహుల్ హక్ (119 నాటౌట్), యువీ-ధోని (102 నాటౌట్), కోలింగ్ ఉడ్-షా (102) తొలి మూడు స్థానాల్లో ఉన్నారు.

తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేసిన ధోని...

సెంచూరియన్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో చివరి రెండు ఓవర్లలో ధోని 28 పరుగులు సాధించాడు. దీంతో అతి తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు సాధించిన భారత బ్యాట్స్‌మెన్లలో ధోని రెండోవాడిగా అరుదైన ఘనత సాధించాడు. 2007లో ఇంగ్లాండ్‌పై యువరాజ్ సింగ్ 10 బంతుల్లో 44 పరుగులు సాధించాడు.

వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన ధోని....

సఫారీ గడ్డపై వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన భారత ఆటగాళ్ల జాబితాలో ధోని రెండోవాడిగా నిలిచాడు. భారత్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన తొలి టీ20లో ఓపెనర్ శిఖర్ ధావన్ కూడా 27 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేయడం విశేషం.

టీ20ల్లో అత్యధిక సిక్సులు బాదిన మూడో క్రికెటర్...

అంతర్జాతీయ టీ20ల్లో ధోని ఇప్పటివరకు బాదిన సిక్స్‌ల సంఖ్య 44. టీ20 క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన వికెట్ కీపర్ల జాబితాలో ధోని మూడోవాడిగా నిలిచాడు. మహ్మద్ షెజాద్ (68), బ్రెండన్ మెకల్లమ్ (58) ఈజాబితాలో ధోని కంటే ముందున్నారు.

ధోని వేగవంతమైన హాఫ్ సెంచరీ చేయడం రెండోసారి....

అంతర్జాతీయ క్రికెట్ టెస్టు, వన్డే, టీ20 ఇలా మూడో ఫార్మట్లలో ధోని వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించడం ఇది రెండోసారి. 2011లో ఇంగ్లాండ్‌పై 26బంతుల్లోనే హాఫ్ సెంచరీని నమోదు చేశాడు.

మైండ్‌పై తీవ్ర ప్రభావం: మనీశ్ పాండే



సెంచూరియన్: బ్యాటింగ్ అవకాశం కోసం ఎదురు చూడటం ఎంతో కష్టం. అది మీ మైండ్‌పై కూడా ప్రభావం చూపుతుంది. రెండో టీ20 అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మనీశ్ పాండే చేసిన వ్యాఖ్యలివి. సెంచూరియన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో పాండే (79 నాటౌట్) రాణించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. మనీశ్ పాండే (48బంతుల్లో 4ఫోర్లు, 2సిక్సులతో 79 నాటౌట్)తో కలిసి ధోని (28బంతుల్లో 4ఫోర్లు, 3సిక్స్‌లతో 52 నాటౌట్) ఐదో వికెట్‌కు అజేయంగా 98 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన దక్షిణాఫ్రికా 18.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 189 పరుగులతో లక్ష్యాన్ని ఛేధించింది. మ్యాచ్ అనంతరం మనీశ్‌పాండే మీడియాతో మాట్లాడుతూ నిజాయితీగా చెప్పాలంటే బ్యాటింగ్ అవకాశం కోసం ఎదురు చూడటం ఎంతో కష్టం. ముఖ్యంగా విదేశీ పర్యటనల్లో అది మీ మైండ్‌పై కూడా ప్రభావం చూపుతుందని పాండే అన్నాడు. భారత్ లాంటి జట్టులో బ్యాటింగ్ అవకాశం స్టార్ క్రికెటర్లు...లెజెండ్ తర్వాత లెజెండ్ ఆడిన తర్వాతే వస్తుంది. బ్యాటింగ్ ఆర్డర్‌లో నాలుగో నెంబర్ స్థానంలో కూడా అవకాశం వచ్చింది. కొన్ని సందర్భాల్లో తప్పనిసిరి పరిస్థితుల్లో ఐదో నెంబర్ స్థానంలో ఆడాల్సి వస్తుంది. ఐదో నెంబర్ స్థానంలో అద్భుత ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపాడు.అత్యుత్తమ బ్యాటింగ్ టాపార్డర్ కలిగిన జట్లలో భారత్ ఒకటి. కోహ్లీ లాంటి ఆటగాళ్లు 30-35 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేస్తుంటారు. కొన్ని సార్లు బ్యాటింగ్ ఆర్డర్‌లో ధోని నాకంటే ముందు వస్తుంటాడు. ఇంకా కొన్ని అవకాశాలు వస్తే ఇంకా మంచి ప్రదర్శన చేయగలరా అని అన్నాడు. దక్షిణాఫ్రికాతో ముగిసిన ఆరువ వన్డేల సిరీస్‌లో పాండే బెంచితే పరిమితమయ్యాడు. కేదార్ జాదవ్ గాయపడటంతో అతడి స్థానంలో పాండేకు అవకాశం వస్తుందని భావించినప్పటికీ, జట్టు మేనేజ్‌మెంట్ శ్రేయాస్ అయ్యర్ వైపు మొగ్గు చూపింది. సెంచూరియన్‌లో ఆడేందుకు ఎంతగానో ఎదురుచూశా. వన్డేల్లో అయినా జట్టులో చోటు దక్కుతుందేమో అని చూశా. కానీ అది జరగలేదు. అయితే టీ20ల్లో రాణించడం...అది కూడా నాకు ఎంతో అచ్చొచ్చిన సెంచూరియన్‌లో సంతోషంగా ఉంది. 2009 ఐపిఎల్ సీజన్‌లో సెంచూరియన్ వేదికగానే తొలి సెంచరీ బాదిన సంగతి ఇంకా గుర్తుంది. మళ్లీ ఇదే వేదికపై హాఫ్ సెంచరీ చేయడం ఆనందంగా ఉందన్నాడు. ఇక, రెండో టీ20లో ధోని ఫామ్‌లోకి రావడంపై కూడా పాండే స్పందించాడు. ధోని మళ్లీ టచ్‌లోకి వచ్చాడు. సఫారీ బౌలర్లు మ్యాచ్‌లో చాలా అద్భుతంగా బౌలింగ్ చేశారు. దీంతో ధోని కూడా కొన్ని షాట్లు ఆడేందుకు తొలుత ఇబ్బందిపడ్డాడు. రెండు బంతులు అతని బ్యాట్ ఎడ్జ్‌కు తాకి వెళ్లినా...అవి లక్కీగా బౌండరీ లైన్‌ని తాకాయి.

సెంచరీ కొట్టలేదు ఆల్‌రౌండరా?

హార్దిక్ పాండ్యాపై బిన్నీ వ్యాఖ్యలు..



న్యూఢిల్లీ: బ్యాట్‌తో వరుసగా విఫలమవుతున్న హార్ధిక్ పాండ్యాని ఆల్‌రౌండర్‌గా ఎలా పిలుస్తారని భారత మాజీ ప్రశ్నించారు. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న సుదర్ఘీ సిరీస్‌లో తొలి టెస్టులో 93 పరుగులు చేయడం మినహా...హార్ధిక్ పాండ్యా బ్యాట్‌తో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయాడని బిన్నీ గుర్తు చేశాడు. టీ20ల్లో హిట్టింగ్ చేయడం ద్వారానే టెస్టుల్లో హార్ధిక్ పాండ్యా చోటు దక్కించుకున్నవాడే తప్ప అతన్ని ఓ ఆల్‌రౌండర్‌గా కెప్టెన్ విరాట్ కోహ్లీ చూడటం లేదన్నారు. ఇకనైనా ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడటం ద్వారా హార్ధిక్ తన ఆటని మెరుగుపర్చుకుంటే మంచిదని బిన్నీ సూచించాడు. బ్యాట్‌తో విఫలమవుతున్నా...హార్ధిక్ పాండ్యాని అందరూ ఆల్‌రౌండర్‌గా పిలుస్తుండటం నిజంగా అతని అదృష్టం. బంతితో ఫర్వాలేదనిపిస్తున్నాడు. కాబట్టే...అతను ఇంకా జట్టులో కొనసాగుతున్నాడు. టీ20ల్లో కొన్ని మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడటం ద్వారా టెస్టుల్లోకి రాగలిగాడు. కానీ...వన్డే, టీ20లతో పోలిస్తే...ఐదు రోజుల సుదీర్ఘ ఫార్మట్ తీరు వేరనే విషయాన్ని అతను గుర్తించాలి. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో కొద్దిసేపటికే పీల్డర్లు బ్యాట్స్‌మెన్‌కి దూరంగా వెళ్తారు. అప్పుడు పరుగులు సాధించొచ్చు. కానీ....టెస్టుల్లో అలా కాదు కదా...? ఇక గత ఏడాది కాలంగా దిగ్గజ ఆల్‌రౌండర్ కపిల్‌దేవ్‌తో హార్ధిక్ పాండ్యాని పోలుస్తున్నారు. ఇది సమంజసంకాదు. ఎందుకంటే....భారత్ జట్టుకి ఆడకముందే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కపిల్‌దేవ్ సెంచరీలు బాదాడు. కానీ...హార్ధిక్ పాండ్యా ఫస్ట్ క్లాస్, వన్డే క్రికెట్‌లో కనీసం ఇప్పటివరకు ఒక్క సెంచరీ కూడా కొట్టలేకపోయాడని రోజర్ బిన్నీ గుర్తు చేశాడు.

రైనాకు ఆఖరి ఛాన్స్?



సెంచూరియన్: భారత జట్టులోకి ఏడాది తర్వాత పునరాగమనం చేసిన మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనా ఇంకా తన మార్క్ ఇన్నింగ్స్ ఆడలేదు. దక్షిణాఫ్రికాతో గత ఆదివారం జరిగిన తొలి టీ20లో 7బంతుల్లోనే 2ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 15 పరుగులు చేసిన ఈ టీ20 స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్. బుధవారం రాత్రి ముగిసిన రెండో టీ20లో 24 బంతుల్లో 5ఫోర్ల సాయంతో 30 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఒకవైపు మనీశ్ ఫాండే, కేదార్ జాదవ్, కెఎల్ రాహుల్, శ్రేయోస్ అయ్యర్ లాంటి యువ బ్యాట్స్‌మెన్‌లు జట్టులో స్థానం కోసం పోటీపడుతున్న ఈ తరుణంలో...సురేశ్ రైనా ఫామ్‌ని నిరూపించుకోలేకపోతే మరో ఛాన్స్ ఇచ్చేందుకు సెలెక్టర్లు మొగ్గు చూపకపోవచ్చు. దక్షిణాఫ్రికాతో శనివారం చివరి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈమ్యాచ్‌లోనైనా కనీసం అర్ధశతక ఇన్నింగ్స్ ఆడగలిగితేనే...మార్చి 6 నుంచి 18వరకు శ్రీలంకలో జరగనున్న ముక్కోణపు టీ20 సిరీస్‌కి అతడ్ని ఎంపిక చేయాలని సెలెక్టర్లు భావిస్తున్నారట. ఈ వారం చివర్లో సెలక్టర్లు జట్టుని ప్రకటించనున్నారు. షార్ట్ పిచ్ బంతుల్ని సిక్సర్లుగా మలిచేందుకు ఎక్కువ తహతహలాడే...సురేశ్ రైనా...ఈ రెండు టీ20ల్లోనూ బంతిని గాల్లోకి లేపుతూ వచ్చాడు. సఫారీ పిచ్‌లపై కాసేపు క్రీజులో కుదురుకోగలిగితే తర్వాత భారీ షాట్లు ఆడే అవకాశం ఉంటుందని...రెండో టీ20లో అర్ధశతకాలు బాదిన మనీశ్ పాండే,ధోని నిరూపించారు. దీంతో...చివరి టీ20లోనైనా ఈ మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ రాణించి...జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటాడోమో...? చూడాలి.

రోహిత్ ఖాతాలో చెత్త రికార్డు



న్యూఢిల్లీ: అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో మూడుసార్లు ద్విశతకాలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించిన భారత ఆటగాడు రోహిత్ శర్మ ఖాతాలో మరో రికార్డు వచ్చి చేరింది. ఐతే ఇది గొప్ప రికార్డు అని ఏమాత్రం చెప్పుకోలేములేండి. ఎందుకంటే ఇదో చెత్త రికార్డు. అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరుపున అత్యధిక సార్లు డకౌట్ అయిన జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆతిథ్య దక్షిణాఫ్రికాతో బుధవారం జరిగిన టీ20లో ఎదుర్కొన్న తొలి బంతికే రోహిత్ శర్మ ఔటయ్యాడు. దీంతో భారత్ తరుపున పొట్టి ఫార్మట్‌లో అత్యధికసార్లు డకౌటైన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ మొదటి స్థానంలో నిలిచాడు. ఇప్పటివరకు మొత్తం నాలుగుసార్లు రోహిత్ పరుగులేమి చేయకుండానే మైదనాన్ని వీడాడు. రోహిత్ తర్వాత స్థానాల్లో యూసుఫ్ పఠాన్ (3), ఆశిష్ నెహ్రా (3) ఉన్నారు. దీంతో నెటిజన్లు బ్యాట్స్‌మెన్ ఆఫ్ ది డే..రోహిత్ శర్మ, ఈ సిరస్‌లో డకౌట్ అయిన ఏకైక బ్యాట్స్‌మెన్ రోహిత్ అని కామెంట్లు పెడుతున్నారు. దక్షిణాఫ్రికా పర్యటనలో ఆది నుంచి రోహిత్ తడబడుతూనే ఉన్నాడు. టెస్టు, వన్డేల్లోనూ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. పోర్ట్ ఎలిజిబెత్‌లో జరిగిన వన్డేలో మాత్రం రోహిత్ శతకం సాధించిజట్టువిజయంలో కీలకపాత్ర పోషించాడు. ఇది తప్ప సఫారీ గడ్డపై రోహిత్ శర్మ గురించి చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఒక్కటి కూడా ఆడలేదు.

కోహ్లీని తప్పిస్తాం...!



ముంబయి: భారత కెప్టెన్ విరాట్ కోహ్లీకి విశ్రాంతి కావాలంటే...తీసుకోవచ్చని బిసిసిఐ అధికారి ఒకరు సూచించారు. మార్చి 6 నుంచి 18వరకు శ్రీలంకలో భారత్ జట్టు ముక్కోణపు టీ20 సిరీస్ ఆడనుంది. ఇందులో భారత్‌తో పాటు శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు ఆడనున్నాయి. భారత సెలెక్టర్లు ఈ సిరీస్ కోసం జట్టుని ఈ వారం చివర్లో ప్రకటించనుండగా...కొద్ది మంది సీనియర్ క్రికెటర్లు తమకి విశ్రాంతి కావాలని విన్నవించారట. ఈ జాబితాలో ప్రస్తుతానికి విరాట్ కోహ్లీ లేనప్పటికీ...అతను అడిగితే విశ్రాంతి ఇచ్చేందుకు బిసిసిఐకి ఎలాంటి అభ్యంతరం లేదని సదరు అధికారి వెల్లడించారు. ముక్కోణపు సిరీస్ నుంచి విశ్రాంతి కావాలనుకుంటే విరాట్ కోహ్లీ నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. కానీ...ఎవరు మాత్రం ఊహించగలరు కోహ్లీకి రెస్ట్ కావాలో...వద్దో...ఏప్రిల్ 7 నుంచి ఐపిఎల్ ప్రారంభం కానుంది. ఆ టోర్నీకి ముందు ఫామ్ నిలబెట్టుకునేందుకు ఈ ముక్కోణపు సిరీస్ కోహ్లీకి బాగా ఉప యోగపడుతుంది. కాబట్టి...అతను ఈ ఛాన్స్‌ని మిస్ చేసుకుంటాడని అనుకోను. ఒకవేళ అతను రెస్ట్ కావాలంటే మాత్రం...జట్టు నుంచి తప్పించేందుకు బిసిసిఐ సిద్ధంగా ఉం దని ఆ అధికారి వెల్లడించారు. గత ఏడాది మార్చిలో ఆస్ట్రేలియాతో టెస్టు మ్యాచ్ ఆడుతూ గాయపడిన కోహ్లీ కొద్ది రోజులు మాత్రమే ఆట నుంచి విశ్రాంతి తీసుకున్నాడు.అనంతరం గత ఏడాది చివర్లో వివాహం సందర్భంగా శ్రీలంకతో వన్డే, టీ20 సిరీస్ నుంచి ఈ కెప్టెన్ పక్కకి తప్పుకున్న విషయం తెలిసిందే.

ముగింపు వేడుకలకు ఇవాంకా ట్రంప్




ప్యాంగ్‌చాంగ్: దక్షిణ కొరియాలోని ప్యాంగ్ చాంగ్ నగరంలో జరుగుతోన్న వింటర్ ఒలింపిక్స్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె, సలహాదారు ఇవాంకా ట్రంప్ హాజరుకానున్నారు. ఈ మేరకు అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్ అధికారిక ప్రకటన చేసింది. ఫిబ్రవరి 9వ తేదీన ప్యాంగ్ చాంగ్ నగరంలో జరిగిన ప్రారంభ వేడులకు అమెరికా వైస్ ప్రెసిడెంట్ మైక్ పెన్స్ తన ప్రతినిధి బృందంతో హాజరైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 24న జరిగే వింటర్ ఒలింపిక్స్ ముగింపు వేడులకు ఇవాంకా ట్రంప్ తన ప్రతినిధుల బృందంతో హాజరు కానుంది. ఈసందర్భంగా ఇవాంకా ట్రంప్ మాట్లాడుతూ అమెరికా ప్రతినిధుల బృందంతో కలిసి ప్యాంగ్ చాంగ్‌లో జరిగే వింటర్ ఒలింపిక్స్ ముగింపు వేడుకలకు హాజరు కావడం గౌరవంగా భావిస్తున్నా. టీమ్ యుఎస్‌ఏ అభినందించ బోతున్నందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నా. వింటర్ ఒలింపిక్స్‌లో వారి టాలెంట్, తెగింపు అమెరికాను ఉన్నతంగా నిలబెట్టింది. మాకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. వింటర్ ఒలింపిక్స్ ముగింపు వేడులకు హాజరయ్యే అమెరికా ప్రతినిధుల బృందంలో తూర్పు, దక్షిణ ఆసియా, టెర్రరిజంకు సంబంధించి సెనెట్ విదేశీ వ్యవహారాల సబ్ కమిటీ ఛైర్మన్ జేమ్స్ ఈ రీచ్‌తో పాటు ప్రెస్ సెక్రటరీ సారా హెచ్ శాండర్స్...యునైటెడ్ నేషన్స్ కమాండ్ కమాండర్ జనరల్ విన్సెంట్ కె బ్రూక్స్‌లు ఉన్నారు. సెనెట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి వెల్లడించిన సమాచారం ప్రకారం ఈ అమెరికా ప్రతినిధుల బృందం వింటర్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న అమెరికా అథ్లెట్లను అభినందించడంతో పాటు అమెరికా-దక్షిణ కొరియా దేశాల మధ్య సంబంధాలపై కూడా చర్చించనున్నారు.

హార్మన్‌ప్రీత్‌కి తొలగిన అడ్డంకులు



న్యూఢిల్లీ: భారత మహిళల టీ20 జట్టు కెప్టెన్ హార్మత్‌ప్రీత్ కౌర్ పంజాబ్ డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. గత ఏడాది జూలై ఇంగ్లాండ్ వేదికగా జరిగిన మహిళల ప్రపంచకప్‌లో హార్మన్‌ప్రీత్ కౌర్ మెరుపు ఇన్నింగ్స్‌తో భారత్‌ని ఫైనల్‌కి చేర్చింది. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో భీకర హిట్టింగ్‌తో కౌర్ 171 పరుగులు చేయడంతో ఈ క్రికెటర్ పేరు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగిపోయింది. ఈ ప్రదర్శన తర్వాత పంజాబ్ ప్రభుత్వం హార్మన్‌ప్రీత్‌కి డిఎస్‌పి ఉద్యోగం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అయితే...అప్పటికే వెస్ట్రన్ రైల్వేలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న హార్మన్‌ప్రీత్...ఐదేళ్ల బాండ్‌పై సంతకం చేసి ఉండటంతో కొత్తగా పోలీస్ డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టేందుకు ఆమెకి అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో బాండ్ సమస్యని పంజాబ్ ముఖ్యమంత్రిని అమరీందర్ సింగ్ దృష్టికి హార్మన్‌ప్రీత్ తీసుకెళ్లగా...అతను రైల్వే మంత్రి పీయూస్ గోయల్ లేఖ రాసి సమస్య పరిష్కారానికి చొరవ చూపారు.పంజాబ్ డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టేందుకు చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. బాండ్ సమస్యని పరిష్కరించేందుకు చొరవ చూపిన అమరీందర్‌జీకి ధన్యవాదాలు.మీ సహకారం, ప్రోత్సాహం కెరీర్‌లో నన్ను మరింత అత్యుత్తమ ప్రదర్శన చేసేలా స్ఫూర్తి నింపుతోంది. ఈ విషయంలో సహకరించిన రైల్వే మంత్రి పీయూస్ గోయల్‌కి కూడా ధన్యవాదాలు అని ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో టీ20 సిరీస్ ఆడుతున్న హార్మన్‌ప్రీత్ కౌర్ ట్వీట్ చేసింది. ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ తొలి రెండు మ్యాచుల్లో గెలవగా...దక్షిణాఫ్రికా మూడో టీ20లో విజయం సాధించింది. బుధవారం నాలుగో టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దవగా...చివరి టీ20 శనివారం జరగనుంది.

నన్ను మ్యాచ్ ఫిక్స్‌చేయమన్నారు



కౌలాలంపూర్: ఇప్పటివరకు పలు క్రీడలకూ పరిమితమైన మ్యాచ్ ఫిక్సింగ్ ఇప్పుడు బ్యాడ్మింటన్ కూడా సోకినట్లు కనబడుతోంది. తాజాగా బ్యాడ్మింటన్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం మొదలైంది. గతంలో ఒక మ్యాచ్‌ను ఫిక్స్ చేయాల్సిందిగా బుకీలు సంప్రదించిన విషయాన్ని మలేషియా స్టార్ షట్లర్ లీ చోంగ్ వి వెల్లడించారు. అయితే దానిని తాను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఫిక్సింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు సహచర క్రీడాకారులను చూసి తలదించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని లీ ఆవేదన వ్యక్తం చేశాడు. దేశ గౌరవమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఫిక్సింగ్ ఆరోపణలపై ఇద్దరు మలేషియా ప్లేయర్లను బ్యాడ్మింటన్ ప్రపంచ ఫెడరేషన్ (బిడబ్ల్యుఎఫ్) ఈ నెల చివర్లో విచారించనుంది.

36ఏళ్ల పతకం కల సాకారం చేసుకున్న న్యూజిలాండ్..



ప్యాంగ్‌చాంగ్: 36 ఏళ్లుగా ఒలింపిక్ పతకాన్ని సాధించాలన్న న్యూజిలాండ్ ఇన్నాళ్ల నిరీక్షణకు తెరపడింది. ఏటా ఓడిపోవడం మరో వింటర్ ఒలింపిక్స్ కోసం ఎదురుచూడటం పరిపాటైంది. చివరికి 2018 ప్యాంగ్‌చాంగ్ వింటర్ ఒలింపిక్స్‌లోనే ఆదేశానికి పతకం దక్కడంతో ఆనందానికి అవదులు లేకుండా పోయింది. బిగ్ ఎయిర్ పోటీలో న్యూజిలాండ్ రజతాన్ని సొంతం చేసుకుంది. ఈపోటీలో 92 పాయింట్లు గెలుచుకున్న జోయ్ సాడోస్కి మూడో స్థానంలో నిలిచింది. ఆమెకంటే ముందు స్థానాల్లో అమెరికాకు చెందిన జామీ అండర్సన్ (177.25)పాయింట్లతో, ఆనా గసేర్ (174.50)తో ఉన్నారు. పతకాన్ని గెలుచుకున్న జోయ్ పాడోస్కి తన ఆనందాన్ని ఇలా పంచుకుంది. నేనింత వరకు ఇలాంటి ప్రదర్శన చేసింది లేదు. ఇదొక కొత్త అనుభవం. నాకు చాలా ఆనందంగా ఉందని ఉద్వేగానికి లోనైంది. ఆ తర్వాత జరిగిన స్కైపైప్ పోటీల్లో పురుషుల విభాగంలో పదహారేళ్ల నికో పోర్టియోస్ రజతాన్ని గెలుచుకున్నాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.